తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2019 శనివారం సంపుటి : 24 సంచిక : 357 పేజీలు :16 వెల : 6.50



'భారతరత్న' ప్రణబ్



హజారికా (ఫైల్) నానాజీ (ఫైల్)

నానాజీ దేశ్‌ముఖ్, భూపేన్ హాజారికాలకు మరణానంతరం భారత రత్న

2లో

112 మంది 'పద్మ' విజేతలు

పద్మశ్రీ 94, పద్మభూషణ్ 14, పద్మవిభూషణ్ 4

మొత్తం 21 మంది మహిళలకు అత్యున్నత పురస్కారాలు



సీతారామ శాస్త్రి



ద్రోణవల్లి హారిక



మోహన్‌లాల్




ప్రభుదేవా

న్యూఢిల్లీ, జనవరి 25: బాలివుడ్ నటుడు ఖాదం ఖాన్, క్రికెట్ క్రీడాకారుడు గౌతమ్ గంభీర్, ఆప్ మాజీ ఎమ్మెల్యే హెచ్ఎస్ ఫూల్కా వంటి వారితోపాటు మొత్తం 112 మందికి పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం

≫2

ఓటు హక్కు పవిత్రం



అందరూ ఉపయోగించుకోండి

రిపబ్లిక్‌డే సందేశంలో రాష్ట్రపతి కోవింద్

న్యూఢిల్లీ, జనవరి 25: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకుని తమ పవిత్ర బాధ్యతను నిర్వర్తించాలని రాష్ట్రపతి రామ్ నాథ్‌కోవింద్ పిలుపునిచ్చారు. భారతదేశం సర్వసత్తాకప్రజాస్వామ్య దేశమని, ప్రతి

≫2



శుభాకాంక్షలు

70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

డా. గిరీష్‌కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

జనసేన, లెఫ్ట్ మధ్య వచ్చే నెల సీట్ల సర్దుబాటు

పవన్‌తో సుదీర్ఘంగా చర్చించిన వామపక్ష నేతలు

2లో



శుక్రవారం కడపలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

పసుపు కుంకుమ కింద మరో రూ.10 వేలు

కడప, జనవరి 25ప్రభాతవార్త ప్రతినిధి: మరో సారి తాను ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆశీర్వదిస్తే మహిళలందరికి అండగా ఉంటానని, అంతేకాక ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలను యధావిధిగా కొనసాగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు తన మాస పుత్రిక అని ఈ సంఘాలు ఎప్పటికి ఉండాలని ఆకాంక్షించారు. వారి ఆత్మగౌరవం కోసమే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశానని, ఈ సంఘాల శక్తిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని వెల్లడించారు. పసుపు-కుంకుమ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ స్వయం సహాయక సంఘాల సమ్మేళనం కడపలోని మున్సిపల్ మైదానంలో శుక్రవారం జరిగింది. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన డ్వాక్రా మహిళలు హాజరైన ఈ సదస్సును ఉద్దేశించి సిఎం మాట్లాడుతూ నాలున్నర ఏళ్లలో పసుపు-కుంకుమ కింద 21,106 కోట్లు వారికి అందజేశామని, వచ్చే రెండు నెలల్లో ఒక్కొక్క డ్వాక్రామహిళ బ్యాంకు ఖాతాలో 10 వేలు చొప్పున జమ చేస్తామని ప్రకటించారు. మొత్తం 9,400ల కోట్లు ఇవ్వనున్నామని, వడ్డీ మాఫీ కోసం 11.118 కోట్లు చెలి ంచనున్నట్లు చెప్పారు. ప్రపంచంలో ఎక్కడైనా మహిళలకు 20 వేలు సాయం చేస్తారా అని ప్రశ్నించారు.

≫2




న్యూఢిల్లీలోని మహాత్మాగాంధీ సమాధి రాజ్‌ఘాట్‌వద్ద శుక్రవారం పుష్పాంజలి ఘటిస్తున్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్‌ఫోసా దంపతులు

'పద్మ' విజేతలు

ప్రకటించింది. 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వీరందరికి అవార్డులు ప్రధానం చేయనున్నది. నాలుగు పద్మవిభూషణ్, 14 పద్మభూషణ్, 94 పద్మశ్రీ అవార్డులు దక్కించు కున్నవారున్నారు. వీరిలో 21 మంది మహిళలు, 11 మంది విదేశీపరిచయం ఉన్నవారు, విదేశీ ప్రముఖులు, ప్రవాసభారతీయులు, భారతీయ సంతతికిచెందినవారు ఉన్నారు. ముగ్గురు ప్రముఖులకు మరణానంతరం అవార్డులు కేటాయిస్తే ఒక హిజ్రావ్యక్తికి కూడా ఈసారి అవార్డు లభించింది. జానపద కళాకారుడు తీజన్‌బాయ్, డిజిబౌతి అధ్యక్షుడు ఇస్మాయిల్ ఓమర్ గుల్లే, ఎల్‌అండ్‌టి ఛైర్మన్ అనిల్‌కుమార్ మనిభాయ్ నాయక్, రచయిత బల్వంత్‌మోరేశ్వర్ పురందారేలకు పద్మవిభూషణ్ అవార్డులను భారత రాష్ట్రపతి ప్రకటించారు. ఇస్రో శాస్త్రవేత్త నంబి నారా యణన్, మాజీ లోక్‌సభ డిప్యూటి స్పీకర్ కరియా ముండా, మళయాళ నటుడు మోహన్ లాల్, జర్నలిస్టు కులదీప్ నయ్యం (మరణా నంతరం), పర్వతారోహకుడు బచేంద్రి పాల్, లోక్‌సభ ఎంపి హుకుందేవ్‌నారాయణ్ యాదవ్, దక్షిణాఫ్రికాకు చెందిన ప్రవీన్ గోర్ధాన్, హర్యానా నుంచి దర్శనలాల్‌జైన్, అశోక్‌లక్ష్మణ్ రావు కుకాడే, భుదాతియా ముఖర్జీ, హుకుందేవ్ నారాయణ్‌యాదవ్‌ల వంటి 14 మంది ప్రముఖు లకు పద్మభూషణ్ అవార్డులు లభించాయి. రాజ్యసభ సభ్యుడు సుఖ్‌దేవ్ ధింద్సా, ప్రవీణ్ గోవర్ధన్ (దక్షిణాఫ్రికా),ఎండిహెచ్ యజమాని మహాషాయ్ ధరమ్‌పాల్ గులాటి, మాజీ అధికారి వికె షుంగ్లు వంటి వారికి కూడా ఈ జాబితాలో చోటు దక్కింది.

=ఇక పద్మశ్రీ అవార్డుల్లో అభయ్‌భాంగ్, రాణి భాంగ్,(వైద్యరంగం), దామోదర్‌గణేష్ బాపట్, ప్రపుల్ల గోవింద బారువా, మోహన్‌స్వరూప్ భాటియా, సుధాంశు బిశ్వాస్,సాయ్‌కోమ్ మీరా బాయిచాను, పండిట్ శ్యామ్‌లాల్‌చతుర్వేది, జోస్‌మాజోక్ కన్సెప్సియన్, ఎల్‌ఎస్‌దేవి, సోమ్‌దేవ్ వర్మన్, యెషీఢోడెన్, అరూప్‌కుమార్ దత్తా, దొడ్డారెంగె గౌడ, రాజ్మీబిస్ ఇబ్రహీం (విదేశీ) అన్వర్‌జలాల్‌షూరి, అరవింద్ గుప్త, దింకర్‌హాన్‌ఢా, పియోంగ్‌తెంజన్ జమీర్, సీతవ్వ జొద్దాటి, మాలతిజోషి, మనోజ్‌జోషి, రామేశ్వర్‌లాల్‌కాబ్రా, ఫ్రాంకోయిస్‌కౌటెల్, బొంబ్లె కియోకాంగ్గాన్, విజయ్ కిచ్లు, తోమియోమిజో, లక్ష్మీ కుట్టి, జయశ్రీ గోస్వామి, నారాయణ్‌దాస్ మహారాజ్, ప్రభాకరమహారాణా, హసన్‌మిని (విదేశీ) నోఫ్‌మర్రాయి (సౌదీ)జవేరిలాల్‌మెహతా, కృష్ణబిహారీ మిశ్రా, శివ్‌పురుషోత్తమ్‌మిశ్రా, సుభాషిణి మిస్త్రీ, తోమియో మిజోకామి(జపాన్), సోమ్‌దత్ ప్రమహేమునివాంగ్, శేశరావు ముసలోంకర్, దర్శన్‌సింగ్ మింటయు, (మైన్మార్), సులగిట్టి నరసమ్మ, వి.నానమ్మాళ్, విజయలక్ష్మి నవనీతకృష్ణన్, నియోమాన్ న్యూర్తా(ఇండోనేసియా), మలాయ్ హాజీ అబ్దుల్లా, (బ్రూనై), బిన్‌మలాయ్‌హాజీ ఓత్‌మాన్ దారుస్సలాం, గోబర్ధన్ పానిక, భవాని చరణ్‌పట్నాయక్, మురళీకాంత్‌షెట్కార్, హబీ బుల్లా రాజ్‌భోవ్, ఎంఆర్ రాజగోపాల్, సంపత్ రామ్‌టేకే, చంద్రశేఖర్‌రాత్, ఎస్‌ఎస్ రాథోడ్, అమితవరాయ్, సాందుక్ రుయిత్(నేపాల్). ఆర్.సత్యన్నారాయణ, పంకజ్‌షా, బజ్జుశ్యామ్, మహారావ్ రఘువీర్‌సింగ్, కిడాంబి శ్రీకాంత్, ఇబ్రహీం సుతార్, సిద్దేశ్వర స్వామీజీ, లెంటినా ఓథక్కర్, విక్రమ్‌చంద్ర ఠాకూర్, రుద్రపట్నం నారాయణస్వామి, తారానాథన్, త్యాగరాజన్, నుంజెన్ టియాన్ తియాన్, భగీరథ్ ప్రసాద్ త్రిపాఠి, రాజగోపాలన్ వాసుదేవన్, మానస్ బిహారీ వర్మ, పంటవానే గంగాధర్ విటోబాజీ, రోములస్ విటాకర్, బాబాయోగేంద్ర, ఎజకియా తదితరులకు పద్మశ్రీ అవార్డులు లభించాయి.

తెలుగురాష్ట్రాలపరంగా చెస్‌క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక, ప్రముఖ వ్యవసాయ వేత్త యడ్లపల్లి వెంకటేశ్వరరావు, బాడ్మింటన్‌క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్, సినీగేయరచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రిలకు పద్మశ్రీ పురస్కారాలు లభించాయి.



బాడ్మింటన్‌క్రీడాకారుడు
కిడాంబి శ్రీకాంత్



వ్యవసాయ వేత్త యడ్లపల్లి
వెంకటేశ్వరరావు,

27న విభజన హామీల అమలుకోసం
జనఘోష రైలు యాత్ర

డాబాగార్డెన్స్ (విశాఖపట్నం), జనవరి 25,ప్రభాత వార్త : నవ్యాంధ్రాకు ప్రత్యేకహోదా, ఉత్తరాంధ్రాకు ప్రత్యేక ప్యాకేజి, విశాఖ రైల్వేజోన్ తదితర విభజన హామీలు నెరవేర్చేవరకు కేంద్రంపై పోరాడుతూనే ఉంటామని ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన హామీలు తీర్చకుండా కేంద్ర చేసిన మోసాలను వివరిస్తామన్నారు. ప్రభుత్వం చివరి బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారని, అంతకంటే ముందే ఆంధ్రప్రదేశ్ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు జనఘోష రైలు యాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

వారం - వర్జ్యం

26-1-2019 శనివారం
శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం,
పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
షష్ఠి సా. 4.19
హస్త మ. 3.05
వ. రా. 10.52-12.25వ
రా. ఉ. 9.00-10.30
యమ మ. 1.30-3.00

వార్తాఫలం

మేషం: పెద్దల వల్ల కొన్నిముఖ్య ప్రయోజనాలను ఈ రోజు సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

వృషభం: జాగ్రత్తగా వ్యవహరించాల్సిన రోజు. వాహన ప్రమాదాలకు అవకాశం. సంచారములు అవసరం.

మిథునం: దైవబలం తోడుగా ఉంటుంది. స్థానచలనాలు కలుగుతాయి. వృత్తిపనులు చేసేవారు జాగ్రత్తలు పాటించాలి.

కర్కాటకం: పెద్దల వల్ల కొన్ని ముఖ్య ప్రయోజనాలను ఈ రోజు సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

సింహం: ఇరువర్గాలు సమీక్షలు చేస్తారు. వ్యవహారములు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

కన్య: పెద్దలవల్ల కొన్ని ముఖ్య ప్రయోజనాలు సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

తుల: మీమాట విలువకు గౌరవం తగ్గును. జీవితంలో ఒక అడుగు ముందుకు వేస్తారు.

వృశ్చిక: పెద్దలవల్ల కొన్ని ముఖ్య ప్రయోజనాలను సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

ధనస్సు: నూతన కార్యక్రమాలకై ప్రణాళికలు తయారుచేస్తారు. సామాన్య ధనలాభాలు.

మకరం: పెద్దల వల్ల కొన్ని ముఖ్య ప్రయోజనాలను సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

కుంభం: వ్యాపారపరమైన ధనలాభాన్ని పొందుతారు. క్రయ విక్రయాలు రెండూ కలిసొస్తాయి.

మీనం: చేసే పనులు కొంతవరకూ ఫలిస్తాయి. ప్రయాణంలో శ్రద్ధ అవసరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

రాజనీతిజ్ఞుడు ప్రణబ్‌కు 'భారత రత్న'

ఆర్‌ఎస్‌ఎస్ నేత నానాజీ దేశ్‌ముఖ్, కమ్యూనిస్టుకవి హజారికాకు మరణానంతరం పురస్కారాలు

న్యూఢిల్లీ, జనవరి 25: దేశ అత్యున్న పౌర పుసస్కారం భారతరత్నకు మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని ఎంపిక చేశారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ భారత రత్న అవార్డులను ప్రకటించారు. మొత్తగం ముగ్గురికి భారతరత్నకు ఎంపిక చేశారు. ప్రణబ్ ముఖర్జీతో పాటు..అస్సామీ సంగీత కారుడు భూపేన్ హజారికా, మహారాష్ట్రకు చెందిన సామాజిక ఉద్యమకారుడు నానాజీ దేశ్‌ముఖ్‌లకు మరణానంతరం భారతరత్న ప్రకటించారు. నిన్నటి వరకు కాంగ్రెస్ కురువృద్ధుడుగా ఉన్న ప్రణబ్ ముఖర్జీకి, కమ్యూనిస్ట్ కవి హజారికాకు, ఆర్‌ఎస్‌ఎస్ నేత నానాజీకి ప్రభుత్వం ఒకేసారి భారతరత్న ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసందర్భంగా దేశానికి ప్రణబ్ ముఖర్జీ అందించిన సేవలను ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. ప్రణబ్ దశాబ్దాలపాటు దేశానికి నిస్వార్థంగాసేవలు అందించారని కొనియాడారు. దేశప్రగతిపై చెరగని ముద్ర వేశారంటూ శ్లాఘించారు.

ప్రణబ్ ముఖర్జీ...
రాజకీయాల్లో, ప్రభుత్వ రంగంలో ప్రణబ్ ముఖర్జీ అనేక విధాలుగా సేవలందించారు. 1935 డిసెంబర్ 11న జన్మించిన ప్రణబ్ ముఖర్జీ అంచ లంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్‌పార్టీలో కీలకనేతగా ఎదిగారు. ప్రణబ్ ముఖర్జీ దాదాపు 50ఏళ్లపాటు భారత రాజకీయాల్లో ఉన్నారు. ఇందిరాగాంధీ నుంచి మన్మోహన్ సింగ్‌వరకు అనేకమంది ప్రధానమంత్రుల దగ్గర వివిధ శాఖలకు మంత్రిగా పనిచేశారు. కేంద్ర ఆర్థికమంత్రిగా, రక్షణశాఖ మంత్రి, విదేశీ వ్యవహారాల లాంటి కీలక శాఖలకు పనిచేశారు. 2004 నుంచి 2006వరకు రక్షణమంత్రిగా, 2009 నుంచి 2012వరకు ఆర్థిక మంత్రిగా పనిచేశారు. రాష్ట్రపతితోనే కాక, రక్షణమంత్రిగా, ఆర్థికమంత్రిగా రాజకీయాల్లో తనదైన ము ద్ర వేసిన వ్యక్తి.సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు చేపట్టిన ప్రణబ్ ముఖర్జీ ఆర్థికమంత్రిగా ఎనలేని కీర్తినార్జించారు. మృదుస్వభావిగా పేరొందిన ప్రణబ్ పార్టీలకతీతంగా అందరి మన్ననలు పొందాడు. 2012నుంచి 2017వరకు భారత రాష్ట్రపతిగా పనిచేశాడు.

భూపేన్ హజారికా...
భూసేన్ హజారికా బహుముఖ ప్రజ్ఞాశాలి. అస్సామీ నేపథ్యంలో గాయ కుడు, కవి, దర్శక నిర్మాత. 1926 సెప్టెంబర్ 8వ తేదీన అస్సాంలోని సాదియాలో జన్మించిన భూపేన్ హజారికా హిందీ, బెంగాలీ, అస్సామీ సినిమాలకుపనిచేశారు. సుధాకంఠుడిగా చిరపరిచుతులైన భూసేన్ హజారికా ఎక్కువగా అస్సామీలోనే పాటలు రాసి పాడినా ఇతర భాషల్లోనూ ఆయన పాటలు ప్రాముఖ్యం పొందాయి. ముఖ్యంగా బెంగాలీ, హిందీ భాషల్లోనూ ఆయన తన గానామృతాన్ని పంచారు.అనేక బాలీవుడ్, అస్సామీ, బెంగాలీ సినిమాలకు ప్లేబ్యాక్ కూడా పాడాడు. సంగీత నాటక అకాడమీ రత్న అవార్డు, అస్సాం రత్న అవార్డులను కూడా కైవసం చేసుకున్నారు. 1975లో జాతీయ ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ ఫిల్మ్ అవార్డు అందుకున్నారు. 1987లో సంగీత్ నాటక్ అకాడమీ అవార్డు, 1977లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 1992లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. వీరు 2011 నవంబర్ 5న తన 85వ ఏట కన్నుమూశారు. సంగీత రంగంలో హజారికా చేసిన సేవలను గుర్తించిన కేంద్రం 2012లో మరణానంతరం ఆయనకు కేంద్రం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించింది. ఇప్పుడు భారతరత్నకు ఎంపిక చేసింది కేంద్రం.

నానాజీ దేశ్‌ముఖ్...
మహారాష్ట్రకు చెందిన నానాజీ దేశ్‌ముఖ్ సామాజిక ఉద్యమకారుడు.వీరు 1916లో జన్మించారు. విద్యావేత్త, విద్యతో పాటు ఆరోగ్యం లాంటి రంగాల్లో ఆయన పనిచేశారు. బిజెపి పూర్వరూపమైన భారతీయ జనసంఘ్‌లో సభ్యుడిగాకూడా ఉన్నారు. జనసంఘ్ నేతగాకూడా. 1999 నుంచి 2005 వరకు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. ఆర్‌ఎస్‌ఎస్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు నానాజీ దేశ్‌ముఖ్. 1999లో పద్మవిభూషణ్ అవార్డు అందు కున్నారాయన. విద్య, ఆరోగ్యం, గ్రామీణ స్వయం ప్రకాశానికి ఆయన ఎంత గానో కృషిచేశారు. 2010 ఫిబ్రవరి 27న నానాజీ 93వ ఏట మరణించారు.

జనసేన, లెఫ్ట్ మధ్య వచ్చే నెల సీట్ల సర్దుబాటు

పవన్‌తో సుదీర్ఘంగా చర్చించిన వామపక్షనేతలు



శుక్రవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న పవన్. చిత్రంలో నాదెండ్ల మనోహర్ తదితరులు

విశాఖపట్నం, జనవరి25, ప్రభాతవార్త: ఫిబ్రవరి మాసంలో సీట్ల సర్దుబాటుపై నిర్ణయం తీసుకుంటామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. విశాఖలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కళ్యాన్‌తోబాటు వామపక్ష పార్టీ నేతలు పాల్గొన్నారు. సుధీర్ఘంగా రాజకీయ అంశాలపై చర్చ సాగింది. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో ఆరు కీలక అంశాలపై చర్చించారు. మారుతున్న రాష్ట్ర రాజకీయ పరిణామాలపై ఇరు వర్గాల నేతలు సమాలోచనలు జరిపారు. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజులతో పాటు సీపీఐ, సీపీఎంలకు చెందిన సీనియర్ ప్రతినిధులంతా హాజరైన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మరింత లోతుగా చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో సీట్ల సర్దుబాటు గురించి మరో పర్యాయం సమావేశమై చర్చించుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని గుర్తు చేశారు. ఎవరెవరు ఏయే స్థానాల నుంచి పార్టీల వారీగా పోటీచేస్తారనే దానిపై మరింత లోతుగా చర్చించి గెలుపు అవకాశాలపై కూడా స్థానిక నేతలతో చర్చలు జరిపాల్సి ఉందన్నారు. చర్చించిన ఆరు అంశాల్లో మూడింటిపై ఏకాభిప్రాయానికి వచ్చారు. మిగిలిన అంశాలపై మరింత లోతుగా చర్చించేందుకు మరో సారి సమావేశం కావాలని నిర్ణయించారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ పాలసీపై మరింత లోతుగా చర్చించాల్సి ఉందన్నారు. మైనింగ్‌కు తాము వ్యతిరకం కాదని చెబుతూనే అక్రమ మైనింగ్‌ను మాత్రం అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. నదులు, చెరువుల కాలుష్యం కారణంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశం దేశంలోనే తక్షణ అవసరంగా పేర్కొన్నారు. ఈవీఎంలపై అనేక అనుమానాలు వస్తున్నాయని వాటిని కేంద్రం నివృత్తి చేయాల్సి ఉన్నా ఆ పని చేయకపోవడం వల్ల మరిన్ని అనుమానాలు రేకెత్తుతున్నాయని వెల్లడించారు. తెలంగాణ ఎన్నికల్లో ఇటీవల వాస్తవంగా పోలైన ఓట్లు, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్ల మధ్య భారీ వ్యత్యాసం ఉందన్నారు. ఈసీ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి ఓట్లమధ్య తేడాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రత్యేక హోదాపై రాజకీయ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ జిల్లాలో బాక్సైట్ తవ్వకాలకు తాము వ్యతిరేకమేనని కుండ బద్దలు కొట్టారు. దానికి సంబంధించిన జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అవసరమైతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. భూ సేకరణకు సంబంధించి ఈసమావేశానికి హాజరైన అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. భూ సేకరణ విషయంలో సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాల్సిందిగా నిర్ణయానికివచ్చారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లాకు చెందిన సీపీఐ. సీపీఎం పార్టీలకు చెందిన సీనియర్ నేతలంతా హాజరయ్యారు.

మరో రూ.10 వేలు

త్వరలోనే ప్రతి మహిళకు స్మార్ట్‌ఫోన్ అందజేస్తానని, తద్వారా కోటి 40 లక్షల మందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ ద్వారా ఇంటి నుండే మహిళలు అన్ని పనులను చక్కపెట్టుకోవచ్చునని అన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో మహిళలకు ఒక పైసా కూడా ఇవ్వలేదని, వారికి బీమా మిత్ర, కళ్యాణ మిత్ర, డిజిటల్ మిత్ర వంటి బాధ్యతలు అప్పగించగా వాటితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంఘాలు అద్భుతంగా అమలు పరుస్తున్నారని సిఎం కొనియాడారు. ప్రతి మహిళ ఓ పారిశ్రామిక వేత్తగా తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రకృతి సేద్యం పెరగాలని, ప్రపంచానికి ప్రకృతి సేద్యం ద్వారా ఉత్పత్తులను మన రాష్ట్రమే అందించాలని సూచించారు. మహిళల ఆరోగ్యంపై త్వరలో హెల్త్ కార్డులను కూడా రూపొందిస్తామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలువారు చేయాలని 94లక్షల మంది స్వయంసహాయక సంఘాలు ఉండడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని పునరుద్ఘాటించారు. గతంలో 200 రూపాయల పింఛన్ ఇచ్చి అప్పటి ప్రభుత్వాలు 200ల సార్లు గొప్పలు చెప్పుకున్నారని, తాను 2 వేల రూపాయలకు పింఛన్ పెంచానని తాను ఎన్నిసార్లు చెప్పుకోవాలని ప్రశ్నించారు. గత నాలుగేళ్లలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ ప్రాజెక్టుల్లో నీరు నింపి కరువును సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని స్పష్టం చేశారు. సీమ రూపురేఖలను మార్చి వేస్తానని హామీఇచ్చారు. 2014లో సమస్యల సుడిగుండంలో ఉన్నామని, అప్పుడు బిజెపి అండగా ఉంటుందని పొత్తు పెట్టుకుంటే నట్టేట ముంచి నమ్మక ద్రోహం చేశారని, ప్రధాన మంత్రి నరేంద్రమోడిపై ధ్వజ మెత్తారు. పోలవరం మొదలుకొని రాజధాని నిర్మాణంతో పాటు చివరికి కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు కూడా కేంద్రం సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తామే ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు ఓట్లకోసం వస్తారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అంతరిక్షంలో 15 గంటల సుదీర్ఘ ప్రయాణం

పిఎస్‌ఎల్‌వి నాల్గవ దశతో నిర్ణీతకక్ష్యను చేరిన కలాంశాట్



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న శివన్

శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాత వార్త: అంతరిక్షంలో 15 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత పిఎస్‌ఎల్‌వి సి-44 రాకెట్‌లోని అత్యంత కీలకమైన నాల్గవ దశ కలాంశాట్ ఉపగ్రహంతో సహా శుక్రవారం మధ్యాహ్నం నిర్ణీత కక్ష్యను చేరుకుంది. ఇస్రో భూకేంద్రాల నుంచి ఈ నాల్గవ దశతో కూడిన కలాంశాట్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా నియంత్రించారు. ప్రస్తుతం భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని ఇస్రో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వృత్తాకార కక్ష్యలో ఇది పరిభ్రమిస్తోంది. రాకెట్‌లోని ఒక దశను ఉపగ్రహంలాగా మార్చుకుంటూ ఇస్రో జరిపిన ఈ వినూత్న ప్రయోగం విజయవంతమైంది.

గురువారం అర్ధరాత్రి 11.37 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్‌ఎల్‌వి సి-44 రాకెట్ అంతరిక్షంలోకి ప్రయోగించగా, 14 నిమిషాలకు ముందే భారతీయ ఉపగ్రహం మైక్రోశాట్-ఆర్‌ను విడిచిపెట్టింది. ఆ తర్వాత రాకెట్‌లోని నాల్గవ పిఎస్-4 దశ అందులోని 1.2 కిలోల బరువు ఉన్న కలాంశాట్ ఉపగ్రహంతో సహా అంతరిక్షంలో సుదీర్ఘ ప్రయాణం చేసింది. ఈ దశ 15 గంటల పాటు ప్రయాణించి శుక్రవారం మధ్యాహ్నం 2.37 గంటలకు భూమికి 450 కిలోమీటర్ల దూరంలో స్థిరపడింది. ప్రస్తుతం భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు దీన్ని నియంత్రిస్తున్నారు. కనీసం రెండునెలల పాటు అక్కడి నుంచి భూకేంద్రాలకు సమాచారం అందుతుందని భావిస్తున్నారు. భవిష్యత్తులో పిఎస్‌ఎల్‌వి రాకెట్‌లోని నాల్గవ దశను వృధా చేయకుండా మరో ఉపగ్రహాన్ని పంపించే విధంగా దీని నిర్మాణం జరిపి శాస్త్రవేత్తలు ఖర్చును తగ్గించడంలో విజయవంత మయ్యారు.

ఓటు హక్కు పవిత్రం

గ్రూపు, ప్రతి మతం, ప్రతి ప్రాంతం ప్రతి ఒక్కరికి చెందినదని ఆయన పేర్కొన్నారు. 21వ శతాబ్దపు నవీనభారతావని ఆవిష్కరణకు జరుగుతున్న కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సమ్మిళిత భాగస్వామ్యం, బహుళత్వం వంటి వాటితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఆలోచనలు, సిద్ధాంతాలు మన ప్రజాస్వామ్యదేశంలో 17వ లోక్‌సభను ఎన్నుకునేందుకు దోహదంచేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొని తమ కర్తవ్యాన్ని పవిత్ర హక్కును వినియోగించుకోవాలని, అత్యంత అరుదుగా లభించే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈదేశం ప్రతిపౌరునిదీ అని గుర్తుంచుకోవాలని, ప్రతి ఒక్కపౌరునికి గురుతర బాధ్యత ఉందని భారత బహుళత్వ విధానాలుప్రపంచానికే ఉదాహరణగా నిలిచాయని అన్నారు. భారతీయ నమూనా భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్యం, అభివృద్ధి మూడు అంశాలపైనే కొనసాగిందని పేర్కొన్నారు. మేనెలలో రానునన సార్వత్రిక ఎన్నికలను ఉదహరిస్తూ 21వ శతాబ్దంలో జన్మించిన యువకులకు మొట్టమొదటిసారిగా కొత్త లోక్‌సభకు ఓటువేసే హక్కు లభిస్తున్నదని అన్నారు. ఈ ఎన్నికభారత గణతంత్ర స్వరూప స్వభావాలను స్పష్టంచేస్తుందని అన్నారు. ఓటింగ్ అనేది ఒక పవిత్ర కార్యమని, అందరూ అనుసరించాలన్నారు. అర్హులైన అందరు ఓటర్లు విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. 1940, 1950 తొలినాళ్లలో ఎన్నికల నిర్వహణ అత్యంత సంక్లిష్టమైనదిగాను కీలకంగాను నడిచిందన్నారు. ఇపుడు నిర్ణయాలు, కార్యాచరణలుసైతం 21వ శతాబ్దగమనాన్ని మార్చివేస్తుందని ఆయన అభిలషించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగాను, అభివృద్ధిచెందిన భారత్‌గా రూపుదిద్దేందుకు ఈ ఎన్నికలు కీలకం అవుతాయన్నారు. జాతినిర్మాణంలో భావితరాలపాత్ర ఎంతోకీలకమని ఈ దిశగా మనగమ్యం ఇంకా చేరుకోవాల్సి ఉందని అన్నారు. మహాత్మాగాంధీ ఆశయాలుసిద్ధాంతాలుప్రతి ఒక్కరు అనుసరించాలని మతసామరస్యమే జాతినిర్మాణానికి పునాదివేస్తుందన్నారు. దేశంలో కొత్తగా అగ్రవర్ణ పేదలకు కల్పించిన 10శాతం రిజర్వేషన్ కోటా ఎంతో మేలుచేస్తుందని, ప్రతిభకలిగినచిన్నారులకు నిరుపేద కుటుంబంలో ఉన్నా వారి కలల సాకారానికి వేదిక అవుతుందని కొనియాడారు. గాంధీజీ కలలుకన్న స్వరాజ్యం ఇదేనని అన్నారు.భారత్‌లో అతిపెద్ద మార్పుగా లింగవివక్ష నిర్మూలన, స్త్రీపురుష సమానత్వం సమాన అవకాశాలు, సమానత్వ పరిస్థితులు వంటివి ఏర్పడ్డాయన్నారు. ప్రతి బాలిక ప్రనతి మహిళకు అవకాశాలు వచ్చాయన్నారు. ప్రతి రంగంలోను ఇపుడు భారత్‌లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. బోధనారంగం, సృజనాత్మక కళలు, క్రీడలునుంచి సాయుధ దళాలకు అన్నింటా మహిళల ప్రాతినిధ్యం పెరుగుతున్నదని ఇదొక శుభపరిణామమని కోవింద్ పేర్కొన్నారు. ఈఏడాది జాతిపిత మహాత్మాగాంధీ 150వజయంతిని జరుపుకుంటున్నామని, అలాగే రాజ్యాంగకార్యాచరణ అమలుకు 70వ వార్షికోత్సవం కూడా జరుపుకుంటు నానమని అన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY : Draw No:189 DrawDate on:25/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 996885
2nd Prize Rs.7,000/- 93155
3rd Prize Rs.3,500/-
04855 22957 29948 47052 67380
84336 88094 92032 97614 99536
4th Prize Rs.200/-
2245 2811 3099 3796 4513 7422 7689
8836 9231 9264
5th Prize Rs.100/-
1138 1608 2675 5071 5093 5159 6176
8167 9198 9529
6th Prize Rs.50/-
0011 1779 3257 4263 5370 6867 8690
0348 1875 3347 4320 5439 7066 8760
0611 1973 3369 4364 5653 7130 9065
0892 1983 3399 4418 5784 7205 9102
0996 2020 3410 4419 5788 7268 9155
1034 2101 3413 4423 5992 7321 9276
1074 2252 3424 4455 6039 7431 9572
1084 2294 3494 4577 6264 7495 9598
1130 2393 3847 4590 6358 7780 9610
1139 2464 3848 4608 6504 7812 9966
1330 2574 3951 4675 6519 7819
1463 2898 3967 4692 6594 8020
1509 2928 4156 4853 6667 8217
1585 3066 4163 4900 6747 8384
1688 3234 4251 5029 6793 8449

KUIL SERIES
1st Prize Rs.50,000/- 128962
2nd Prize Rs.7,000/- 71696
3rd Prize Rs.3,500/-
05366 05537 20265 28641 40401
42056 45218 58539 72663 87872
4th Prize Rs.200/-
0063 0684 1170 1947 2250 3660 7319
7441 8132 9745
5th Prize Rs.100/-
0394 3183 3866 4003 5122 5994 6300
7913 7960 9034
6th Prize Rs.50/-
0142 1548 2916 4713 6188 7926 8785
0311 1792 3151 4771 6226 8137 8919
0402 1862 3556 4854 6267 8188 9064
0453 1867 3604 4867 6323 8212 9083
0471 1869 3646 5098 6546 8307 9134
0479 1979 3667 5145 6620 8338 9252
0532 2033 3786 5211 6674 8385 9453
0823 2084 3844 5259 6786 8436 9486
0901 2200 3879 5340 6969 8606 9845
1120 2334 4079 5384 7116 8626 9926
1181 2423 4110 5399 7117 8648
1223 2445 4192 5835 7153 8659
1234 2567 4277 5908 7243 8662
1454 2593 4429 5938 7443 8682
1511 2887 4548 6113 7786 8758

ROSA DEER GOLD FRIDAY : Draw No:189 DrawDate on:25/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 849893
2nd Prize Rs.7,000/- 42880
3rd Prize Rs.3,500/-
03894 07442 11314 24760 28261
28332 56552 74020 89121 99114
4th Prize Rs.200/-
0218 0467 1836 2636 2693 5761 5943
7362 8287 8428
5th Prize Rs.100/-
1133 2506 4037 5438 5461 5756 6399
8678 9175 9537
6th Prize Rs.50/-
0103 1280 3247 4284 5845 7232 8781
0173 1428 3325 4408 6136 7314 9036
0330 1431 3361 4549 6175 7559 9241
0433 1753 3466 4647 6240 7702 9349
0488 1787 3520 4731 6282 7747 9392
0741 1850 3626 4822 6332 7822 9462
0756 1962 3838 4846 6353 7828 9475
0833 2058 3863 4885 6605 7839 9623
0891 2369 3877 5003 6668 7877 9807
0915 2556 4039 5338 6729 8153 9880
1006 2597 4119 5553 6836 8242
1140 2786 4123 5656 6842 8397
1152 2788 4130 5743 6853 8587
1168 2803 4238 5776 6998 8639
1182 2910 4275 5799 7096 8693

DEER SERIES
1st Prize Rs.50,000/- 323643
2nd Prize Rs.7,000/- 74983
3rd Prize Rs.3,500/-
19612 29902 38380 56725 61321
61406 75159 81595 93741 98573
4th Prize Rs.200/-
0083 0542 4261 4476 5372 5493 5660
8091 9018 9931
5th Prize Rs.100/-
0340 2424 3182 3698 3830 3849 4323
6408 6489 8670
6th Prize Rs.50/-
0230 1677 3594 4762 6217 8172 9077
0635 1764 3665 4796 6597 8257 9223
0653 1872 3944 5070 6650 8280 9274
0720 1985 3987 5083 6770 8476 9293
0990 2179 4034 5223 6830 8604 9400
1056 2473 4073 5513 6886 8665 9514
1069 2483 4235 5593 7028 8726 9515
1075 2625 4295 5597 7033 8734 9567
1148 2716 4305 5709 7309 8837 9789
1157 2992 4381 5764 7719 8873 9820
1264 3017 4411 5869 7751 8883
1276 3052 4461 5874 7880 8893
1537 3149 4508 5969 8006 9016
1546 3254 4701 6008 8032 9049
1591 3310 4720 6072 8111 9050

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:189 DrawDate on:25/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 562588
2nd Prize Rs.7,000/- 92204
3rd Prize Rs.3,500/-
26810 33389 42002 57574 74069
75358 76245 83266 94517 98066
4th Prize Rs.200/-
1213 1648 1951 4797 5985 7200 7518
7568 7810 8708
5th Prize Rs.100/-
0327 1331 2501 3827 5930 6473 6684
8405 8661 9184
6th Prize Rs.50/-
0139 1394 2768 4108 6218 7393 9328
0156 1519 2905 4326 6271 7607 9430
0239 1606 3041 4409 6301 7845 9452
0272 1651 3195 5117 6374 7919 9566
0414 1719 3197 5294 6380 8163 9601
0498 1826 3204 5371 6416 8234 9687
0693 1843 3336 5404 6463 8270 9723
0952 1907 3544 5421 6468 8349 9875
0955 1941 3600 5464 6521 8361 9961
1028 1996 3607 5499 6528 8414 9977
1077 2095 3755 5521 6821 8621
1097 2197 3934 5551 6840 8629
1145 2353 3972 5710 6863 8823
1275 2477 4002 5791 7065 9177
1297 2738 4087 5793 7108 9324

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 915185
2nd Prize Rs.7,000/- 81042
3rd Prize Rs.3,500/-
03458 11694 27225 39773 48386
62751 67988 71254 77714 99936
4th Prize Rs.200/-
0297 0672 0798 1308 1705 2818 4852
6197 8907 9999
5th Prize Rs.100/-
1124 3695 4234 4334 4651 5448 6229
6845 8903 9920
6th Prize Rs.50/-
0084 0846 1755 3329 4766 5982 8352
0166 0883 1917 3332 4827 6016 8445
0224 0951 1966 3341 4920 6253 8668
0226 0968 2104 3379 5036 6686 8993
0241 0981 2172 3531 5097 6851 9030
0292 1035 2216 3584 5220 6859 9153
0298 1228 2223 3669 5254 7072 9585
0420 1329 2251 3688 5313 7165 9659
0457 1401 2562 3693 5388 7463 9755
0470 1473 2911 3746 5391 7836 9786
0696 1481 2917 3888 5392 7958
0740 1526 3104 3957 5462 8013
0753 1539 3130 4331 5532 8177
0806 1650 3134 4690 5667 8323
0811 1742 3318 4741 5931 8344

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:189 DrawDate on:25/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 129669
2nd Prize Rs.7,000/- 12303
3rd Prize Rs.3,500/-
11943 21917 26339 39294 47188
51919 52783 60096 83941 92792
4th Prize Rs.200/-
0260 2029 2558 2600 2894 3809 5208
8071 9239 9561
5th Prize Rs.100/-
2994 3636 4092 4280 4357 5589 5682
7166 7920 9761
6th Prize Rs.50/-
0068 1707 3581 4838 6458 7734 8745
0087 1906 3603 4868 6644 7738 9143
0484 1989 3750 5009 6788 7837 9284
0598 2547 3852 5162 6849 7906 9307
0906 2577 3912 5233 6907 7994 9463
1048 2628 3980 5303 6991 8084 9652
1066 2673 4051 5473 7002 8187 9681
1079 2962 4102 5488 7111 8211 9777
1098 3144 4140 5504 7129 8240 9829
1210 3147 4229 5618 7170 8443 9946
1293 3217 4420 5821 7329 8528
1295 3386 4449 6027 7352 8558
1495 3446 4650 6149 7425 8559
1624 3546 4711 6383 7650 8619
1640 3567 4756 6402 7733 8646

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 264366
2nd Prize Rs.7,000/- 74586
3rd Prize Rs.3,500/-
02994 04470 26578 35303 53054
62245 63442 90549 95304 95716
4th Prize Rs.200/-
2122 4143 4233 4550 4754 5468 6487
6670 7202 7762
5th Prize Rs.100/-
0795 1751 2130 2202 3092 4775 6727
7306 7908 8143
6th Prize Rs.50/-
0074 2126 3319 4748 6052 7725 9398
0095 2320 3532 4750 6209 7779 9428
0154 2346 3641 4805 6338 7876 9519
0160 2370 3652 4810 6451 7881 9549
0545 2411 3900 4828 6619 8308 9608
0660 2819 3929 4918 6925 8326 9617
0717 2883 4007 5026 6933 8389 9685
0865 2912 4062 5282 6947 8469 9727
0946 2922 4188 5308 7038 8676 9766
1017 3152 4315 5482 7088 8697 9998
1022 3198 4389 5536 7151 9056
1354 3216 4437 5650 7379 9062
1530 3224 4464 5822 7476 9080
1542 3276 4484 5877 7572 9182
1723 3300 4545 5980 7608 9371

SWARNALAXMI DIAMOND FRIDAY
Draw No:189 DrawDate on:25/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 634485
2nd Prize Rs.7,000/- 27912
3rd Prize Rs.3,500/-
10082 19992 32679 35935 46444
52337 55530 65487 85205 90469
4th Prize Rs.200/-
0323 0415 2219 2229 5201
5604 5620 6690 8126 9357
5th Prize Rs.100/-
0355 2908 3131 4468 4571
5554 7340 7745 7875 8984
6th Prize Rs.50/-
0131 0866 1433 2493 2740 3233 3535 4403 4907 5983 6771 7584 8884 9449 9896
0205 0969 1502 2564 2781 3335 3690 4492 4977 6160 6805 7586 8910 9533 9982
0285 1104 1656 2655 2865 3387 3737 4542 5016 6193 6882 7891 9053 9603
0385 1132 1871 2666 2975 3436 3780 4705 5299 6441 6980 8041 9131 9667
0459 1184 1986 2691 2980 3456 3999 4710 5301 6457 7017 8072 9263 9676
0506 1347 2040 2700 3178 3476 4106 4793 5459 6610 7515 8136 9346 9849
0564 1389 2452 2711 3228 3489 4332 4804 5870 6680 7552 8864 9423 9895


హిందూపురం తహశీల్దారుకు రాష్ట్రస్థాయి అవార్డు



గవర్నర్‌తో అవార్డు అందుకుంటున్న తహశీల్దారు విశ్వనాథ్

హిందూపురం, జనవరి 25 ప్రభాతవార్త: తప్పుల తడకలేని ఓటరు జాబితా రూప కల్పనలో విశేష కృషి చేసిన హిం దూ పురం తహశీల్దారు విశ్వనాథ్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని ఒ క ళా క్షేత్రంలో జరిగిన 9వ జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ నరసింహన్ చేతులు మీదుగా విశ్వ నాథ్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డుతోపాటు రూ. 20 వేల నగదు బహుమతిని కూడా అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

ప్రెసిడెంట్‌మెడల్‌కు ఎంపికైన అడ్డాల వెంకటరత్నం



విజయవాడ సిటీ, జనవరి 25, ప్రభాతవార్త : ఉపముఖ్యమంత్రి హోంశాఖ కార్యాలయపు ప్రత్యేకాధికారి అడ్డాల వెంకటరత్నం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకట రత్నంను ప్రెసిడెంట్‌పోలీస్ మెడల్‌కు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఇఎస్ఎల్ నర సింహన్ చేతులమీదుగా ఈ పతకాన్ని వెంకటరత్నం అందుకుంటారు. ప్రతి ష్టాత్మకమైన ప్రెసిడెంట్ పోలీస్ పతకం సాధించిన వెంకటరత్నాన్ని ఉప ముఖ్య మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అభినందించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో పోలీస్‌శాఖలో వివిధ పోస్టుల్లో పని చేసిన వెంకటరత్నం తనదైన ముద్ర వేసుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి పోలీస్ ఉన్నతాధికారులనుండి సైతం పలుమార్లు ప్రశంసలందుకున్నారు. రాష్ట్ర నిఘావిభాగంలో ఎస్పీగా వుండి ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహిస్తు న్నారు.

గణతంత్ర దినోత్సవ ముఖ్య అతిథిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్‌ఫోసా

న్యూఢిల్లీ, జనవరి 25, ప్రభాతవార్త: 70వ గణతంత్ర దినోత్స వ వేడుకలకు సర్వం సిద్ధమైంది. వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఢిల్లీలో శనివారం నిర్వహించనున్న రిపబ్లిక్‌డే వేడుకల్లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా ముఖ్య అతిథిగా పాల్గొను న్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయన తన సతీమణితో కలిసి ఢిల్లీకి చేరుకున్నారు. అనంతరం ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కువెళ్లి మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులర్పించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా వచ్చిన దక్షిణ ఫ్రికా అధ్యక్షుడు రామఫోసా, భారత్‌తో పలు ఒప్పందాలపై, భారత్‌తో ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చించ నున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ ఒప్పందాలు, వీసా అంశాలు, ద్వైపాక్షిక ఒప్పందాల గురించి కూడా చర్చిస్తారని సమాచారం. శుక్రవారం సాయంత్రం రామఫోసా, ప్రధానమంత్రి నరేంద్రమోడీ భేటీ అయ్యారు. ఆర్మీ పరేడ్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రామఫోసాతో పాటు ఆఫ్రికాకి చెందిన 50మంది ప్రతినిధులు భారత్ పర్యటనలో ఉన్నారు. దాదాపు దశాబ్దం కిందట ఇరుదేశాల మధ్య కుదిరిన రెడ్‌ఫోర్ట్ డిక్లరేషన్ గురించి నేతలు పున: సమీక్షించారు. రామఫోసా, ఢిల్లీలో జరిగే ఓ కార్యక్రమంలో ప్రసంగం చేయనున్నారు. గాంధీ, మండేలా సంబంధాలను కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు.

వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు: జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని ఈ ఏడాది గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. మహాత్మాగాంధీ జీవితాన్ని ప్రతిబింబించేలా శకటాలు సిద్ధం చేశారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి,అతిథులకోసం ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ గ్యాలరీలు ఏర్పాటు చేశారు. అయితే గణతంత్ర దినోత్సవం నాడు ఢిల్లీలో వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

సెలబ్రిటీ నిందితుడు నీరవ్ మోడీ

- భవంతి అక్రమ కట్టడం
- కూల్చివేత పనులు మొదలెట్టిన జిల్లా యంత్రాంగం



రాయ్‌గఢ్, జనవరి 25: రూ. 13 వేల కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంలో నిందితుడైన నగల వ్యాపారవేత్త, నీరవ్‌మోడీకి చెందిన విశాలమైన భవంతిని మహారాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం కూల్చివేస్తున్నది. మహారాష్ట్రలోని అలిబాగ్‌లో సముద్రానికి అభిముఖంగా విస్తరించి ఉన్న ఈ భవంతిని ప్రభుత్వ యంత్రాంగం అక్రమ నిర్మాణమని నిర్ధారించారు. దాదాపు వంద కోట్ల విలువైన, 33వేల చదరపు అడుగుల సువిశాలమైన, విలాసవంతమైన ఈ బంగ్లాలో నీరవ్‌మోడీ పలువురు ప్రముఖులకు ఆతిథ్యం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలతోపాటుగా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జడ్) నియమాలను ఉల్లంఘించి ఈ భవనాన్ని అక్రమంగా నిర్మించారని రాయ్‌గఢ్ కలెక్టర్ సూర్యవంశీ పేర్కొన్నారు. 70వేల చదరపు అడుగుల మేర విస్తరించి ఉన్న ఈ భవంతి గ్రౌండ్ ప్లస్ వన్‌గా పాక్షికంగా నిర్మించారు. చుట్టూ పటిష్టమైన లోహపు కంచెను ఏర్పాటు చేయడంతోపాటు భారీఎత్తున సెక్యూరిటీ గేటు కూడా ఏర్పాటు చేశారు. కాగా జిల్లా యంత్రాంగం ఈ భవనాన్ని కూల్చివేసే ప్రక్రియను ఇంతకుముందే చేపట్టింది. ముంబై నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిహిం బీచ్ వద్ద ఉన్న ఈ భవనంతోపాటు మరో 58 ఇతర కట్టడాలు కూడా అన్ని విధాలా పర్యావరణ నిబంధనలను అతిక్రమించాయి.

2009లో ఓ స్వచ్ఛంద సంస్థ శంభురాజే యువ క్రాంతి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన మేరకు బొంబాయి హైకోర్టు జారీ చేసిన ఆదేశం మేరకు జిల్లా యంత్రాంగం కూల్చివేత ప్రక్రియను చేపట్టింది. రాయ్‌గఢ్‌లోని బీచ్‌లలో అక్కడక్కడ ఏర్పాటైన చిన్నచిన్న గ్రామాలు ఉన్న ప్రాంతాలు ఉన్న హై టైడ్, లో టైడ్ జోన్ల నియమాలను ఉల్లంఘించి చేపట్టిన అక్రమ భవనాలు, హోటళ్లు, రిసార్టులపై చర్యలు చేపట్టాలని ఆ స్వచ్ఛంద సంస్థ హైకోర్టు పిల్ దాఖలు చేసింది. కాగా, అక్రమ నిర్మాణాల కూల్చివేత పనులను జిల్లా యంత్రాంగం మొదలుపెట్టిందని శంభురాజే యువ క్రాంతి సంస్థ రాష్ట్ర చీఫ్ సురేంద్ర ధావలే తెలిపారు. కాగా, పరారీలో ఉన్న నీరవ్‌మోడీకి చెందిన భవంతితోపాటు మిగతా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసిందని, ఆ దృష్ట్యా ఈ భవంతి కూల్చివేతను ఆపాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది. ఆ తర్వాత ఆ భవనంలోని విలువైన వస్తువులను సేకరించాక ఆ భవనాన్ని ఇడి జిల్లా యంత్రాంగానికి అప్పగించింది. కాగా, ఈ భవనం విలువ దాదాపు రూ. 100 కోట్లు ఉంటుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అంచనా వేసింది. అలియాబాగ్‌లో నీరవ్‌మోడీ బంధువు, పిఎన్‌బి కుంభకోణంలో సహనిందితుడు మెహుల్ చోక్సీకి కూడా ఓ విలాసవంతమైన భవంతి ఉన్నది. నీరవ్‌మోడీ విదేశాల్లో తలదాచుకుని అరెస్టు నుంచి తప్పించుకుంటుండగా, మెహుల్ చోక్సీ తన భారతీయ పౌరసత్వాన్ని వదులుకోవడమేకాక, పాస్‌పోర్టును అంటిగ్వాకు అప్పగించేశాడు. తనను భారత్‌కు అప్పగించే ప్రక్రియ నుంచి తప్పించుకోవడానికే చోక్సీ ఈ ఎత్తుగడ వేశాడు.

భూపేందర్‌సింగ్ ఇంటిపై సిబిఐ దాడులు

న్యూఢిల్లీ, జనవరి 25: హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్‌సింగ్ హుడా ఇంటిపై సిబిఐ అధికారులు దాడులు చేసారు. శుక్రవారం న్యూఢిల్లీలోని పంత్‌మార్గ్‌లో ఉన్న ఆయన నివాసంపై దాడులు చేసారు. స్థల వివాదం కేసులో సిబిఐ ఈ దాడులకు పాల్పడినట్లుగా తెలుస్తోంది. భూపేందర్‌సింగ్ అక్రమంగా స్థలాలను కేటాయించారనే అభియోగంపై నమోదైన కేసు విచారణలో భాగంగా దాడులను చేసినట్లు సిబిఐ అధికారి ఒకరు తెలిపారు. భూపేందర్‌సింగ్‌కు చెందిన దాదాపు 30 స్థలాల్లో శుక్రవారం ఏకకాలంలో దాడులు చేసారు. ఇందులో ఛండీఘర్, రోహతక్, గురుగ్రామ్, మొహాలి వంటి స్థలాలు ఉన్నాయి. అక్రమంగా స్థలాలను కేటాయించిన ఈ కేసులో భూపేందర్‌సింగ్‌తోపాటు పరిపాలనాధికారి టి.ఎస్.గుప్తపై కూడా సిబిఐ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసుపై ప్రజలు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు గురుగ్రామ్‌లోని మొత్తం 1,417 ఎకరాల స్థలం అక్రమంగా 2009-2012 మధ్య కేటాయించారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులుగా ఉన్నారు. ఈ కేసుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కూడా కేసును నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టం కింది ఇడి ఎఫ్‌ఆర్‌ఐని నమోదు చేసింది. గత సంవత్సరం నవంబర్‌లో హర్యానా గవర్నర్ సత్యదేవ్ నారాయణ ఆర్య భూపేందర్‌పై విచారణ జరిపేందుకు అనుమతినిచ్చింది.

లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఏకే మళ్లీపట్టం!

- ఫస్ట్‌పోస్ట్-ఇప్సాస్‌సర్వే



న్యూఢిల్లీ, జనవరి 25: లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఆధ్వర్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు స్పష్టమైన మెజార్టీ ఉందని తాజా సర్వే ఒకటి వెల్లడించింది.

ఆంగ్ల ఆన్‌లైన్ పత్రిక ఫస్ట్‌పోస్ట్ ఇప్సాస్ వెల్లడించిన సర్వేలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ కూటమికే విజయావకాశాలున్నట్లు వెల్లడించాయి. ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, ప్రచారసరళి, రాజకీయంగా ఎంచుకునే అంశాలు వంటివి ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉందని చెపుతున్నాయి. ఎక్కువగా అభివృద్ధివైపే సర్వేలోప్రజలు మొగ్గు చూపించినట్లు వెల్లడించాయి. మొత్తం 34,470 మంది వ్యక్తులను 291 వార్డులు, 690 గ్రామాలు, 57 సామాజిక సాంస్కృతి ప్రకాంతాలనుంచి సేకరించాయి. మొత్తం 60 శాతం పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఉన్నాయి. 23 రాష్ట్రాల్లోనిక 285 జిల్లాల్లో ఈ సర్వే చేసినట్లు వెల్లడించింది. బిజెపి కూటమికి 52.8శాతం మొగ్గుచూపిస్తే 26.8శాతం కాంగ్రెస్ మహాఘట బంధన్‌వైపు ఆసక్తి చూపించారు. ఇక ప్రధానమంత్రిగా ఎవరిని ఇష్టపడతారన్న అంశంపై మొదటిస్థానం నరేంద్ర మోడీకి రాగా రెండోస్థానంలో రాహుల్‌గాంధీ, మూడోస్థానంలో మమతా బెనర్జీ, నాలుగు మాయావతి, ఐదోస్థానం ప్రియాంకగాంధీ, ఆరోస్థానంలో హెచ్‌డి దేవేగౌడలు నిలిచారు. మరికొందరు ఇప్పటికిప్పుడు చెప్పలేమని, వీరిలో ఎవ్వరూ కాదని కొందరు, ఇతరులపై కొందరు చెప్పారు. 53శాతం మంది ప్రధానికే పట్టంకట్టారు. ఎక్కువగా ధరలపెరుగుదల, శాంతిభద్రతలు, ఉపాధి అవకాశాలు, అవినీతి, మౌలిక వనరులు, సంపద వ్యత్యాసాలు, అసమా నత్వం, అందుబాటులో హెల్త్‌కేర్, అందుబాటులోవిద్య, సమ్మిళిత వృద్ధి, మతసామరస్యం, ఇంధన ధరలు ప్రధాన అంశాలుగా ఈ సర్వే సాగింది. ఈసారి సార్వత్రిక ఎన్నికలకు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ కూటమివైపే మొగ్గ చూపిస్తున్నారు. మహాఘటబంధన్ అంటే కాంగ్రెస్ ఇతర పార్టీల కూటమికి రెండో స్థానంలో నిలిచింది. అయితే పోటీ మాత్రం తీవ్రస్థాయి లోనే ఉంటున్నది. సర్వేలో ఎక్కడచూసినా ఇటీవలికాలంలో కాంగ్రెస్ ఇతర కూటమి పార్టీలు బిజెపిని వెంటాడుతున్నాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలే ఉదాహరణ.

హర్యానా ఆహార నిర్వహణ సంస్థను సందర్శించిన బృందం

హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త : హర్యానాలోని సోనేపట్ వద్ద గల భారత ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ ఆహార టెక్నాలజీ వ్యవస్థాపకత, నిర్వహణ సంస్థ (ఎన్‌ఐఎఫ్‌టిఇమ్)ను రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారధి నేతృత్వంలోని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక సహకారం అందించే విషయంపై ఎన్‌ఐఎఫ్‌టిఇమ్ వైస్ ఛాన్సలర్, ఇతర అధికారులతో చర్చించారు. భారత ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రపంచ సంస్థలకు ధీటుగా ఉండాలని ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఆహార ఉత్పత్తుల టెక్నాలజీ, నిర్వహణకు సంబంధించి పలు కార్యక్రమాలను చేపడుతోంది. విద్యార్థులకు బీటెక్, ఎంటెక్ తదితర కోర్సులే కాకుండా అంకుర సంస్థల వ్యవస్థాపకులకు నెల రోజుల బిజినెస్ ఇంక్యూబేషన్‌లో శిక్షణ ఇవ్వడం కూడా సంస్థ కార్యక్రమాల్లో ముఖ్యమైనది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన ఆహార శుద్ధి పరిశ్రమలకు సాంకేతిక సహకారం అందించేందుకు ఈ సంస్థ సమ్మతి తెలియచేసింది.

ఉత్తమ సేవలందించిన పోలీసులకు పతకాలు

న్యూఢిల్లీ,జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత పోలీస్ మెడల్స్‌కు తెలుగు రాష్ట్రాల అధికారులు పలువురు ఎంపికయ్యారు. వివిధ విభాగాల్లో 32 మంది తెలుగు అధికారులకు పోలీస్ మెడల్స్ లభించాయి. హైదరాబాద్‌లో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎంమధుసూధనరెడ్డికి రాష్ట్రపతి మెడల్ దక్కింది. ఆంధ్రప్రదేశ్లఓని విశాఖకు చెందిన ఇంటిలిజెన్స్ ప్రత్యేక విభాగం ఎస్పీ అడ్డాల వెంకటరామారావు, డిఎస్‌పి కింజారపు వెంకట రామకృష్ణప్రసాద్ రాష్ట్రపతి పోలీస్ మెడల్స్‌కు ఎంపికయ్యారు. సిఆర్‌పిఫ్ విభాగంలో సదరన్ సెక్టార్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ జిహెచ్‌పి రాజు కూడా రాష్ట్రపతి మెడల్‌ను పొందారు.

ఆంధ్రప్రదేశ్ అధికారులు వీరే : ఇంటిలిజెన్స్ ఎస్‌పి ఎస్ హరికృష్ణ విజయ వాడ, వరుపుత సత్తిరాజు రాజమహేంద్రవరం డిఎస్‌పి, ఎస్సీఎస్టీసెల్ ఎస్పీ కొత్తపల్లి శ్యామ్ వినోద్‌కుమార్, కర్నూలు, తిరుపతి ఇంటిలిజెన్స్ డిఎస్‌పి కల్లా జనార్ధనరావు, విశాఖ ఎపిఎస్‌పి అదనపు కమాండెంట్ పాలేటి మోహన్ ప్రసాద్, హైదరాబాద్ గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ పెనుమూడి కిరణ్‌కుమార్, విజయవాడ పోలీస్‌సెల్ ఇన్‌స్పెక్టర్ వెన్నపూస వేణు గోపాల్‌రెడ్డి, పోలీసు శిక్షణా కళాశాల బండారురాజశేఖర్, ఒంగోలు, మంత్రి ప్రగడ వెంకట గణేశ్ ఎసిబి ఇన్‌స్పెక్టర్ విశాఖ, రోడ్‌సేఫ్టీ పెట్రోలింగ్ బంగారు పాళయం ఎస్ఐ నటేష్ గుణశేఖర్, షేక్‌ముస్తాక్ అహ్మద్ బాసా ఎఆర్ఎస్ఐ ఎస్ఎఆర్ సిపిఎల్ హైదరాబాద్, విశాఖ హెడ్‌కానిస్టేబుల్ గండవరపు వెంకట రామారావు, ఎఆర్ హెడ్‌కానిస్టేబుల్ విజయవాడ సిటీకి చెందిన గోపిశెట్టి సుబ్బారావు, పోరంకి ఎస్ఐబి హెడ్‌కానిస్టేబుల్ ఇంజారపు వీర వెంకట సత్యసాయి ప్రకాష్, విజయవాడ రైల్వేపోలీస్ కానిస్టేబుల్ భోగాడి వెంకటేశ్వరరావులు ఎంపికయ్యారు.

జోషి, అద్వానీ పోటీ చేస్తారా?

న్యూఢిల్లీ, జనవరి 25: బిజెపి వృద్ధనేతలు ఎల్‌కె అధ్వాని, మురళీ మనోహార్ జోషిలు ఈ సారి ఎన్నికల్లో పోటీచేస్తారా అంటే పార్టీ వర్గాలు మాత్రం వారి నిర్ణయం వారి అభిమతం మేరకే ఉంటుందని చెపుతున్నాయి. 2019 లోక్‌భ ఎన్నికల్లో వీరిద్దరిపోటీపై ఇపుడు రసవత్తర చర్చ కొనసాగుతున్నది. ఎల్‌కె అధ్వాని గుజరాత్‌లోని గాంధీనగర్‌నుంచి పోటీచేసారు. మురళీమనోహార్‌జోషి వారణాశి నియోజకవర్గాన్ని ప్రధాన మంత్రికోసం వదిలి ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌నుంచి పోటీచేసి గెలిచారు అయితే పార్టీ నియమాలప్రకారం 75 ఏళ్లకుపైబడినవారికి ఎలాంటి పదవులు ఉండబోవన్నది మాత్రం వీరిని వెంటాడుతోంది. మాజీ కేంద్ర మంత్రులు ఇద్దరూ ఇపుడు బిజెపిలో ఎవరికీ చెందనివారుగా కొనసాగుతుండటాన్ని కొందరుసీనియర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. మరో ఇద్దరు సీనియర్ నాయకులు సుష్మస్వరాజ్, ఉమా భారతిలు ఇద్దరూ కూడా ఎన్నికల్లో పోటీచేయకూడదని నిర్ణయించుకున్నారు. అయితే బిజెపి మాత్రం వారి నిర్ణయానికే వదిలివేస్తున్నట్లు వెల్లడించారు. 91 ఏళ్ల అధ్వాని, 84 ఏళ్ల జోషిలు ఇద్దరూ ఎన్నికల్లో పోటీచేయాలని కోరుకుంటే పార్టీకి ఎలాంటి ఇబ్బందిలేదన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. అయితే పార్టీ ఏది కోరితే అదే చేస్తామని జోషి పేర్కొంటున్నట్లు ఆయన అనుయాయులు చెపుతున్నారు. 2014లో అద్వాని, జోషి, శాంతకుమార్, బిసి ఖండూరిలు ఎన్నికల్లో గెలిచినా ప్రధాని నరేంద్రమోడీప్రభుత్వంలో బెర్తులు లభించలేదు. మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి, అద్వాని జోషిలను కొత్త మార్గదర్శక మండలిలి సభ్యులుగా నియమించారు. అయితే వీరి పాత్ర కేవలం సలహాలకు మాత్రమే పరిమితం అవుతుంది. గడచిన నాలుగేళ్లలో ఈకమిటీ ఒక్కసారి కూడా సమావేశం అయిన సందర్భాలులేవు. అయితే అద్వాని ఈ సారి లోక్‌సభ స్పీకర్‌గా రావచ్చన్న భావన వ్యక్తం అవుతున్నది. సుమిత్రామహాజన్‌స్థానంలో ఆయనకు ఈ సారి అవకాశం కల్పించవచ్చని వచ్చే సారి మంత్రివర్గంలో వారికి వయోపరిమితి మీరినందున వారిని రాజ్యాంగబద్ధమైన పదవుల్లో నియమించే అవకాశం ఉందని అంచనా. జోషి ఇప్పటికే పార్లమెంటరీ అంచనాల కమిటీలో పనిచేసారు. ప్రభుత్వ విధానాలపై ఆయన వేసిన ప్రశ్నలు ప్రభుత్వానికిసైతం ఇబ్బంది తెచ్చిపెట్టాయి. వారిని పక్కనపెట్టారన్న అసంతృప్తి సీనియర్లలో ఎంతో నెలకొని ఉంది. అయితే ఆ అసంతృప్తి పార్టీకిసైతం ఇబ్బందులు తెస్తోంది. బీహార్‌లో బిజెపి ఓటమితర్వాత అద్వాని, జోషి, యశ్వంత్‌సిన్హాలు బిజెపి నాయకత్వంపై ప్రశ్నలు సంధించారు.

కనీసం జోషి, కల్‌రాజ్‌మిశ్రాలు వంటి వారిని పార్టీ నిర్లక్ష్యం చేసిందని, విస్మరించిందని, అదేసమయంలో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ రాజకీయాల్లోనికి ప్రియాంకగాంధీ ప్రవేశించడంతో ఈసారి యుపి రాజకీయాల్లో కాంగ్రెస్‌జోష్ పెరుగుతుందని చెపుతున్నారు. దీనితో ఇపుడు బిజెపి అసంతృప్తనేతలు, తిరుగుబాటు నేతల ప్రభావంతో అక్కడ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చినట్లవుతుందని బిజెపి మేధోమధన వర్గం భావిస్తోంది. ఇపుడు ఈ సీనియర్లను ఎలా బుజ్జగించాలన్నదే పార్టీ పెద్దల ప్రధాన కార్యాచరణగా ఉంది.

అయోధ్య కేసు విచారణ ధర్మాసనంలో మార్పులు

రామ జన్మభూమి వివాదం విచారణకై నూతన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు

న్యూఢిల్లీ: రాజకీయంగా ఎంతో సున్నితమైన అయోధ్య రామజన్మభూమి కేసు వివాదంపై దాఖలైన పిటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తులతో నూతన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. అయోధ్య వివాదంపై తొలుత ఏర్పాటు చేసిన రాజ్యాంగ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ మార్పులు చేశారు. బెంచ్‌లో ఇప్పుడు ఉన్న ఇద్దరు న్యాయమూర్తుల స్థానంలో మరో ఇద్దరిని నియమించారు. తొలుత పేర్కొన్న ధర్మాసనంలో సభ్యులుగా ఉన్న జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ యుయు లలిత్ స్థానంలో కొత్తగా జస్టిస్ భూషణ్, జస్టిస్ నజీర్‌లను తీసుకున్నట్లు ప్రకటించారు. అయితే జస్టిస్ యుయు లలిత్ మాత్రం గతంలో అయోధ్య వివాదానికి సంబంధించిన కేసులో లాయర్‌గా ఉన్నందున... తాను ఈ ధర్మాసనంలో కొనసాగలేనని చెప్పడంతో ఆయన స్థానంలో వేరేవారిని తీసుకున్నారు.

తాజా నిర్ణయంతో జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ బాబ్డే, జస్టిస్ భూషణ్, జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ నజీర్‌లు సభ్యులుగా ఉంటారు. అలాగే ఈ ధర్మాసనం జనవరి 29నుంచి అయోధ్య వివాదంపై విచారణ చేపట్టనుంది. ఆరోజు విచారణ ఏవిధంగా జరగాలో నిర్ణయిస్తారని తెలుస్తోంది. ఈ వివాదానికి సంబంధించిన పత్రాలు ఉర్దూ, పార్శీ భాషలో ఉండటంతో వాటిని అనువదించి చూస్తున్నారు. కొన్ని ముస్లిం సంఘాల డిమాండ్ మేరకు ఈ ధర్మాసనంలో ముస్లిం న్యాయమూర్తిని నియమించినట్లు తెలుస్తోంది. ఆయన గతంలో కూడా ఈకేసుపై విచారణ జరిపిన ధర్మాసనంలో ఉన్నారు.

ప్రియాంకరాక ఆలస్యానికి కారణం ఇదే!

వివరణ ఇచ్చిన ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్

భువనేశ్వర్, జనవరి 25: తన సోదరి ప్రియాంక గాంధీ రాజకీయాల్లోనికి ఆలశ్యం గానే వచ్చారని, పిల్లలకారణంగానే ఆమె ప్రజాజీవితంలోనికి రావడానికి కొంత వ్యవధి పట్టిందని రాహుల్ గాంధీపేర్కొన్నారు.ఆమెను పార్టీ రాజకీయాల్లోనికి వచ్చేవిధంగా చేసిన నిర్ణయం హడావుడిగా చేసింది కాదని, గడచిన పది రోజుల్లోనే నిర్ణయం తీసుకుని హడావుడిగా యుపి కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించారన్న మీడియా వార్తలు నిరాధారమని పేర్కొన్నారు. కొన్నేళ్లక్రితమే తాను ప్రియాంకను రాజకీయాల్లోనికిరావాలని కోరానని, అయితే ఆనాడు తన పిల్లలు మరీ చిన్నవారని పెద్దయ్యాక ఆలోచించవచ్చని సున్నితంగా తిరస్కరించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ మేధావులతో మాట్లాడుతూ ఆమె పిల్లలు ఇపుడు పెద్దవాళ్లయ్యారని, ఒకరు యూనివర్సిటీ చదువులకు వెళ్లారని, మరొకరు వర్సిటీ విద్యకు చేరరవవుతున్నారని అందువల్ల ఇపుడు అంతగా సమస్యలుండకపోవచ్చన్న భావనతోనే మళ్లీ ఆమెతో చర్చలు జరిపానన్నారు. సోదరితో తనకు ఎప్పుడూ అవినాభావ సంబంధాలున్నాయని, ప్రతి ఒక్కరూ తామంతా సుసంపన్న కుటుంబంనుంచే వచ్చామని చెపుతున్నారని, తాము తలుచుకున్నదంతా సులువేనని భావిస్తున్నారని అన్నారు. వాస్తవానికి తాము సులువుగా జీవించిన వాళ్లమేమీ కాదని, తన తండ్రి,తన నాయనమ్మను హత్యచేసినతర్వాత అనేక రాజకీయ పోరాటాలు జరిగాయని గాంధీ పేర్కొన్నారు. సంక్లిష్టపరిస్థితులను సైతం తట్టుకుని ముందుకు వెళ్లామని అందువల్లనే తామిద్దరం మరింతగా ప్రేమాభిమానాలతో ఉంటామని పేర్కొన్నారు. తనకు ఏది కావాలని కోరితే అది ఇవ్వడానికి తానెప్పుడూ సిద్ధమేనని, రాజకీయంగా ఇపుడు రావడం వల్ల పార్టీకేకాకుండా వ్యక్తిగతంగా తనకు సలహాలు సూచనలిచ్చేందుకుసైతం ఇద్దపెద్దలతోపాటు ప్రియాంక కూడా కీలకం అవుతారని ఆయన పేర్కొన్నారు. ఒడిశాలో ప్రియాంక ప్రచారం చేస్తారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ ఎక్కడినుంచి ప్రియాంక ప్రచారంభిస్తారన్నది నిర్ణయించాల్సి ఉందని, ఇప్పటివరకూ నిర్ణయం కాలేదన్నారు. బిజెపి, బిజెడి నమూనాలన్నీ ఒక్కటేనని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌లపై విమర్శలు దాడిచేసిన రాహుల్ ఈ రెండు ప్రభుత్వాలు ప్రజలను కలుసుకునేందుకే భయపడుతున్నాయని పేర్కొన్నారు.

వార్త

మీరు గౌరవాన్ని కోరుకుంటే ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు.

- శామ్యూల్

ఇంకుతున్న నీళ్లు, తల్లడిల్లుతున్న జనం

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడతెగక పారు ఏరు....' ఉన్న చోట ఎంపిక చేసుకొని ఉండమాన్నారు సుమతీ శతకకారుడు. బర్రెపోతే కానీ పాడి సంగతి తెలియందం టారు. అలాగే బావి ఎండితే కానీ నీటి సంగతి తెలి యదు. పాలకుల అసమర్థత, కొందరి అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యం, ముందుచూపు లేకపో వడం, ప్రకృతి సహాయనిరాకణ తోడుకావడంతో దేశ వ్యాప్తంగా కోట్లాది మంది గుక్కెడు మంచినీళ్లకు పడరాని పాట్లు పడుతున్నారు.అందుబాటులో ఉన్న కలుషిత నీరు తాగి రోగాలబారినపడుతున్నారు. దాదాపు 36 వ్యాధులు కేవలం జలకాలుష్యం వల్లనే వస్తున్నట్లు డాక్టర్లు చెప్తు న్నారు.గత డెబ్బైఏళ్ల స్వాతంత్య్రంలో ఎంతో సాధించా మని గొప్పలు చెప్పుకుంటున్న పెద్దలు ఇప్పటికీ ప్రజ లందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచి నీరు అందించలేని దుర్భర పరిస్థితిలో ఉన్నాం. ఒక్క మనదేశంలోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో మంచినీటి సమస్య రోజురోజుకు విస్తరిస్తున్నది. గత ఏడాది ఐక్యరాజ్యసమితి మంచినీటి సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని గురించి పదేపదే వక్కాణించిం ది. 2018 నుంచి 2028 వరకు పదేళ్లపాటు సమ్మిళిత అభివృద్ధికోసం జలాలు అనే నినాదంతో నీటి నిర్వహణ తీరుతెన్నులకు ప్రాధాన్యత ఇవ్వాలని 2016 డిసెంబరు లోనే నిర్ణయించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు డెబ్బై కోట్ల మందికిపైగా తాగడానికి గృహావసరాలకు సురక్షిత మైన నీరు లభించడం లేదని, గత్యంతరం లేనిపరిస్థితిలో మరోదారిలేక కలుషిత నీరు తాగి రోగాలపాలవుతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. భూమిపై సుమారు 70శాతం సముద్రాలు, నదుల రూపంలో నీరు నిండిఉంది. దాదాపు 140 కోట్ల ఘనకిలోమీటర్ల నీటి పరిమాణం ఉన్నట్లు కూడా నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇంత పెద్దమొత్తంలో నీరు ఉన్నా రెట్టింపు జనాలకు అవసరాలు తీర్చే వనరులున్నా గుక్కెడు మంచినీటి కోసం ప్రజలు పడుతున్న పాట్లు అన్నీఇన్నీ కావు. నీటి లభ్యత దేశాల మధ్య,ప్రాంతాల మధ్య మారుతుండటం వల్ల కూడా సమస్య నానాటికీ జటిలమ వుతున్నది. భారతదేశంలో ప్రవాహ రూపంలో 1870 ఘనకిలోమీటర్ల దాదాపు స్థిరమైన పరిమాణమనే చెప్పొ చ్చు. 1951లో జనాభా 36 కోట్లు ఉన్నప్పుడు సగటు తలసరి నీటిలభ్యత ఐదువేలనూటడెబ్బైఆరు ఘనమీటర్లు. 2017 నాటికి జనాభా 135 కోట్ల 30 లక్షలకుచేరుకోగా తలసరి నీటిలభ్యత 1382 ఘనమీటర్లకు తగ్గిపోయింది. ఇదే అంచనా ప్రకారం జనాభా పెరిగితే 2050 నాటికి 164 కోట్లకు చేరుకుంటుందని, అప్పుడు నీటి లభ్యత 1100 ఘనమీటర్లకు తగ్గిపోతుంది. అయితే 1700 ఘనమీటర్లు కంటే తక్కువ ఉన్న ప్రాంతాలను నీటిఒత్తిడి ప్రాంతాలని, వెయ్యి ఘనమీటర్లు తక్కువ ఉన్న ప్రాంతా లను నీటి కొరత ప్రాంతాలని ఇప్పటికే ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఆ లెక్కల ప్రకారం పరిశీలిస్తే దేశంలో ఇప్పటికే నీటి ఒత్తిడిగల స్థాయికి అనేక ప్రాంతాలు చేరుకున్నాయి. భవిష్యత్‌లో జనాభా పెరిగి నీటి కొరత ప్రమాణాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయా రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలు ఇలాంటి పరిస్థితినే ఎదు ర్కొంటున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేసి కాళేశ్వర ఎత్తిపోతల పథకం యుద్ధప్రాతి పదికపై చేపట్టడం ఆహ్వానించదగ్గపరిణామం. ఈ పథకం పూర్తి అయితే కొత్త ఆయకట్టు స్థిరీకరణ కలిపి దాదాపు 35 లక్షల ఎకరాలకుపైగా సాగుకు నీరు లభ్యమయ్యే అవకాశాలున్నాయి. దీనితోపాటు పరిశ్రమలతోపాటు అనేక గ్రామాలకు తాగునీరు అందించనున్నది. అన్నింటికంటే ముఖ్యంగా దాదాపు తెలంగాణాలోని ఏడెనిమిది జిల్లాల్లో భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రాంతంలో పోలవరం ప్రాజెక్టు కూడా చాలా వరకు నీటి దాహార్తిని తీర్చనున్నది. ఉభయ రాష్ట్రాల్లో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి అయితే చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుందనినిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశవ్యాప్తంగా కూడా ఈ సమస్యను పరిష్కరించడానికి ఏనాడో డాక్టర్ కె.ఎల్ రావు గంగానదీ జలాలను కావేరికి మళ్లించడానికి 'గంగా కావేరి' అనుసంధాన పథకాన్ని రూపొందించారు. అంత కంటే ముందు 4,200 కిలోమీటర్ల పొడవైనహిమాలయ ప్రాంత కాలువను 9300 కిలోమీటర్ల పొడవైన ద్వీపకల్ప కాలువతో అనుసంధానం చేయడానికి కెప్టెన్ దస్తూర్ 'గార్లాండ్ కాలువ' పథకాన్ని రూపొందించారు. కానీ ఆనాటి పాలకులు వీటిపై అంతశ్రద్ధ చూపకపోవడంతో మరుగునపడిపోయాయి. మారుతున్న వాతావరణ పరిస్థి తులతో ప్రకృతి చేస్తున్న బీభత్సంతో కొన్ని ప్రాంతాలు అతివృష్టితోనూ, మరికొన్ని ప్రాంతాలు అనావృష్టితోనూ అల్లాడిపోతున్నాయి. ఈ పరిస్థితిని దాటించేందుకుతాత్కా లిక పథకాలు రూపొందించేకంటే శాశ్వత పరిష్కార మార్గం వైపు పాలకులు అడుగులు వేయాల్సిన సమయ మిది. ఇప్పటికే ఉభయరాష్ట్రాల్లో అడుగంటిపోయిన భూగర్భజలాలను అనేక రసాయనికాలు కలుషితం చేస్తు న్నాయి. గతంలో ఫ్లోరైడ్ కేవలం నాలుగు జిల్లాలకే పరి మితంకాగా ఇప్పుడు ఉభయరాష్ట్రాల్లోని మూడునాలుగు జిల్లాల్లో తప్ప మిగతా అన్ని జిల్లాకు విస్తరించింది. స్టానియంతోపాటు సిలికన్ కూడా మంచినీటిలో ఉన్నట్లు బయటపడింది. ఇక ఫ్లోరైడ్ బాధితుల గురించిప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కాళ్లు, చేతులు వంకర, నడుం వంగిపోయి దాదాపు అంగవికలురుగా మారిపోతున్నారు. రానురాను పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చి జలకాలుష్యం మానవ జీవనాన్నే కాటువేసే పరిస్థితికి చేరుకున్నది. పాలకులు ఈ విషయంలో మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కారంవైపు అడుగులు వేయాలి.

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఒంటరిగా రాజకీయాలు చేయలేరనేందుకు పార్టీ తూర్పు ఉత్తర్‌ప్రదేశ్ వ్యవహారాలను ప్రియాంకా గాంధీకి అప్పగించడమే నిదర్శనం.



సుమిత్రా మహాజన్
లోక్‌సభ స్పీకర్

బిజెపి నేతలు మతం, కులం, ప్రాంతాల పేరిట విద్వేషాల్ని ప్రచారం చేస్తున్నారు. హిందూ, ముస్లింలు పరస్పరం కొట్టుకునేలా చేస్తున్నారు.



రాహుల్ గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రజావాక్కు

మోడీకి మేలు చేయడానికే..

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడిని ఓడించి మోడీకి మేలు కలిగించాలనే లక్ష్యంతో వై.యస్.ఆర్.సి.పి టి.ఆర్.ఎస్ ఏకమవుతున్నాయి. ఇటీవల తెలంగాణా అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కూడా ఇలానే జరిగింది. కె.సి.ఆర్‌ను ఓడించాలని కాంగ్రెస్ టి.డి.పిలు కలిసి పనిచేసాయి. అయితే దేశ ప్రయోజనాల కోసం ప్రజలకు మేలు చేయడం కోసం ఎంత మంది చేతులు కలిపినా ఎన్ని పార్టీలు ఏకమయినా తప్పులేదు. అంతేకాని ప్రత్యర్థులపై ఆధి పత్యం చెలాయించడం కోసం వారిని ఎన్నికలలో ఓడించడం కోసం కలిసి పనిచేయడం సరికాదు..

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

మోడల్ స్కూళ్లకు నిధులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌కు పూర్తిస్థాయిలో ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం ఉంది. మోడల్ హై స్కూల్స్ భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. 100 శాతం విద్యార్థులు అడ్మిషన్లు పొంది ఆంగ్లమాధ్యమంలో ఉచిత విద్యను అందించే ఈ సెకండరీ పాఠశాలలకు కూడా ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వీటి నిర్వహ ణపై విధాన నిర్ణయాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని 164 ఆదర్శ పాఠశాలలు వీటికి అనుబంధంగా నడుపుతున్న వసతి గృహాలు ప్రభుత్వమే తమ ఆధీనంలోకి తీసుకొని ఇందులో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బందికి సర్వీసు నిబంధనలు అమలు చేయాలని శాసనమండలి సభ్యులు చేసిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలి.

-బి.సురేష్, శ్రీకాకుళం

శ్రోతలకు అవకాశం కల్పించాలి

ప్రతి టివీ న్యూస్ ఛానెల్ ఉదయం సాయంత్రం డిబేట్ లనునిర్వహించి, తమ అనుకూలమైన భావాలతో అసత్యా లు ప్రచారం చేస్తున్నవి. సమన్యాయం పాటించక ఛానెళ్లు తమ ముద్రలను చూపుతున్నాయి. డిబేట్‌లలో విశ్లేషకు లంటూ పేర్కొనేవారు నిష్పాక్షికంగా మాట్లాడక తమ పైత్యాన్ని వెళ్లకక్కుతున్నారు. వారు ఏ భావాలకు చెందని వారు ఉంటే మంచిది. ముఖ్యంగా వామపక్ష భావాలతో కరడుగట్టినవారు విశ్లేషకులనడం హాస్యాస్పదంగా ఉంటుం ది.శ్రోతలకు కూడా అవకాశం ఫోన్‌లో అనుమానాల నివృత్తి కల్పిస్తే మంచిది. కనీసం చర్చ ముగింపునకు ముందు 15 నిమిసాలు శ్రోతలకు అవకాశం ఇస్తే డిబేట్‌లు చాలా అర్థవంతంగా ఉంటాయి.

-శివశంకర్, దిల్‌సుఖ్‌నగర్

అవినీతినిలో అగ్రస్థానం

విశ్వవ్యాప్తంగా సుమారుగా 72 లక్షల కోట్లరూపాయలు లంచం రూపంలో చేతులు మారుతుండగా, 187 లక్షల రూపాయలు అవినీతి మూలంగా నల్లధనం రూపంలో వివిధ దేశాలలో పోగుపడుతోందన్న ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక అవినీతి జాడ్యం మొత్తం ప్రపంచాన్ని ఎలా పట్టి పీడిస్తుందో ఇట్టే అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో 180 దేశాల పట్టికలో భారత్ 71వస్థానంలో నిలబడడం,గత రెండేళ్లలో భారత్ రెండు స్థానాలుదిగజారడం చూస్తుంటే అవినీతిని సమూలంగా అంతం చేస్తామన్న ప్రభుత్వవాగ్దానం నీటిమీద రాతలని అర్థమవుతోం ది. 16 దేశాల ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 69 శాతం లంచాల రేటుతో భారత్ అగ్రస్థానంలో నిలవడడం బాధాకరం. అవినీతిరహిత సమాజ స్థాపన ఎండమావే అన్న సదరు నివే దిక ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తెలియచేస్తుంది. దిగజారుతున్న ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు, దీటైన కార్యాచరణతో అవినీతిపై పోరాటం చేయాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

అందరికి అనుకూలంగా బడ్జెట్ ఉండాలి

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనున్నబడ్జెట్ ఈసంవత్సరం 2019-2020 బడ్జెట్ ఈ నెల 30న ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రాణం అనారోగ్యం ఉండటం వలన ఈ సారి ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రమంత్రి గోయల్ ప్రవేశపెట్టే బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి, రైతాంగానికి, కులవృత్తులకు రోడ్ల మీద బతికే వారికి, చేతివృత్తుల వారికి, బిడీ కార్మికులకు అన్ని కూలాలు పనిచేసుకొని బతికేవారికి ఎక్కువ శాతంలాభం దొరి కేలా తెలంగాణరాష్ట్రానికి నిధులు ఎక్కువ శాతం కేటాయించా లి.రైల్వేకు, విద్యా,వైద్యానికి అధిక శాతం అమలు చేయాలి.

-గోద్దుబర్ల శ్రీనివాస్, సిద్దిపేట

రాజకీయాలపై ఆసక్తి

నేడు బహుళజాతి కంపెనీల కనుసైగలో నడుస్తున్న భారత దేశ, రాష్ట్ర రాజకీయాల వలన ప్రజాస్వామ్య వ్యవస్థలో సా మాన్య ప్రజానీకానికి విద్య,వైద్య సదుపాయాలు వ్యయ భారమవుతున్నది. రాష్ట్ర రాజకీయాల్లో సైతం విద్యవైద్య సంస్థల అధినేతలకు రాజకీయ ప్రాధాన్యతనివ్వడం వలన, నేటి ప్రభుత్వాలు సంస్కరణలు చేయడంలో విఫలం కావడానికి ప్రధాన కారణం చెప్పొచ్చు. రాజకీయాల్లోకి వెళ్లేందుకు విద్యాసంస్థల యాజమన్యాలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. విద్యాసంస్థలపై దృష్టి పెట్టడం లేదు.

- మల్లిఖార్జున, ఖమ్మం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వన్యప్రాణులను సంరక్షించుకోలేమా!

స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలో 40వేలకుపైగా పులుల సంఖ్య ఉండగా 1972నాటికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులులజాతి ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్నిప్రత్యేక పథకాలను చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో టైగర్‌ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఒకప్రాజెక్టు ప్రారంభమైంది. వివిధ స్వచ్ఛందసంస్థలు ఇస్తున్న విరాళాలు దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై ఏటా వందలాదికోట్లు ఖర్చుపెడుతున్నారు.

దామెర్ల సాయిబాబా

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు ఏటా వేలాదికోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి నిర్లక్ష్యం అన్నింటికంటేమించి రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను వన్యప్రాణులను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉంటున్నారు. దీనితో అధికారులు ఓ దిక్కు, అడవులు ఓదిక్కు కావడంతో కాకులు దూరని కీకారణ్యాలుసైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఏడాదికేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుం డటం వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలిగిస్తున్నది. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, జింకలు, కణుజులు, అడవిపందులు, కుందేళ్లు నెమళ్లు, అడవికోళ్లు ఇలా ఒకటేమేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్ల బారినుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతు న్నాయి. అడవుల్లోని వన్యప్రాణుల రక్షణకోసం తాజాగా తెలంగాణ ప్రభుత్వం వందమందికిపైగా సాయుధ దళాలతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. అంతరించిపోతున్న వన్యప్రాణులపట్ల ఆందోళన వ్యక్తంకావడం వరుసగా పులుల వధ జరుగుతుండటంతో ఉన్నతస్థాయిలో సమీక్ష జరిపి ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి కాలంలో ఉచ్చుల ద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలు,గొర్రెల్లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుబెడుతు న్నారు. అంతర్జాతీయంగా పులులు శరీరభాగాలకు గిరాకీ పెరిగి పోవడంతో దేశంలోని ఇతర రాష్ట్రాలకంటే పులులు ఎక్కువగా ఉండే ఉభయ తెలుగురాష్ట్రాల్లో వీటి వధ ఎక్కువయిపోతున్నది. చర్మం గోళ్లు, రక్తం కనుగుడ్లు, ఎముకలు తదితర 15 పులి శరీరభాగాలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిలో కొన్నింటిని మందుల తయారీలో వాడుతున్నారు. ముఖ్యంగా పులిచర్మం మీద కూర్చుని పూజలు చేయడం మంచిదని, అలాగే పులిగోరు మెడలో ధరిస్తే భూతప్రేతాలు జోలికి రావనే అపోహలు పులుల వధను ప్రోత్సహిస్తున్నాయి. గురువారం కూడా మంచిర్యాల ప్రాంతంలో అటవీశాఖ అధికారులు ఒక పులిచర్మాన్ని కనుగొన్నారు. అంతకుముందు గతవారంలో విద్యుత్‌షాక్‌పెట్టి పులిని చంపిన ఉదంతం బైటపడింది. మరొకచోట మరొకపులిని ఉచ్చులోపడవేసి చంపిన సంఘటన కూడా చోటుచేసుకున్నది. ఇలా అటవీ అధికారుల దృష్టికి వస్తున్నవే ఇవి. అసలు దృష్టికి రాకుండా వెలుగు చూడకుండా ఎన్ని పులులు జింకలు కణుజులు బలైపోతున్నాయో అంచనాలకే అందడంలేదు. తెలుగురాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్రలోని అభయారణ్యాల్లోకూడా ఈ పులుల వధ జరుగుతున్నట్లు సమాచారం. మరోకపక్క పులులు తమ సహజ పరిధులు దాటి జనావాసాల్లోకి వస్తూ మనుషులపై దాడులు కొనసాగిస్తున్నాయి. ఇది దేశవ్యాప్తంగా కూడా చర్చకు దారి తీసింది. అడవులు తగ్గిపోవడం అందులో నివసిస్తున్న జింకలు కుందేళ్లు, తదితర పులులకు ఆహారానికి అవసరమయ్యే జంతువుల సంఖ్యకూడా క్షీణించడంతో ఆహారం కోసం పులులు జనావాసాలపైకి దాడులుచేస్తున్నాయనేది అటవీశాఖ అధికారుల అభిప్రాయం. తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం ఒక లక్షా 12వేల 101 చదరపు కిలోమీటర్లు ఉండగా అందులో అటవీభూములు కేవలం 24 శాతం అంటే 26వేల 903 చదరపు కిలోమీటర్లు మాత్రమే. ఇందులో అభయారణ్యాలు 288.66 చదరపు కిలోమీటర్లు. దట్టమైన అడవులు 7789 కిలోమీటర్లకే పరిమితం అయింది. అడవుల విస్తీర్ణం తగ్గేకొద్దీ వన్యప్రాణులు మైదానాలవైపు అడు గులు వేయాల్సిన తప్పనిపరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలితంగా వణ్యప్రాణులు ప్రధానంగా పులుల సంఖ్య తగ్గిపోతున్నది. ఒక్క తెలంగాణాలోనే కాదు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. కవ్వాల్ అభయారణ్యాల్లో గతంలో పాతికవరకూ పెద్దపులులు ఉండేవి. ఇపుడు నాలుగైదుకు మించి లేవని అధికారులే అంగీకరిస్తున్నారు. గత ఏడాది ఆసిఫాబాద్ జిల్లా బెజూర్ అటవీప్రాంతంలో పెద్దపులి చర్మాన్ని హైదరాబాద్ తీసుకువస్తూ ముగ్గురు పట్టుబడ్డారు. మహారాష్ట్రలోని తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఈ పులిని చంపినట్లు వారు దర్యాప్తులో

ఒక్క మాట

వెల్లడించారు. అలాగే 2017 జనవరిప్రాంతంలో వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలకు నీటికోసం వచ్చిన పెద్దపులి షాక్‌కు గురై ప్రాణాలు విడిచింది. అలాగే ఆసిఫాబాద్ జిల్లా కెరిమిలి ప్రాంతంలోఒక పెద్దపులిని చంపి ఆ చర్మాన్ని హైదరాబాద్‌లో విక్రయిస్తూ పట్టుబడ్డారు. ఇవన్నీ అటవీశాఖ అధికారులు పోలీసుల దృష్టికి వచ్చిన సంఘటనలు మాత్రమే. ఎన్ని చట్టాలు చేసినా ఎంతమంది అధికారులను నియమించినా ఈ వేటను నిరోధించలేకపోతున్నారు.ఈ వేటకు సుదీర్ఘచరిత్ర ఉంది. ఒకనాడు ఆహారంకోసం ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇపుడు వ్యాపారంగా మారిపో యింది. ఆదిమానవుడు జీవనం వేటతోనే ఆరంభం అయినట్లు చరిత్ర చెపుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకోడానికి ఆనాటి ఆదిమానవులు వేటాడేవారని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో తమ ప్రతిష్టకోసమో కొనసా గించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులు,నాటుపద్ధతుల్లో పులిని వేటాడటం అంతసులభమైన విషయం కూడా కాదు. అందులో ఎంతో రిస్క్ ఉంది. అడుగులను బట్టిగుర్తించి మంచినీటి స్థావరాలవద్ద రోజుల తరపబడి మాటువేసి ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టేవారు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. ఇలా వేటలో ప్రాణాలు పోగొట్టుకున్నవారున్నారు. 1526 వరకూ 1857వరకూ భారత దేశంలో వేట జరుగుతున్నట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మన దేశానికి వచ్చిన బ్రిటిష్ వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. విచ్చలవిడిగా పెరిగి పోయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత వేటకు అడ్డూ అదుపూ లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లు పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటా డింది గర్వంగా ప్రకటించుకునేవారు.వాటి తలలను వాకిళ్లముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునేవారు. అనేక మంది తాము సాగించిన వేటతో మృతిచెందిన పులులు దేహాలతో ఫోటోలు తీయించి ప్రదర్శించేవారు. ఇప్పటికే కొందరు పెద్దల ఇళ్లల్లో ఆ ఫోటోలు దర్శనమిస్తాయి. ఈ షోకు పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభం అయ్యాయి. స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలో 40వేలకుపైగా పులుల సంఖ్య ఉండగా 1972నాటికి మూడు వేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులులజాతి ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలను చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో టైగర్‌ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఒకప్రాజెక్టు ప్రారంభం అయింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరాళాలు దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై ఏటా వందలాదికోట్లు ఖర్చుపెడు తున్నారు. ఒక్కొక్కపులికి ఏటా దాదాపు అరవై డెబ్బై లక్షల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నట్లు అధికార లెక్కలే చెపుతు న్నాయి. ఇన్ని వందల కోట్లు ఖర్చుపెడుతున్నా ఆశించిన ఫలితాలు లభించడంలేదు. వాస్తవానికి ప్రతి పులిజంటా మూడేళ్లకు నాలుగు పిల్లలు ఉత్పత్తి చేస్తుంది. అందులో సగం బతికినా ఈపాటికి వేల సంఖ్యలో పులుల సంతతి పెరగాల్సింది. కానీ అవి పెరగడంలేదు కదా తగ్గిపోతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు విషయం పరిశీలించినా కనీసం అక్కడ 100కుపైగా పులులు ఉండాలి. కానీ ప్రస్తుత లెక్కల ప్రకారం రెండు డజన్లకు మించి లేవని అనధికార సమాచారం. ఇందుకు వేటతోపాటు అందుకు ఉపయోగపడుతున్న అడవుల నరికివేత కూడా పులులకు ప్రాణ సంకటంగా మారుతున్నది. ఒక పులికి వారానికి ఒక జంతువు కావాలి.అంటే ఏడాదికి 60-70జంతువులు అవసరం అవుతాయి. అంటే ఆ ప్రాంతంలో కనీసం ఐదారు వందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవసరం. అంతేకాదు ఆ పులి తన ప్రాంతంలోనికి వేరే పులిని అడుగు పెట్టనీయదు. అడవులు అంతరించిపోతుండటం,జంతువుల సంఖ్య తగ్గిపోతుండటం ఆ ప్రభావం పులుల మీద కూడా పడు తున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. అవినీతికి పాల్ప డిన, వణ్యప్రాణుల అంతర్ధానానికి కారణం అవుతున్న అధికారులను బదిలీతో సరిపెట్టకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి.జరిగే ఘోరాలకు అధికారులను కూడా బాధ్యులను చేయాలి. ●

ఇవేం డీఎస్సీ పరీక్షలు బాబూ?

బట్టా రామకృష్ణదేవాంగ

రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడు కోవడం ఆనందంగా మారింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగ ఖాళీలున్నాయి. వాటిని భర్తీ చేయడంపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అతి తక్కువ పోస్టులతో వివిధ ఉద్యోగ నియామక ప్రకటనల ను విడుదల చేసింది. అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న డీఎస్సీ(ఎటిటి) ఆన్‌లైన్ పరీక్షలు ఉపాధ్యాయ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ నెల మొదలైన పరీక్షలు రోజుకు రెండు సెషన్స్ చొప్పున 26 ప్రశ్నాపత్రాలతో ఎటిటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పటివరకుజరిగిన ఎటిటి పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు రోజుకోరకంగా ఉన్నాయి. విశ్వ సనీయత, ప్రమాణత పాటించకుండా రూపొందించిన ప్రశ్నా పత్రాలతో జరుపుతున్న ఈ డిఎస్సీ పరీక్షలు అభ్యర్థుల తల రాతలను మార్చేస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కఠినంగా రావడం తో అభ్యర్థులంతా ఇవేం డీఎస్సీ పరీక్షలంటూ మానసికక్షోభకు గురవుతున్నారు. ముఖ్యంగా నెల్లూరు, చిత్తూరు,కడప తది తర జిల్లాల్లో 40లోపే ఎటిటి నియామకాలు చేపడుతుండటం తో కొన్ని కులాల వారికి రిజర్వేషన్ కేటాగిరిలో ఒక్క పోస్టు కూడా లేకుండాపోయింది. ఓపెన్ కేటగిరిలో ఉన్న పదిలోపు ఉద్యోగాలనూ ప్రశ్నాపత్రం సులభంగా వచ్చిన రోజుల్లో పరీక్ష రాసిన అభ్యర్థులు చేజిక్కించుకోనున్నారు. ఒకవైపుతక్కువ పోస్టులు మరోవైపు ఆన్‌లైన్ విధానం. వెరసి నిరుద్యోగుల పరిస్థితి మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్టైంది. దీనికంతటికి ప్రధాన కారణం ఆన్‌లైన్ పరీక్ష విధానమే! ఒకవేళ ఈ ప్రభుత్వానికి ఆన్‌లైన్ విధానంపై అంత మోజే ఉంటే డీఎస్సీ అనేది ఉద్యోగ నియామక పరీక్ష కాబట్టి ఒక జిల్లా అభ్యర్థులం దరికీ ఒకే రోజు పరీక్ష పెట్టాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి కానీ, అధికారులకు కానీ ఎందుక లేదు. గతంలో 'టెట్' పరీక్షను రెండుసార్లు ఆన్‌లైన్‌లో జరిపి అభాసుపాలైన విద్యాశాఖ, డీఎస్సీ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తూ తప్పు మీద తప్పు చేస్తోంది. డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్‌లో జరుపవద్దని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. వారి జీవితాలతో ఆడుకుంటోంది. అసలు ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులకు అందరు మెచ్చే పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేదా? నిరుద్యోగుల మనోభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడమే ఈ ప్రభుత్వ కర్తవ్యమా? మన పొరుగు రాష్ట్రం తెలంగాణ సైతం ఆఫ్‌లైన్‌లోనే డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తోంది కదా. అలాంటప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు కాగితంపై డీఎస్సీ పరీక్షలు నిర్వహించలేకపోతుందో అన్నది వేయి డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. ●

ప్రజాస్వామ్య ప్రస్థానంలో భారత రాజ్యాంగం



మన్నె సత్యనారాయణ

స్వాతంత్ర్యానికి ఒక సంవత్సరం ముందు, 1946లో కేంద్ర, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. అపుడు దేశం లో అతి పెద్ద రాష్ట్రాలు(ప్రావిన్సెస్) వుండేవి. వాటిని వర్జిన్ స్టేట్స్ అని తరువాత అన్నారు. ఆ ఎన్నికల్లో ప్రజలకు వయోజన ఓటుహక్కు లేదు. కొన్ని పరిమిత అర్హతలున్న వారికి ఓటు హక్కుండేది. అపుడు ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులంతా 389 రాజ్యాంగ పరిషత్తు సభ్యులనెన్నుకు న్నారు. ఆ విధంగా రాజ్యాంగ రచన చేయడానికి "రాజ్యాంగ పరిషత్తు" ఏర్పడింది. వారిలో డా॥ రాజేంద్రప్రసాద్, జవహర్ లాల్‌నెహ్రూ, వల్లభాయ్ పటేల్, డా॥ బి.ఆర్.అంబేద్కర్,ఆచార్య జె.బి.కృపలానీ, సి.రాజగోపాలాచారి, ప్రకాశంపంతులు వంటి న్యాయశాస్త్ర నిపుణులే ఎక్కువ మంది వున్నారు. మిగిలిన సభ్యులు విద్యా, సామాజిక రంగాలకు చెందినవారు. ఈ సభ్యులు డా॥ రాజేంద్రప్రసాద్‌గారిని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. 1946 డిసెంబరు 9వ తేదీన రాజ్యాంగ పరిషత్తు మొదటి సమావేశం జరిగింది. ఆనాడు డా॥ రాజేంద్రప్రసాద్ చేసిన ఉపన్యాసం చారిత్రాత్మకమైనది.అప్పటికి ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను వీరు అధ్యయనం చేసారు. భారతదేశ భౌగోళిక రాజ్య క్షేత్రాంశాలను పరిగణలోకి తీసుకున్నారు. దేశం, ప్రజల ఆర్థిక స్థితిని, భిన్న రూపంలో కనిపిస్తున్న ప్రజల ఏకరూప సంస్కృతిని పరిశీలించా రు. బ్రిటిష్ పార్లమెంటరీ రాజ్యవ్యవస్థను అనుసరణ మార్గంలో ఎంచుకున్నారు. ఫ్రెంచి విప్లవ భావజాలంలోని లిబర్టీ (స్వేచ్ఛ), ఈక్వాలిటీ (సమానత్వం), ఫ్రెటర్నిటీ(సౌభ్రాతృత్వం) అనే సూత్రా లను మొత్తం రాజ్యాంగం అంతటికీ అంతస్సూత్రంగా నడిపారు! సుమారు రెండు సంవత్సరాల దీర్ఘ కాలంలో అనేక సమావేశా లు జరిపి, చర్చించి రాజ్యాంగ పాఠాన్ని రచించారు. అన్ని అంశాలనూ ఏకాభిప్రాయానికి వచ్చాకనే ఆమోదించారు. అయితే ఈ రాజ్యాంగ పాఠం చట్ట రూపంగా మార్చాలి అంటేషెడ్యూల్, ఆర్టికల్స్, క్లాజులు మొదలైన విభజనతో చట్టరూపం రావాలి. అందుకోసం, ఆ సభ్యులలోనే ఎనిమిది మందితోఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పరిచారు. ఈ కమిటీ సభ్యులు న్యాయశాస్త్ర నిపుణులు. వీరిలో ఒకరైన డా॥ అంబేద్కర్‌ను ఈ కమిటీకి అధ్యక్షునిగా ఎంపిక చేసారు. ఈ కమిటీవారు శ్రద్ధతో, కష్టించి, నైపుణ్యంతో రాజ్యాంగ పాఠాన్ని చట్టరూపంగా రూపొందించారు. ఆ విధంగా, ప్రపంచంలోనే అత్యుత్తమమైనది, సమగ్రమైనదీ అయిన రాజ్యాంగం భారతదేశానికి లభించింది.ఈ విధంగా రూపొందించిన ప్రతిని డ్రాఫ్టు కమిటీవారు, రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులైన డా॥ రాజేంద్రప్రసాదుగారికి సమర్పించారు. పరిషత్తు సభ్యులంతా మరోసారి పరిశీలించి, దానినే ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానం చేసారు. ఇది జరిగింది 26 నవంబరు,



నేడు గణతంత్ర దినోత్సవం

1949వ తేదీన. ఈ నూతన రాజ్యాంగం 26 జనవరి,1950వ తేదీ నుండి అమలులోకి వస్తుందని ఆ తీర్మానంలోపేర్కొన్నారు. ఆ ప్రకారం నూతన రాజ్యాంగంతో 26 జనవరి, 1950వ తేదీన భారతదేశం గణతంత్ర దేశంగా (ఇండియన్ రిపబ్లిక్) అవతరించింది! అదే గణతంత్ర దినం! అదే రాజ్యాంగ దినం! అంతకుముందే, రాజ్యాంగం ప్రకారం జరిగిన ప్రక్రియతో, రాష్ట్ర పతిగా ఎన్నికైన డా॥ రాజేంద్రప్రసాద్ జనవరి 26వ తేదీన భారత మొదటి రాష్ట్రపతిగా బాధ్యతలను స్వీకరించారు. అంతటి తో గవర్నర్ జనరల్ వ్యవస్థ రద్దయింది. రాజ్యాంగ పరంగా ఏర్పడిన న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ పరిపాలనా వ్యవస్థలతో అప్పటినుండే దేశ వ్యవహారాలు నడపబడుతున్నాయి.

ఇపుడు సమీక్ష ఎందుకు?

తరువాత కాలంలో, దేశ వ్యవహారాల నిర్వహణలో కొత్త పరిస్థి తులు, కొత్త అవసరాలూ కలుగవచ్చు. వాటి నిర్వహణకు కొత్త విధి విధానాలు అవసరం కావచ్చు. అందుకని కొన్ని ఆర్టికల్స్‌ను సవరించవచ్చని, ఆ సవరణలను (ఎమెండ్‌మెంట్సు) ఎలా చేయవచ్చో రాజ్యాంగంలోనే చెప్పబడింది. అయితే, ఏ సవరణ చేసినా అది మొత్తం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగానే వుండా లని ప్రియాంబిల్(అవతారిక)లో నిర్దేశించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇప్పటికి రాజ్యాంగానికి 200కు పైగా సవ రణలను చేసాయి వివిధ ప్రభుత్వాలు. సవరణ ఎక్కువైనకొద్దీ మౌలిక స్ఫూర్తికి దూరంగా జరిగే అవకాశం ఉంటుంది.ఈ సందర్భంగా, ముఖ్యంగా గుర్తించవలసినదేమిటంటేరాజ్యాంగాన్ని రచించిన నాటి ఆ మేధావులు, అప్పటి ప్రభుత్వ, రాజకీయ పక్షాలలో వున్న నేతలు వేరు. నేటి మేధావులు, నేతలు వేరు. దేశభక్తి నైతిక స్థాయిల్లో వారికీ, ఇప్పటివారికీ చాలా తేడావుంది. ఇప్పటి అన్ని స్థాయిల్లోను, ప్రజల్లోనూ అవి దిగజారాయి. కొంద రికి ఇష్టం వున్నా లేకపోయినా ఇది నిష్టుర సత్యం. ఇంతటి దిగజారుడును ఆనాటి రాజ్యాంగ రచయితలు ఊహించలేకపో యారు. స్వతంత్ర భారత్‌లో నాయకులు, ప్రజలూ మరింత వన్నె తేరతారని వారు భావించారు. ఊహించి వుంటే మరికొన్ని కట్టుదిట్టాలను అపుడే రాజ్యాంగంలో నిర్దేశించి వుండేవారు. దేశ ప్రజలకు రాజ్యాంగంచే కల్పించబడిన ప్రాథమిక హక్కులు, నేతలచేత ఎలా ఉల్లంఘించబడుతున్నాయో చెప్పడానికి ఒక ఉదాహరణ ప్రజాస్వామ్యంలో 'ఓటు' పౌరుని ప్రాథమిక హక్కు. ఆ హక్కుమేరకు తనకిష్టమైన పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న అభ్యర్థికి ఓటు వేస్తాడు. అలా లక్షల మంది ఓట్లు వేయడం ద్వారా ఆ అభ్యర్థి ప్రజాప్రతినిధిగా నెగ్గుతాడు. నెగ్గిన తరువాత, ఏదో ఒక ప్రలోభంతో, ప్రజలు తిరస్కరించిన మరో పార్టీలో చేరిపోతున్నాడు. ఆ విధంగా లక్షలాది మంది 'ఓటు' అనే ప్రాథ మిక హక్కును వమ్ము చేస్తున్నాడు. కొందరు ప్రజా ప్రతినిధుల ఈ అనైతికతను ఆనాడు రాజ్యాంగ రచయితలు ఊహించివుంటే, ఈ చెడు క్రీడను అడ్డుకునే విధి విధానాలను ఆనాడే రాజ్యాంగం లో కానీ, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో కానీ నిర్దేశించివుండేవారు. ఈ చెడు క్రీడలో ప్రజల పాత్ర కూడా వుంది. అలా పార్టీమారిన అదే వ్యక్తి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే, ఏవో ప్రలోభాలకు లొంగి పోయి, ప్రజలు మళ్లీ అతనికే ఓట్లేస్తున్నారు. ఇది ప్రజల్లోని చైతన్య రాహిత్యానికి తార్కాణం! ఇది ఒక ఉదాహరణమాత్రమే. ఇలాంటివే అనేక ఉల్లంఘనలు జరుగుతున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా వుండి స్వతంత్రంగా వ్యవహరించగలిగితే, అన్ని రంగాల్లోని అవినీతినీ నిర్మూలించవచ్చు. ●

మెనోపాజ్‌లో వ్యాయామం?

మెనోపాజ్‌లో వ్యాయామం తప్పసరి అంటున్నారు స్టాన్‌ఫర్డ్‌కు చెందిన పరిశోధకులు. ఆ సమయంలో శరీరంలో ఎలాంటి కదలిక లేకపోతే జీవక్రియ సంబంధ లోపాలు తలెత్తుతాయి. ఫలితంగా గుండె జబ్బులు, పక్షవాతం, మధుమేహం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పొట్ట దగ్గర కొవ్వు ఎక్కువగా పేరుకోవడం, రక్తంలో చెక్కరతో పాటు కొవ్వు నిల్వలు పెరగడం, బీపీ పెరగడం వంటి సమస్యలన్నీ చోటుచేసుకుంటాయి. ఇందుకోసం వీళ్లు సుమారు మూడు వేల మంది మహిళల్ని ఎంపిక చేసి వ్యాయామం చేసే వాళ్లూ, చేయని వాళ్లూ అని రెండు వర్గాలుగా విభజించి వాళ్ల జీవక్రియ వేగాన్ని పరిశీలించారట. వాళ్లలో క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వాళ్లలో జీవక్రియకు సంబంధించి ఎలాంటి సమస్యలూ లేవనీ, అలా కాకుండా ఒకటే చోట కూర్చుండే వాళ్లలో అది నెమ్మదించడంతో పాటు ఇతరత్రా సమస్యలు వచ్చే అవకాశం పెరిగినట్లు గుర్తించారు. అందెకే మెనోపాజ్ దశలో మహిళలు వ్యాయామం చేయడం మంచిదని చెబుతున్నారు.

డి విటమిన్ తక్కువైతే..!

విటమిన్-డి తక్కువైతే ఎముక సమస్యలలే తప్పా ఇతరత్రా సమస్యలు ఉండవనుకుంటే పొరబాటే అని హెచ్చరిస్తున్నారు డెన్‌మార్క్‌కు చెందిన ఆరస్, ఆస్ట్రేలియాకు చెదిన క్వీన్స్‌ల్యాండ్ విశ్వ విద్యాలయానికి చెందిన పరిశోధకులు. ఎందుకంటే భ్రమలకీ, భ్రాంతులకీ లోనవడం, తమలో తామే మాట్లాడుకోవడం, ఆలోచనా శక్తి తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటే అవన్నీ స్కిజోఫ్రీనియా సంకేతాలన్నది తెలిసిందే. అయితే.. ఈ వ్యాధికీ, విటమిన్-డి లోపానికి సంబంధం ఉందనీ ముఖ్యంగా గర్భిణీల్లో డి-విటమిన్ లోపిస్తే, అది తరువాత కాలంలో పుట్టబోయే బిడ్డల్లో రకరకాల మానసిక వ్యాధులకి దారితీసే అవకాశం ఉందనీ అంటున్నారు. అందుకే, ముందు జాగ్రత్తగా ఆ సమయంలో గర్భిణులకి విటమిన్-డి సప్లిమెంట్లను ఇవ్వడం వల్ల ఫలితం ఉందనీ చెబుతున్నారు. ❑





చూపు తిప్పుకోలేరు మరి..

సబ్బును ఉపయోగించకుండా వీలైనన్నిసార్లు మంచినీటితో ముఖాన్ని కడుక్కోవాలి. స్నానం తరువాత మాయిశ్చరైజర్, సన్‌స్కిన్ లోషన్ ఖచ్చితంగా వాడాలి. ఎందుకంటే చలికాలంలో ఎండ కూడా చర్మంపై బాగానే ప్రభావం చూపుతుంది.

శీతాకాలం ముగింపులో ఉన్నాం. అయినా చర్మసమస్య మాత్రం తీరడం లేదనే బాధ చాలామందికే ఉంటుంది. కొందరికి కాలంతో పనిలేకుండానే పొడిచర్మంగా ఉండడం, కళాహీనంగా మారడం వంటి సమస్యలు వెంటాడుతుంటాయి. మృదువైన చర్మంతోపాటు ఆకట్టుకునే సౌందర్యం మీవంతు కావాలంటే తప్పనిసరిగా కొన్ని చిట్కాలు పాటించాల్సిందే. అవేంటో గమనిద్దాం.

♣ ఓ గుప్పెడు మెత్తని ఉప్పును తీసుకుని పొడిగా ఉన్న చర్మంపై బాగా మసాజ్ చేసిన తరువాత స్నానం చేయండి. దీనివలన పొడి చర్మం అంతా పోయి సున్నితంగా తయారవుతుంది. పెర్ఫ్యూమ్స్, బాడీ స్ప్రేస్ ఒంటిపై స్ప్రే చేసుకోకండి. నీరు ఎక్కువగా త్రాగండి.

♣ ఆరోగ్యవంతమైన శిరోజాలకు మొదటిగా పాటించవలసింది నీరు ఎక్కువగా త్రాగడం. చక్కటి ప్రోటీన్స్, ఐరన్ కలిగిన పోషకాహారం తీసుకోవాలి. ఒక కప్పు పెరుగులో ఒక టీ స్పూన్ మిరియాల పొడిని తలకు బాగా పట్టించి గంట తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే తేడా మీరే గమనిస్తారు.

♣ కొబ్బరి నూనెలో కొన్ని చుక్కలు నిమ్మరసం కలిపి తలకు బాగా మసాజ్ చెయ్యాలి. నిమ్మరసం, ఉసిరికాయల రసం సమ పాళ్ళలో తీసుకుని తలకు పట్టించి ఆరిన తర్వాత తల స్నానం చేస్తే జుట్టు రాలడం సమస్య తీరిపోతుంది.

♣ రాత్రి పడుకోబోయేముందు గోరువెచ్చని నీటిలో దూది ముంచి ముఖాన్ని శుభ్రపరచి, కోల్డ్ క్రీం లేదా మాయిశ్చరైజర్ అప్లై చేయాలి. క్రమం తప్పకుండా ఈ విధంగా చేస్తే చర్మం పొడిబారకుండా ఉంటుంది.

♣ సబ్బును ఉపయోగించకుండా వీలైనన్నిసార్లు మంచినీటితో ముఖాన్ని కడుక్కోవాలి. స్నానం తరువాత మాయిశ్చరైజర్, సన్‌స్కిన్ లోషన్ ఖచ్చితంగా వాడాలి. ఎందుకంటే చలికాలంలో ఎండ కూడా చర్మంపై బాగానే ప్రభావం చూపుతుంది.

♣ వాతావరణం చల్లగా ఉన్నప్పుడు అసలు బయట తిరగకండి. రాత్రిళ్ళు, తెల్లవారుజామున అసలు బయటకు రాకుండా ఉండటమే మంచిది. ఎక్కువగా గాలి పీలుస్తూ, ఎక్కువగా వదులుతూ దీర్ఘమైన ఉఛ్వాస నిశ్వాసాలు చేయండి.

♣ శీతాకాలంలో కీళ్ళనొప్పులతో బాధపడేవారు వ్యాయామం చేయడం, ఎండ బాగా తగిలే ప్రదేశంలో వాకింగ్ లాంటి వ్యాయామాలు చేయాలి. స్నానం చేసే ముందు నువ్వులనూనెను గోరువెచ్చగా నొప్పులున్న శరీర భాగాలను మర్ధనా చేసి వేడినీటితో స్నానం చేస్తే కీళ్ళనొప్పులు తగ్గిపోతాయి. నొప్పులున్నచోట హాట్ అండ్ కోల్డ్ థెరపీ చేయాలి. అనగా నొప్పులున్న భాగాలపై ముందు వేడినీళ్ళు పోసిన వెంటనే చన్నీళ్ళు పోయాలి.

♣ గ్లిజరిన్, రోజ్‌వాటర్ సమపాళ్ళలో కలిపి రోజూ రాత్రిళ్ళు పడుకోబోయేముందు ముఖానికి, పెదాలకు రాసుకుంటే ఐదే రోజుల్లో అద్భుతమైన ఫలితాన్ని చూస్తారు. విటమిన్-బి కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి. పెదాలకు పేరునెయ్యి రాసుకోవడం మంచి పద్ధతి.

చేతులకు గ్లౌజులు, కాళ్ళకు సాక్స్‌లు, తలకి క్యాప్, ఒంటికి స్వెట్టర్ తప్పనిసరిగా ధరించాలి. చేతులకు మాదిరిగానే కాళ్లకు కూడా రోజులో రెండు మూడుసార్లు కొబ్బరినూనె బాగా ఇంకిపోయేలా రాసుకోవాలి. శీతాకాలంతో వీలైనంతవరకు ఎప్పుడూ కాళ్లకు సాక్సులు వేసుకోవడమే మంచిది.

♣ చేతులను యాంటీసెప్టిక్ సబ్బుతో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. సాధ్యమైనంత వరకు ఆహారాన్ని వేడిగా తినాలి. మాంసాహారం, కొవ్వు శాతం అధికంగా ఉండే పాలు, పాల ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండండి. సిట్రస్ జాతి పండ్లను సమృద్ధిగా తీసుకోవాలి.

♣ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నప్పుడు బ్యాక్టీరియా వ్యాప్తిచెందకుండా వాటిని నివారించడానికి క్లోరిన్, బ్లీచింగ్‌లను ఉపయోగిస్తే చక్కటి ఫలితాలుంటాయి. కాలకృత్యాలు తీర్చుకున్నాక కాళ్లు, చేతులు చాలా పరిశుభ్రంగా కడుక్కోవాలి. హెర్బల్ టీలు తాగితే చాలా త్వరగా కోలుకుంటారు. అల్లం టీ, దాల్చిన చెక్క టీ, మిరియాలు, పుదీనాలతో తయారుచేసిన టీ తాగితే చాలా మంచిది.

♣ ఆకు కూరలు ఎప్పుడూ తినాలి. పరిశుభ్రంగా ఉంచుకోవాలి. బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం వలన చర్మంపై దురద రావడం ఎవరికైనా సహజం. ఈ వ్యాధిగ్రస్తులు సౌకర్యంగా ఉండే దుస్తుల ధరించాలి. సబ్బులు, బాడీ లోషన్లు, బాడీ స్ప్రేస్ వాడే విషయంలో జాగ్రత్తలు తీసుకుని మీకు తగినవే వాడాలి.

♣ మద్యం సేవించడం తగ్గించాలి. శరీర బరువు పెరగకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఆందోళన, మానసిక ఒత్తిళ్ళు తగ్గించుకోవాలి. చక్కటి పౌష్టికాహారం తీసుకోవాలి. తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా మంచిది.

♣ బాదం పప్పులో విటమిన్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వాటిని తినే ఆహారంలో ఎక్కువగా తీసుకోవడం మంచిది. తేనె, ఉల్లిపాయలను కూడా ఎక్కువగా తింటే మంచిది. అల్లం టీ మంచిది. ఇది శరీరంలోని ఉష్ణోగ్రతను పెంచుతుంది. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. ఈ జాగ్రత్తలు పాటిస్తే శీతాకాలంలో ఆరోగ్యంగా, అందంగా ఉంటారు.

- సత్యం





ఆదాయాన్ని బట్టే ఖర్చు ఉండాలి

నమస్తే మేడమ్, నాపేరు స్వరూప. నేను ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. మాకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. నా భర్త చిన్న వ్యాపారం చేస్తున్నారు. ఖర్చులు ఎక్కువయ్యాయి. దీనివల్ల నాకు నా భర్తకు సమస్యలు ఎక్కువయ్యాయి. అప్పులు చేస్తున్నాం. నేను, నా కుటుంబం ఇలాంటి ఆర్థిక సమస్యల నుండి బయటపడే మార్గాన్ని తెలపండి.

- స్వరూపరాణి, హైదరాబాద్

మీరు తప్పక ఇలాంటి ఆర్థికపరమైన సమస్యల నుండి తప్పక బయటపడగలరు. ముందుగా మీరు మీ బడ్జెట్‌ని అంచనా వేసుకొని, తగినరీతిలో ఖర్చులు పెట్టుకోవాలి. అప్పుల ఊబిలో పడరాదు. వడ్డీలు ఎక్కువగా బాధను కలిగిస్తాయి. ఆర్థికంగా పరిపుష్టత కలిగి ఉండాలి. మీకు డబ్బుకు సంబంధించి మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మీ ఆలోచనారీతి ఆర్థిక వెసులుబాటును కలుగచేయాలి. ఈ సమాజంలో దేనికీ కొదవలేదు. అన్నీ సమృద్ధిగా ఉన్నాయి. ఇప్పుడు ఎన్నో రకాలుగా డబ్బు సంపాదించుకోవచ్చు. ఎన్నో రకాలైన పథకాలు అమలులో ఉన్నాయి. తగిన జ్ఞానం, నైపుణ్యాలు నేర్చుకొంటే, ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఒకటికంటె ఎక్కువ మార్గాల ద్వారా మనకు ఆర్థిక వనరులు చేకూర్చుకోవాలి. ఒక్కదానిమీదే ఆధారపడితే, ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఆదాయ, వ్యయాల బేరీజు సరిపడా వేసుకోవాలి. ఇంట్లో ఉండి కూడా చాలా రకాలుగా సంపాదించుకోవచ్చు. ఈ కంప్యూటర్ యుగంలో, ఎన్నో రకాలుగా సంపాదించుకోవచ్చు. దీనికి సంబంధించి ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల డబ్బు గురించి చింతించవద్దు.

మనస్విని

చక్కని ఆర్థికపరమైన పథకాలతో అన్నీ చక్కగా సమకూర్చుకోవచ్చు.

ఎదుటివారికి సాయం చేయండి..


నమస్తే మేడమ్, నా పేరు సుమలత. నేను డిగ్రీ వరకు చదువుకున్నాను. నాకు పెళ్లై 10 సంవత్సరాలైంది. నా భర్త తన వ్యాపారంతో చాలా బిజీగా ఉంటారు. నాకు ఇంట్లో ఏమీ చేయాలో తోచదు. కాలక్షేపం సరిగాలేదు. నా భర్త రోజూ లేటుగా వస్తారు. దీనివల్ల నాకు, నా భర్తకు ఎన్నో గొడవలు. ఏంచేయాలో తెలియడం లేదు. దీనివల్ల నేను మానసికంగా కృంగిపోతున్నాను. నాకు కొంచెం దయచేసి సలహా ఇవ్వండి. నేను ఈ బాధ నుండి ఎలా బయటపడాలి?

- సుమలత, నిజామాబాద్



డా॥ ఎం. శారద
సైకాలజీ ప్రొఫెసర్

మీరు తప్పక ఈ బాధల నుండి బయటపడగలరు. సలహా అడిగారు. చాలా మంచి విషయం. ముందుగా మీ గురించి మీరు తెలుసుకోవాలి. మీ సామర్థ్యాన్ని మీరు గుర్తించాలి. మీరు ఆనందంగా ఉండాలి. మీ ఆనందానికి మీరే బాధ్యులు. మీరే మీ జీవితాన్ని వెలుగుతో నింపుకోవాలి. చీకటిని పారద్రోలాలి. అన్నీ చక్కబెట్టుకోవాలి. మీ ఆనందానికి మీరే పథకాలు వేసుకోవాలి. వేరేవారి మీద ఆధారపడవద్దు. ఎవరి పనులు వారికి ఉంటాయి. చేతనైతే మీరే ఎదుటివారికి సాయం చేయండి. కానీ మీకు మీరుగా ఎవరిపై ఆధారపడవద్దు. మీరు చిన్న పిల్లలు కాదు. మీరే వేరే వారికి ఆధారంగా ఉండాలి. మీ జీవితాన్ని ఆనందంగా మలచుకోవాలి. జీవితం అమూల్యమైనది. ప్రతిక్షణం విలువైంది. ప్రతిరోజూ పండుగ చేసుకోవాలి. ఉత్సాహభరితమైన జీవితాన్ని గడపాలి. గృహవాతావరణాన్ని ఆనందంగా మలచుకోవాలి. మంచి హాబీలను పెంపొందించుకోవాలి. చక్కని ఆహ్లాదకరమైన పనులు చేసుకోవాలి. దైనందిన జీవితం ఉల్లాసంగా మలచుకోవాలి. తృప్తిగా జీవించాలి. ప్రతి పనినీ ఆనందంగా చేయాలి. ఉద్వేగాలను సానుకూలంగా ఉంచుకోవాలి. ❑



వీటిని పాటిస్తే సరి!

➤ ఎండిపోయిన మందారపూలను కమలాపండు తొక్కలను, నిమ్మ చిప్పలను పొడికొట్టి సీకాయపొడి లేదా కుంకుడుపొడిలో కలిపి తలస్నానం చేస్తే జుట్టు నల్లగానూ, మెత్తగాను ఉంటుంది. ఇలాగే పనికిరాని పారేసే ఎన్నెన్నో వస్తువులను ఉపయోగించుకోవచ్చు. ఆలోచనను, ఊహాశక్తినీ జోడించి సృజనాత్మకతతో ఏదయినా చేయవచ్చు.

➤ మరికొన్ని రోజుల్లో వేసవికాలంలోకి ప్రవేశించబోతున్నాం. ఎండాకాలం వచ్చిందంటే చాలు ఇంట్లో చీమల బాధ ఎక్కువగా ఉంటుంది. చీమలు సాధారణంగా ఇంట్లో సందుల్లో గోడల్లో గూడు కట్టుకుని ఉంటాయి. ఒక గ్లాసు నీటిలో చిటికెడు పొగాకు పొడిని చేర్చి ఆ నీటిని చీమలు ఉండే సందుల్లో పోస్తే అవి తమ నివాసాలను వదలి వెళ్తాయి.

➤ సాధారణంగా దోసెపిండి త్వరగా పులిసిపోతుంది. పులిసిన పిండితో చేసిన దోసెల టేస్టు కొందరికి నచ్చదు. అలాంటప్పుడు పులిసిన పిండికి నీళ్లు చేర్చి బాగా కలిపి ఓ అరగంట ఉంచాక, పైన తేరిన నీళ్లను వంచేస్తే పులుపు పోతుంది. ఆ పిండితో హాయిగా దోసెలు వేసుకోవచ్చు.



➤ దోసెలకు పండిని గ్రైండర్‌లో రుబ్బుకునేటప్పుడు దానికి కొంచెం పెసర పప్పు చేర్చి రుబ్బుకుంటే దోసెలు మృదువుగా ఉంటాయి.

➤ కొన్ని రకాల నీళ్లకు కందిపప్పు సరిగా ఉడకదు. కుక్కర్లో ఉడికించినా ఆ ఇబ్బంది తప్పదు. అయితే కందిపప్పుతోపాటుగా కుక్కర్ గిన్నెలో కొంచెం పెసరపప్పు కూడా చేరిస్తే పప్పు బాగా ఉడుకుతుంది. వేరుగా ఉడికించేటప్పుడు సమయం కలిసి వస్తుంది.

➤ కూరగాయలు తరగడానికి చెక్కతో చేసిన బోర్డును వాడడం మంచిది. ప్లాస్టిక్ బోర్డ్‌ని వాడినట్లయితే కట్ చేసిన కూరగాయ ముక్కలతో పాటు ప్లాస్టిక్ బోర్డ్ తురుము కూడా వచ్చే ప్రమాదం ఉంది.

➤ కూరగాయల్ని ముందురోజు కట్ చేసి పెట్టుకుంటే అందులో లభించే పోషక విలువలు వృథా అవుతాయి. కాబట్టి వండే ముందు మాత్రమే కట్ చేసుకోవాలి.

➤ మనం నిత్యం వంటల్లో వాడే కరివేపాకు ఆరోగ్యకరి కూడా. షుగర్ వ్యాధి ఉన్న వాళ్లు ప్రతి రోజూ రాత్రి నిద్రపోయే ముందు ఐదారు కరివేపాకులు నమిలి తినడం వల్ల షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని నూరి వెంట్రుకల మొదళ్లకు రాయడం వల్ల వెంట్రుకలు త్వరగా నెరవడాన్ని అదుపు చేయవచ్చు. విష పురుగులు కరిచినప్పుడు ఆ ప్రాంతంలో పాలలో ఉడికించిన కరివేపాకును నూరి రాస్తే విషం తగ్గడమే కాకుండా బాధ కూడా నివారణ అవుతుంది. ❑

పోషకాల మొలకలు

మొలకెత్తిన విత్తనాలు తింటే ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏ విత్తనాలను ఎంత పరిమాణంలో ఎలా తినాలో, అవి చేసే మేలేంటో తెలుసుకుందామా!

జీర్ణవ్యవస్థ పనితీరు, ఆరోగ్య పరిస్థితి, వయసును బట్టి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, నూనెగింజలు, మాంసాహారం వంటివి జీర్ణం కావడానికి నాలుగైదు గంటలు, పిండిపదార్థాలు మూడు గంటలకు అరుగుతాయి. మైదాతో చేసినవయితే ఎక్కువ సమయం తీసుకొంటాయి. మొలకలు అరగడానికి శరీరతత్వాన్ని బట్టి రెండు గంటలు సరిపోతుంది.

ఎప్పుడూ ఒకేరకమైన పదార్థాలు తీసుకోవడం వల్ల సమస్య ఉండదు. ఉన్నట్టుండి మార్పులు చేస్తే ఒక్కోసారి ఇబ్బందులు తలెత్తుతాయి. ఇక్కడ మీరూ ఉన్నట్టుండి మొలకలు తీసుకోవడం మొదలుపెట్టారు. అయితే వీటిని మోతాదులో భోజనానికి ముందు తీసుకోవడం వల్ల కడుపుబ్బరం, నొప్పి వంటి సమస్యలు ఎదురై ఉంటాయి. ఏ గింజలైనా సరే శుభ్రంగా కడిగి మొక్కకట్టాలి. తాజాగా ఉన్నవాటినే తినాలి. నిల్వ ఉంచినవి అంత మంచిది కాదు. వాటిలో ఫంగస్, బ్యాకీరియా చేరుతుంది. ఫలితంగా వాంతులు, విరేచనాలు, అజీర్తి వంటివి బాధించే ఆస్కారం ఉంటుంది.

కొందరు విందులకు వెళ్లినప్పుడు మొలకలను మాంసాహారంలో కలిపి తీసుకుంటుంటారు. ఇలా తిన్నప్పుడు అరగడానికి చాలా సమయం పడుతుంది. అజీర్ణం చేసి ఇబ్బంది కలుగుతుంది. అందుకే వీటిని విడిగా భోజనానికి రెండుమూడు గంటల ముందు తినాలి. అంతేకాదు బాగా నమలడం కూడా ముఖ్యం. మొలకలను ప్రత్యక్షంగా కాకుండా, ఆవిరి మీద ఉడికించి తీసుకుంటే మంచిది. అలానే శనగలు, కందులు, బఠాణీల మొలకలను చాలా తక్కువగా తీసుకోవాలి. అంతేకాదు వీటిమీద నిమ్మరసం, నల్ల ఉప్పు చల్లి తీసుకుంటే త్వరగా జీర్ణమవుతాయి. ❑



వృథా ప్రసంగాలతో బతుకు వ్యర్థం

వృథా ప్రసంగాలను సాధకుడు చెయ్యకూడదు. పదిమంది ఒకచోట చేరితే మాట్లాడుకునేది మూడే విషయాలు. ఒకటి విషయసుఖాలు, రెండు మిత్రులు, మూడు శత్రువులు. ఎవరు మాట్లాడుకున్నా ఈ మూడింటిని గురించే మాట్లాడుకుంటారు. ఇవన్నీ వ్యర్థ ప్రసంగాలు. సాధకుడు అతిజాగరూకుడై వీటికి దూరంగా ఉండాలి.

ధ్యాయతో విషయాన్ పుంసః
సంగస్తేషూప జాయతే
సంగాత్సంజాయతే కామః
కామాత్క్రోధోభి జాయతే॥

ఒక విషయాన్ని గురించి ఆలోచించడం వల్ల, ధ్యానించడం వల్ల మనిషికి ఆ విషయము నందు సంగత్వము ఏర్పడి, దానియందు కోరిక కలుగుతూ ఉంది. విషయసుఖాలను పొందినా సుఖం లేదు. పొందకపోయినా సుఖం లేదు. కోరిక భక్తుణ్ణి బలహీనపరచి మార్గాన్ని మళ్ళిస్తుంది. మనస్సును యోగం నుండి భోగం వైపు మరల్చుతుంది. కాబట్టి సాధకుడు విషయ చింతనను కలిగించే వ్యర్థ ప్రసంగాల నుండి దూరంగా ఉండాలి.

స్నేహం చాలా పవిత్రమైనది. కానీ స్నేహితులు స్నేహమంత పవిత్రులు కారు. మనిషికి స్నేహం ఉండాలే కాని స్నేహితులు అవసరం లేదు. స్నేహితులు మనిషికి ఒకరో, ఇద్దరో లేక నలుగురో ఉంటారు. మైత్రీభావం కనుక మనస్సులో ఉంటే ఎవరు తోడుగా ఉంటే వారే మనకు మిత్రులు. అలా చూస్తే అందరూ మనకు స్నేహితులే. ఈ విధమైన మైత్రిని గాక మిత్రులను పట్టుకుంటే ఆ మిత్రుడు ప్రపంచంలో ఎక్కడున్నా సరే తిన్నగా మన మనస్సులోనే ఉంటాడు. ఇప్పుడు స్నేహితుడు కనుక దూరమైతే బాధిస్తాడు. రేపు ఆ స్నేహం కాస్తా తారుమారైతే అతడు చేరి ఉన్నది మనస్సులో కనుక మనస్సును చిందరవందర చేస్తాడు. నదికి శత్రువులు లేరు. మిత్రులు లేరు. ఎవరు దగ్గరకు వస్తే వారికి ఉపయోగపడుతుంది.

యస్సర్వత్రా నభిస్నేహః
తత్తత్ ప్రాప్య శుభాశుభమ్
నాభినందతి న ద్వేష్టి
తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥

ఎవడు సమస్త విషయముల యందు అభిమానము లేనివాడై తత్సంబంధమైన మంచి చెడులు కలిగినపుడు సుఖదుఃఖములు పొందక యుండునో అట్టివాని బుద్ధి స్థిరముగా ఉండునని గీతాచార్యుని బోధ. స్నేహాలు అమితంగా పెరిగిపోతే ఒక దశలో భగవంతుడినే మరచిపోయే పరిస్థితి ఏర్పడవచ్చు. ప్రాపంచిక విషయాలన్నీ చర్చించి మనస్సులో లేనిపోనివన్నీ సృష్టించి మన కాలాన్ని హరించేవారే స్నేహితులు. భగవంతుడినే ఆశ్రయస్థానంగా ఆసక్తిస్థానంగా భావించే సాధకుడికి స్నేహితులతో పనిలేదు. అవసరాలలో ఉపయోగపడేవాడు స్నేహితుడు అని భావించేవారిది వ్యాపార స్నేహం. పవిత్రమైన స్నేహంలో వ్యాపారం లేదు. కాబట్టి ఉండవలసినది స్నేహభావమే కానీ స్నేహితులు కారు.

చివరగా, శత్రువులను గురించిన చర్చ. ఇది మరీ ప్రమాదకరం. సాధకుడి ప్రగతికి ప్రతిబంధకం. శత్రుత్వం మనస్సులో కదులుతూనే అనవసరమైన ఉద్రేకాలు, ఆవేశాలు తలెత్తి బుద్ధిని పాడుచేస్తాయి. వ్యక్తులలో దోషాలు ఉండవచ్చు. కానీ ప్రపంచంలో వ్యక్తులలోని దోషాలన్నీ మన మనస్సులో ఉండవలసిన అవసరం లేదు. కట్టెలోని అగ్ని కట్టెను దగ్ధం చేస్తుంది. మనిషిలోని ద్వేషాగ్ని, దోషాగ్ని మనిషినే దగ్ధం చేస్తుంది. ద్వేషాగ్ని, మన మనస్సులోకి ప్రవేశించకుండా మనం కాపాడుకుంటూ ఉండాలి. వృథా ప్రసంగాలలో చోటు చేసుకునేవి ఇంతవరకు మనము చర్చించిన ఈ మూడే.

వీటి నుండి సాధకుడు దూరంగా ఉండాలి. నోరు ఉన్నందుకు మాట పవిత్రంగా, అమృత తుల్యంగా, ఎదుటివారి మనస్సును రంజింపజేసే విధంగా, స్పందింప చేసే విధంగా ఉండాలి. వారిలో ఒక ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపి సన్మార్గంలో నడిపే విధంగా ఉండాలి. కాని ఆవేశాలను, ఉద్రేకాలను రేకెత్తించి పెడత్రోవ పట్టించే విధంగా ఉండకూడదు. ఒక మంచి మాట మాట్లాడటం భగవంతుడు ఇచ్చిన వరం. వ్యర్థ ప్రసంగాలతో కాలం వెళ్ళబుచ్చడం శాపం.

జ్ఞానం కలిగిన వ్యక్తులు సదా పూజ్యులు **(విద్వాన్ సర్వత్ర పూజ్యతే)**. కాబట్టి సాధకుడు హితంగా, మితంగా, సముచితంగా మాట్లాడగలగాలి. సాధకుడికి వాగ్భూషణమే భూషణము. అందమైన నగలతో అందరూ అలంకరించుకోగలరు. కానీ వాగ్భూషణంతో కొందరే శోభించగలరు. వాగ్భూషణంతో సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలో ఆణిముత్యాలై శోభించాలి.

(నతు వృథా వాక్యం సముచ్ఛార్యతాం) ❑



అఖిల్ నన్ను చాలా బాగా చూసుకున్నాడు

భారీ చిత్రాల నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్



అఖిల్ అక్కినేని హీరోగా, తొలిప్రేమ ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్పి బేనర్‌పై భారీ చిత్రాల నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మించిన లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్టర్ మజ్ను.. ఈసినిమా ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. భారీ చిత్రాల నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, మిస్టర్ మజ్ను సినిమా మా బేనర్‌లో మంచి హిట్ అయ్యిందన్నారు. అందరి ప్రొడ్యూసర్స్ హీరోని బాగా చూసుకుంటారు. మా హీరో అఖిల్ నన్ను చాలా బాగా చూసుకున్నాడని అన్నారు. ఈసినిమా టెక్నీషియన్లు అంలా చాలా కష్టపడి పనిచేశారన్నారు.. దర్శకుడు వెంకి అట్లూరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈసినిమాను చూడాలన్నారు. ఈసినిమాలో అఖిల్ ప్లేబోయ్ క్యారెక్టర్‌లో 20 నిముషాలే కనబడతారని, మిగతా సినిమా అంతా ఫ్యామిలీ ఎమోషన్స్‌తో స్ట్రగుల్ అయ్యే కంబైన్డ్ ఫ్యామిలీ ఎలిమెంట్స్ అందరినీ కట్టుకుంటా యన్నారు.. అఖిల్ ఈసినిమాలో చాలా బాగా నటించారని అన్నారు.. థమన్ అద్భుతమైన సంగీతం అందించారని, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా బాగుందన్నారు.. జార్జి సినిమా టోగ్రఫీలో మ్యాజిక్ ఉందని ప్రతి ఫ్రేమ్‌ను బ్యూటిఫుల్‌గా చూపించారన్నారు.. అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, 2015లో ఈ కథను వినటం జరగిందని, ఇది మా ఫ్యామిలీ జోనర్ అన్నారు. 9 నెలలుగా టీమ్‌తో కలిసి వర్క్‌చేయటం జరిగిందన్నారు. అందరూ ఫ్యామిలీ ఫ్రెండ్స్‌లా షూట్ చేయటం జరిగిందన్నారు. ఇంత మంచి వాతావరణంలో చేసినందుకు వెంకీకి థ్యాంక్స్ అన్నారు.. థియేటర్‌కు వచ్చే ఆడియెన్స్ బ్యూటిఫుల్ ఫీల్‌తో ఇంటికి వెళతారన్నారు.. థమన్ ఈచిత్రానికి అమేజింగ్ సంగీతం అందించారన్నారు.. ఈసినిమాకు సపోర్ట్‌చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ కచ్చితంగా ఈసినిమా తనకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.



మహేష్ సందేశం

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా తనదైన శైలిలో ప్రజలకు సందేశాత్మక పిలుపు నిచ్చారు.. తన ట్విట్టర్ ద్వారా ఆయన పోస్ట్‌చేశారు.. 'మహిళలపై మనదేశంలో వివక్ష ఎక్కువగా ఉంటుందనేది వాస్తవం.. ఒక పక్క ఈ వివక్షను పోగొట్టటానికి ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉన్నాయి.. అయినా చిన్నపిల్లలు ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో ఈ వివక్ష ఎక్కువ ఉంది.. ఆడపిల్లలపై ఈవివక్షను పోగొట్టాలి.. ఈ విషయంలో ప్రతిఒక్కరిలో మార్పు వచ్చేలా మనమందరం మన ప్రయత్నం చేయాలని మహేష్ ట్విట్టర్ ద్వారా అభిమానులను,. ప్రేక్షకులను కోరారు..


సూపర్‌స్టార్ కృష్ణ దంపతులకు
'తెలుగు సినిమా' అంకితం

తెలుగు సినిమా లెజెండ్స్ అక్కినేని, దాసరి, రామానాయుడు, డివిఎస్‌రాజు సలహాదారులుగా , ప్రోత్సాహకులుగా ఏర్పడిన ఫిలిం అనలిటికల్ అండ్ అసోసియేషన్ డాక్టర్ కె.ధర్మారావు రచయితగా వెలువరించిన 86 సంవత్సరాల తెలుగు సినిమా గ్రంథాన్ని సూపర్‌స్టార్ కృష్ణ , గిన్నిస్‌బుక్ రికార్డు హోల్డర్, దర్శకురాలు విజయనిర్మల అంకితం తీసుకున్నారు.. కృష్ణ నివాసరంలో సినీ ప్రముఖుల సమక్షంలో జరిగిన అంకితోత్సవంలో రచయిత, కె.ధర్మారావు తన స్వాగతవచనం చేశారు.. 86 సంవత్సరాల తెలుగు సినిమాను ఒక పుస్తకంగా తీసుకురావటం జరిగిందన్నారు. ఈ విషయాలను దాసరిగారు 4 సంవత్సరాలపాటు వింటూ తమ ప్రశంసలు అందించటం తాను పడిన శ్రమను మర్చిపోయేటట్టు చేసిందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు, సినీ నటుడు నరేష్ వికె , సినీనటి రాధా ప్రశాంతి, వంశీ రామరాజు, డా.కీమల ప్రసాదరావు, ఫా గౌరవ చైర్మన ప్రసాదరావు, కొదాల బసవరావు, రచయిత భార్య శ్రీమతి ఆదుర్తి సూర్యకుమారి పాల్గొన్నారు.. తొలుత గాయని టి.లలితరావు, డాక్టర్ టివి రావులు కృష్ణ, విజయనిర్మల నటించిన చిత్రాల్లోని పాటలను ఆలపించారు




'సూర్యాస్తమయం' తొలికాపీ

సినిమా అంటేనే 24 శాఖల సమ్మేళనం... అందులో 11 శాఖలను ఒక్కరే నిర్వహించి అరుదైన ఫీట్ చేశారు బండి సరోజ్‌కుమార్.. ఆయనే కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాసి సంగీతం సమకూర్చారు.. స్టంట్లు డిజైన్ చేసి, సినిమాటోగ్రఫీని హ్యాండిల్ చేసి ,ఎడిటింట్ బాధ్యతలను భుజానకెత్తుకున్నారు. ప్రొడక్షన్ డిజైన్ చేసుకుని ప్రధాన పాత్రలో నటించిన చిత్రం సూర్యాస్తమయం.. తొలి కాపీ సిద్ధమైంది.. ఓజో మీడియా పతాకంపై రఘు పిల్లుట్ల , రవికుమార్ సుదర్శి నిర్మించిన చిత్రం మిది. ఫిబ్రవరి ద్వితీయార్ధంలో విడుదల కానుంది.. బండి మాట్లాడుతూ, ఇటీవల ఈచిత్రంలోని పాటను విడుదల చేశామని, మంచి స్పందన వస్తోందన్నారు. సినిమాలోని ప్రతిపాట అదేస్థాయిలో ఉంటుందన్నారు.. సినిమాను చాలా నాచురల్‌గా తెరకెక్కించామన్నారు.. పవర్‌ఫుల్ పోలీసు పాత్రలో తాను, గ్యాంగ్‌స్టర్‌గా త్రిశూల్ రుద్ర నటించామన్నారు.. తమిళనటుడు డేనియల్ కీలకపాత్ర పోషించారన్నారు.. తొలి కాపీ సిద్ధమైందని, త్వరలోనే ట్రైలర్‌ను . ఫిబ్రవరిలో చిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. త్రిశూల్ రుద్ర, హిమాన్సి కాట్రగడ్డ, బండి సరోజ్‌కుమార్ , కావ్యా సురేష్ ప్రధానపాత్రల్లో నటించారు.



మరోసారి హిట్ కాంబినేషన్



మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే.. కాగా తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.. అలాగే ఫిబ్రవరిలో పూజా కార్యక్రమాలు ప్రారంభంకానున్నాయని తెలిసింది.. ఈచిత్రం తొలిషెడ్యూల్‌లోనే యాక్షన్ సన్నివేశాలను తీయనున్నారని తెలిసింది.. బాలయ్య, బోయపాటి కాంబినేషన్‌లో వచ్చిన సింహ, లెజెండ్ చిత్రాలో ఎంతటి హిట్ చిత్రాలు అయ్యాయో తెలిసిందే. ఈ కొత్త చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈచిత్రం రాజకీయ నేపథ్యంలో సాగనుందని, రాజకీయాలతోపాటు సమాజంలో కుళ్లను ప్రశ్నించి ఎండగట్టే విధంగా మంచి పవర్‌ఫుల్‌గా ఉంటుందని అంటున్నారు..

అందానికి కేరాఫ్



రష్మిక.. ఇలా బంగారు బ్లౌజు, పచ్చ పరికిణీలో కొంటెగా కుర్రకారును తెగ కవ్విస్తోంది.. అందానికి చిరునామాగా ఆనందానికి కేరాఫ్ గా కన్పి స్తోంది.. తొలి చిత్రంతోనే తెలుగు యువతలో ఫాలోయింగ్ సంపాదించుకుని అటుపై గీత గోవిందం నాయికగా మెరుపులు మెరిపించింది.. గీతను ప్రేమించని యువకుడు లేడు.. అనేంతగా ఫాలోయింగ్ తెచ్చుకుంది.. అంతేకాకుండా దేవదాస్‌లో నాని సరసన మెప్పించింది..

టీజర్‌తో రాబోతున్న 'సూర్యకాంతం'



రాహుల్ విజయ్ హీరోగా, మెగా డాటర్ నిహారిక కొణిదెల హీరోయిన్‌గా ప్రణీత్ బ్రాహ్మదపల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం సూర్యకాంతం.. ఈచిత్రం టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు.. రొమాంటిక్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కు తున్న ఈచిత్రాన్ని నిర్మాత సందీప్ ఎర్రమరెడ్డి నిర్మిస్తు న్నారు.. రాబిన మార్క్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ నెటిజన్లను బాగా ఆకట్టుకుంది.. అలాగే ఈచిత్రాన్ని మార్చినెలలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

థాక్రే బయోపిక్‌పై ట్వీట్స్..



శివసేన వ్యవస్థాపక అధ్యక్షుడు బాల్ థాక్రే జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన థాక్రే ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. నవాజుద్దీన్ సిద్ధిఖి టైటిల్ పాత్ర పోషించారు.. థాక్రే భార్య పాత్రలో అమృతా రావు నటించారు.. సంజయ్ రౌత్ కథ అందించారు.. అభిజిత్ ఫాన్సే దర్శకత్వం వహించారు. ఈసినిమా ఓపెనింగ్‌డే టాక్ ఎలా ఉంది? ఇండస్ట్రీ వర్గాలు ఏమం టున్నాయి.. అంటే... పలువురు తమ అభిప్రాయాలను షేర్ చేసుకు న్నారు.. శత్రుఘ్న సిన్హా మాట్లాడుతూ, థాక్రే బయోపిక్‌ను సుర్జీత్ చక్కగా తెరకెక్కించారని అన్నారు. ముఖ్యంగా బాలా సాహెబ్ థాక్రే పాత్రలో నవాజుద్దీన్ గొప్పటి అభినయిం చారని, ఆయన ఆ పాత్రకు పూర్తిగా న్యాయం చేశారని ప్రశంసలతో ముంచె త్తారు.. మరో సెలబ్రిటీ సుర్జీత్ సిర్కార్ మాట్లాడుతూ, ఈసినిమా బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ అన్నారు. ఒక ఆర్టిస్టు పవర్‌ఫుల్ లీడర్‌గా ఎలా ఎదిగారు? అన్న కథ ఆకట్టుకుందని చెప్పారు.. దేశంలోని ఒక చక్కని నటుడు టైగర్‌గా గర్జించారని అన్నారు.. టీంకు శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు.. స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి ఈసినిమా చూసిన అనంతరం మాట్లాడుతూ, చక్కని బయోపిక్‌గా పేర్కొన్నారు.. ఇదిలా ఉంటే థాక్రే బయోపిక్ విడుదలైన తొలిరోజున రూ.3-4 కోట్లు వసూలు చేస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి..

కుర్రకారుపై కుంపటి







చలిమంటలు వేసేస్తు న్నారు.. కుంపటి రాజేయక పోయినా అగ్గి రాజేస్తున్నారు. .ఇంతకీ ఎవరీ భామలు.. అంటే రెగ్యులర్ ఫిట్నెస్‌గా ముంబై పరిశ్రమలో వేడిపెంచు తున్న ఫేజ్3 భామలు సారా అలీఖాన్, మలైకా అరోరాఖాన్, ..వీళ్లతో పాటే పోర్చుగీసు మూలాలున్న గోవాల బ్యూటీ వాలూచ డిసౌజా కూడ జిమ్‌లో జాయినైంది.. ఈ భామలంతా అందాల దేహశిరులను కమ్మేసే టైట్‌ఫిట్ డ్రెస్‌లతో మంటలు పెడుతున్నారు.. జిమ్‌కు వెళ్తూ దారిలో కుర్రకారుకు కంటిపై కునుకుపట్టనివ్వటం లేదు.. మొత్తానికి ఫేజ్3 ప్రపంచంలో నవతరం భామలు హీట్ పెంచేస్తున్నారు..సండే మోటివేషన్, మండే మోటివేషన్ అంటూ.. రకరకాల ఫొటోలను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తూ నిరంతరం యువతరాన్ని వేడెక్కిస్తూనే ఉన్నారు. కాగా రేపోమాపో అర్జున్ కపూర్‌ను వివాహ మాడేందుకు రెడీ అవుతున్న అరోరాఖాన్ వీళ్లందరికీ కెప్టెన్సీ వహిస్తూ ఫిట్నెస్ ఫ్రీక్‌లుగా







యువ

రింగ్‌లో మెరుపులా..

ఆమె ఇంట్లో ముగ్గురు బాక్సర్లు, కొట్టుకునే ఆ ఆటంటే ఆమెకు ఇష్టంలేదు. అయినా కోచ్ ఇచ్చిన స్ఫూర్తితో బాక్సర్ అయింది సిమ్రన్‌జీత్ కౌరే. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం గెలిచింది. సిమ్రన్‌ది పంజాబ్‌లోని లూథియానా. ఆమె ముగ్గురు అన్నలు బాక్సర్లే. సిమ్రన్ బాక్సర్ అయ్యేందుకు ఆమె తండ్రి చాలా కృషి చేశాడు. సిమ్రన్‌ను ఆ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన ఎంతో కష్టపడ్డాడు. సిమ్రన్‌కోసం తండ్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆమెకు అవసరమైన పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేసేవాడు. సిమ్రన్ చిన్న చిన్న టోర్నీల్లో పతకాలు గెలుస్తూ జాతీయ సీనియర్ పోటీల్లో స్వర్ణం గెలిచింది. టర్కీలో జరిగిన టోర్నీలో స్వర్ణం గెలిచి అంతర్జాతీయ వేదికపై సత్తా చాటింది.

అంతగా తన ఎదుగుదలకు కారణమైన తండ్రి చనిపోవడంతో ఆమె నీరసించిపోయింది. అయినా శక్తిని కూడగట్టుకుని తండ్రి కోసం ప్రపంచ బాక్సింగ్‌లో పతకం తేవాలన్న లక్ష్యం పెట్టుకుందీ ఈ పంజాబీ అమ్మాయి. సిమ్రన్ రింగ్‌లో మెరుపులా కదలటం, ప్రత్యర్థిపై దాడి చేసే తీరు, ఎదురుదాడికి దిగే విధానం, పంచ్ విసిరే వైనం భారత బాక్సింగ్ జట్టుకు వచ్చిన విదేశీ కోచ్‌ను ఆకర్షించాయి. సిమ్రన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శిక్షణ ఇచ్చాడు. అలా శిక్షణ తీసుకున్న సిమ్రన్ ప్రపంచ బాక్సింగ్ టోర్నీలో పతకాన్ని సాధించింది.



లూయిస్ హామిల్టన్

ఫార్ములావన్ అనగానే గుర్తొచ్చే పేరు షూమాకర్. అలాంటి షుమాకర్‌ను లూయిస్ హామిల్టన్ మరిపిస్తున్నాడు. అయిదోసారి ఫార్ములావన్ ప్రపంచ టైటిల్ గెలిచి అరుదైన జాబితాలో చోటు సంపాదించుకున్నాడు ఈ బ్రిటన్ వీరుడు. లూయిస్ ఈ స్థాయికి రావడం ఆశ్చర్యం అనిపిస్తుంది. ఒకప్పుడు అతడి కుటుంబం తిండికి కూడా ఇబ్బందుల పడింది. లూయిస్ నాన్న ఆంటోనీ కుటుంబాన్ని పోసించేందుకు మూడు ఉద్యోగాలు చేసేవాడు. రేసింగ్‌లోకి రావాలన్న తన కలను హామిల్టన్ పక్కన పెట్టినా అతను మాత్రం కొడుకు కెరీర్ అదే అని నిర్ణయించుకున్నాడు. మెక్‌లారెన్ తరపున తొలిసారి ఫార్ములావన్ అరంగేట్రం చేసిన లూయిస్ తర్వాత మెర్సిడెజ్‌కు మారి ట్రాక్‌లో దూసుకోపోయాడు. ఆరంగేట్రం తర్వాత హామిల్టన్ ఎక్కడా ఆగలేదు. 71 టైటిళ్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అయిదోసారి ప్రపంచ ఛాంపియన్ కూడా అయ్యాడు. మెర్సిడెజ్‌కు మారిన తర్వాత వరుసగా ప్రపంచ టైటిళ్లు గెలిచిన హామిల్టన్ మరోసారి వరుసగా మెగా టైటిల్‌ను గెఇచాడు. అలా ఏడుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయ్యాడు. చాలా మంది రేసర్లు హామిల్టన్‌కు గట్టిపోటీ ఇచ్చారు. అయినా అయినా అగ్రశ్రేణి రేసర్లను ఢీకొట్టి గెలిచాడు. ఆల్‌టైమ్ గ్రేట్ అనిపించుకోవాలంటే హామిల్టన్ సాధించాల్సింది ఇంకా ఉంది.





అనాథలకు ఆపన్న హస్తం



'ప్రార్థించే పెదవులన్నా సాయం చేసే చేతులు మిన్న' అన్న మదర్ థెరిసా మాటల స్ఫూర్తితో ఒక సంస్థను ప్రారంభించాడు చంద్ర సతీశ్. అనాథలకు ఆపన్న హస్తం అందిస్తూ ఆరేళ్లుగా అంతరాయం లేకుండా సంస్థను నడిపిస్తున్నాడు. నిధులన్నీ నిండుకున్నా పట్టుదలతో సంస్థ నిర్వహణను కొనసాగిస్తున్నాడు. కడుపులో పెట్టుకుని కాపాడే తల్లిలేక, తండ్రి పట్టించుకోని పిల్లలు, మద్యానికి బానిసై తండ్రి చేతిలో చిత్రహింసలు పడుతున్న చిన్నారులను చేరదీసి వారి జీవితాలను ఒక దారిలో పెట్టి విద్యాబుద్ధులు నేర్పి ఒక లక్ష్యం వైపు పయనించేలా చేస్తున్నాడు. ఒక షార్ట్ ఫిల్మ్ అందించిన సంతృప్తి ఈ సంస్థ ఆవిర్భావానికి కారణమయ్యాయి. రోడ్డుపక్కనున్న ఒక మానసిక వికలాంగుడిని మూడు నెలల్లో మంచి మనిషిగా మార్చి, వృత్తిరీత్యా దర్శకుడైన సతీష్ దాన్ని చిత్రీకరించి షార్ట్ ఫిల్మ్‌గా తీశాడు. ఆ ఫిల్మ్ పెద్ద దర్శకుల ప్రశంసలు పొందింది. దాంతో సతీశ్ అనాథ పిల్లల కోసం సంస్థను ఏర్పాటు చేశాడు. 'చేయీ చేయీ కలిపి చేయూతనిద్దాం' అనే నినాదంతో ప్రారంభించిన ఈ సంస్థ సమాజాన్ని చైతన్యపరిచే బాధ్యతను తీసుకుంది. సంస్థ వాలంటీర్లు స్లమ్ ఏరియాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు పాఠాలు చెబుతారు. దాతలు ఇచ్చిన పుస్తకాలతో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో లైబ్రరీలు ఏర్పాటు చేసారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు సేవ చేస్తారు. గ్రామాలను దత్తత తీసుకుని రోడ్లు, మంచినీరు, కరెంటు వంటి సౌకర్యాలు అందేలా కృషి చేస్తున్నారు. ఒక యువకుడి పట్టుదల ఎన్ని మంచి పనులు చేయిస్తుందో గమనించారా! మీరు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలనుకుంటున్నారా! అయితే ఇంకెందుకు ఆలస్యం!



రైతుల సమస్యలు తీరేలా..

ఐఐటిలో చదివిన అనూ మీనా విదేశాల్లో పెద్ద ఉద్యోగం గురించి లక్షల్లో జీతం గురించి ఆలోచించలేదు. గ్రామంలో తాతయ్య గురించి ఆలోచించేంది. పంటకు గిట్టుబాటు ధర, పండిన పంటను సరైన సమంలో మార్కెట్‌కు తరలించడంలో ఎదురయ్యే రవాణా సమస్యల గురించి ఆయన పడే ఆందోళనే ఆమెకు గుర్తొచ్చేది. తాతయ్య సమస్య తీరిస్తే ఊళ్లో రైతులందరి సమస్యలూఐ తీరతాయని భావించినా మె ఆ దిశగా ప్రయత్నాలు సాగించింది. దలాలు సమస్య లేకుండా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోగలిగితే చాలు వారికి మేలు చేసినట్లు అవుతుందని భావించి ఒక సంస్థను ప్రారంభించింది. సాంకేతికతా పరిశోధనా విశ్లేషణల సమన్వయంతో దాన్ని ఎంతో ప్రయోజనకారిగా మార్చింది. ఒకప్పుడు పొలం నుంచి ఒక కూరగాయ వినియోగదారుని చేరలాందో మధ్యలో కనీసం నాలుగైదు చేతులు మారేది. ఈ సంస్థ రైతుల నుండి ఉత్పత్తులను కొని నేరుగా వాటిని నగరాల్లోని రీటైల్ వ్యాపారస్థులకు చేరవేస్తుంది.

దాంతో రైతుకు లభించే ధర పెరిగింది. గుడ్‌వాగ్ నుంచి పని చేస్తున్న ఈ సంస్థ హారియాణా, రాజస్తాన్, యూపి రైతులకు సేవలందిస్తోంది. సులభంగా వినియోఇంచేందుకు వీలుగా రైతలుకు వినియోగదారులకు కూడా విడివిడిగా ఆప్‌లను రూపొందించారు. ఆప్ ద్వారానే తమ ఉత్పత్తులకు ఎక్కడ డిమాండ్ ఉందో తెలుసుకుని నేరుగా అక్కడే అమ్ముకునేలా కూడా రైతులకు శిక్షణ ఇస్తుంది. అందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు సంస్థే చేస్తుంది. ఆచరణ విధానాలు ఫోర్బ్సనే కాదు, పెట్టుబడులను బాగానే ఆకర్షించాయి. అనూమీనా ఆ నిధులతో సంస్థను అన్ని రకాలుగా పటిష్టం చేసి సేవలను విస్తృతం చేసే ప్రయత్నాల్లో ఉంది .



అందమైన కంకణాలు

కంకణాలు అంటే అమ్మాయిలకు ఎంతో మక్కువ. చేతులకు అందంగా ఉండేలా, రకరకాల డిజైన్లతో, రాళ్లు పొదిగి, పూలు, లతలతో కంకణాలు, గాజులు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. అమ్మాయిల చేతులకు గాజులు ఉంటేనే అందం అంటారు. వాటిల్లో ఎన్నో రకాలు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. పెళ్లిళ్లకు, పండగలకే కాక, చిన్న చిన్న ఫంక్షన్లకు కూడా ధరించేలా లభిస్తున్నాయి.











అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యూటీ సెలూన్

స్టూడియో నిర్వహణ నుండి బ్యూటీ రంగంలోకి అడుగు పెట్టి, బ్యూటీ అకాడమీనే నెలకొల్పింది నెల్లూరుకు చెందిన విజయలక్ష్మి గూడపాటి. చదువుకునేటప్పుడే రన్నింగ్, లాంగ్‌జంప్, కబడ్డీ, వాలీబాల్ ఆడేది. సాంస్కృతి కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాల్లోను పాల్గొనేది విజయలక్ష్మి. డాన్స్, మ్యూజిక్ పోటీల్లో పాల్గొని బహుమతులు కూడా గెలుచుకుంది. అయినా జీవితంలో ఏదో సాధించాలనే తపన. విజయలక్ష్మి ఆ తరువాత స్టూడియో నిర్వహణలోకి వచ్చి పెద్దవారి ప్రశంసలు పొందింది. కొంత విరామం తరువాత ఇంట్లోనే చిన్న గదిలో బ్యూటీ సెలూన్ ప్రారంభించిందామె. బ్యూటీ సెలూన్ నిర్వహణ అంటే చాలామందిలో చులకం భావం ఉంటుంది. ఎన్నో విమర్శలు, హేళనలు. అయినా వెనకడుగు వేయకుండా బ్యూటీ సెలూన్‌ను విస్తరించింది.



ప్రస్తుతం ఆమె నాలుగు బ్రాంచ్‌లను నిర్వహిస్తున్నది. ఆమె బ్యూటీ సెలూన్ ఇప్పుడు ఒక బ్రాండ్‌గా మారింది. వీరు ఈవెంట్లకు కూడా పనిచేస్తారు. బ్యూటీ అంటే సైన్స్ అని, ఆ స్పృహను అందరిలో కలిగిస్తున్న క్రెడిట్ తమదేనని విజయలక్ష్మి చెబుతుంది. కేవలం బ్యూటీ సేవలే కాదు.. బ్యూటీ అకాడమీని కూడా నెలకొల్పినట్లు ఆ అకాడమీలో ఎందరో విద్యార్థులకు అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఇస్తూ బ్యూటీ ప్రొఫెషనల్స్‌గా తయారు చేస్తున్నారని చెప్పింది. ఆమె సంస్థకు ఇప్పటిదాకా జాతీయ అంతర్జాతీయ అవార్డులు కూడా వచ్చాయని, భవిష్యత్తుల్లో మరిన్ని బ్రాంచీలను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. మా సెలూన్‌లో సేవలు ప్రొఫెషన్‌గా ఉంటాయి. నాణ్యమైన సేవలు అందిసా_ం. సేవలు అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిఫలిస్తాయని విజయలక్ష్మి వివరించారు.

రచనలకు ఆహ్వానం

యువచైతన్యం, ఆశలు, ఆశయాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, ఆసక్తి కలిగించే సంబంధిత అంశాలు, కొత్తపోకడలు తదితర విషయాలపై రచనలు'యువ' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబై, జనవరి 25: దేశీయ స్టాక్ మార్కెట్లు ట్రేడింగ్ ప్రారంభం నుంచీ సూచీలు లాభాల్లోనే సాగాయి. మధ్యాహ్నం కార్ల తయారీ దిగ్గజం అయిన మారుతి సుజుకి పనితీరును ప్రకటిం చింది. ఆ ఫలితాల్లో నిరాశపరచడం, భూమి కొనుగోలు అంశంపై రియల్టీ దిగ్గజం డిఎల్ఎఫ్ కార్యాలయాల్లో సిబిఐ సోదాలు వంటి వార్తలు సెంటిమెంటును దెబ్బతీసినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. వెరసి మధ్యాహ్నం వరకూ హుషారుగా ట్రేడయిన సూచీలు తర్వాత కొంత అమ్మకాల ఒత్తిడిలో పడ్డాయి. దీంతో సెన్సెక్స్ లాభాలను వీడి నష్టాల్లోకి ప్రవేశించింది. చివరికి 170 పాయింట్ల నష్టంతో 36,025వద్ద ముగిసింది. మొదట 36,474వరకూ పెరిగిన సెన్సెక్స్ ఇంట్రాడేలో 36,000వద్దకు చేరింది. నిఫ్టీ 69పాయింట్ల వెనకడుగుతో 10,781వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇలో ఐటి మాత్రమే 0.5 శాతం పెరిగింది. మిగిలిన అన్ని రంగాలూ డీలా పడ్డాయి. మీడియా 16శాతం, రియల్టీ 4.4 శాతం, ఆటో 3.3శాతం చొప్పున క్షీణించాయి. ఈ దారిలోనే పిఎస్యు బ్యాంకులు, మెటల్ కూడా 1.3శాతం నీరసించాయి. నిఫ్టీ దిగ్గజాలలో జీ 31శాతం క్షీణించింది. మారుతిసుజుకి 8శాతం, అల్ట్రాటెక్ 7శాతం చొప్పున క్షీణించాయి. ఇతర బ్లూచిప్స్‌లో హీరోమోటోకార్ప్, ఐబి హౌసింగ్, గ్రాసిమ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ 4నుంచి రెండు శాతం మధ్య పతనమయ్యాయి. మరోపక్క ఇన్‌ఫ్రాటెల్ 6.5శాతం పెరగ్గా, హెచ్‌సిఎల్ టెక్, ఎస్ బ్యాంకు, సిప్లా, ఎయిర్‌టెల్, యూపిఎల్, టిసిఎస్, టైటాన్, వేదాంతా, విప్రో 3నుంచి 0.7శాతం మధ్య పెరిగాయి. మార్కెట్లు లాభాల నుంచి నష్టాల్లోకి మళ్లడంతో బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు 1.3శాతం చొప్పున క్షీణించాయి. ట్రేడయిన మొత్తం షేర్లలో 1853నష్టపోగా, 700మాత్రమే లాభాలతో ముగిసాయి. అదేవిధంగా జీ గ్రూప్ షేర్లు నష్టపోయాయి. మధ్యాహ్నం తర్వాత ఉన్నట్టుండి భారీ ట్రేడింగ్ పరిమాణంతో జీ గ్రూప్ షేర్లు పతనమ య్యాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో జి ఎంటర్‌టైన్‌మెంట్ 24శాతం కుప్పకూలి 330వద్ద ట్రేడవుతోంది. ఈ దారిలోనే డిష్‌టివి 15శాతం పతనమై రూ.29వద్దకు చేరింది. ఇది 52వారాల కనిష్టం కావడం విశేషం. ఎస్సెల్ ప్రొప్యాక్ కూడా 15.5శాతం దిగజారి రూ.99వద్ద ట్రేడవు తోంది. ఇంట్రాడేలో రూ.95వరకూ క్షీణించింది. గ్రూప్‌లోని ఇతర షేరు జీ లెర్న్ 11.5శాతం క్షీణించి రూ.30దిగువన 52వారాల కనిష్టానికి చేరింది. ఇదే విధంగా జీ మీడియా కార్పొరేషన్ 8శాతం తగ్గి రూ.22వద్దకు చేరింది. ఇది ఏడాది కనిష్టం కావడం విశేషం. దీంతో ఎన్ఎస్ఇలో మీడియా రంగం దాదాపు



13శాతం కుప్పకూలింది. గ్రూప్‌లో ప్రధాన కంపెనీ జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు భారీ స్థాయిలో ట్రేడింగ్ నమోదవుతోంది. ఇప్పటివరకూ 3.7కోట్ల షేర్లు చేతులు మారాయి.

ఫెడ్‌బ్యాంకుపై ఝున్‌ఝున్‌వాలా ఫోకస్!

ముంబై, జనవరి 25: మిడ్‌క్యాప్ ప్రైవేట్ బ్యాంకు సెక్టార్‌లో మంచి పనితీరును కనబరు స్తున్న ఫెడరల్ బ్యాంకు వైపు అందరి వైపు నెలకొని ఉంది. సుమారు 32 అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు 151స్కీముల్లో ఫెడరల్ బ్యాంకును గత సంవత్సరం డిసెంబరు 31 నాటికి తమ పోర్ట్ ఫోలియోల్లో యాడ్ చేసుకున్నాయి. అన్నింటికంటే ఆకర్షణీయమైన విషయం మార్కెట్ బిగ్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా, సహా పలువురు విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఈ త్రైమాసిక ఫలి తాల తర్వాత తమ వాటాలను పెంచుకు న్నాయి. మూడవ త్రైమాసికంలో బ్యాంకు పెర్ఫార్మెన్స్ తర్వాత ప్రస్తుతం ఈ షేరు హాట్‌కేక్‌గా మారింది. ఫెడరల్ బ్యాంకు ఈ త్రైమాసికంలో 28 శాతం వృద్ధి సాధించింది. మూడవ త్రైమాసికంలో నికర లాభం కూడా గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.260కోట్లతో పోలిస్తే రూ.334కోట్లు సాధించింది. అలాగే రుణాలు 25శాతం వృద్ధి చెందగా, నికర వడ్డీ ఆదాయం 13శాతం వృద్ధితో రూ.1077కోట్లకు చేరింది. సుమారు 15మంది ఎనలిస్టులు కొనుగోలు పిలుపునివ్వగా, అందులో 9మంది ఔట్‌పెర్ఫార్ రేటింగ్ ఇచ్చారు. అలాగే ఝున్‌ఝున్ వాలా



లాంటి ఇన్వెస్టర్లు కూడా ఫెడరల్ బ్యాంకులో వాటాలను 1.16నుంచి 2.29శాతానికి పెంచు కున్నారు. సెంట్రమ్ బ్రోకింగ్ ఏజెన్సీ కూడా ఫెడరల్ బ్యాంకుకు కొనుగోలు రేటింగ్‌తో పాటు టార్గెట్ ధర రూ.135గా నిర్ణయించింది. అలాగే ఫండ్ హౌసెస్ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, హెచ్‌డి ఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, రిలయన్స్ నిప్పన్, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఎఎంసి, యుటి అసెట్ మేనేజ్‌మెంట్, ఎస్‌బిఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్, టాటా అసెట్‌మేనేజ్‌మెంట్, కోటక్ మహీంద్రా ఎఎంసి, డిఎస్‌పి ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ లాంటి టాప ఫండ్ హౌసెస్ ఫెడరల్ బ్యాంకును తమ పోర్ట్‌ఫోలియోలో యాడ్ చేసుకున్నాయి. అలాగే ఎడిల్వీస్ సెక్యూరిటీస్ కూడా ఫెడరల్ బ్యాంకు టార్గెట్ 118నుంచి 121పెంచాయి. అలాగే ప్రభుదాస్ లీలాధర్ కూడా అమ్మకం రేటింగ్ ఇవ్వడంతో పాటు టార్గెట్ ధరను 102గా నిర్ధారించాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు కూడా ఫెడరల్ బ్యాంకులో తమ వాటాను 37.34శాతానికి పెంచుకున్నాయి. ఎఫ్ఐఐలు మూడవ త్రైమాసిక ఫలితాలకు ముందు 36.17శాతంగా ఉంది.

ఎస్‌బ్యాంకు జోరు

న్యూఢిల్లీ, జనవరి 25: ఎస్‌బ్యాంకు కొత్త ఎండి, సిఇఒగా రవ్నీత్ గిల్‌ను ఎంపిక చేసుకున్నట్లు తెలియడంతో ఈ షేరు జోరుమిదుంది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 7శాతం పుంజుకొని రూ.231వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.245 వద్ద గరిష్టాన్ని, రూ.225వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం డచ్ బ్యాంకు ఇండియా సిఇఒగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవ్నీత్‌గిల్ మార్చి ఒకటి నుంచి ఎస్ బ్యాంకు సిఇఒ,ఎండి బాధ్యతలు చేపట్టనున్నట్లు బ్యాంకు తెలిపింది. మూడేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించనున్నట్లు తెలియచేసింది. జనవరి 29న బోర్డు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బ్యాంకు తెలియచేసింది. రిజర్వ్‌బ్యాంకు ఆదేశాలమేరకు బ్యాంకు వ్యవస్థాపకుడు, ప్రస్తుతం సిఇఒ రాణాకపూర్ ఫిబ్రవరినాటికల్లా పదవీ నుంచి వైదొలగనున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఈ



ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాలు కూడా బ్యాంకు ప్రకటించింది.

భారతీ ఇన్‌ఫ్రాటెల్ అప్, కొకుయో డౌన్

న్యూఢిల్లీ, జనవరి 25: భారతీ ఇన్‌ఫ్రాటెల్ నాలుగు టెలికం ఆపరేటర్ కంపెనీలతో సెటిల్‌మెంట్ చేసుకున్నట్లు తెలియచేసింది. వీటిలో వొడాఫోన్ ఐడియా కూడా ఉన్నట్లు



తెలియచేసింది. కాంట్రాక్టులు ముగియనున్న కారణంగా వొడాఫోన్ ఐడియా సెల్ సైట్లనుంచి తప్పుకున్నట్లు తెలియచేసింది. కాంట్రాక్టుల విలువ రూ.3,800కోట్లు కాగా, వన్‌టైమ్ ఛార్జి రూ.2 వేల కోట్లు, అద్దె రూ.1800కోట్లుగా తెలియ చేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 4.4శాతం పెరిగి రూ.274వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.264వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. భారతీ ఇన్‌ఫ్రాటెల్‌లో ప్రమోటర్లకు 53.51శాతం వాటా ఉంది. అదేవిధంగా కొకుయో క్యామ్లిన్ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నికర లాభం 77శాతం క్షీణించి రూ.1.1కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మాత్రం స్వల్పంగా మూడు శాతం పెరిగి రూ.147కోట్లకు చేరింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 5శాతం తగ్గి రూ.100వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.105వద్ద గరిష్టాన్ని, రూ.94వద్ద కనిష్టానికి చేరింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
హెచ్‌సిఎల్	947.75	2.99
భారతీఎయిర్‌టెల్	307.55	1.96
ఎస్‌బ్యాంకు	218.45	1.42
టిసిఎస్	1924.75	1.22
ఒఎన్‌జిసి	142.20	0.35
ఎన్ఎండిసి	90.60	0.55
విప్రో	354.05	0.65
టెక్‌మహీంద్రా	732.65	0.67
ఆయిల్‌ఇండియా	171.30	0.76
హిండాల్కో	205.20	0.07
డాబర్‌ఇండియా	431.00	0.14

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

డిఎల్ఎఫ్	160.50	-9.70
మారుతిసుజుకి	6505.95	-7.59
అదానీపవర్	49.30	-5.37
భెల్	66.20	-4.13
అంబుజాసిమెంట్స్	202.50	-4.12
వక్రంగీ	43.00	-3.80
ఎసిసి	1376.50	-3.04
ఏసియన్‌పెయింట్స్	1370.65	-2.23
అపోలోటైర్స్	210.45	-2.93
ఐసిఐసిఐబ్యాంకు	357.85	-1.91
బాటాఇండియా	1129.85	-2.00

కార్పొరేట్ విలీనాలు, కొనుగోళ్లు 110 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ, జనవరి 25: కార్పొరేట్ రంగంలో కొనుగోళ్లు విలీనాలు 2018 సంవత్సరంలో భారీగా జరిగాయి. మొత్తం 1250 ప్రైవేటు ఈక్విటీ డీల్స్‌లో విలీనాలు, కొనుగోళ్ల లావా దేవీలు 110 బిలియన్ డాలర్ల వరకూ ఉన్నట్లు గ్రాంట్‌థార్టన్ సంస్థ సర్వే చేసింది. బిలియన్ డాలర్ కేటగిరీలో మొత్తం 18 డీల్స్ జరిగాయి. వాటి విలువ 725 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక విలీనాలు, కొనుగోళ్ల లావాదేవీలపరంగాచూస్తే భారతీయ కంపెనీలు 90 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ గత ఏడాది చేసాయి. టెక్నాలజీ



కంపెనీలతోపాటు విభిన్నరంగాలకు విస్తరించే లక్ష్యం ఈ కొనుగోళ్లద్వారా కనిపించింది. గ్రాంట్ థార్టన్ భాగస్వామి ప్రశాంత్ మెహ్రా మాట్లాడుతూ దేశీయంగా మొత్తం కార్పొరేట్‌రంగంలో పునరేకీ కరణ కనిపిస్తోంది. 60శాతం విలీనం, కొనుగోళ్ల లావాదేవీలు ఎక్కువగా గత ఏడాదే పెరిగాయి. 2017 50శాతం వృద్ధిని నమోదుచేసింది. ఎక్కువగా విద్యుత్‌రంగం, అంతర్గత డీల్స్ పరంగా మొత్తం ఎంఅండ్ఎ లావాదేవీల్లో 30 శాతం విలువలు కలిగి ఉంటాయి. వాల్‌మార్ట్, స్నీడర్ వంటి సంస్థలు పెట్టుబడులు ఎక్కువ పెట్టాయి.వీటిని ఆసరాగాచేసుకుని విదేశీ కార్పొ రేట్లు మరింతగా పెట్టుబడులు పెడుతున్నట్లు అంచనా. టెలికాం రంగంలోనే విలీనాలు కొనుగోళ్లు ఎక్కువజరిగాయి. వాటి విలువ 19 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇ-కామర్స్‌రంగంలో కూడా మరింతపెట్టుబడులపెరిగాయి. ఇటీవలే వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్ లావాదేవీలు 16 బిలియన్ డాలర్లకు చేరింది. ఇక ఐబిసి లావాదేవీలు కూడా కొంత ఉత్పత్తిరంగంలో లావాదేవీల వృద్ధిని నమోదుచేసాయి. మొత్తం 16 బిలియన్ డాలర్లకు చేరా ్చయి. విద్యుత్‌రంగంలో 12 బిలియన్ డాలర్లు కొనుగోళ్లు, విలీనాలు జరిగినట్లు అంచనా. ఇక ఇన్‌బౌండ్ డీల్స్‌పరంగాచూస్తే 25.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2017తో పోలిస్తే 4.3 రెట్లు ఎక్కువ ఉన్నాయి. 2011 నుంచి ఇన్‌బౌండ్‌డీల్స్ గరిష్టస్థాయిలోనే ఉన్నట్లు అంచనా. ఇక ఔట్‌బౌండ్ డీల్స్ విలువలు కూడా ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి చేరాయి. 12.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 5.9 రెట్లు గత ఏడాదికంటే పెరిగాయి. మొత్తం సరిహద్దు విలీనాలు కొనుగోళ్లు 38.5 బిలియన్ డాలర్లుగా ఉంటే గత ఏడాదికంటే 4.7శాతం పెరిగాయి. భారత్‌కంపెనీలను ఎక్కువగా కొనుగోలుచేస్తున్న దేశాల్లో అమెరికా ముందువరుసలో ఉంది. భారత్‌కంపెనీలపైనే ఈ కంపెనీలు ఎక్కువ గురిపెట్టాయి. ఈ ఏడాది ప్రైవేటు ఈక్విటీ డీల్స్ 20.450 బిలియన్ డాలర్లకు పెరిగాయి. గతంలో 20.495 బిలియన్ డాలర్లుగా ఉన్నవాటి కంటే కొంత తగ్గినా ఎక్కువస్థాయిలో డీల్స్ జరిగాయి. 2017లో 736 డీల్స్ జరిగితే గత ఏడాది 786 వరకూ డీల్స్ జరిగాయి.

బులియన్ ధరలు

	25 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

మారుతి, ఇండియన్ బ్యాంకు పతనం

ముంబై, జనవరి 25: ఈ ఆర్థిక సంవత్సరం మూడవత్రైమాసికంలో ఆటోరంగ దిగ్గజం మారుతి సుజుకి రూ.1489కోట్ల నికర లాభం సాధించింది. మొత్తం ఆదాయం కూడా రెండు శాతం మాత్రమే పెరిగి రూ.19,668కోట్లకు చేరింది. నిర్వహణ లాభం 36శాతం క్షీణించి రూ.1930 కోట్లకు చేరింది. మార్జిన్లు 15.7శాతం నుంచి 9.8శాతా నికి డీలాపడ్డాయి. కమోడిటీల ధరలు పెరగడం, విదేశీ నష్టాలు మార్కెటింగ్ ఖర్చుల వంటి కారణాలతో నష్టపోయినట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 8శాతం క్షీణించి రూ.6500 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.7133 వరకూ పెరిగినప్పటికీ ఫలితాల తర్వాత రూ.6410 వరకూ క్షీణించింది. అదేవిధంగా ఇండియన్ బ్యాంకు కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నికర లాభం 50శాతం క్షీణించి రూ.152కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం మాత్రం 6 శాతం పెరిగి రూ.1717 కోట్లకు చేరింది. స్థూల మొండి బకాయిలు 7.16శాతం నుంచి 7.46శాతానికి పెరిగాయి. నికర ఎన్‌పిఎలు కూడా 4.23శాతం నుంచి 4.42శాతానికి పుంజుకున్నాయి. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 7శాతం క్షీణించి రూ.239 వద్ద ట్రేడవుతోంది.

క్షీణించిన లిండే, ఫైజర్ పైపైకి

న్యూఢిల్లీ, జనవరి 25: స్టాక్ ఎక్చేంజీల నుంచి డీలిస్టింగ్ చేసేందుకు డిస్కవర్ అయిన రూ.2025ధర నచ్చని కారణంగా ప్రమోటర్లు ఇందుకు నో చెప్పడంతో లిండే ఇండియా షేరు క్షీణించింది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 16.5శాతం క్షీణించి రూ.593వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.614వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని, రూ.569దిగువన కనిష్టానికి చేరింది. ఫైజర్ లిమిటెడ్ ఈ సంస్థ కూడా ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ఫార్మా రంగ విదేశీ దిగ్గజం ఫైజర్ రూ.132కోట్ల నికర లాభం సాధించింది. ఇది 51శాతంపైగా వృద్ధి కాగా, మొత్తం ఆదాయం 13శాతం పెరిగి రూ.514కోట్లకు చేరింది. ఇబిటా 31శాతం పెరిగి రూ.154కోట్లను దాటింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 4శాతం పెరిగి రూ.2790వద్ద ట్రేడవుతోంది. కంపెనీలో ప్రమోటర్లకు 63.92శాతం వాటా ఉంది.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	433	Hyderabad
నెక్ రేట్లు (26 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.4.95		(Retail Price Rs.4.95)
విజయవాడ	435	Vijayawada
గోదావరి	435	Godavari
విశాఖపట్నం	435	Visakha
వరంగల్	435	Warangal
చిత్తూరు	443	Chittoor
చెన్నై	450	Chennai
ముంబయి	483	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	474	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	435	Namakkal

దీపక్ ఫెర్టిలైజర్స్, న్యూజెన్ జోరు

ముంబై, జనవరి 25: జనవరి నెలలో కమర్షియల్ పేపర్స్ చెల్లింపులను పూర్తిచేసినట్లు దీపక్ ఫెర్టిలైజర్స్ తాజాగా షేరు ఎక్చేంజీలకు తెలిపింది. వీటి చెల్లింపులపై మార్కెట్లో వినిపిస్తున్న రూమర్లకు స్పందనగా కంపెనీ వివరణ ఇచ్చింది. ఇప్పటివరకూ కంపెనీ, అనుబంధ సంస్థల కమర్షియల్ పేపర్స్ చెల్లింపులలో పెండింగ్ ఏమీలేవని స్పష్టంచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 9.2శాతం పెరిగి రూ.116వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.119నుంచి 106మధ్య నమోదు చేసుకుంది. న్యూజెన్ సాఫ్ట్‌వేర్ సంస్థ కూడా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం ఫలితాలు వెలువడిన తర్వాత విదేశీ రీసెర్చ్ సంస్థ జెఫరీస్ కొనుగోలు రేటింగ్‌ను ప్రకటిం చింది. దీనివల్ల టార్గెట్ ధర రూ.335 నుంచి రూ.375కు పెంచింది. దీంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.2 శాతం పుంజుకొని రూ.299 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.308 వరకూ పెరిగింది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	79
డ్రెస్స్‌డ్	(Dressed)	101
విత్ స్కిన్	(with skin)	146
స్కిన్‌లెస్	(Skinless)	167

వచ్చేవారం ఈ స్టాక్స్‌కే మహర్దశ!

ముంబై, జనవరి 25: ఈ వారం దేశీయ మార్కెట్ల సూచీలు కొంత నిలకడగా ఉన్నాయి. నిఫ్టీ 10,900 పాయింట్లు, సెన్సెక్స్ 36,450 పాయింట్లను దాటడం ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిచ్చే విషయంగా మారింది. ఇదే సమయంలో రాబోయే వారంలో మార్కెట్లు ఎలా ఉండబోతున్నాయి. ఏఏ షేర్లలో ప్రభావం చూపొచ్చు అన్న దాని మీద పలు స్టాక్ బ్రోకింగ్ సంస్థలు కొన్ని షేర్ల మీద అంచనాలను రూపొందించాయి. మారుతి సుజుకి: ఈ వారం మారుతిసుజుకి కొంత మంచి ఫలితాలనే వెల్లడించింది. తన కొత్త మోడల్ కార్లకు మంచి డిమాండ్ ఉండటం, కొత్త సంవత్సరం కార్ల విక్రయాలు పెరగడం మారుతికి కలిసొచ్చింది. బ్లూచిప్ షేరుగా తన రేటింగ్‌ను కొనుగోలుగా నిలబెట్టుకుంది. నేటి శుక్రవారం మార్కెట్లలో మారుతి షేరు 0.84శాతం పుంజుకొని రూ.7,096 వద్ద ట్రేడవుతోంది. వచ్చేవారం మారుతి టార్గెట్ ధర రూ.8150గా బ్రేకరేజ్ సంస్థలు పేర్కొన్నాయి. బయోకాన్: బయోటెక్నాలజీ రంగంలో దిగ్గజమైన బయోకాన్ తన మూడవ త్రైమాసికంలో ఉత్సాహకరమైన పనితీరు కనబరచింది. నెట్ ప్రాఫిట్‌లో టూఫోల్డ్ జంప్‌ను కనబరచి రూ.217.2కోట్ల ఆదాయాన్ని సాధించింది. బయోలాజికల్ వ్యాపారంలో మంచి పనితీరును, మెరుగైన ప్రదర్శన చేస్తుండడంతో బయోకాన్ షేర్లు భారీ లాభాలను సాధించాయి. శుక్రవారం మార్కెట్లలో ఈ షేరు రూ.664.20వద్ద ట్రేడవుతోంది. టార్గెట్ ధర రూ.680గా బ్రోకరేజ్ సంస్థలు పేర్కొన్నాయి. ఇండిగో: ప్రైవేట్ విమాన యాన దిగ్గజం ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు 5 సంవత్సరాల కాలానికి గానూ సిఇఒగా రోనోజాయి దత్తా నియమితులయ్యారు. అంతర్జాతీయ రూట్లలో సర్వీసులు పెంచడానికి, గ్రౌండ్ మెయింటెనెన్స్ ఖర్చులు తగ్గించుకోవడం వంటి చర్యలతో ఇండిగో షేర్లు వచ్చేవారంలో పెరగవచ్చని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. నేటి శుక్రవారం మార్కెట్లలో ఇండిగో షేరు 0.80శాతం తగ్గి రూ.1165వద్ద ట్రేడవుతోంది. టార్గెట్ ధర రూ.1250గా బ్రేకరేజ్ సంస్థలు పేర్కొన్నాయి. ఎస్‌బ్యాంకు: ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలో గత కొద్దినెలలుగా ఆటుపోట్లు ఎదుర్కొంటున్న ఎస్ బ్యాంకుకు కొత్త సిఇఒగా రవ్నీత్ గిల్ రావడంతో ఆ షేర్లు పెరుగుతున్నాయి. రాణాకపూర్ పదవీ కాలం ఈ జనవరి 31కి ముగియడంతో బోర్డు కొత్త సిఇఒను నియమించింది. కొత్త నాయకత్వంలో బ్యాంకు మరింత వృద్ధిని సాధిస్తుందన్న ఆశాభావాన్ని ఇన్వెస్టర్లు వ్యక్తంచేస్తున్నారు. ఇవే కాకుండా గృహ ఫైనాన్స్, ఇండియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, వక్రంగీ వంటి కంపెనీలు కూడా వచ్చే వారాల్లో భారీ లాభాలను కనబరచవచ్చని భావిస్తున్నారు.



ఆర్థికశాఖపై పీయూష్ బడ్జెట్ సమీక్ష

ప్రభుత్వరంగ బ్యాంకు లక్ష్యాలపై సమావేశం



న్యూఢిల్లీ, జనవరి 25: ఆర్థికశాఖ అదనపు బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ సోమవారం బడ్జెట్ సమీక్షకు దిగుతున్నారు. అంతేకాకుండా ఆయన ప్రభుత్వరంగ బ్యాంకింగ్ అధిపతులతో సమావేశం అవుతున్నారు. బొగ్గు, రైల్వేశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న పియూష్‌గోయల్ ఆర్థికశాఖకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆర్థికశాఖతోపాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సైతం ఆయన పరిధిలోనే ఉంటుంది. రెండోసారి ఆయన ఆ ర్థికశాఖకు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ బడ్జెట్ సమర్పించేందుకు ముందు ఆయన వివిధ విభాగాల పనితీరును సమగ్ర సమీక్షచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. వాస్తవానికి ఈ నెల 22వ తేదీనే బ్యాంకింగ్ చీఫ్‌లతో సమావేశం నిర్వహించాల్సి ఉంది. 2019-20 సంవత్సరానికి లక్ష్యాలు నిర్దేశించేందుకు ఈ సమావేశం నిర్వహించాల్సి ఉంది. అలాగే ఎన్‌పిఎల రికవరీ, దివాలా చట్టంపరిధిలో దాఖలయిన కేసుల ప్రగతి వంటి వాటిని సమీక్షించాలని నిర్ణయించారు. అలాగే బడ్జెట్ అనంతర కార్యకలాపాలను కూడా సమీక్షించనున్నారు. గోయల్ ఆర్థికశాఖ, కార్పొ రేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖలను గడచిన ఎనిమిది నెలల్లో రెండోసారి బాధ్యతలు స్వీకరించినట్లవుతుంది. ఇప్పటివరకూ ఆ పోర్టుపోలియోలో కొనసాగిన సీనియర్ మంత్రి అరుణ్‌జైట్లీ కేన్సర్ వ్యాధి చికిత్స నిమిత్తం అమెరికాకు వెళుతుండటంతో విధిగా ఆయన బాధ్యతలు వేరొకరికి అప్పగించాల్సి ఉంది. డాక్టర్లు సైతం ఆయనున రెండు వారాలపాటు కనీసం విశ్రాంతి అవసరం అవుతుందని సూచించారు. మొత్తం ఆరుగురు కార్యదర్శుల నుంచి ఆయా శాఖల పనితీరును నివేదికలు కోరుతున్నారు. ఆర్థికశాఖ, కార్పొరేట్ వ్యవ హారాలపై ముందు సమీక్షలు చేసారు. మధ్యాహ్నం నుంచి నార్త్‌బ్లాక్‌కు వెళ తారు. బడ్జెట్ పత్రాల ముద్రణ సోమవారం నుంచే ప్రారంబించారు. సాంప్రదాయంగా నిర్వహించే హల్వా వేడుకలో కూడా గోయల్ పాల్గొంటారు. అంతేకాకుండా బడ్జెట్ ప్రవేశపెట్టి ముందుగా బడ్జెట్ ప్రసంగంచేస్తారు. మోడీ ప్రభుత్వం ఆర్థికసామాజిక రంగాల్లో సాధించిన లక్ష్యాలపైనే ఎక్కువ ఫోకస్ పెడుతోంది. గోయల్ స్వల్పమార్పులతో బడ్జెట్ ప్రవేశపెడతారని అంచనా. అన్ని కీలక మైన ప్రధానమైన ప్రకటనలు బడ్జెట్ సవరించిన అంచనాలు 2019-20కి కేటాయింపులు వంటి గణాంకాలపై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. పార్లమెంటు సాంప్రదాయాలకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న విధానంపై విమర్శలు చేసింది. ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా తాత్కాలిక బడ్జెట్ ఉంటుందని జైట్లీ అమెరికా నుంచే వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు.

భారత్‌లో వెల్లువలా విద్యుత్ కార్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 25: దేశంలో పెట్రోడీజిల్ రేట్లు చుక్కలనంటుతుండటం, హైఎండ్ కార్లపై పన్నులు అధికం, ఉత్పత్తి వ్యయం పెరుగుతుండటంతో డీజిల్, పెట్రోకార్ల నుంచి ఇక కార్ల కంపెనీలు విద్యుత్ కార్లవైపు పరుగులు తీస్తున్నాయి. భారత్‌లో కొత్త విద్యుత్‌కార్లు 2019లోనే మార్కెట్‌కు వస్తాయని, కొత్తగా మహీంద్ర, టాటామోటార్స్ కార్లు ఈ ఏడాది మార్కెట్‌లో ప్రవేశ పెట్టవచ్చని చెపుతున్నారు. ఇ20ప్లస్, ఇ-వెరిటోలు ఈకంపెనీ బైటకు తెస్తోంది. అలాగే హుండై, నిస్సాన్ కంపెనీలుసైతం కొత్త విద్యుత్ కార్లను ఈ ఏడాది బైటికి తీసుకు వస్తాయని అంచనా. 2030 నాటికి దేశం మొత్తం విద్యుత్‌కార్లతోనే నడిచే దేశంగా నమోదవుతుంది. 30శాతం అన్ని విద్యుత్ వాహనాలను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దేందుకు కంపెనీలు కృషిచేస్తున్నాయి. ఉద్గారాల తగ్గింపునకు ప్రభుత్వ మార్గదర్శకాలను సైతం పెంచడంతో ఇకపై విద్యుత్‌కార్ల వినియోగం పెరుగుతుందని అంచనా. జాతీయ ఇ-మొబిలిటీ పథకం గత ఏడాది మార్చినెలలోనే ఇంధన మంత్రిత్వశాఖ విడుదలచేసింది. మహీంద్ర ఇ-వెరిటో, టాటా టిగార్ విద్యుత్‌కార్లను ప్రవేశపెట్టేందుకు నిర్ణయించాయి. విద్యుత్‌కార్ల ఉత్పత్తి, ఛార్జింగ్ మౌలికవసతుల అభివృద్ధి కంపెనీలు, ఫ్లీట్ ఆపరేటర్లు, సేవలు అందించే సంస్థలు వంటివి మొత్తం ఇ మొబిలిటీకిందకు వస్తాయి. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇప్పటికే అన్ని టెస్టింగ్ కేంద్రా లను ఏర్పాటుచేసాయి. మహీంద్ర ఇకెయువి100, ఇ-వెరిటోలను కూడా తెస్తోంది. 2020 నాటికి ఎక్స్‌యువి300ను తెస్తుంది. ఇక టాటా టిగార్ విద్యుత్‌కారు 2018 ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఇంధన ఆదా సేవల కంపెనీగా గత ఏడాది నిలిచింది. మొత్తం పదివేల యూనిట్ల టిగార్ వాహనాలను ఉత్పత్తిచేస్తుంది. ఇప్పటికే ఇఇఎస్‌ఎల్‌కు వందలాది కార్లను సరఫరా చేసింది. టాటా టిగార్ ఇవి, టియాగో కార్లు రెండూ కూడా 3ఫేజ్ ఎసి ఇండక్షన్ మోటార్‌తో ఉంటాయి. 30 కిలోవాట్ల నుంచి 4500 ఆర్‌పిఎం, 40 అశ్వికశక్తితో ఉంటాయి. 140 కిలోమీటర్లు ఒకసారి ఛార్జిచేస్తే నడుస్తాయి. టిగార్ రూ.10 లక్షల రేంజిధరల్లో ఉంది. అలాగే నిస్సాన్ లీఫ్ కూడా 270 కిలోమీటర్ల రేంజ్ కార్లను ఉత్పత్తి చేస్తున్నది. 148 బిహెచ్‌పి, 320 ఎన్‌ఎంటార్క్‌తో ఉంటుంది. కొత్త మోడల్ ఒకసారి ఛార్జిచేస్తే 350 కిలోమీటర్లు వస్తుందని అంచనా. ఇక హుండై కోనా ఎలక్ట్రిక్ దేశంలోని చెన్నైప్లాంట్‌లోనే ఉత్పత్తి చేస్తోంది. దక్షిణకొరియా సంస్థ ఈ కారు ధరను రూ.30 లక్షలుగా నిర్ణయించింది. కోనా ఎస్‌యువి టాప్ పది మెట్రోనగరాల్లో ముందు విక్రయిస్తుంది. లగ్జరీ కార్ల కంపెనీ ఆడి కూడా ఎస్‌యువి ఎలక్ట్రిక్‌ను రూపొందిస్తోంది. ఇ-ట్రాన్ భారత్‌లో వచ్చే ఏడాది వస్తోంది. 90 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్నది. పవర్‌ట్రైన్ గరిష్టశక్తిని అందిస్తుంది. 12సెకన్లలోనే 200 కిలోమీటర్లకు వేగం పెరుగుతుంది. ఒకసారి ఛార్జిచేస్తే 240 కిలోమీటర్ల వరకూ వచ్చేవిధంగా ఉత్పత్తిని పెంచుతున్నది. మొత్తం మీద భారత్‌ను 2020కల్లా విద్యుత్‌కార్లతో ఆటోమొబైల్ కంపెనీలు మార్కెట్ వాటా కైవసం కోసం కృషిచేస్తున్నాయి.



వివోనుంచి కొత్తగా వివోఅపెక్స్2019

న్యూఢిల్లీ, జనవరి 25: చైనా మొబైల్ కంపెనీ వివో అపెక్స్2019 పేరిట కొత్త ఎడిషన్ తీసుకువస్తోంది. 12జిబి రామ్‌తో ఈ ఫోన్ డిస్‌ప్లే అత్యంత ఆధునికతను సంతరించుకుంది. ఎలాంటి ఛార్జింగ్‌పోర్టు, స్పీకర్, సెల్ఫీకెమేరాలు కూడా ఉండవని అంచనా. కంపెనీ మొట్టమొదటి 5జి స్మార్ట్‌ఫోన్‌ను తెరపైకి తెస్తోంది. మాగ్నటిక్ పవర్ కనెక్టర్‌తో వస్తోంది. మాగ్ పోర్ట్‌గా దీన్ని పిలుస్తారు. ఛార్జింగ్, డేటా ట్రాన్స్‌ఫర్, ఆడియో ఔట్‌పుట్ వంటివి ఉంటాయి. వివో మొట్టమొదటి 5జి స్మార్ట్‌ఫోన్ సమగ్ర ఫీచర్స్‌ను మాత్రం విడుదలచేయలేదు. వివో నెక్స్ తరహాలోనే ఎక్కువ ఫీచర్లు ఉంటాయి. మొబైల్‌వరల్డ్ కాంగ్రెస్‌కు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ ఫోన్‌ను తీసుకువచ్చేందుకు కంపెనీ కృషిచేస్తోంది. కేవలం మాగ్నటిక్‌పోర్టు ఆధారంగా మాత్రమే పనిచేస్తుంది. మాగ్‌సేఫ్ కనెక్టర్ మాక్‌బుక్, మాక్‌బుక్‌ప్రోలో ఉన్న తరహాలోనే వివో ఎపెక్స్‌లో పనిచేస్తుంది.



జాగ్వార్ ల్యాండ్‌రోవర్ ఉత్పత్తి నిలిపివేత

లండన్, జనవరి 25: ప్రీమియం లగ్జరీ కార్ల బ్రాండ్ జాగ్వార్ ల్యాండ్‌రోవర్ ఉత్పత్తిని ఒక వారం రోజులపాటు ఏప్రిల్‌లో నిలిపివేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. బ్రెగ్జిట్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కంపెనీ గతంలోనే బ్రెగ్జిట్‌ప్రభావం ఎక్కువ ఉంటుందని, 29 మార్చితో యూరోపియన్ యూనియన్‌ను బ్రిటన్ వీడటం వల్ల ముందు ఆర్థికపరంగానే ఎక్కువ సమస్యలుంటాయని వెల్లడించింది. బ్రిటన్ ఆర్థికవ్యవస్థపై ఒత్తిడి అధికం అవుతుందని కూడా వెల్లడించింది. బ్రెగ్జిట్ కారణంగా బ్రిటన్‌లోని మూడు కార్ల ప్లాంట్ల ఉత్పత్తిని దెబ్బ తీస్తుందని, అలాగే కంపెనీ ఇంజిన్ ప్లాంట్‌పై కూడా భారం పెరుగుతుందని చెపుతోంది. బ్రెగ్జిట్ కారణంగా కంపెనీ తన ఉత్పత్తినిసైతం తగ్గించింది. చైనాలో డిమాండ్ తగ్గడం కూడా ఇందుకు ఒకకారణంగా చెపుతోంది. ఏప్రిల్ 12వ తేదీ నుంచి వారంరోజులపాటు ఉత్పత్తిని నిలిపివేసి బ్రెగ్జిట్ పరిణామాలను సమీక్షించడం జరుగుతుం దని కంపెనీ ప్రకటించింది. దీనితో కంపెనీ వరుసగా ఎనిమిది పర్యాయాలు ఉత్పత్తిని నిలిపివేసినట్లవుతుంది. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వచ్చేనెల 29వ తేదీ నుంచి వైదొలగాల్సి ఉంటుంది. అయితే ప్రధాని థెరిస్సా మే పనార్లమెంటులో ప్రవేశ పెట్టిన బ్రెగ్జిట్ ప్రణాళిక మాత్రం వీగిపోయింది. ఎలాంటి డీల్‌లేకుండా ఈయుని వీడాలన్న ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకించడమే ఇందుకు కారణం.



రిలయన్స్ అనుబంధ కంపెనీ రూ.4వేల కోట్ల సమీకరణ

ముంబయి, జనవరి 25: రిలయన్స్ అనుబంధ సంస్థ నాలుగువేల కోట్ల నిధుల సమీకరణకు ఉపక్రమించింది. పెట్టుబడులు అవసరం రావడంతో ఆర్‌ఐహెచ్‌ఎల్ ఈ నిధుల సమీకరణను చేపట్టింది. విడతలవారీగా అవసరమైతే బదలీకి అనువైన ప్రాధాన్యతా షేర్లను ఆరు శాతం డివిడెండ్‌రేట్‌తో జారీచేస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్స్ కంపెనీ తన పెట్టుబడుల అవసరాలకోసం ఈ నిధులు సేకరిస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెపుతున్నాయి. ఆర్‌ఐహెచ్‌ఎల్ మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రం ఈ జారీపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లోని వివిధ అనుబంధ కంపెనీలకు ఆర్‌ఐహెచ్‌ఎల్ పెట్టుబడులు సమీకరిస్తుంది. రుణాలిచ్చి, వాటాలు కొనుగోలుచేస్తూ వివిధ వెంచర్స్‌ను పటిష్టంచేసి సబ్సిడరీ కంపెనీలకు మరింత ఆర్థికపరిపుష్టిని అందిస్తుంది. ఈ రెండోత్రైమాసికంలో రెండోసారి రూ.8వేల కోట్లు జారీచేయాలని నిర్ణయించింది. 778 మిలియన్ వాటాలను బదలీకి వీలున్న షేర్లకింద అంచనావేసింది. మూడో త్రైమాసికంలో ఆర్‌ఐహెచ్‌ఎల్ 88శాతం వాటాలను కనోడా ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్‌లిమిటెడ్‌లో 75 కోట్లకు కొనుగోలుచేసింది. సౌరవిద్యుత్ ఉత్పత్తిపరంగా టెక్నాలజీ వెలకట్టడం, ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం, కార్యకలాపాలు, నిర్వహణ సోలార్ ఫోటోవోల్టాయిక్ వ్యవస్థల్లో కార్యకలాపాలున్నాయి. అంతేకాకుండా ఈ కంపెనీ 1.03 కోట్లు న్యూఎమర్జింగ్ వరల్డ్ ఆఫ్ జర్నలిజమ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో పెట్టుబడులుపెట్టింది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు వీడియోకంటెంట్ అందిస్తుంది. జియో ఎస్టోనియా ఒయులో సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, కన్సల్టెన్సీ సంస్థను కొనసాగిస్తున్నది. గడచిన ఏడాదికాలంలో రిలయన్స్ అనుబంధ సంస్థలు వివిధ వెంచర్స్‌లో కొనుగోళ్లు చేస్తున్నాయి. ఇండియన్ ఫిలిమ్ కంబైన్, ఎరోస్ ఇంటర్నేషనల్, సావన్, ఎంబైబ్, కేర్‌ఎక్స్‌పర్ట్ టెక్నాలజీస్, యుఎస్ బేస్డ్ రేడిసిస్ కార్పొరేషన్‌లలో పెట్టుబడులు పెట్టింది. ఆర్‌ఐహెచ్‌ఎల్ 40 అనుబంధ సంస్థలకు వెన్నుదన్నుగా ఉంది. ఇండియా విన్‌స్పోర్ట్స్, నరోడా పవర్, రిలయన్స్‌జియో మీడియా, రిలయన్స్ పేమెంట్ సొల్యూషన్స్ వంటివి కూడా ఉన్నాయి. అయితే రిలయన్స్ రుణం మొత్తం 2.74 లక్షల కోట్లకు చేరింది. 2018 మార్చినాటికి 2.19 లక్షలకోట్లు ఉన్న రుణం భారీగా పెరిగింది. దీని నుంచి బైటపడేందుకు రిలయన్స్ కొన్ని నగదు, ఫైబర్ బిజినెస్‌లను నగదీకరణ చేసేందుకు నిర్ణయించింది.

స్పెన్సర్స్, సిఇఎస్‌సి లిస్టింగ్

న్యూఢిల్లీ, జనవరి 25: ఆర్‌పి సంజీవ్ గోయంకా గ్రూప్ ప్రధాన కంపెనీ సిఇఎస్‌సి లిమిటెడ్ విడదీసిన రెండు కంపెనీలూ స్టాక్ ఎక్ఛేంజీలలో శుక్రవారం విడిగా లిస్టయ్యాయి. రిటైల్ బిజినెస్‌ను స్పెన్సర్ రిటైల్‌గా విడదీయగా, ఇతర బిజినెస్‌లను సిఇఎస్‌సి వెంచర్స్ పేరుతో ప్రత్యేక కంపెనీగా ఏర్పాటు చేశారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ బిజినెస్‌లు సిఇఎస్‌సి నిర్వహిస్తోంది. వీటిని విడదీసేందుకు మొదటిసారి 2018 అక్టోబరు 31 రికార్డు డేట్‌గా కంపెనీ అమలు చేసింది. వాటాదారులకు సిఇఎస్‌సిలో గత ప్రతీ 10 షేర్లకుగాను స్పెన్సర్స్ రిటైల్ షేర్లు 5, సిఇఎస్‌సి వెంచర్స్ షేర్లు రెండు చొప్పున కేటాయించిన సంగతి విదితమే. బిఎస్‌ఇలో స్పెన్సర్స్ రిటైల్ షేరు రూ.224వద్ద ప్రారంభమైంది. తర్వాత రూ.230 వరకూ పెరిగింది. ప్రస్తుతం 5 శాతం తగ్గి రూ.214 వద్ద ఫ్రీజయ్యింది. ఈ దారిలోనే సిఇఎస్‌సి వెంచర్స్ షేరులో రూ.548వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. తర్వాత రూ.565 వరకూ పెరిగింది. ప్రస్తుతం 5 శాతం క్షీణించి రూ.512 వద్ద ఫ్రీజయ్యింది. ఈ రెండు షేర్లలో అమ్మేవారు ఎక్కువగా ఉండడం విశేషం. కాగా మాతృసంస్థ సిఇఎస్‌సి లిమిటెడ్ 0.7శాతం పెరిగి రూ.690వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.693సమీపంలో గరిష్టానికి చేరింది.



రుణం మంజూరు తర్వాతే నూపవర్‌కు రూ.64 కోట్లు బదిలీ

ఐసిఐసిఐ బ్యాంకు ఎండిసిఇఒ కేసులో సిబిఐ ఎఫ్‌ఐఆర్!



న్యూఢిల్లీ, జనవరి 25: ఐసిఐసిఐ బ్యాంకు సిఇఒ ఎండిగా చందాకొచ్చర్ వీడియోకాన్‌కు రుణం మంజూరుచేయడం ద్వారా తన భర్త దీపక్ కొచ్చర్ నిర్వహిస్తున్న నూపవర్ రెన్యువబుల్స్‌లో పెట్టుబడులు రాబట్టారన్న అభియోగాలతో సిబిఐ బ్యాంకు సిఇఒ, ఆమె భర్తపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేసింది. వీడియోకాన్ కంపెనీకి రూ.3250 కోట్ల రుణాన్ని మంజూరు చేసేందుకుగాను భర్తకంపెనీలో పెట్టుబడులను రాబట్టినట్లు సిబిఐ క్విడ్‌ప్రోకో చోటుచేసుకుందని వివరించింది. వీడియోకాన్ సీఎండి వేణుగోపాల్ ధూత్ మరికొన్ని కంపెనీలకు రుణం మంజూరుచేయడంద్వారా అనుచిత లబ్ధిని పొందారని అన్నారు. ఐసిఐసిఐ బ్యాంకును రూ.1730 కోట్లమేర మోసం చేసినట్లు సిబిఐ అభియోగాలు మోపింది. ఈ రుణం మంజూరు మొత్తం విధానాన్ని సిబిఐ వివరిస్తూ ఐసిఐసిఐ బ్యాంకు 3250 కోట్లను కొన్ని కంపెనీలకు మంజూరుచేసింది. వాటిలో వీడియోకాన్ గ్రూప్‌కు చెందిన ట్రెండ్ ఎలక్ట్రానిక్స్, సెంచరీ అప్లయన్సెస్ మరికొన్ని కంపెనీలున్నాయి. వీటిని బ్యాంకింగ్‌క్రమబద్ధీ కరణ చట్టంపరిధిలో ఉల్లంఘించి ఇచ్చినట్లు తేలింది. మొత్తం రుణాలు వీడియోకాన్‌గ్రూప్‌కు 20 బ్యాంకుల కన్సార్టియం రూ.40వేల కోట్లకుపైబడి ఉంది. క్విడ్‌ప్రోకో విధానంలో ధూత్ రూ.64 కోట్లు పెట్టుబడులు దీపక్‌కొచ్చర్ నూపవర్‌రెన్యువబుల్స్‌లో పెట్టుబడులుపెట్టారు. సుప్రీం ఎనర్జీకింద ఈ పెట్టుబడులు వెళ్లాయి. ధూత్ ఈ మొత్తాన్ని పినకిల్ ఎనర్జీ సంస్థకు బదలాయించారు. 2010-12లో ఒక నిర్దిష్టమార్గంలో కొచ్చర్ అనుబంధ కంపెనీకి బదలాయించారు. వీడియోకాన్ కేంద్ర కార్యాలయం ముంబై ఆఫీస్, ఔరంగాబాద్, కొచ్చర్స్ నూపవర్ రెన్యువబుల్స్, సుప్రీం ఎనర్జీ కార్యాల యాలు ముంబయిలోని నారిమన్ పాయింట్ కార్యాలయాలపై కూడా సోదాలు నిర్వహించింది. ఐసిఐసిఐ బ్యాంకు మాజీ అధిపతులు కెవికామత్, సందీప్‌బక్షి, ఎన్‌ఎస్ కన్నన్, జరిన్ దారువాలా, రాజీవ్ సభర్వాల్, సంజయ్ ఛటర్జీ, హోమి ఖుస్రోఖాన్‌లను కూడా విచారించింది. సిబిఐ వివరాలప్రకారం వీరంతా బ్యాంకులో వివిధ రుణ కమిటీలకు ఇన్‌ఛార్జీలుగా పనిచేసారు. వీడియోకాన్‌కు రుణం మంజూరులో కూడా వీరంతా ఉన్నారు. ఈ రుణాలు మొత్తం 1575 కోట్లు వివిధ తేదీల్లో మంజూరు చేసారు. కమిటీల్లో సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఈ రుణాలన్నీ ఎన్‌పిఎలు గా మారిపోయాయి. ఐసిఐసిఐబ్యాంకు ఈ మంజూరు వల్ల విపరీత నష్టం వాటిల్లింది. అక్రమమార్గాల్లో రుణాలు మంజూరుచేయడం వల్లనే ఈ రుణాలు ఎగవేత జరిగిందని సిబిఐ ఆరోపించింది. మిల్లినియం అప్లయెన్సెస్ 175 కోట్లు, స్కై అప్లయన్సెస్ 240 కోట్లు, టక్నో ఎలక్ట్రానిక్స్ 110 కోట్లు, అప్పిల కామ్స్ గ్రూప్ 300 కోట్లు, వీడియోకాన్ ఇండస్ట్రీస్‌కు రూ.750 కోట్లు రుణాలు మంజూరుచేసారు. అసంఘటిత రుణాలుగా వీటిని మంజూరుచేసారు. రీఫైనాన్స్‌ఇంగ్ కోసం 750 కోట్లు వీడియోకాన్‌కు సైతం మంజూరయింది. ఎఫ్‌ఐఆర్‌లో నమోదుచేసిన అందరినీ పిలిపించి విచారిస్తామని వెల్లడించింది. ప్రాథమిక విచారణ తర్వాత పదినెలలకు మొత్తం ఎఫ్‌ఐఆర్ దాఖలుచేసారు. ధూత్ కొచ్చర్ కుటుంబం మధ్య ఆర్థిక లావాదేవీలున్నట్లు తేల్చింది. 2009, 2011 మధ్యకాలంలో ఐసిఐసిఐబ్యాంకు ఆరు ఉన్నతస్థాయి రుణాలను మంజూరుచేసింది. ఆగస్టు 2009లో రూపీ టర్మ్‌లోన్ కింద రూ.300 కోట్లు వీడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్‌కు నిబంధనలు ఉల్లంఘించి మరీ మంజూరు కమిటీ నిర్ణయించింది. చందాకొచ్చర్ మంజూరు కమిటీలో ఒకరుగా ఉన్నారు. ఐసిఐసిఐ బ్యాంకును కుట్రపూరితంగా మోసంచేసారని అభియోగాలు నమోదయ్యాయి. సిబిఐ 2009సెప్టెంబరు ఏడవ తేదీన ఈ రుణం విడుదలయింది. మరుసటిరోజే ధూత్ రూ.64 కోట్లను కొచ్చర్‌సంస్థ నూపవర్‌కు బదలాయించారు. దీన్నిబట్టి చూస్తుంటే చందాకొచ్చర్ అక్రమ లబ్దిని పొందారని నిర్ధారణ అయినట్లు సిబిఐ వెల్లడించింది. దీపక్ కొచ్చర్ ఆధ్వర్యంలో నూపవర్‌ను 2008లో స్థాపించారు. వేణుగోపాల్, సౌరభ్‌ధూత్ ఈ సదోరులు కంపెనీనుంచి నెలరోజులలోపే రాజీనామాచేసారు. రాజీనామాకు ముందు వేణుగోపాల్‌ధూత్ 19,97,500 వాటాలను దీపక్‌కొచ్చర్‌కు పదిశాతం రేట్ కింద కేటాయించారు. ప్రాథమికంగా రూ.1ని 2009 జూన్‌లో చెల్లించారు. పసిఫిక్ కేపిటల్ సర్వీసెస్‌లో దీపక్‌కొచ్చర్ అనుబంధంగా ఉన్న కంపెనీకి ధూత్ వాటాలను బదలాయించారు. దీనితో నూపవర్‌లో 95శాతం వాటాదారుగా పెంచింది. అదేవిధంగా సుప్రీం ఎనర్జీ 2008 జులైలో ప్రారంభించారు. వేణుగోపాల్, వసంత్ కాకడేలు ప్రారంభించారు. అనంతరం డైరెక్టర్లుగా రాజీనామాచేసి ఈ మొత్తం వాటాలను కొచ్చర్‌కు బదలీచేసారు. పిన్నకిల్ కంపెనీకి షేర్లు విక్రయించినట్లు చూపించారు. 2009 మే నెలలో బ్యాంకు సిఇఒ ఎండిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాతనే ఈ రుణాలన్నీ మంజూరయ్యాయి. అంతేకాకుండా 2012లో మొత్తం ఆరు ఖాతాలు రూ.1730 కోట్లు బకాయిలను దేశీయ రుణపునర్‌వ్యవస్థీకరణ కింద సర్దుబాటు చేసారు. 2017లో వీడియోకాన్ ఆగ్రూప్ కంపెనీలను ఎన్‌పిఎలుగా నిర్ణయించారు. ఈ కేసులో ఇప్పటివరకూ రూ.1730 కోట్లరూపాయలమేర కుట్రపూరితంగా ఐసిఐసిఐ బ్యాంకును మోసంచేసారని, వీడియోకాన్, కొచ్చర్ కుటుంబాలకు అనుచిత లబ్ధిని చేకూర్చారని వెల్లడి అయింది. రుణం మంజూరు అయిన వెంటనే దీపక్ కొచ్చర్ నూపవర్ కంపెనీకి రూ.64 కోట్లు బదలాయించినట్లు సిబిఐ గుర్తించింది.

ఒక్కో ఉద్యోగికి రూ.62లక్షలు కంపెనీ బోనస్

ముంబై, జనవరి 25: ఈ రోజుల్లో ఉద్యోగం తెచ్చుకోవడం చాలా కష్టం అయితే ఒక్కసారి ఒక పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వస్తే ఇక ఆ కంపెనీ ఇచ్చే బోనసులు, సౌకర్యాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇక ప్రతి సంవత్సరం అన్ని కంపెనీలు ఉద్యోగులకి బోనసులు ఇస్తుంది. కానీ, ఈ సంస్థ ఉద్యోగులకి ఇచ్చిన బోనసు చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. గతంలో చైనాలో ఒక సంస్థ ఒక హాల్‌లో కరెన్సీ కట్టలను వారి ముందు పోసి తమ ఉద్యోగులకి పరిమిత సమయం ఇచ్చి వారు తీసుకెళ్లింది అంతా బోనస్‌గా ఇచ్చింది అదే దారిలో చైనాలో మరో కంపెనీ కూడా నడిచింది. అయితే తీసుకెళ్తేంత ఇవ్వలేదు. కానీ కళ్లు తిరిగే బోనస్ మాత్రం ఇచ్చింది. చైనా న్యూ ఇయర్ ఫెస్టివల్ సందర్భంగా కంపెనీలు ఉద్యోగులకి బోనస్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ నేపథ్యంలో నాన్‌చాంగ్ నగరానికి చెందిన ఒక కంపెనీ రూ.34కోట్లడబ్బు కట్టలు పేర్చింది. తమ కంపెనీలో ఉన్న దాదాపు 5000మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలోఒక్కొక్కరికి రూ.62లక్షలు బోనస్‌ఇచ్చింది. అంత మొత్తంలో వచ్చిన డబ్బుని ఎలా ఖర్చు పెట్టాలో తెలియక ఉద్యోగులు ఆనందంలో మునిగిపోయారు.



ఒడిశా అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం

సిఎం నవీన్ పట్నాయక్ ధ్వజం



ఝార్సుగూడ(ఒడిశా),జనవరి 24: కేంద్ర ప్రభుత్వం ఒడిశాపై చూపించే నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమని ఒడిశా ముఖ్యమంత్రి బిజు పట్నాయక్ పేర్కొ న్నారు. ఒడిశా అభివృద్ధిపై కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తోందని ఆయన విమర్శించారు. ఆమలిపల్లి గ్రౌండ్‌లో జరిగిన బహి రంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడు తూ ఇందుకు ప్రధాన బాధ్యత ప్రధాని నరేంద్రమోడీదేనని అన్నారు. ఝార్సుగూడలో గత ఏడాది సెప్టెంబరు 22వ తేదీ బిజెపి ర్యాలీ లో పాల్గొన్న సంగతి తెలిసిందే. అదే మైదానంనుంచి ఇపుడు ముఖ్య మంత్రిసైతం బహిరంగసభ నిర్వహించి ప్రసంగిం చారు. బిజుపట్నాయక్‌కూడా ప్రధాని మోడీ బాటనే అనుసరి స్తున్నారు. ఇప్పటికే రాష్ట్రం మొత్తం అన్ని లోక్‌సభ నియోజక వర్గాలను చుట్టి వచ్చేవిధంగా ఎన్నికల ప్రణాళికను ప్రారంభించారు. మహానది జలాల సమస్యపై ప్రధానిమోడీ ఇప్పటికీ తాత్సార ధోరణితోనే ఉన్నారని ఆరోపిం చారు. ఛత్తీస్‌ఘర్‌తో ఉన్న వివాదాన్ని మోడీ నిర్ణయిస్తే పరిష్కారం అవుతుందని అయినా ఇప్పటికీ కాలేదని ఆరోపించారు. బిజె పి ప్రభు త్వం వైఖరిని నిరసిస్తూ కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. కొత్త విమానాశ్రయా న్ని ఝార్సుగూడలో ప్రారం భించారని, ఇప్పటికీ అది కార్యకలాపాలు సాగించడంలేదని అన్నారు. ఝార్సుగూడ మీదుగా రైర్కెలకు భువనేశ్వర్‌నుంచి ప్రారంభం చాలని డిమాండ్ చేసినా ఇప్పటికీ కాలేదని, ఈ రైలు కార్యకలాపాలు ఎప్పటికి ప్రారంభం అవుతాయో తెలియడంలేదని అన్నారు. ఝార్సుగూడ ఎక్కువ గా బొగ్గుగనులకు ప్రసిద్ధి అని అన్నారు. కేంద్రంఇప్పటికీ ఈ ప్రాంతానికి న్యాయం చేయడంలేదని అన్నారు. బొగ్గు రాయల్టీ రివిజన్ 2015నుంచి ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని అన్నారు. కేంద్రానికి ఏమాత్రం సమస్య తీవ్రత తెలియడంలేదని అన్నారు. దీనివల్లరాష్ట్రం కోట్లాదిరూపా యల రాబడులు కోల్పోతు న్నదని అన్నారు. బొగ్గుగనుల కారణంగా వాతావరణ కాలుష్యం ఎక్కు వగా ఉందని. మౌలిక వసతుల కల్పన మరింతపెరగాలని అన్నారు. ఝార్సుగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే నబకిశోర్‌దాస్ ముఖ్యమంత్రి సమక్షం లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి గురువారం బిజెడిలోచేరారు. ఆయన రాకతో ఝార్సుగూడ జిల్లాలో మరింత బలోపేతం అవుతుందని వెల్లడించారు. ఝార్సుగూడ ఒకరోజు పర్యటనలో భాగంగా పట్నాయక్ 618.66 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనచేసారు. 145కోట్ల రూపాయ లతో కేన్సర్ ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణయించారు. వీటితోపాటే పట్నాయక్ ఆరు ఎత్తిపోతల పథ కాలను రూ.32 లక్షల ఖర్చుతో నిర్మిస్తు న్నారు. అలాగే రూ.13 కోట్లతో రెండు విద్యుత్ గ్రిడ్‌స్టేషన్ల నుసైతం నిర్మి స్తు న్నారు. అంతేకాకుండా నాలుగు మెగా నీటిపంపిణీ పథకాలకు శంకు స్థాపన చేసారు. రూ.388 కోట్లు ఖర్చవుతున్నది రైల్వే వంతెన 35.62 కోట్లతో నిర్మించారు. నిడన్ కెండ వరంగా రూ.15 కోట్లు సాగునీటి ప్రాజెక్టును సైతం నిర్మించేందుకు నిర్ణయించారు. అంచనాల్లో రూ.18. 22 కోట్లుగా ఉంది. పట్నాయక్ కోటి మరుసాయలు డిజిటల్ సాధికారత ప్రోత్సాహ కాలను సైతం పంపిణీ చేసారు. 3489 మహిళా స్వయం సహాయక బృం దాలకు, సామాజిక భద్రత నడుపాయలు 30 మందికి అం దజే సారు. అలాగే 1422 నిర్మాన్ శ్రామిక్, భూమి పట్టాలను 1002 మంది భూమి లేని నిరుపేదలకు అందించారు.

ప్రియాంక రాక రాహుల్‌కు మేలు:శివసేన



ముంబయి, జనవరి 25: ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడాన్ని స్వాగ తిస్తూ ఎన్డీఏ భాగస్వామ్యపక్షమైన శివసేన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. రాజకీయా ల్లో రాహుల్ గాంధీ విఫలం చెందినందునే, ప్రియాంక గాంధీని లోక్‌సభ ఎన్నికలకు ముందుగా తెరమీదికి తీసుకు వచ్చారన్న బిజెపి నేతల వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ శివసేన అధికార పత్రిక సామ్నాలో సం పాద కీయాన్ని ప్రచురించింది. ప్రియాంక గాంధీ రాజకీయ ప్రవేశం నేపథ్యంలో ఆమె భర్త రాబర్ట్ వాద్రాపై అవినీతి కేసులను కేంద్రం తిరగతోడే అవకాశం ఉందని అభిప్రాయపడింది.ప్రియాంక గాంధీని ఇందిరా గాంధీతో పోల్చుతూ.. తన నానమ్మలానే ప్రియాంక గాంధీ కూడా ధీర నేతగా నిరూపించుకుంటారని పేర్కొంది. రాహుల్ గాంధీ విఫల నేత కాదన్న శివసేన.. మొన్నటి మూడు రాష్ట్రాల ఎన్నకల్లో కాంగ్రెస్ విజయానికి రాహుల్ గాంధీకే క్రెడిట్ దక్కు తుందని పేర్కొంది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి కొత్త జనసత్వాన్ని ఇస్తుం దన్నారని, రాఫెల్ డీల్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారని పేర్కొంది.యూపీలో బీఎస్పీ-ఎస్పీ పొత్తుపై రాహుల్ గాంధీ స్పందించిన తీరు కూడా భేష్ అంటూ అభినందించింది. కాంగ్రెస్ పార్టీ ఓ కుటుంబానికి సం బంధించిన పార్టీ అంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను తప్పు పట్టింది. దేశంలోని చాలా పార్టీల్లో ఇదే పరిస్థితి ఉందని అభిప్రాయపడింది. 2019 ఎన్నకల్లో బిజెపికి నెహ్రూ గాంధీ కుటుంబం గట్టి పోటీ ఇవ్వనుందని, అందుకే ప్రియాంక గాంధీ రాజకీయ ప్రవేశాన్ని బిజెపి నేతలు వ్యతిరేకి స్తున్నారని పేర్కొంది.

జైషే టెర్రరిస్టుల అరెస్టుతో తప్పిన ముప్పు

ఢిల్లీ, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఉగ్రవాదుల కుట్రను పోలీసులు భగ్నం చేశారు. పేలుడు పదా ర్థాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం కలి గిం చేందుకు జైషే మహమ్మద్ ఉగ్రవాదులు ప్రణాళిక రచించారు. ఈ విషయాన్ని గుర్తిం చిన మిలటరీ ఇంటలిజెన్స్ వర్గాలు పోలీసు లకు సమాచారం అందించాయి. దీంతో రం గంలోకి దిగిన పోలీసులు.. ఈ రోజు ఉద యాన్నే అబ్దుల్ లతీఫ్ ఘనీ, హిలాల్ అహ్మ ద్ భట్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీ లోని వీరి ఇంటి నుంచి పేలుడు పదార్థాలు, ఆయు ధాలు స్వాధీనం చేసుకున్నారు. లతీఫ్, భట్‌ల స్వస్థలం జమ్మూ కశ్మీర్‌లోని బందిపొరా అని అధి కారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేళ ఢిల్లీలో భారీ బీభ త్సం సృష్టించేందుకు కుట్ర పన్నారని వ్యాఖ్యానించారు. వీరిద్దరూ ఢిల్లీలోని లక్ష్మీ నగర్‌లో నివాసం ఉంటున్నారని అన్నారు. వీరి సహచరులను పట్టుకోవడానికి అధికా రులు రంగంలోకి దిగారు. ఢిల్లీ లో దాడి కుట్రలో వీరిద్దరే ఉన్నారా? మిగతా నగరా ల్లోను ఈ ఉగ్రసంస్థ దాడులకు కుట్ర పన్నిం దా? అనే కోణంలో విచారణ జరుపుతు న్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి భారీ గా పేలుడు పదార్థాలు, ఆయుధా లు స్వాధీ నం చేసుకున్నా మన్నారు. త్వరలోనే మరి న్ని విషయాలు చెబుతామన్నారు.

ప్లాస్టిక్ నష్టాలను నివారించాలి: వెంకయ్యనాయుడు



చెన్నై,జనవరి 25: పలు రంగాల్లో ప్లాస్టిక్ విప్లవాత్మక మార్పులు తెచ్చిందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. లాభం, నష్టం రెండూ ఉన్న దీనిపై మరిన్ని పరిశోధనలు జరగాలని పేర్కొన్నారు. గురువారం చెన్నై లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్నింటిలోకి హెచ్చు కొత్తగా ప్లాస్టిక్ మూలాధారమైన వనరులను నాశనం చేసేలా తయారై ఒక గందరగోళాన్ని సృష్టించింది. ఇదే సమయంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిం ది. డిస్పోజబుల్ సిరంజ్‌లు, ఇతర ఉత్పత్తులు అందు బాటులోకి వచ్చాయి. ఏరోనాటికల్, ఎలక్ట్రానిక్స్, రవాణా, నిర్మాణ, ఇతర రంగాల్లోనూ గణనీయమైన మార్పు చూపింది. అని ఉపరాష్ట్రపతి తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థా లను రీసైక్లింగ్ చేసి తిరిగి వినియోగించే ప్రక్రియలో సిపెట్ ఈటీ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. దేశంలో ప్లాస్టిక్ ప్రాసెసింగ్ పరిశ్రమ పది శాతం వృద్ధి సాధించిందని కేంద్ర మంత్రి డీవీ సదానందగౌడ చెప్పారు. 2020కి దేశంలో ప్లాస్టిక్ ఉత్పత్తులు 2.3 కోట్ల టన్నులను చేరుకుంటాయని వెల్లడించారు. ఇతర దేశాల్లో ప్లాస్టిక్ కిలో ధర.రూ.28 ఉండే మన దేశంలో రూ.11గా ఉంటున్నారు. 10-15 ఏళ్లలో తొలి మూడు ఆర్థిక శక్తుల్లో భారత్: వచ్చే 10–15 ఏళ్లలో ప్రపంచంలోని మూడు అతి పెద్ద ఆర్థిక శక్తుల్లో భారత్ ఒకటిగా అవతరించనుందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పారు. చెన్నైలో రెండు రోజుల ప్రపం చ పెట్టుబడిదారుల సదస్సు (జీఐఎం-2019) ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి సాధ్యమని, ఆ రకమైన సంబంధాలను తమిళనాడు కొనసాగిస్తోందని చెప్పారు. తమిళనాడులో రూ.3లక్షల కోట్ల పెట్టుబడులను ఈ సదస్సులో ప్రతిపాదనలు జరిగాయని పళనిస్వామి చెప్పారు.

తల్లిని పట్టించుకోని ప్రధాని: కాంగ్రెస్ నేత రషీద్

న్యూఢిల్లీ, జనవరి 25: సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్-బిజెపి మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ముఖ్యంగా రాహుల్, మోడ లను ప్రత్యర్థులు వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ మోడీపై వ్యక్తిగత విమర్శలు చేశారు. తల్లిని పట్టించుకోని మోడీ దేశ యువతకు అలాంటి సందేశ ఇవ్వదలచుకున్నారని ప్రశ్నిం చారు. 2019లో గనుక తిరిగి మోడీయే అధికారంలోకి వస్తే దేశంలో ప్రజా స్వా మ్యం అనేదానికి అసలు చోటే ఉండదన్నారు. ప్రజలకు కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా ఉండదని, తన లాంటి నేతల స్పీచ్‌లకు ఇక ఫుల్ స్టాప్ అడ్డట్టే అని చెప్పారు. ఇక యూపీ సిఎం యోగి ఆదిత్యానాథ్ గురించి ప్రస్తా విస్తూ.. ఆయన ఒళ్లంతా విషం ఉన్న వ్యక్తి అని చెప్పారు. పబ్లిక్‌లో మాట్లా డేటప్పు టడు యోగి కేవలం మాటలతోనే సరిపెట్టరని. విషం చిమ్ముతారని విమర్శించారు.

జయలలిత మృతి కేసులో శశికళపై విచారణ లేనట్టే!

చెన్నై, జనవరి 25: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి, పురచ్చితలైవి జయలలిత మృతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ అర్ముగం కమిషన్ శశికళను ప్రత్యక్ష విచారణ నుంచి మినహాయించినట్టు సమాచారం. అపోలో ఆసు పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన జయలలిత మృతిపై పలు అనుమా నాలు రేకెత్తిన నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్‌ను నియ మించిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు జయలలిత, శశికళ బంధువులు, పోయెస్‌గార్డెన్‌లోని పనిమనుషులు, ఐఏఎస్ అధికారులు, అపోలో వైద్యులు, నర్సులు, ఎయిమ్స్ వైద్యులు వంటి 140 మందికి పైగా వ్యక్తులను విచారించింది. ప్రస్తుతం జైలు జీవితం అనుభవిస్తున్న జయలలిత స్నేహితురాలు శశికళను కూడా విచారించాల్సి ఉన్నపటికీ ఆమెకు సంబంధించిన వివరణను ఆమె న్యాయవాదులు ఎప్పటి కప్పుడు కమిషన్‌కు తెలియజేస్తుంన్నందున ప్రత్యక్షంగా ఆమెను విచారించా ల్సిన అవసరం లేదని కమిషన్ నిర్ణయించినట్లు సమాచారం.

ప్రధాని జోక్యంతో కోటి రూపాయల పెన్షన్ పొందిన వృద్ధురాలు



ఢిల్లీ, జనవరి 25: భారత సైనిక దళంలో తన భర్త అందిం చిన సేవలను గుర్తుచేస్తూ తనకు న్యాబద్ధంగా రావాల్సిన పింఛన్ మొత్తాన్ని ఇప్పించాలని దివంగత మాజీ సైనికుడి భార్య ఒకరు 30 ఏళ్లుగా చేస్తున్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. సమస్య నేరుగా ప్రధాని మోడీ దృష్టికి వెళ్లడంతో, ఆయన చొరవతో ఇన్నేళ్ల పింఛన్ మొత్తం దాదాపు రూ. కోటి రూపాయలు మంజూరుకు అవసర మైన చర్యలను సైనిక అధికారులు చేపట్టారు.వివరాల్లోకి వెళితే.. ఇజ్రాయేల్ దేశానికి చెందిన కల్నల్ జార్జ్ బెంజ మిన్ భారత్ ఆర్మీ ఇంజనీరింగ్ దళంలో సేవలందించారు. 1996లో పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన తన సొంత దేశం ఇజ్రాయేలు వెళ్లిపోయి అక్కడే స్థిరపడి పోయారు. జార్జి 1990లో మృతి చెందడంతో ఆయనకు ఇస్తున్న పెన్షన్‌ను భారత్ ప్రభుత్వం నిలిపివేసింది. పెన్షనర్ కుటుంబం విదేశాల్లో ఉంటుందన్న సాకుతో ఆపే శారు. దీనిపై జార్జ్ భార్య హెబె సంబంధిత అధికారులకు ఎన్ని ఉత్తరాలు రాసినా ప్రయోజనం లేకపోయింది. ఇజ్రా యేల్‌లోని భారత దౌత్యకార్యాలయాన్ని స ంద్రించినా ఫలితం లేకపోయింది. చివరి ప్రయత్నంగా హెబె భారత్ ప్రధాని మోడీ, రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్‌రావత్‌లకు లేఖలు రాశారు.ఈ విషయం ప్రధాని దృష్టికి వెళ్లడంతో ప్రధాని కార్యాలయం చొరవ తీసుకుంది. తక్షణం పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని రక్షణ శాఖకు మార్గదర్శకాలను జారీ చేసిం ది. దీంతో జార్జ్ పింఛన్ ఫైలుకు కదలిక వచ్చింది. నిలిచి పోయిన నాటి నుంచి జనవరి 31 వరకు చెల్లించాల్సిన పింఛన్ మొత్తం వడ్డీతో కలిపి రూ. కోటి అని తేల్చిన అధికారులు ఆ మొత్తం హెబెకు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని జార్జ్ బెంజమిన్ కుటుంబ స్నేహితుడు మన్‌క్రింత్‌కాంత్ తెలిపారు.

తలపై 50 లక్షలు ఇస్తానన్న ఎమ్మెల్యేపై కేసు నమోదు!

మధ్యప్రదేశ్, జనవరి 25: బీఎస్పీ అధినేత్రి మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే సాధనా సింగ్ తల నరికి తెచ్చిన వారికి రూ. 50 లక్షలు ఇస్తానని ప్రకటించిన బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే విజయ్ యాదవ్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.మొఘల్‌సరాయ్‌లో గతవారం నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే సాధనా సింగ్ మాట్లాడుతూ మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మాయావతి హిజ్రా కంటే దారుణమని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తమ అధినేత్రిపై సాధనా సింగ్ చేసిన వ్యాఖ్యలపై యాదవ్ అంతే తీవ్రంగా స్పందించారు. ఆమె తల నరికి తెచ్చిచ్చిన వారికి రూ. 50 లక్షలు బహుమానంగా ఇస్తానని ప్రకటించారు. దీంతో ఆయనపై వివిధ కేసులు నమో దు చేసినట్టు దర్యాప్తు అధికారి అవదేశ్ సింగ్ తెలిపారు.

మలేసియా కొత్త చక్రవర్తిగా సుల్తాన్ మొహమ్మద్



కౌలాలంపూర్, జనవరి 24: మలేసియా రాజసామ్రాజ్యంలో కొత్త రాజును ఎంపిక చేసారు. ముందున్న మలేసియా రాజు పదవీత్యాగం చేయడంతో రాజ్యాంగపరంగా చక్రవర్తిని ఎన్నుకున్నారు. జాతీయ సింహాసనం ప్రతి ఐదేళ్లకోసారి చేతులు మారుతుంటుంది. దేశంలోని తొమ్మిది రాష్ట్రాల పాలకులు ఇస్లామిక్ రాయల్టీ ఆధ్వర్యంలో కొత్త రారాజును ఎన్నుకుం టారు.మలేసియా రాజకుటుంబాలు కొత్తరాజును గురువారం ఎన్నుకు న్నారు. రష్యా మాజీ సుందరిని వివాహమాడారన్న అభియోగాలపై ఇప్పటివరకూ ఉన్న రాజు పదవినుంచి వైదొలగాల్సి వచ్చింది. ముందు న్న రాజు సుల్తాన్‌ముహమ్మద్ రెండేళ్లలోనే సింహాసనంనుంచి దిగిపో యారు. మలేసియాలో ఈ పదవీత్యాగం తీవ్ర సంచలనం కలిగించింది. ముస్లిం ఆధిపత్యం ఉన్న దేశ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. పహంగ్ రాష్ట్రరాజు సుల్తాన్‌అబ్దుల్లా రాజసింహాసనానికి నామినేట్ అయ్యారు. క్రీడల్లోనుక్రీడాసంఘాల్లోను ప్రాతినిధ్యం ఉన్న రారాజుకు ఫిఫా పాలకవర్గంలో కూడా భాగసా ్వమిగా ఉంటారు. ఎనిమిది మంది రాజ్యాల సుల్తాన్‌లు కౌలాలంపూర్ జాతీ య భవనానికిచేరుకున్నారు. పాలకులెంపికకోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐదేళ్లకాలానికిగాను కొత్త రాజును ఎన్నుకున్నారు. ఉదయం 11.15 గంటలకు జరిగిన ఈసమావేశ ంజరిగింది. సమావేశానికి ఐదోసుల్తాన్ ముహమ్మద్ హాజరుకాలేదని తేలింది. ఆయన ఈశాన్యరాష్ట్రం కెలంటన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దేశ చక్రవర్తిగా ఆయన సింహాసనంనుంచి వైదొలగ డంతో ఆయన సమావేశానికి రాలే దని తేలింది. రొటేషన్‌పద్ధతిలో ఎన్నుకునే రారాజు వ్యవస్థకు ఈసారి పహంగ్ రాజ్యం అధిపతి చక్రవర్తిగా బాధ్యతలు స్వీక రించాల్సి ఉంది. 59 ఏళ్ల సుల్తాన్ అబ్దుల్లాను దేశ కొత్త పాలకునిగా ప్రకటిం చారు. ఫిఫా మండలిలో సభ్యునిగా కూడా ఉన్న సుల్తాన్ ప్రపంచ ఫుట్‌బాల్ కప్‌ను ప్రోత్సహిస్తారు. ఆసియా హాకీ అసోసియేషన్‌కు అధ్యక్షునిగాను, మలేసియా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు అధ్య క్షునిగాను ఉన్నారు. మలేసియాలో స్కూలు విద్యతర్వాత పోలో ప్లేయర్ ప్రసిద్ధి అయిన సుల్తాన్ బ్రిటన్‌లో చదువుకు నేందుకు వెళ్లారు. శాంధర్స్ మిలిటరీ అకాడ మీకి హాజరయ్యారు. ఆయనకనుక ఈ సారి ఎన్నికకాకపోతే ఓహార్‌స్టేట్ పాల కుణ్ణి సింహాసనానికి నామినేట్ చేసేవారని చెపుతున్నారు. సింగపూర్‌కు సరి హద్దులో ఉనన జోహార్ రాజు దేశంలోనే అత్యంతశక్తివంతమైన రాజుగాను, సంపన్నుడిగాను ఉన్నారు. దేశచక్ర వర్తిగా ఎన్నికకావాలంటే కనీసం ఐదురాష్ట్రాల రాజులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఈనెల 31వ తేదీ కొత్త రాజు అట్టహాసరంగా పదవీ బాధ్యతలు చేపడతారని అంచనా. మలేసియా రాజునే దైవాంశ సంభూతునిగా అక్కడిప్రజలు భావిస్తారు.

విమానంలో ప్రయాణికులకు అస్వస్థత

ఒట్టవా,జనవరి 25: విమానాశ్రయం నుంచి విమానం గాల్లోకి లేచిన కొద్దిసేప టికే అందులో ప్రయాణిస్తున్న 185 మంది ఒక్కసారిగా అస్వస్థతకు గుర య్యారు. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం... కెనడా విమాన శ్రయం నుంచి ఫోర్ట్ లాడర్డెల్ కి ఎయిర్ 782 విమానం 185 మంది ప్రయా ణికులతో బయల్దేరింది. గాల్లోకి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అందు లో ప్రయాణిస్తున్న వారంత ఒక్కసారిగా కళ్లు దురదలు, వాంతులు వికా రంతో అస్వస్థతకు గురయ్యారు.దీంతో విమానాన్ని కెనడాలోని క్యూబెక్ విమానాశ్రయంలో అత్యవసరంగా దించేశారు. పది మంది ప్రయాణికులను వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా వారికి విమానశ్రయంలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

'అశోక చక్ర' అనే అవార్డు ఉందని కూడా తెలీదు: నజీర్ అహ్మద్

న్యూఢిల్లీ, జనవరి 25: లాన్స్ నాయక్ నజీర్ అహ్మద్ వనీ..విద్వేష భావ జాలానికి ప్రేరేపితుడై ఉగ్రవాదిగా మారిన వ్యకి, తప్పు తెలుసుకోని సైన్యంలో చేరి, కడదాకా పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించాడు. ఇపుడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన్ను సైన్యంలో అత్యున్నత పురస్కారమైన 'అశోక చక్రతో' సత్కరించనున్నారు. దేశం ఆయన సేవలు గుర్తించి గౌరవిస్తున్నందుకు ఆయన కుటుంబం చాలా ఆనందంగా ఉంది. అయితే అధికారులు వచ్చి వెల్లడించే వరకూ ఇలాంటి అవార్డు ఒకటి వుందని కూడా ఆ కుటుంబానికి తెలియదట. ఈ విషయాన్ని ఆయన భార్య మహా జబీన్ వెల్లడించారు.రెండు రోజుల క్రితం వరకు నాకు అశోక చక్ర అనే అవార్డు ఉంటుందని కూడా తెలీదు. ఆయన ఆ పురస్కారం అందుకుంటు న్నం టదుకు సంతోషంగా ఉంది. కానీ ఆయన లేని లోటు ఎప్పటికీ తీర్చ లేనిది అని మహాజబీన్ వెల్లడించింది. ఆమె...ఇద్దరూ పిల్లలతో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని కుల్గామ్ జిల్లాలో నివసిస్తున్నారు. ఆయన ఆశించి నట్లుగా కుటుంబాన్ని చూసుకోడంతో పాటు పిల్లలిద్దరినీ ఉన్నత చదువులు చదివించడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఆనాటి ఘటనను గుర్తు చేసు కుంటూ ఆపరేషన్‌కు ముందు కొద్దిసేపు తన భర్తతో మాట్లాడటాన్ని అప్పుడు కుటుంబ బాగోగుల గురించి చర్చించుకున్నామని పేరొ ్కన్నారు. ఒకవైపు ఉగ్రవాదుల నుంచి బుల్లెట్ వర్షం కురుస్తున్నప్పటికీ, ఈయన ఎల్ఈటీ జిల్లా కమాండర్ ఓ ఉగ్రవాదిని హతమార్చారు. మరణం అంచులకు చేరినా, మరో ఉగ్రవాదిపై వీరోచితంగా పోరాడారు. 2004లో టెరిటో రియల్ ఆర్మీ బెటాలియన్‌లో చేరి, సైన్యంలోకి అడుగు పెట్టారు. 2007, 2018 లో సేవా పతకాన్ని కూడా అందుకున్నారు.

వెనిజులాలో రాజకీయ సంక్షోభం!



కారకస్,జనవరి 25: దక్షిణ అమెరికా ఖండంలోని వెనుజులా దేశంలో రాజకీయ సంక్షోభం నెలకోంది. తానే దేశ అధ్యక్షుడు నని ప్రతిపక్ష నేత జువాన్ గుయాడో (35) రాజధాని కారకస్‌లో ప్రజల సమక్షంలో ప్రకటించుకు న్నారు. అధ్యక్షునిగా ఆయ నను గుర్తిస్తున్నట్టు అమెరికాతో పాటు, పొరుగుదేశాలైన బ్రెజిల్, కొలంబియా, పెరు, అర్జెంటీనాలు ప్రకటించాయి. అయితే ఈ చర్యను రష్యా, క్యూబా,టర్కీ వంటి దేశాలు ఖండించాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోకే మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య చర్చలు జరగాలని ఐక్య రాజ్య సమితి సూచిం చగా, తాజాగా ఎన్నికలు జరపడమే మేలని యూరోపియన్ యూనియన్ అభిప్రాయపడింది. చమురు నిల్వలు అధికంగా ఉన్న దేశం అయినప్పటికి మదురో పాల నలో యూరోపియన్ యూనియన్ అభిప్రాయపడింది. చమురు నిల్వలు అధికంగా ఉన్న దేశం అయినప్పటికీ మదురో పాలనలో వెనెజులా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఆయన సైన్యం,రష్యా సహకారంతో పాలన కొనసాగిస్తున్నారు. పరిస్థితులను గమనించిన విపక్ష నేత గుయాడో తనను తాను అధ్యక్షునిగా ప్రకటించుకున్నారు. అది జరిగిన కొన్ని నిమిషాల్లోనే ఆయనను దేశ తాత్కాలిక నేతగా గుర్తిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ ప్రకటన విడుదల చేశారు. దీనికి బదులుగా అమెరికాతో దౌత్య సంబంధాలు రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు మదురో తెలిపారు. అయితే మాజీ అధ్యక్షునిగా మారినందున అయనకు ఆ అదికారం లేదని అమెరికా తిప్పికొట్టింది. వెనెజులా అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుంటోందని రష్యా ఆరోపించింది. దేశంలో గత రెండు రోజులుగా జరుగుతున్న అల్లర్లలో 13మంది మృతి చెందారు.

బుల్లెట్ ట్రైన్ కోసం రైతులకు రూ.32 కోట్లు చెల్లించిన ప్రభుత్వం



సూరత్, జనవరి 24: బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం రైతుల నుండి తీసుకున్న స్థలాలకు ప్రభుత్వం వారికి రూ.32 కోట్లు చెల్లిం చింది. స్థలాల కొనుగోలుకు సంబంధించిన అధికారులు తెలిపిన ప్రకారం 2011 జంత్రి ధరల ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని నాలుగు విడతలుగా 54 శాతంతో ప్రభుత్వం చెల్లించిందన్నారు. అహ్మదాబాద్, ముంబయి మధ్యలో నడిచే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు సూరత్ జిల్లాలోని ఆంత్రోలి గ్రామంలో రైతుల నుండి 13 హెక్టార్ల స్థలాన్ని కొనుగోలు చేసి వారికి నష్టపరిహారంగా రూ.32 కోటుత్లి చెల్లించారు. ఈ రైలు స్టేషన్‌ను సూరత్‌లోని ఆంత్రోలి గ్రామంలో నిర్మించనున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు 39 హెక్టార్ల స్థలం కావాల్సి ఉండగా ప్రస్తుతం 12 హెక్టార్లు కొనుగోలు చేశామని, మిగిలిన భూమిని రైతుల నుండి తీసుకునేందుకు పనులు జరు గు తున్నాయని అధికారులు వివరించారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు సూరత్ జిల్లాలో మొత్తం 140 హెక్టార్ల భూమి అవసరమన్నారు. అవసరమైన స్థలాన్ని కొను గోలు చేసేందుకు పనులు వేగవంతం చేశామని వార న్నారు. 135 మంది రైతుల నుండి కొనుగోలు చేసిన భూము లకు ఇప్పటి వరకు ఆర్‌టిజి ద్వారా రూ. 77 కోట్లు చెల్లించా మని, రైతులకు ప్రస్తుతం 80 శాతం మొత్తా న్ని చెల్లించా మని మిగిలిన ది డాక్యుమెంట్ల ప్రకారం చెల్లించాలిస్తామని సూరత్ భూమి కొనుగోలు అధికారి జెపి మయాత్రా చెప్పా రు. 2011 భూమి ధరల ప్రకారం ప్రభు త్వం రైతులకు 54 శాతం తో నాలుగు విడతలుగా నష్టపరిహా రాన్ని అం దించిందన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం సూరత్ రైతులు వాల్సాద్, నవసారి జిల్లాల్లోని భూమి కొనుగోలు విష యంలో అధికారులు, సర్వే చేస్తున్న వారికి మధ్య తీవ్ర విభేదాలు కొన సాగుతున్నాయి. అయితే రైతుల నుండి భూమి కొనుగోలు చేసేందుకు అధి కారులు ఆంత్రోలి గ్రామంలో ఉండి వారిని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని అధికార వర్గాలు పేర్కొ న్నాయి. మేము రైతులము, మాకు ప్రభుత్వంతో పోరాటం చేయా లనుకోవటం లేదు. మార్కెట్ ధర ప్రకారం మాకు భూమి ధరలను చెల్లించమని డిమాండ్ చేస్తున్నా మని రైతులన్నారు. అంతేగాక రాష్ట్ర అభివృద్ధికి ఏర్పాటవుతున్న ప్రాజెక్టు కోసం మేము కూడా సమ్మతించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రాజెక్టు కోసం 2.5 భూమిని కొనుగోలు చేసిన ఆంత్రోలి గ్రామవాసి ప్రవీన్ మెహతా అన్నారు.

రైల్వేలో 'డైనమిక్ ప్రైసింగ్' తొలగింపు

న్యూఢిల్లీ, జనవరి 25: సువిధ రైళ్లు, డైనమిక్ ప్రైసింగ్.. ఈ పేర్లు వింటేనే రైలు టికెట్ కోసం ప్రయ త్నించే వారి గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. ఒక్కో టికెట్ బుక్ అవుతున్న కొద్దీ, వీటిలో ప్రయాణ చార్జీ విమానాల టికెట్ ధరలా పెరిగిపోతుంది. నిమిషనిమిషానికి ఆకాశాన్ని తాకుతుంది. ఈ తరహా ధర విధానంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ, మరో రెండు మూడు నెలల్లో ఎన్నికలను ఎదుర్కోనున్న ఎన్డీయే సర్కారు ఓ మెట్టు దిగి వచ్చింది. డైనమిక్ ప్రైసింగ్ విధానన్ని తొలగించనున్నట్టు కేంద్ర రైల్వే శాక మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ మేరకు సూత్ర ప్రాయంగా కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. సువిద రైళ్ల స్థానంలోనే సాధారణ ప్రత్యేక రైళ్లు నడిపించాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. కాగా, గడిచిన సంక్రాంతి సీసన్‌లో తెలుగు రాష్ట్రాల్లో సువిధ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించగా, సాధారణ టికెట్‌తో పోలిస్తే నాలుగు రెట్ల వరకూ అదనపు చార్జీలను ప్రజలు చెల్లించాల్సి వచ్చింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పం దించి, పీయూష్ గోయల్‌తో చర్చించిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటికే ప్రకటించి, రిజర్వేషన్ జరుగుతున్న సువిధ రైళ్లు మినహా కొత్త రైళ్లను ప్రకటించరాదని కేంద్రం నిర్ణయించింది.

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత కృష్ణసోబ్తి కన్నుమూత



న్యూఢిల్లీ, జనవరి 25: ప్రముఖ హిందీ రచయిత్రి 93 ఏళ్ల కృష్ణ సోబ్తి నేటి ఉదయం కన్నుమూసారు. సోబ్తి 2017 జ్ఞానపీఠ్ అవార్డు పొందారు. భారత్‌లో ప్రముఖ రచయితలలో ఒక రైన కృష్ణ సోబ్తి కవిత్వంతో పాటు ఫిక్షన్ కూడా రాసేవారు. ఆమె 1925 ఫిబ్రవరిలో ప్రస్తుతం పాకిస్తాన్ ప్రావిన్స్‌లో ఉన్న గుజరాత్-పంజాబ్‌లో జన్మించారు. సోబ్తి తన రచనలను కవిత్వంతో మొదలు పెట్టి ఫిక్షన్‌లోను రచనలు చేసి చాలా అవార్డులు గెలుచుకున్నారు. ఆమె 1980 లో సాహిత్య అకాడమీ అవార్డును పొందారు. అంతేగాక 2017లో జ్ఞానపీఠ్ అవార్డును కూడా అందుకున్నారు. భారత్ సాహిత్యంతో ఆమెకు ఎంతో అనుబంధ ముంది. సోబ్తి 'గుజరాత్ పాకిస్తాన్ సే గుజరాత్ హిందూస్తాన్' పేరుతో తన ఆటో బయోగ్రఫీని 2018లో విడుదల చేశారు.





Career
విద్య-ఉపాధి-వికాసం

సైన్స్ విద్యార్థులకు వివిధ కోర్సులు



సైన్సు విద్యార్థులు వారి విషయాలను బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఇది బిఎస్సీ లైఫ్‌సైన్స్ విద్యార్థులకు అందుబాటు లో ఉన్న స్పెషలైజేషన్ బిజెడ్‌సితో డిగ్రీ పూర్తిచేశాక ఉన్నత విద్యపరంగా ఉన్న అవకాశాలేంటి? సంప్రదాయ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులైన ఎంఎస్సీ బోటనీ, ఎంఎస్సీ జువాలజీ, ఎంఎస్సీ కెమిస్ట్రీలతో కెరీర్ మార్గాలు..

తెలుగు రాష్ట్రాల్లో బిజెడ్‌సి విద్యార్థులకు అందుబాటులోకి వస్తున్న సరికొత్త స్పెషలైజేషన్లు ఉపాధి మార్గాలను తెలుసుకుందాం..

పిజి స్పెషలైజేషన్లు... బిఎస్సి బిజెడ్‌సి విద్యార్థులకు పిజిలో దేశవ్యాప్తంగా అనేక స్పెషలలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఆంధ్రా, ఉస్మానియా తదితర వర్సిటీలు అందిస్తున్న స్పెషలైజేషన్లు.. ఎంఎస్సి బయోకెమిస్ట్రీ బయోటెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫోరెన్సిక్ సైన్స్ జెనిటిక్స్, మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ న్యూక్లియర్ కెమిస్ట్రీ

ఎంఎస్సీ బోటనీ: వ్యవధి: రెండేళ్లు. బోటనీ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. వీరు ఎంఎస్సీ బోటనీ తర్వాత అందుబాటులో ఉన్న ఉన్నత విద్య కోర్సులు.. ఎంఫిల్, పిహెచ్‌డి

అర్హులు.

1)చుట్టూ ఉన్న పరిసరాలు, మొక్కలపై ఆసక్తి.. సమస్యలను పరిష్కరించడంలో విలక్షణత ప్రదర్శించేవారికి ఎంఎస్సీ బోటనీ చక్కగా సరిపోయే కోర్సు,

2) శాస్త్రయ పద్ధతులు, పరిశోధనలపై మక్కువున్న అభ్యర్థులు ఎంఎస్సీ బోటనీ వైపు దృష్టిసారించొచ్చు, చేస్తున్న పని పట్ల స్పష్టత, చక్కటి ఇంటర్‌పర్సనల్ స్కిల్స్, ఎక్కువ గంటలు పనిచేసేందుకు అవసరమైన మానసిక సామర్థ్యం బోటనీ ఔత్సాహికులకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలు.

ఉద్యోగాలు:1 బోటనిస్ట్ 2 బయోటెక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 3) టీచర్, లెక్చరర్, సైంటిస్ట్ 4) ఆగ్రనమిస్ట్ 5)బయోటెక్నాలజిస్ట్ 6) గ్రిన్‌హౌస్‌మేనేజర్ 7) ఫీల్డ్ అడ్వైజర్ 8) సాయిల్ సైంటిస్ట్ 9) బయోటెక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 10) కంటెంట్ అనలిస్ట్ (బోటనీ) 11) సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 12) ఏరియా బిజినెస్ మేనేజర్- బయోప్రొడక్ట్స్ 13) రీసెర్చ్ అసోసియేట్స్

బోధనా రంగం.

బోటనీని ప్లాంట్ సైన్స్ అని కూడా అంటారు. పిజికి వచ్చేసరికి బోటనీ సబ్జెక్టు విస్తృతి పెరుగుతుంది. కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, జువాలజీలతో పోల్చితే బోటనీలో ల్యాబ్ వర్క్ తక్కువనే చెప్పొచ్చు. ఎంఎస్సీ బోటనీ కెరీర్ అవకాశాల పరంగా బోధనా రంగం ప్రథమ స్థానంలో నిలుస్తోంది. నర్సరీలు, పాలి హౌస్‌లు, బొటానికల్ గార్డెన్స్‌లోనూ అవకాశాలు అందుకోవచ్చు.

ఎంఎస్సీ అనంతరం పరిశోధన దిశగా ముందుకుసాగిన విద్యార్థులు బోటనిస్‌ధగా, ప్లాంట్ సైంటిస్ట్‌గా, ఫైటోల జిస్ట్‌లుగా స్థిరపడొచ్చు. ప్రస్తుతం భూతాపం (గ్లోబల్ వార్మింగ్) కారణంగా బోటనిస్టుల అవసరం మరింత పెరిగింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తిలో బోటనీ కీలకపాత్ర పోషిస్తుంది. బోటనిస్టుల అవసరం మరింత పెరిగింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తిలో మోటనీ కీలకపాత్ర పోషిస్తుంది. బోటనిస్టులు పరిశోధన ద్వారా నూతన వంగడాలు సృషించి ఆహార బధ్రత సాధించడంలో దోహదపడతారు. అదే సమయంలో సంప్రదాయ వంగడాలను కాపాడుకోవడంలోనూ బోటనీ పాత్రకీలకం.

ఎంఎస్సి జువాలజీ: రెండేళ్లకాలపరిమితితో ఉంటుంది. జువాలజీ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులై ఉన్నవారు అర్హులు. ఎంఎస్సీ జువాలజీ చేయవచ్చు. పూర్తయ్యాక ఎంఫిల్, పిహెచ్‌డిల్లో చేరొచ్చు.

అర్హులు: 1) మూగజీవుల పట్ల ప్రేమ ఉండాలి. జంతువుల ప్రవర్తనను తెలుసుకోవాలనే కుతూహలం ఉండాలి. 2) చరాచర జీవరాసుల పై ఆసక్తితోపాటు వాటి గురించి తెలుసుకోవాలి. వాటి సమస్యలు పరిష్కరించాలి అనే దృక్పథం చాలా అవసరం. 3) జీవులు, వాటి పరిసరాలకు మధ్య సంబవధాన్ని అర్థం చేసుకునే మనసుండాలి. 4) సైంటిఫిక్‌డుటాను అవగాహన చేసుకొని విశ్లేషిం చగలిగే నైపుణ్యాలు ఉండాలి. 5) నివేదికల సమర్పణ, పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనలో రాత నైపుణ్యవ, రీసెర్చ్ లో గుర్తించిన అంశాలను స్పష్టంగా చెప్పగలిగే కమ్యూనికేషన్ స్కిల్స్ వంటివి అభ్యర్థులకు అదనపు అర్హతలు.

జాబ్ ప్రొఫైల్స్: 1) వైల్డ్ లైఫ్ రిహాబిలిటేటర్ 2) ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్ 3) జువాలజీ టీచర్, లెక్చ రర్, ప్రొఫెసర్ 4) సైన్స్ జర్నలిస్ట్ 5) కన్జర్వేషనిస్ట్ 6) జూ కీపర్ 7) వైల్డ్‌లైఫ్ ఎడ్యుకేటర్ 8) బయలాజికల్ లాబొరేటరీ టెక్నీషియన్9) రీసెర్చ్ అసోసియేట్ 10) రీసెర్చ్ సైంటిస్ట్

పరిశోధనల దిశగా వెళ్లొచ్చు.

ఎంఎస్సీ జువాలజీ విద్యార్థులు.. జంతువుల శరీర నిర్మాణం, వర్గీకరణ, వ్యాధులు తదితరాల గురించి లోతైన అవగాహన పెంచుకుంటారు. జువాలజీని 'యానిమల్ బయాలజీ' అని కూడా అంటారు. ఎంఎస్సీ జువాలజీ కోర్సులో .. జీవుల ఆవిర్భావం, నిర్మాణం, పిండోత్పత్తి, , వర్గీకరణ, వ్యాధుల గురించి బోధిస్తారు. దీంతోపాటు జువాలజీలో జీవించి ఉన్న అంతరించిపోయిన జీవులకు .. జీవులకు, పర్యావరణానికి మధ్య సంబంధాన్ని అధ్యయనం చేస్తారు. అభ్యర్థులు ఎంఎస్సీలో వైరాలజీ వంటి కొత్త స్పెషలైజేషన్ల వైపు విద్యార్థులు ఎక్కువగా ఆకర్షితుల వుతున్నారు. బోధనా వృత్తిపై ఆసక్తి ఉన్నవారు ఎక్కవగా జువాలజీని ఎంచుకుంటున్నారు. పరిశోధనలు, ల్యాబ్ వర్క్ ఇష్టముంటే జువాలజీని ఎంచుకోవడం లాభిస్తుంది.

ఎంఎస్సి కెమిస్ట్రీ: రెండేళ్ల కాలపరిమితితో ఉండే ఈ కోర్సుకు కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. వీరు ఎంఎస్సి కెమిస్ట్రీ పూర్వయ్యాక ఉన్నత విద్యపై ఆసక్తి ఉంటే ఎంఫిల్, పిహెచ్‌డిల్లో చేరొచ్చు.



అర్హులు : రసాయనాలు, వాటి విశ్లేషణ, సమస్య పరిష్కారంపై ఆసక్తి ఉన్నవారు ఎంఎస్సి కెమిస్ట్రీలో చేరొచ్చు, వీటితోపాటు కెమిస్ట్రీలో కెరీర్ దిశగా అడుగులు వేసేవారికి పరిశీలన, అధ్యయనం తప్పనిసరిగా ఉండాల్సిన లక్షణాలు. అందుబాటులో ఉన్న తక్కువ సమాచారం నుంచి ఉత్తమ ఫలితాలను రాబట్టగలిగే నేర్పు ఉండాలి. పరిశోధనల పట్ల ఆసక్తితోపాటు అధిక సమయం కేటాయించగలిగే సహనమున్న వారికి కెమిస్ట్రీ సరైన ఎంపిక, దాంతోపాటు మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలుంటే నివేదికలు రూపొందించడంలో లాభిస్తుంది.

ఉద్యోగావకాశాలు:


1) కెమిస్ట్రి/జూనియర్ సైంటిస్ట్ 2) కెమిస్ట్రీటీచర్ 3) ఆన్‌లైన్ కెమిస్ట్రీట్యూటర్ 4) సైంటిస్ట్- సింథటిక్ ల్యాబ్(కంప్యుటేషనల్ కెమిస్ట్రీ) 5) కెమిస్ట్రీ రీసెర్చ్ ఆఫీసర్ 7) కెమిస్ట్రీ లెక్చరర్/ అసిస్టెంట్/ అసోసియేట్ ప్రొఫెసర్ 8) ఫెర్టిలిటీ, మైక్రోబయోలజీ సైంటిస్ట్.

ఎప్పటికీ అవకాశాలున్న కోర్సుగా దీనిని చెప్పవచ్చు.

ఎంఎస్సి కెమిస్ట్రీలో భాగంగా విద్యార్థులు ప్రాథమికంగా సంఘటనం, నిర్మాణం, ధర్మాలు, రసాయన చర్యలను అధ్యయనం చేస్తారు. బిజెడ్‌సి చదివినవారు ఎంఎస్సి కెమిస్ట్రీలో రాణించలేరనే అపోహ చాలా మందిలో ఉంది. ఇది వాస్తవం కాదు. ఒక్క ఫిజికల్ కెమిస్ట్రీ తప్ప మరే ఇతర స్పెషలైజేషన్ లోనూ నాన్ మాథ్స్ విద్యార్థులకు ఇబ్బంది ఉండదు. బోధనా రంగంతో పాటు ఫార్మా స్యూటికల్స్, కెమికల్ ఇండ్ట్రీల్లో ఉపాధి పొందొచ్చు. ఔషధాల తయారీలో 90శాతం పాత్ర కెమిస్ట్‌లదే కాబట్టి. ఎంఎస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ చేస్తే.. రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగంలో కెమిస్ట్/జూనియర్ సైంటిస్ట్‌గా కెరీర్ ప్రారంభించొచ్చు. జూనియర్ కెమిస్ట్‌ల ప్రారంభ వేతనం రూ.20వేల నుంచి 25 వేలుగా ఉంటుంది.

నాటాలో ప్రవేశాలు

న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆర్కిటెక్చర్ విద్యాసంస్థల్లో 2019-20 విద్యాసంవత్సరానికిగాను ఐదేండ్లఇంటిగ్రేటెడ్ బిఆర్క్ డిగ్రీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే నాటా ప్రకటన విడుదల చేసింది. నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ఇన్ ఆర్కిటెక్చర్ -2019, ఈ ఏడాది నుంచి నాటాను జెఇఇమెయిన్ తరహాలో ఏడాదికి రెండుసార్లు నిర్వహించనుంది.



అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి కెమిస్ట్రీ,ఫిజిక్స్, మాథమెటిక్స్ సబ్జెక్టులతో 10+2లేదా ఇంటర్‌లో 50%మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. నాటా ఎంట్రెన్స్ పరీక్ష రాయవలసి ఉంటుంది. ఇది ఆన్‌లైన్ ఎంట్రెన్స్. ఈ పరీక్షలో 200 మార్కులు ఉంటాయి. పార్ట్-ఎలో ప్రతి ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున మొత్తం 120 మార్కులకుగాను మాథమెటిక్స్-20, జనరల్ ఆప్టిట్యూడ్ -40, ప్రశ్నలను ఇస్తారు. ఒకగంటలో పూర్తి చేయాల్సి ఉంటుంది. పార్ట్-బిలో డ్రాయింగ్ టెస్ట్ ఉంటుంది. ప్రతి ప్రశ్నకు 40 మార్కుల చొప్పున మొత్తం 80 మార్కుల పేపర్, పెన్సిల్ రూపంలో నిర్వహిస్తారు. ఇందుకుగాను రెండు గంటల కాలవ్యవధి ఉంటుంది.

గమనిక: ఆబ్జెక్టివ్ పరీక్షలో 120కి 30, డ్రాయింగ్ పరీక్ష లో 80కి 20 మార్కులు సాధించాలి. దీనిలో మైనస్ మార్కులు లేవు.

ఫీజువివరాలు: మొదటి విడత లేదా రెండోవిడత పరీక్షకు రూ.1800/-, ఎస్సి, ఎస్టిలకు రూ.1500/- రెండు పరీక్షలు రాయడానికి రూ.3500/- (ఎస్సి,ఎస్టిలకు రూ.2800/- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్ వరంగల్. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా, **మొదటి విడత పరీక్షతేదీ:** ఏప్రిల్14, **రెండో విడత పరీక్షతేదీ:** జులై 7. **దరఖాస్తు ఆఖరుతేదీ:** మొదటి పరీక్షకు మార్చి11, రెండోపరీక్షకు జూన్12. **వెబ్‌సైట్:** www.nata.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:
vaarthacareer@gmail.co

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌లో ట్రైనీలు

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ ఆఫీస్, రీజినల్ ఆఫీసుల్లో ఖాళీగా ఉన్న ట్రైనీ, మేనేజ్‌మెంట్ ట్రైనీ తదితర పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.



ఖాళీలసంఖ్య: 260/- విభాగాలవారీగా ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ -1, అసిస్టెంట్‌లీగల్ గ్రేడ్1 -4, మేనేజ్‌మెంట్ ట్రైనీల్లో ప్రొడక్షన్ -5, మార్కెటింగ్ -5, హ్యూమన్ రిసోర్సెస్ -2, లీగల్-1, క్వాలిటీ కంట్రోల్-5, సీనియర్ ట్రైనీల్లో అగ్రికల్చర్-49, హ్యూమన్ రిసోర్సెస్-5, లాజిస్టిక్స్-12, క్వాలిటీ కంట్రోల్ -19, డిప్లొమా ట్రైనీఎలక్ట్రికల్-2, అగ్రికల్చర్ ట్రైనీ-45, మార్కెటింగ్-32, అగ్రికల్చర్ స్టోర్స్-16 టెక్నీషియన్ -16, స్టోర్-5, స్టెనోగ్రాఫర్-8, క్వాలిటీ కంట్రోల్ -7, డాటా ఎంట్రీ ఆపరేటర్-3, అగ్రికల్చర్-18

అర్హతలు: మేనేజర్, అసిస్టెంట్ పోస్టులకు ఎంబిఎ లేదా పిజి డిగ్రీ/డిప్లొమా ఇన్ పర్సనల్ మేనేజ్‌మెంట్, ఇండ్రస్ట్రియల్ రిలేషన్, లేబర్ వెల్ఫేర్/ హెచ్‌ఆర్ మేనేజ్‌మెంట్, ఇండ స్ట్రియల్ రిలేషన్, లేబర్ వెల్ఫేర్/ హెచ్‌ఆర్ మేనేజ్‌మెంట్, ఎంఎస్‌డబ్ల్యు, ఎంఎ/ ఎల్ఎల్‌బి, మేనేజ్‌మెంట్ ట్రైనీలకు బిఎస్సి అగ్రికల్చర్‌తో పాటు ఎంబిఎ మార్కెటింగ్, అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎమ్మెస్సి అగ్రికల్చర్ అగ్రగామి, సీడ్ టెక్నాలజీ, ప్లాంట్ బ్రీడింగ్అండ్ జెనిటిక్స్, అగ్రికల్చర్ ఎంటమాలజీ, ప్లాంట్ పాథాలజీ, ఎంబిఎ హెచ్‌ఆర్ఎం, ఎల్ఎల్‌బి ఉత్తీర్ణత. సీనియర్ ట్రైనీలకు ఎమ్మెస్సి అగ్రికల్చర్ ఆగ్రానమీ, సీడ్ టెక్నాలజీ, ప్లాంట్‌బ్రీడింగ్ అండ్ జెనిటిక్స్, ఎంబిఎ హెచ్‌ఆర్ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ అండ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ లేదా బిఎస్సి అగ్రికల్చర్‌తోపాటు ఎంబిఎ అగ్రి మేనేజ్‌మెంట్ ఉత్తీర్ణులై ఉండాలి. డిప్లొమా ట్రైనీలకు మూడేండ్ల డిప్లొమా ఎలక్ట్రికల్ లేదాఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్. ట్రైనీలకు బిఎస్సి అగ్రికల్చర్, ఎన్‌సివిటి నుంచి సంబంధిత ట్రేడుల్లోఐటిఐ, బిసిఎ, బిఎస్సికంప్యూటర్ లేదా ఏదైనా డిగ్రీ, ఇంటర్ /డిప్లొమా ఉత్తీర్ణత. **పేస్కేల్:** కన్సాలిడేటెడ్ స్టైఫండ్ రూపంలో మేనేజ్‌మెంట్ ట్రైనీలకు రూ. 43,520/-సీనియర్ /డిప్లొమా ట్రైనీలకు రూ.23,936/-ట్రైనీలకు రూ. 18, 496/- ఉంటుంది. **వయోపరిమితి:** ఫిబ్రవరి 9 నాటికి 27 ఏండ్లు మించరాదు. ట్రైనీలకయితే 25 ఏండ్లు మించరాదు. **ఎంపిక విధానం:** రాతపరీక్ష , పర్సనల్ ఇంటర్వ్యూ, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా, **దరఖాస్తు ఆఖరు తేదీ:** ఫిబ్రవరి 9,

వెబ్‌సైట్: www.indiaseeds.com

హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్‌లో

హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న స్టాఫ్‌నర్స్ తదితర పోస్టులభర్తీకి ప్రకటన విడుదల చేసింది.



ఖాళీలసంఖ్య: 430,

విభాగాలవారీగా ఖాళీలు: స్టాఫ్ నర్స్ -161, నర్సింగ్ ట్రైనర్-5, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ -264,

అర్హతలు: స్టాఫ్‌నర్స్ పోస్టులకు జిఎన్ఎం/ బిఎస్సి నర్సింగ్‌లో ఉత్తీర్ణత. నర్సింగ్ ట్రైనర్, కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ పోస్టులకు బిఎస్సి నర్సింగ్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. **వయోపరిమితి:** జనవరి 1 నాటికి స్టాఫ్ నర్స్ పోస్టులకు40 ఏండ్లు, మిగితా పోస్టులకు 35ఏండ్లుమించరాదు. **పేస్కేల్ :** రూ. 9,500/- 19,000/- **ఎంపికవిధానం:** అకడమిక్ మార్కులతోపాటు రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా, **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా, **ఇంటర్వ్యూతేదీలు:** జనవరి 28, 30, ఫిబ్రవరి1 **వెబ్‌సైట్:** www.lifecarehll.com



ఉస్మానియాలో బిఇడి

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయాలకి చెందిన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఈ సంవత్సరానికి గాను రెండేండ్ల బిఇడి ప్రోగ్రామ్ డిస్టెన్స్‌మోడ్‌లో ప్రవేశాల కోసం ఇన్‌సర్వీస్ టీచర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

కోర్సు: బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్, **సీట్లసంఖ్య:** 500 **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ బిఎ/బికాం/ బిఎస్సిలో కనీసం 50%మార్కులతో ఎస్సి, ఎస్టిలకు 40% ఉత్తీర్ణతతోపాటు టిటిసి/ డిఎడ్ ఉండాలి. ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో పనిచేస్తూ ఉండాలి. **ఫీజువివరాలు:** రూ. 500/- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి20, **వెబ్‌సైట్:** www.oucde.net

సిఆర్‌ఆర్‌ఐలో సైంటిస్టులు

సిఎస్ఐఆర్- సెంట్రల్ రోడ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచిదరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. **ఖాళీలసంఖ్య:** 11 **పోస్టు:** సైంటిస్ట్ గ్రేడ్-4**అర్హత:** సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్ లేదా ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి. **వయోపరిమితి:** 32 సంవత్సరాలకు మించరాదు. **పేస్కేల్:** రూ.67, 700 తోపాటు డిఎ కూడా ఉంటుంది. **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూద్వారా, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 22, **వెబ్‌సైట్:** www.crridom.gov.in



మెంటార్‌లతో ముందడుగు

ఉద్యోగ సాధనలో పోటీ పెరుగుతోంది. వీటిని తట్టుకుని విద్యాభ్యాసంలో, ఉద్యోగాన్వేషణలో ముందు వరుసలో నిలబడాలంటే తగిన చేయూత ఉండాలి. దీన్ని వ్యక్తిగత శ్రద్ధతో అందించేదే మెంటర్‌షిప్. ఇంజనీరింగ్, సైన్స్ లాంటి వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులూ, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లకు సిద్ధమయ్యేవారూ మెంటర్ల తోడ్పాటును తీసుకో వచ్చు. జాతీయ ప్రవేశపరీక్షలు రాసేవారికి మెంటర్‌షిప్ ద్వారా అందే సహాయం మెరుగైన ర్యాంకు సాధనకు దోహదపడుతుంది. ఉన్నతవిద్య, కెరియర్ విషయాల్లో సహ విద్యార్థుల ప్రభావం ఉంటున్నప్పటికీ అనుభవం, పరిజ్ఞానం ఉన్న మెంటర్ల మార్గదర్శకత్వం ఉండటం మేలని నిపుణులు చెపుతున్నారు. మెంటర్‌షిప్ కోసం ఏ స్థాయిలో ఉండాలను కుంటున్నారో ఆ స్థాయిలో ఉన్నవారిని ఎంచుకోవాలి. మెంటర్ షిప్‌కు ప్రధానంగా నిజాయితీ అవసరం. తప్పులను మెంటర్ నిస్సంకోచంగా చెప్పగలిగినప్పుడే మీకు వాటిని సరిదిద్దుకునే అవకాశం లభిస్తుంది. ఎక్కువ అనుభవం, విస్తృత నెట్‌వర్క్ కలిగి ఉన్నవారు ఉంటే ఉద్యోగాన్వేషణలో వారి నెట్‌వర్క్ సాయపడే అవకాశం ఉంటుంది. ఒక స్థాయికి చేరినవారినే ఎంచుకుంటే ఉపయోగకరం. కానీ మెంటర్‌షిప్‌లో వారు మీకు వీలైనంత సమయం కేటాయించగలిగినవారై ఉండాలి. విద్యార్థి తన శక్తి సామర్థ్యాలను ఏ దిశలో ఉపయోగించాలో తెలియజేస్తూ అనవసర విషయాల ను పక్కన పెట్టడం లో మెంటర్లుసాయపడతారు. స్థిర లక్ష్యం ఉండి, కష్టపడి పనిచేస్తే మనస్తత్వా న్ని కలిగి ఉంటే, కెరియర్‌లో అభివృద్ధి చెందడా నికి అవసరమైన పరిచయాలను అందించడంలో మెంటర్ ఎ ప్పుడూ ముందుంటారు. ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశించే క్రమంలో మెంటర్లు ఎక్కువ ఉపయోగపడతారు. విద్యార్థి జీవితం నుంచి ఉద్యోగ జీవి తంలోకి ప్రవేశించడానికి చాలా మంది ఎంతో కష్టపడుతుంటారు. ఒక రకంగా మెంటర్ విద్యార్థికి ఈ ప్రక్రియను సులభతరం చేస్తారు.



బస్‌స్టేషన్లలో మినీ థియేటర్ల నిర్మాణంపై టిఎస్ ఆర్టీసీ కసరత్తు!

❖ 15 స్థలాల్లో ఏర్పాటుకు ముందుకొచ్చిన రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ



హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త: తెలంగాణ ఆర్టీసీ ఆర్థిక వనరులను సమకూర్చుకొనేందుకు తగిన కార్యాచరణతో ముందుకెళ్తుంది. సంస్థ ఆర్థిక పరిపుష్టి కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ప్రయాణీ కులకు మెరుగైన సేవలను కల్పించేందుకు ప్రయత్నిస్తూనే ఆదాయ మార్గాల అన్వేషణకు కసరత్తు మొదలెట్టింది. ఈక్రమంలో ఇప్పటికే సంస్థ ఖాళీ స్థలాలలో పెట్రోల్ బంకులకు శ్రీకారం చుట్టడమేకాక బస్‌స్టేషన్లలో మినీ థియేటర్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. టిఎస్ఆర్టీసీకి చెందిన బస్‌స్టేషన్లలో అనువైన ఖాళీ స్థలాలను గుర్తించి ఆ మేరకు మినీ థియేటర్లను నిర్మించేందుకు కార్యాచరణ వైపు అడుగులేస్తుంది. మిని థియేటర్ల నిర్వహణపై ఇప్పటికే సాధ్యాసాధ్యాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు గల అవకాశాలన్నింటిని పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ సంస్థ 97 డిపోలు, 358 బస్ స్టేషన్‌లు, 10504 బస్సులను కలి, 90 లక్షల ప్రయాణీ కులను వారి గమ్యస్థానాలకు చేరవేయడం ద్వారా వచ్చే ట్రాఫిక్ ఆదాయంతో పాటు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాల్లోని షాపులను అద్దెకు ఇవ్వడం, అడ్వర్‌టైజ్‌మెంట్స్ పట్ల కూడా ఆదాయాన్ని సమకూర్చుకంటున్న విషయం తెలిసిందే. కమర్షియల్ ఆదాయాన్ని పెంచుకోవడానికి గాను మినీ థియేటర్ల ఏర్పాటుకు దాదాపు సంస్థకి చెందిన 23 స్థలాలను గుర్తించినట్లు టిఎస్ఆర్టీసీ విసి-టిఆర్అండ్‌బి ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ వెల్లడించారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ 15 స్థలాలలో మినీ థియేటర్లను నిర్మించడానికి ముందుకు రావడం జరిగిం దన్నారు. ఈ థియేటర్ల ద్వారా రూ.3. 11 కోట్ల మేర వార్షిక ఆదాయం సమకూరనుందని అంచనా వేసినట్లు ఆయన పేర్కొనారు. ఎపిఎస్ ఆర్టీసీ విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో నిర్మించిన మినీ థియేటర్‌ను ఇడి (రెవెన్యూ ఐటి) సంస్థ కార్యదర్శి పురుషోత్తం ఆధ్వర్యంలో అధికారుల బృందం వాటి నిర్వహణ, పనితీరు వంటి అంశాలను త్వరలో పరిశీలించి అధ్యయనం చేయనున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కాలక్షేపం, వినోదం కోసం తెలంగాణ బస్ స్టేషన్లలో మినీ థియేటర్ల నిర్మాణం ద్వారా సంస్థ కూడా ఆదాయం ఆర్జించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. టిఎస్ఆర్టీసీ పురోభివృద్ధి అందరి సహకారంతోనే సాధ్య పడుతుందని, దీనికి సమిష్టి కృషి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, కొల్లూరు, కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, ధర్మపురి, హుజురాబాద్, సిరిసిల్ల, పెద్దపల్లి, జడ్చర్ల, షాద్‌నగర్, నర్సాపూర్, సంగారెడ్డి, నాగార్జునసాగర్, కోదాడ, ఆర్మూర్, బోధన్, చేవెళ్ల, తాండూర్, వికరాబాద్, స్టేషన్ ఘన్‌పూర్ బస్‌స్టేషన్లలో ఈ మినీ థియేటర్లను ఏర్పాటుకు ప్రాథమికంగా స్థలాలను గుర్తించినట్లు వెల్లడించారు.

కడపలో మూడు నియోజకవర్గాల్లో వీడిన ప్రతిష్టంభన

- ❑సిఎం నిర్ణయమే శిరోధార్యం
- ❑రాయచోటి, జమ్మలమడుగు నేతల ప్రకటన
- ❑రాజంపేట వైఎస్సార్సీ అభ్యర్థిగా మేడా మల్లికార్జునరెడ్డి



మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట, జనవరి 25 ప్రభాతవార్త: కడప జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థుల ఎంపికపై అటు అధికార తెలుగుదేశంపార్టీలో ఇటు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో నెలకొన్న ప్రతిష్టం బనకు సిఎం తెరదించారు. నేతల పరస్పర చర్చల తరువాత ఇరుపార్టీల్లో అధినేతల నిర్ణయానికే కట్టు బడి ఉంటామని ప్రకటించారు. దీంతో జిల్లాలోని జమ్మలమడుగు, రాయచోటి, రాజంపేట నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులపై ప్రతిష్టంబన తొలగిపోయింది. గత రెండు నెలలుగా పలుమార్లు చర్చలు జరిగిన జమ్మలమడుగు నేతల మధ్య టిక్కెట్ కోసం సయోధ్య కుదిరింది. గత మూడు రోజులుగా అమరావతిలోనే మకాం వేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సి రామసుబ్బారెడ్డిలు చర్చల అనంతరం సిఎం నిర్ణయానికే వదిలి పెట్టినట్లు సంయుక్తంగా విలేకరుల సమావేశంలో ప్రకటించారు. అంతకుముందు వేర్వేరుగా చర్చలు జరిగాయి. ఇరువురు చర్చించుకొన్నారు. సిఎం సమక్షంలో కూడా సంప్రదింపులు జరిగాయి. అనంతరం ఒక నిర్ణయానికి వచ్చారు. ఇదే విషయాన్ని సిఎంకు వెల్లడించారు. అనంతరం ఆదినారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డిలు బయలుదేరి జమ్మలమడుగుకు వచ్చేసినట్లు సమాచారం. దీంతో జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థి, కడప పార్లమెంట్ అభ్యర్థిని వారం రోజుల్లో సిఎం ప్రకటిస్తారని ఇద్దరు నేతలు పేర్కొన్నారు. ఫలితంగా జమ్మలమడుగు సమస్యకు తెరపడినట్లయింది. అలాగే రాయచోటిలో టిక్కెట్ ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌లు అమరావతికి వెళ్లారు. సిఎంతో చర్చించారు. ఇద్దరితో వేర్వేరుగా సిఎం మాట్లాడారు. టిక్కెట్ విషయమై వారికి స్పష్టత ఇచ్చారు. భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. అనంతరం వీరిద్దరు సిఎం నిర్ణయానికి శిరోధార్యంగా భావించి పార్టీకోసం పనిచేస్తామని సంయుక్తంగా ప్రకటించారు. దీంతో రాయచోటి టిక్కెట్ విషయంలో అధికార తెలుగుదేశంపార్టీలో స్పష్టత వచ్చినట్లయింది. ఇకపోతే జిల్లాలో తెలుగుదేశంపార్టీని వీడి సంచలనం సృష్టించిన ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డికి రాజంపేట వైకాపా టిక్కెట్ ఖరారైనట్లు సమాచారం. పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు రాజంపేట టిక్కెట్ ఆశిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గురువారం జగన్‌ను కలిశారు. పార్టీ అవసరాల దృష్ట్యా మల్లికార్జునరెడ్డికి టిక్కెట్ ఇస్తున్నామని అమర్‌నాథ్‌రెడ్డికి జగన్ తేల్చి చెప్పినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అమర్‌కు టిక్కెట్ ఇవ్వాలని అటు రాజంపేట, ఇటు కడప మాజీ ఎంపిలు మిథున్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, రైల్వేకోడూరు, రాయచోటి శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డిలు సంఘీభావంగా వెళ్లినట్లు తెలుస్తోంది. అయినా జగన్ మల్లికార్జునరెడ్డికి టిక్కెట్ ఇస్తామని హామీ ఇచ్చామని చెప్పినట్లు తెలిసింది. మల్లికార్జునరెడ్డితో కలిసి పనిచేయాలని ఆదేశించినట్లు సమాచారం.

ఏడుకొండలవాడి 'వెండి'కరిగేదెన్నడో?

❖టిటిడిలో మురుగుతున్న నాణేలు !



తిరుమల,జనవరి25 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఖజానాలో నిల్వవున్న వెండిని కరిగించడం ఆలస్యమవుతుండటంతో శ్రీనివాసుడి ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతోంది. ప్రపంచంలోనే అత్యంతసంపన్నుడు....టన్నులకొద్దీ బంగారు ఆభరణాల బ్యాంకుల్లో డిపాజిట్ ద్వారా వేలకోట్లరూపాయలు వడ్డీవస్తున్న తిరుమల బంగారుదేవుడుకి భక్తులు సమర్పించిన వెండినాణేలు టన్నులుటన్నులు పేరుకుపోయాయి. టిటిడి ఖజానాలో దాదాపు 35టన్నులవరకు వెండినాణేలు నిల్వవున్నట్లు అంచనా. ఈ నాణేలను ఇప్పుడున్న పరిస్థితుల్లో మార్చుకునే వీలులేదని, దీన్నంతా కరిగించాల్సి ందేనని టిటిడి పెద్దలు యోచిస్తున్నారు. సామాన్యభక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పిస్తూ వచ్చిన ఈ నాణేల కానుకలు అటు బ్యాంకుల్లోనూ జమచయకపోవడం ఇటు దీన్ని మరోరూపంలోఅయినా వినియోగించుకోలేకపోవడంతో టన్నులకొద్దీ వెండినాణేలు మురిగిపోతున్నాయి.

▪ముడుపులు కట్టే నాణేలే!: కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీనివాసుడు అనాధభక్తులపాలిట రక్షకుడుగా...ఆపదమొక్కులవాడుగా భక్తకోటిని తనవరదహస్తంతో ఇప్పటికీ కాపాడుతూనే వున్నాడు. భక్తులు తమకు ఏదేని కష్టమొచ్చినా ఆ బాధలనుంచి గట్టెక్కించి రక్షించవయ్యా అంటూ వడ్డీకాసుల వెంకన్నకు ముడుపులు కట్టడం నేటికీ సంప్రదాయంగా వస్తోంది. గతంలో పావలా,అర్ధరూపాయి, రూపాయి నాణేలు ఓ చిన్నపాటి మట్టిహుండీలోగానీ, స్టీలుచెంబులాంటిపాత్రలోగానీ పోగేసేవారు. ఇలా చేర్చిన చిల్లరనాణేలను ముడుపులు మొక్కుకున్న భక్తులు తిరుమలయాత్రలో హుండీకానుకలను తీసుకువచ్చి ఆ కాసులన్నీ ఇష్టదైవం దర్శనం తరువాత హుండీలో సమర్పిస్తారు.

▪ఎప్పుడో చేతులెత్తేసిన ఆర్‌బిఐ !!: టిటిడి అంటే ప్రపంచంలోనే ఎంతో ఖ్యాతి,ప్రత్యేకత వుంది.టిటిడి వద్ద భక్తులు సమర్పించిన నాణేల కానుకల్లో 25పైసలు అంతకంటే తక్కువగా వున్న నాణేలను చలామణిలేకుండా 2011లో ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నాణేలను 2014వరకు బ్యాంకులు ఆమోదించాయి. ఆ తరువాత బ్యాంకులూ తీసుకోవడం మానేశాయి. అప్పటికే ఇవి చలామణిలేకపోవడంతో టిటిడి 35టన్నుల నాణేలవిషయంపై ఆర్‌బిఐని సంప్రదించింది. ఆర్‌బిఐకూడా ఏమీచేయలేమని చేతులెత్తేసింది. 2013లో 3టన్నుల వెండిని రెండుపర్యాయాలు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకురాలేదు. బ్యాంకుల ద్వారా వెనుక్కుతీసుకున్న చెల్లుబాటులోలేని నాణేలను మింటుద్వారా తమిళనాడు సేలంకు తరలించేందుకు సిద్ధమైంది.

అడవుల సంరక్షణకు పూర్తి చర్యలు

రాష్ట్ర అటవీ దళాధిపతి డా మహ్మద్ ఇలియాస్ రిజ్వి

విజయవాడ సిటి, జనవరి 24, ప్రభాతవార్త: అడవుల సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం పూర్తిస్థాయి చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర అటవీ దళాధిపతి డా మహ్మద్ ఇలియాస్ రిజ్వి పేర్కొన్నారు. గురువారం అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అటవీ వనరులు అభివృద్ధి మరియు సంరక్షణ 2029 పై మేథోమధన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులైన శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇలియాస్ రిజ్వి మాట్లాడుతూ రాష్ట్రంలో రమారమి 973.3 కిమి మేర విస్తరించిన తీరం మడ అడవులను, సరుగుడు వనాలు, తాటిచెట్లు తదితర వాటిని తీర ప్రాంతాల్లో నాటి తద్వారా భూకంపాలు, సునామీలు, తుఫాన్‌లు మొదలైనవి రాకుండా నిపుణుల సలహాలు తీసుకుంటున్నామన్నారు. మడ అడవుల పెంపకం, సంరక్షణ కొరకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతరించిపోతు ండడంతో వాటిని పునరుద్ధరించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి తద్వారా అటవీ అభివృద్ధిని పెంపొందించడం ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. ఉన్న అడవులను కాపాడుకోవడంతోపాటు ఖాళీ ప్రదేశాల్లో కూడా గ్రీన్ కవర్ పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు, అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావుల ఆదేశాల మేరకు ఇ ప్పటికే గ్రీన్ కవర్ పెంచడంలో తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాధా ఎప్పుడైనా పోరాటాలుచేశారా?

- ❑ రంగాను టిడిపి గుండాలు ఏ విధంగా హత్య చేశారో రాష్ట్రంలో అందరికి తెలుసు
- ❑ వైఎస్సార్సీ విజయవాడ పార్లమెంటు అధ్యక్షులు సామినేని ఉదయభాను



హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త: ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ రోజైనా పోరాటాలు చేశారా? రంగాను టిడిపి గుండాలు ఏ విధంగా హత్యచేశారో రాష్ట్రంలో అందరికి తెలుసునని వైఎస్సార్సీ విజయవాడ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయబాను అన్నారు. గురువారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రంగాను హత్య చేసింది టిడిపి గుండాలు కాదని రాధాచెప్పడం బాధకరమన్నారు. నాటి పరిస్థితులను మేం ప్రత్యక్షంగా చూశామన్నారు. ఆయన మాటలతో రంగా అభిమానులుగా వైఎస్సార్సీ నేతలు బాధపడుతున్నారన్నారు. చేగొండి హరిజ రామజోగయ్య ఆ రోజులలో మంత్రిగా ఉన్నారు. ఆయన రాసిన పుస్తకంఓ సైతం రంగాహత్య వెనుక చంద్రబాబు స్క్రీన్ ప్లే వహించాడని రాశారన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నా ఆ విధంగా మాట్లాడటం అనేది రాధా అభిమానులందరం బాధపడుతున్నారమన్నారు. రాధా మీడియా సమావేశంలో మాట్లాడిన తీరు చూస్తే టిడిపిలో చేనిట్లుగానే మాట్లాడారన్నారు. వైఎస్ జగన్, వంగవీటి రంగా కుమారుడిగా రాధాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడి నియమించారరన్నారు. అనేక ఉద్యమాలలో పాల్గొనాలని స్వయంగా ఆహ్వానించారు. ఈ నాలుగు సంవత్సరాలలో రాధా పార్టీ కోసం ఉద్యమాలు చేశారా అంటూ ప్రశ్నించారు. మీ కుటుంబంంతో మాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, మీ తండ్రిని ఘోరంగా టిడిపి గుండాలు బస్‌లో వచ్చి హత్య చేస్తే నువ్వు మళ్లీ తిరిగి ఆ పార్టీలో చేరుతున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. రంగాను కిరాతకంగా హత్య చేసింది టిడిపి అన్నారు. మీ అమ్మగారు టిడిపి చేరిప్పుడే రంగా ను ఆత్మఘోషించిందని, ఇప్పుడు మళ్లీ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన మాటలు విని రంగాను అభిమానలు బాధపడుతున్నారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మీ తల్లికి టికెట్ విషయంలో సమస్య తలెత్తితే టికెట్ ఇప్పించారన్నారు. రాధా ఆత్మ పరిశీలన చేసుకోవాలని, ఈ రోజు రంగా ఆత్మక్షోబిస్తుందన్నారు. ప్రజలను చంద్రబాబు ఏ విధంగా వంచించారో ఆ వంచనను ప్రజలకు తెలియజేయాలని వైఎస్ జగన్ తపిస్తుంటారన్నారు. జగన్ ఇప్పటికే స్పష్టంగా చెప్పారని, మీ నాన్న తూర్పు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తే బాగుంటుందని సూచించరన్నారు. దేవినేని నెహ్రూ వైఎస్సార్సీ పార్టీలో చేరతానంటే రాధా చెప్పడం వల్లే చేర్చుకోలేదన్నారు.

27 నుంచి ప్రతిష్టాత్మకంగా

బైబిల్ మిషన్ మహోత్సవాలు



వివరాలు వెల్లడిస్తోన్న రెవరెండ్లు జాన్‌దేవదాస్, అవ్రోన్

గుంటూరు అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త: కాకాని స్వస్థిశాల ఆద్వర్యంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో బైబిల్ మిషన్ 81వ మహాసభలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు సభల డిప్యూటీ చైర్మన్ రెవరెండ్ పి.జాన్‌దేవదాస్, రెవరెండ్ ఎస్.అవ్రోన్ తెలిపారు. గురువారం స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సభలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సంర్భంగా జాన్‌దేవదాస్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ప్రపంచ మానవాళి కళ్యాణం, దేశప్రజల సంక్షేమం కోసం గత 80 ఏళ్లుగా దేవదాసు అయ్యగారు బయలు పరిచిన బైబిల్ మిషన్ సభలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఉన్న 150 ఎకరాల స్థలంలో రాష్ట్రవ్యాప్తంగా హాజరుకానున్న 15 లక్షల మంది విశ్వాసకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌలభ్యం కోసం ఆర్టీసీ వారు సభల వద్ద ప్రత్యేక స్టాప్‌ను ఏర్పాటు చేశారన్నారు. అలాగే రైలు మార్గం గుండా వచ్చేవారికోసం సభల సమీపంలో ప్రత్యేక స్టాప్‌ను రైల్వేశాఖ ఏర్పాటు చేసిందన్నారు. సభలకు హాజరయ్యే విశ్వాసకులకు మూడ్రోజులపాటు అన్న పానీయాలతోపాటు రాత్రిళ్లు బస చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సభలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాయింట్ కలెక్టర్-2 అంబేద్కర్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అధికారులు సభల నిర్వహణకు సహకారమందించనున్నట్లు తెలిపారు. లక్షలాది ప్రజలు ఒకచోటుకు చేరడంతో పారిశుద్ధ్య పనులు, ఇతర అవసరాలకు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. అలాగే పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేస్తుందన్నారు. సభలకు ప్రముఖ రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు హాజరు కానుండటంతో వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సభలు ఇరిగేషన్, వైద్యారోగ్యశాఖ, అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ రెవెన్యూ శాఖల సమన్వయంతో నిర్వహించనున్నట్లు వారు పేర్కొనారు. సభల విజయవంతానికి మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ డాక్టర్ జె.శామ్యేల్ కిరణ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు.

అటల్ ఫించన్‌యోజనలో

కెనరా బ్యాంకుకు అవార్డు



బెంగుళూరు, జనవరి 25 ప్రభాతవార్త: ఎన్‌డిఎ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన అటల్ ఫించన్‌యోజన పథకానికి కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గుర్తుగా ఆర్థికశాఖ సెక్రటరీ రాజీవ్‌కుమార్ కెనరా ఇడి ఎంవి రావుకు అవార్డును అందచేశారు. జాతీయ బ్యాంకుల్లో కెనరా బ్యాంకు తన 5 వేల బ్రాంచుల్లో అటల్ ఫించన్‌యోజనను ఎక్కువ మంది ఖాతాదారులు తీసుకునేలా అవగాహన కల్పించి ప్రీమియం చెల్లిస్తోంది. గుర్తించిన ఫించన్ అండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటి (పిఎఫ్ఆర్‌డిఎ) వారు అవార్డుకు ఎంపిక చేశారు. బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్థికశాఖ కార్యదర్శి రాజీవ్‌కుమార్ చేతులమీదుగా బ్యాంకు ఇడి ఎంవి రావు అవార్డు అందుకున్నారు. అవార్డు దక్కడంతో మరింత బాధ్యత పెరిగిందని ఎక్కువ మంది ప్రీమియం చెల్లించేలా అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

17 పార్లమెంటు స్థానాలను 6 క్లస్టర్లుగా ఏర్పాటు

- ❑లోక్‌సభ ఎన్నికలకు బిజెపి రాష్ట్ర నేతలు వ్యూహం




హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంటు ఎన్నికలకు రాష్ట్ర బిజెపి సన్నద్ధతమవుతోంది. ఇందుకు పక్క ప్రణాళికతో వ్యూహం రూపొందిస్తోంది. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో రానున్న లోక్‌సభ ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలోని తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలను 6 'క్లస్టర్స్'గా విభజించారు. ఆయా స్థానాల్లో పార్టీ క్యాడర్‌ను పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం చేయటానికి సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన రోడ్ మ్యాప్‌ను రాష్ట్ర నాయకులు రూపొందిస్తున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు స్థానాల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత దశల వారీగా రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల సమావేశాలు నిర్వహించనున్నారు. ఈదశలోనే మొదటి వారంలో బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా కూడా రాష్ట్ర పర్యటనకు వచ్చి రానున్న ఎన్నికల్లో గెలుపు వ్యూహాలపై పార్టీ నాయకులు మార్గ నిర్దేశం చేయనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఓటమి చవి చూసిన పార్టీని..తిరిగి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మంచి విజయాలు సాధించేలా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గత ఐదేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఎన్నికల కంటే ముందుగానే విస్తృతంగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. అందుకు అవసరమైన కార్యక్రమాలను, ప్రచార విధానాలకు రూపకల్పన చేయనున్నారు. తద్వారా రాష్ట్ర ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు కమలనాథులు రంగం సిద్ధం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ 5 స్థానాలను కూడా గెలవకపోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఈనేపథ్యంలో..మూడు, నాలుగు నెలల వ్యవధిలో వస్తున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ సత్తా చాటాలని రాష్ట్ర బిజెపి నాయకత్వం వ్యూహం రూపొందిస్తున్నారు.

మహిళా లోకాన్ని మేల్కొలుపుతా...!

ప్రభాతవార్త, విశాఖపట్నం: పోరాటాలు చేస్తూ.. .మహిళలను ప్రోత్సహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి చెప్పారు. పీసీసీ మహిళా అధ్యక్షురాలిగా నియామకం అయిన తర్వాత ప్రభాతవార్త ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ఇప్పుడు ప్రజలంతా పశ్చాత్తాపపడు తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు ఎంత త్వరగా వస్తే అంత త్వరగా బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారని గుర్తు చేశారు. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని ఆ కసినంతా ఎప్పుడు ఓట్ల ద్వారా చూపిద్దామని ఎదురు చూస్తున్నారని ఆరోపించారు. మహిళల పక్షాన నిలిచి పోరాటాలు చేసేందుకు మహిళా లోకాన్ని మేల్కొలుపుతానని చెప్పారు.

ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యత ఇస్తున్నాం



హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త: భారతీయ ప్రాంతీయ భాషలను పరిచయం చేయాలనే నిర్ణయంతో ముందుకు వచ్చినట్లు రోపోవే సిఈఓ కోఫౌండర్ మయాంక్ బంగాడియా అన్నారు. తాము రూపొందించిన షార్ట్ వీడియో వేదిక అని అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తన యాప్ ద్వారా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటికే 2.5 మిలియన్‌ల యూజర్లు ఉన్నారన్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 25వేల మంది ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత ముందుకు వెళ్తామన్నారు. తెలుగు యూజర్ పెరుగుతున్న కారణంగా భారతీయ యూజర్‌న్సు దృష్టిలో ఉంచుకుని వీటిపై దృష్టి సారించామన్నారు. రోపోసో వేదికను ప్రతి భాష విశిష్టత, సంస్కృతితో గణనీయంగా వృద్ధి పరుస్తుందని, దీని ద్వారా ఇది నిజమైన భారతీయ వేధిక అన్నారు. విస్తరణ దశలో రోపోసో ఏపి, తెలంగాణ రాష్ట్రాలో 10రెట్ల అభివృద్ధి ప్రణాళిక రచించిందన్నారు.

క్రీడలతో ఉద్యోగులకు

మానసిక ప్రశాంతత

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసానికి అందిస్తాయని రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయల కల్పన సంస్థ చైర్మన్ గ్యాదరి బాలమల్లు అన్నారు. టిఎస్ఐఐసి ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న ఎంప్లాయిస్ స్పోర్ట్ కల్చరల్ మీట్-2019ను గురువారం టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడిలో ఉండే టిఎస్ఐఐసి ఉద్యోగులు మానసిక ప్రశాంతతో సంతోషంగా గడపడానికి స్పోర్ట్స్ కల్చరల్ మీట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల ద్వారా వ్యాయమం, మానసిక ఉల్లాసంతో పాటు ఉద్యోగుల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఎతంటి నిబద్ధతతో ఉంటారో అదేవిధంగా గెలుపుఓటములతో సంబంధం లేకుండా పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని సూచించారు. స్పోర్ట్, కల్చరల్ మీట్‌లో గెలుపొందే ఉద్యోగులకు బహుమతులను అందజేసే కార్యక్రమాన్ని నగర శివారుల్లో రిసార్టులో పెద్ద ఎత్తున నిర్వహిస్తా మన్నారు. కుటుంబ సభ్యులతో ఆటా, పాటలతో సంతోషంగా గడిపేలా త్వరగా గెట్‌టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎండి సూచించారు. సాట్స చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విశ్రాంతి లేకుండా తమ విధులను నిర్వహిస్తున్న ఉద్యోగులు క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందుతారన్నారు.

బందరు పోర్టుకు ఫిబ్రవరి 7న శంకుస్థాపన: మంత్రి రవీంద్ర

● పోర్టుకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
● 7న కృష్ణా విశ్వవిద్యాలయం భవనాలు ప్రారంభం



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర. ఎంపి కొనకళ్ళ, ముడా చైర్మన్ వేదవ్యాస్, ఎమ్మెల్సీ అర్జునుడు, కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం, జనవరి 25, ప్రభాతవార్త: బందరు పోర్టుకు శంఖు స్థాపన, పనుల ప్రారంభాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫిబ్రవరి 7న చేపడతారని రాష్ట్ర న్యాయ, యువజన సంక్షేమం, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం బందరు మండలం మేకావానిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2006 నుంచి బందరు ప్రజలు ఎదురుచూస్తున్న బందరు పోర్టు పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఎందరో కడుపులు కాల్చుకుని చేసిన రిలే దీక్షలకు ఫలితమిదన్నారు. పోర్టు పనులను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పోర్టును గోగిలేరుకు అమ్మేసిన తరుణంలో 500 రోజులు ప్రజలు రిలే నిరాహారదీక్షలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బందరు పోర్టుతో పాటు టౌన్‌షిప్ నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు కానున్నాయని చెప్పారు. కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టటానికి ముందుకు వచ్చిందన్నారు. టూరిజం అభివృద్ధికి రూ.150 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఎన్ఆర్ఐ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఫిబ్రవరి 7న ముఖ్యమంత్రి తొలుత కృష్ణా విశ్వవిద్యాలయం నూతన భవనాలను ప్రారంభిస్తారని అనంతరం పోర్టు ఏరియాలో నవయుగ మిషనరీని ప్రారంభించి పోర్టు పనులు ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం మేకావానిపాలెం వద్ద పైలాన్ ఆవిష్కరించి బహిరంగసభలో పాల్గొంటారని వివరించారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 2019 ఆఖరు నాటికి బందరు పోర్టును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. బందరు ఎంపి కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల ఆలసత్వం కారణంగా బందరు పోర్టు నిర్మాణం కాలేదని ఆరోపించారు. భూముల కొనుగోలుకు ముఖ్యమంత్రి చొరవ చూపి ఎపిఎండిసి ద్వారా అప్పు ఇప్పించి మార్గం సుగమం చేశారన్నారు. రాష్ట్రం నేడున్న ఆర్థికపరిస్థితుల కారణంగా పోర్టు నిర్మాణం సాధ్యం కాదని, కాని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి పోర్టు నిర్మాణం చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో బందరుపోర్టు నెంబర్ 1 పోర్టు అవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ బందరుపోర్టు శంఖుస్థాపనకు ముఖ్యమంత్రి ఎంతో మంచి రోజైన ఫిబ్రవరి 7న ముహూర్తం నిర్ణయించారన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రైలు, రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్నారు. జిల్లాలో లక్ష కోట్ల జిడిపి, 90వేల కోట్ల జివిఎ, 1.90 లక్షల తలసరి ఆదాయంతో ఎంతో ముందు ఉందన్నారు. బందరుపోర్టువస్తే 1.5 లక్షల కోట్లకు జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క ఎయిర్‌పోర్టు, ఒక్కొక్కపోర్టు ఏర్పాటు చేస్తుందన్నారు. ముడ చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ పోర్టు నిర్మాణానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న భూసేకరణను ముఖ్యమంత్రి చొరవ తీసుకుని అధిగమించేలా చేశారన్నారు. బందరుపోర్టు నిర్మాణంతో ఈ ప్రాంత అభివృద్ధి ఎన్నోరెట్లు పెరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ బందరు పోర్టు నిర్మాణం బందరు వాసుల కలే కాదని జిల్లా వాసుల ఆశ అన్నారు. రెండేళ్ళలో పోర్టు నిర్మాణం పూర్తవుతుందన్నారు. భూములిచ్చిన రైతుల రుణం తీర్చు కోలేనిదని, వారికి శుభం జరగాలని ఆకాంక్షించారు. సభలో ముడ విసి పి.విల్సన్‌బాబు, ముడ కార్యదర్శి సమజ, బందరు ఆర్డీవో జె.ఉదయభాస్కరరావు, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వైస్‌చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాధం, ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, ఎంపి డివో జి.వి.సూర్యనారాయణ, తహాశీల్దార్ కె.శ్రీనివాస్, టిడిపి నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు, గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, కుంచె నాని, నారగాని ఆంజనేయప్రసాద్, ఇలియాస్ పాషా, బోలెం హరిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాలపై చూపుతున్న శ్రద్ధ వాల్మీకి ఎస్‌టిలపై లేదు : కాల్వ

● కేంద్రం మెడలు వంచైనా ఎస్టీ జాబితాను సాధించుకుందాం
● రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కాల్వ శ్రీనివాసులు

ఆదోని, జనవరి 25, ప్రభాతవార్త : ఎన్నోఏళ్లుగా వాల్మీకి సోదరులు ఎస్టీ జాబితా సాధన కోసం చేసిన పోరాటాలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి నివేదించడం జరిగిందని, అయితే ప్రధానమంత్రి మోదీ ఏపిపై వివక్ష చూపుతు ఈ జాబితాను తిప్పిపంపడం జరిగిందని, ఈ విషయంలో కేంద్రం మెడలు వంచైనా వాల్మీకుల ఎస్టీ జాబితాను సాధించుకుందామని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. జయహో వాల్మీకి బహిరంగసభ శుక్రవారం కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బిటి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కాల్వ శ్రీనివాసులుతో పాటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ గుడిసె క్రిష్ణమ్మ, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అగ్రవర్ణాలకు పదిశాతం రిజర్వేషన్ అమలుపై చూపుతున్న శ్రద్ధ వాల్మీకి ఎస్టి జాబితాపై చూపడంలేదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాల్మీకుల ఎస్టీ జాబితా అంశాన్ని కేబినెట్‌లో తీర్మానించి కేంద్రానికి నివేదిస్తే ఉద్దేశపూర్వకంగా ఫైలను తిరిగి రాష్ట్రానికి పంపడం దుర్మార్గమైన చర్యని ఆరోపించారు. కేంద్రం వితండ వైఖరిని నిరసిస్తూ 45 పేజీల వివరణతో తిరిగి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కుల, మతాలకు అతీతంగా ప్రధానిపాలన అందించాలని, అలాకాకుండా మోదీ ఆయా రాష్ట్రాలపై వివక్షతోకూడిన పరిపాలనసాగిస్తూ అందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. వాల్మీకుల ఐక్యపోరాటంద్వారా ఢిల్లీ వరకు సత్తాచాటి ఎస్టీ జాబితా సాధించుకోవడానికి సిద్ధ పడాలని పిలుపునిచ్చారు. తెదేపా ఆవిర్భావంతోనే ఆ నాడు నందమూరి తారక రామారావు బిసిలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి బిసి కులాల్లోని అనేక మంది రాజ్యాధికారానికి నోచుకోవడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో జిల్లాలోని తెదేపాకు సంపూర్ణ మద్దతును ప్రకటించి 25 పార్లమెంట్ స్థానాలు, 150 అసెంబ్లీ స్థానాలను తెదేపాకు అందించి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధికి రాష్ట్ర ప్రజానీకం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఆదోని, ఆలూరు, మంత్రాలయం, డోన్, కోడుమూరు నియోజక వర్గాల ఇంచార్జీలు మీనాక్షినాయుడు, వీరభద్రగౌడ్, తిక్కారెడ్డి, కెఇ ప్రతాప్, విష్ణువర్ధన్‌రెడ్డి, కర్నూలు ఎంఎల్‌ఏ ఎస్వి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి ప్రతిష్టాత్మకంగా బైబిల్ మిషన్ మహోత్సవాలు



వివరాలు వెల్లడిస్తోన్న రెవరెండ్లు జాన్‌దేవదాస్, అహ్రోన్

గుంటూరు అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త: కాకాని స్వస్థిశాల ఆద్వర్యం లో ఈనెల 27, 28, 29 తేదీల్లో బైబిల్ మిషన్ 81వ మహాసభలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు సభల డిప్యూటీ చైర్మన్ రెవరెండ్ పి.జాన్ దేవదాస్, రెవరెండ్ ఎస్. అహ్రోన్ తెలి పారు. స్థానిక బ్రాడీపేట లోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సభలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సంర్భంగా జాన్ దేవదాస్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ప్రపంచ మానవాళి కళ్యాణం, దేశప్రజల సంక్షేమం కోసం గత 80 ఏళ్లుగా దేవదాసు అయ్యగారు బయలు పరిచిన బైబిల్ మిషన్ సభలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాగార్జున యూని వర్సిటీ ఎదురుగా ఉన్న 150 ఎకరాల స్థలంలో రాష్ట్రవ్యాప్తంగా హాజరుకానున్న 15 లక్షల మంది విశ్వాసకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌలభ్యం కోసం ఆర్టీసీ వారు సభల వద్ద ప్రత్యేక స్టాప్‌ను ఏర్పాటు చేశారన్నారు. అలాగే రైలు మార్గం గుండా వచ్చేవారికోసం సభల సమీపంలో ప్రత్యేక స్టాప్‌ను రైల్వేశాఖ ఏర్పాటు చేసిందన్నారు. సభలకు హాజరయ్యే విశ్వాసకులకు మూడ్రోజులపాటు అన్న పానీ యాలతోపాటు రాత్రిళ్లు బస చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సభలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాయింట్ కలెక్టర్-2 అంబేద్కర్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అధికారులు సభల నిర్వహణకు సహకారమందించనున్నట్లు తెలిపారు. లక్షలాది ప్రజలు ఒకచోటుకు చేరడంతో పారిశుద్ధ్య పనులు, ఇతర అవసరాలకు ప్రత్యేక సిబ్బందిని నియమిం చామన్నారు. అలాగే పోలీసుశాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బందో బస్తు ఏర్పాట్లు చేస్తుందన్నారు. సభలకు ప్రముఖ రాజకీయ నాయ కులు, ఉన్నతాధికారులు హాజరు కానుండటంతో వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సభలు ఇరిగేషన్, వైద్యారోగ్యశాఖ, అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ రెవెన్యూశాఖల సమన్వయంతో నిర్వహించనున్నట్లు వారు పేర్కొనారు. సభల విజయవంతానికి మహోతవాల కన్వీనర్ రెవరెండ్ డాక్టర్ జె.శామ్యేల్ కిరణ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు.

ఈనెల 30 న కేబినెట్ సమావేశం

విజయవాడ సిటీ, జనవరి 25, ప్రభాతవార్త : ఈనెల 30న ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుండి సచివాలయంలోని కేబినెట్ మీటింగ్ హాల్లో మంత్రి మండలి సమావేశం ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆర్టీసి యాజమాన్యానికి ఎన్ఎంయు సమ్మె నోటీస్

విజయవాడ సిటీ, జనవరి 25, ప్రభాతవార్త : వేతన సవరణ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నేతలు సమ్మె నోటీస్‌ను ఇచ్చారు. ఫిబ్రవరి 6 నుండి సమ్మె చేస్తామని ఇప్పటికే గుర్తింపు సంఘం, ఈయు సహా 9 కార్మిక సంఘాలుప్రకటించాయి. అయితే సంక్రాంతికి ముందే సమ్మెకు వెళా ్లలని కార్మిక జెఎసి అనుకుంది. పండుగ తర్వాత డిమాండ్లపై సిఎంతో చర్చిస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడంతో సమె ్మ వాయిదా పడింది. పండుగ తరువాత జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంతో ఫిబ్రవరి 6నుండి నిరవధిక సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకునా ్నరు. మొత్తం 13 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో సమ్మెకు వెళ్ళాల్సి వచ్చిందని యూనియన్ నేతలు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, వేతన సవరణ అమలు చేయాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలనే తదితర డిమాండ్లతో జెఎసి సమ్మెకు దిగుతోంది.

మునిసిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

◆ చైర్మన్ శ్రీనివాస్, ఎమ్మెల్యే మాణిక్యాలరావుల మధ్య వాగ్వాదం
◆ లౌక్యం ప్రదర్శించిన కమిషనర్ బాలస్వామి
◆ గందరగోళం మధ్య జనగణమనతో సమావేశం ముగింపు

తాడేపల్లిగూడెం,జనవరి 25,ప్రభాతవార్త : మునిసిపల్ కౌన్సిల్ సాధారణ,అత్యవసర సమావేశాలు శుక్రవారం మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో జరిగింది. ముందుగా సాధారణ సమావేశం అజెండాలోని అంశాలను చర్చించిన అనంతరం అత్యవసర సమావేశం 12.45 గంటలకు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కౌన్సిల్‌లో ఎక్స్అఫిషియో సభ్యునిగా ఉన్న శాసనసభ్యులు పైడికొండల మాణిక్యాలరావు, బిజెపి కౌన్సిలర్లు యెగ్గిన నాగబాబు, కోట రాం బాబులు హాజరయ్యారు. అత్యవసర సమావేశంలో అజెండాలోని ఒకే అంశంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే పైడికొండల మాణిక్యాలరావు కమిషనరును పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. కమిషనరు బాలస్వామి లౌక్యంగా మునిసిపల్ చట్టంలోని అంశాలను స్పష్టీకరించారు. కమిషనరు విధులు, ఛైర్మన్ విధులు, కాంట్రాక్టు కమిటీ విధులును కూడా ఆయన వివరించారు. నామినేషన్ వర్కు ఎన్ని లక్షల మేరకు చేయవచ్చు అని ఎమ్మెల్యే అడిగారు. దానికి కూడా ఆయన సమాధానం చెప్పారు. ఈ దశలో మునిసిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కిల్లాడి ప్రసాద్ ఎమ్మెల్యే మాణిక్యాలరావుపై మాటలయుద్ధానికి దిగారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఎక్స్అఫీషియో మెంబరుగా ఉన్న మీరు ఇప్పటివరకు ఎందుకు రాలేదు, మంత్రిగా ఉన్నపుడు ఒకసారి వచ్చారు అంటూ వ్యాఖ్యానించారు. రైల్వే ట్రాక్ వద్ద డ్రెయినేజీ విషయంలో మీరు చేసిందేమీ లేదంటూ మునిసిపల్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో నుంచి ఎమ్మెల్యే మాణిక్యాలరావుకు చురకలు వేసారు. ఈ దశలో కౌన్సిలర్లందరూ మాణిక్యాలరావు మాట్లాడుతున్న తీరుకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఛైర్మన్ పోడియం వద్దకు దూసుకువచ్చారు. రైల్వేట్రాక్ వద్ద డ్రెయిన్ నిర్మాణం విషయంలో మీప్రమేయంలేదుకానీ కౌన్సిల్ హాలులోకి నాలుగున్నర సంవత్సరాలు తర్వాతవచ్చి నేనుకూడా వచ్చానని చెప్పడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

కౌన్సిలర్లు పల్లివిక్రమ్, అమలాపురపు వెంకటరమణ, తాను మాత్రమే నెలరోజులుపాటు దగ్గరుండి అక్కడ డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని ఛైర్మన్ శ్రీనివాస్ బదులిచ్చారు. మాణిక్యాలరావు మాట్లాడుతుండగా ఇది కౌన్సిల్ హాలు, నేను రాజ్యాంగబద్ధంగా ఎన్నికయ్యాను, నా అనుమతిలేదు మీరు కూరో ్చండంటూ గద్దించారు. ఈలోపుగా పోలీసులు కౌన్సిల్ హాలులోకి ప్రవేశించడంతో కౌన్సిలర్లు బిగ్గరగా నినాదాలు చేసారు. కౌన్సిల్ సమావేశం ముగిసిందంటూ కమిషనర్ బాలస్వామి జనగణమన పాటను ప్లే చేయడంతో అందరూ గొంతు కలిపి సమావేశానికి ముగింపు పలికారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే పైడికొండల మాణిక్యాలరావు పురపాలక సంఘ హాలు బయట మీడియాతో మాట్లాడుతుండగా ఈ విషయం తెలుసుకున్న ఛైర్మన్, కౌన్సిలర్లు ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ ఛాంబర్ నుంచి బయటకు వస్తుండగా మహిళా కౌన్సిలర్లను కూడా చూడకుండా పోలీసులు లాగేసారు. కౌన్సిలర్లు బిగ్గరగా ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో మంత్రి మాణిక్యాలరావు మీడియా సమావేశం నుంచి కారులో బిజెపి కౌన్సిలర్లు తన అనుచరులతో పోలీసులు జోక్యంతో అక్కడ్నుంచి వెళ్లిపోయారు. అనంతరం మీడియా సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాణిక్యాలరావు కావాలనే గొడవ పెట్టుకోవడానికే నాలుగున్న సంవత్సరాలుగా లేనిప్రేమ కౌన్సిల్‌పై, ప్రజలపై పుట్టుకొచ్చిందని ఇపుడు వచ్చారని వ్యాఖ్యానించారు. రెండు, మూడు మీటింగ్‌లకుతప్ప ఆయన ఏ మీటింగ్‌కు రాలేదని ఆయన నగా ఎమ్మెల్యేగా, మంత్రిగా వున్నపుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిట్ శంఖుస్థాపన, ఇండోర్ స్టేడియం ఏర్పాటు, స్విమ్మింగ్‌పూల్‌కు డిపిఆర్, గోదావరి పైపులైన్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిల్ తీర్మానం చేసిన విషయాలను ఆయన గుర్తుంచుకోవాలన్నారు. అలాగే పెద్దనోట్లు రద్దుతో సామాన్యప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. కౌన్సిలర్లు ఎన్.వి.సత్యనారాయణ,కో ఆప్షన్ సభ్యులు బడుగు పెద్ద తదితరులు మాట్లాడారు.

జనసేన శంఖారావం విజయవంతం చేయండి : రావెల



సభాస్థలి వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న మాజీమంత్రి రావెల

గుంటూరు అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త : గుంటూరు నగరంలో తొలిసారిగా పర్యటించనున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జనసేన శంఖారావం బహిరంగసభను ప్రజలు విజయవంతం చేయాలని మాజీమంత్రి, జనసేన రాష్ట్రనేత రావెల కిషోర్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక లాడ్జిసెంటర్ వద్దగల సభాస్థలి వేదికైన ఎల్ఈఎం స్కూల్ ఆవరణలో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అధికార పార్టీ ధన దాహానికి, దోపిడీకి గురికాబడ్డారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న తెలుగుదేశం పార్టీని గద్దెదింపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీకి ప్రజలు నీరాజనాలు పలుకుతూ పవన్ నాయ కత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. గుంటూరు జిల్లా జనసేన ల్లాగా మారిందని జిల్లాలోని 17 నియోజకవర్గాల్లో జనసేన ప్రభంజనం సృష్టించ బోతోందని జోస్యం చెప్పారు. పవన్ రావాలి.. పాలన మారాలి అనే నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్లిందన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని విమర్శించారు. అవినీతి కేసుల్లో కోర్టులచుట్టూ తిరుగుతున్న జగన్ మోహన్‌రెడ్డి ప్రజావిశ్వాసాన్ని కోల్పోయారన్నారు. 27న పవన్ బహిరం గసభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. పెద్దఎత్తున పవన్ అభిమానులు రానుండటంతో ఎటువంటి తొక్కిసలాటకు తావులేకుండా బారికేడ్లు నిర్మించామన్నారు. అందరూ పవన్‌ను తిలకించేందుకు వీలుగా వేదిక నిర్మితమవుతున్నట్లు చెప్పారు. జనసేన శంఖారావం విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోఆర్డినేటర్లు మాదా రాదా, సయ్యద్‌బాబు, నేతలు బేతం చర్ల శ్రీనివాస్, కేకే, లండన్ సతీష్, నారదాసు ప్రసాద్, బండ్రెడ్డి చందు, రామదాసు సురేష్, దేగల లక్ష్మణ్, ఆళ్ల హరి, కమతం సాంబశివరావు పాల్గొన్నారు.

జగన్‌కు జనబలం ఉంది

వైఎస్సార్సీ నేత ఆనంరామనారాయణరెడ్డి

హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధనబలం ఉంటే తమ పార్టీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనబలం ఉందని వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఓటమికి ఈవిఎంల మీద సాకులు చెప్పడానికి టిడిపి ఇప్పుడే ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో రూ.200కోట్ల ఖర్చుచేసిన టిడిపి, ఇప్పుడు కత్తిరింపు సర్వేతో దగా చేయడానికి సిద్ధమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో తెలుగు యువత పేరుతో వైఎస్సార్సీ మద్దతు దారులు ఓట్లను తొలగించే కార్యక్రమానికి తెరతీశారన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో రూ.10వేలు, రూ.20 వేల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. టాబ్స్‌లో ఓటరు లిస్టు పెట్టుకుని సర్వేలు చేయడమేమిటని, అసలు ట్యాబ్‌లకు ఆర్జీజిఎల్‌లకు సంబందం ఏమిటని ప్రశ్నించారు. ఐటి, సిబిఐ అంటే సిఎం చంద్రబాబుకు ఎందుకు అంత భయమని ప్రశ్నించారు. అసలు ఆయన బాధ ఎంమిటో అర్థం కావడంలేదని ఎద్దేవాచేశారు. 23 మంది ఎమ్మెల్యేలను ముగ్గురు ఎంపిలను కొనుగోలు చేసిన చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారన్నారు. చంద్రబాబుకు నిజంగా నిజాయితీఉంటే తన పాలనమీద రెఫరెండం పెట్టమని చెప్పగలరా అని ప్రశ్నించారు. 40 సంవత్సరాల అనుభవంతో కొత్త హామీలు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్ళేదమ్ము ఉందా అంటూ ప్రశ్నించారు.

వైఎస్సార్సీ నేతలకు జరిమానా

రేణిగుంట జనవరి 25 ప్రభాతవార్త : ప్రత్యేకహోదా ఉద్యమంలో 2018 ఏప్రిల్ 11వతేది రేణిగుంట రైల్వేస్టేషన్‌లో రైల్‌రోకో చేసిన వైకాపానేతలకు నెల్లూరు రైల్వే స్పెషల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జరిమానా విధించారు. ఆర్పీఎఫ్ సీఐ హీరాసింగ్ శుక్రవారం తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఉద్యమంలో గత సంవత్సరం ఏప్రిల్ 11వతేది పలువురు వైకాపానేతలు రైల్‌రోకో చేశారన్నారు. అప్పట్లో 16351నంబరు ముంబై-నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్‌ను కదలకుండా అడ్డుకున్నారన్నారు. అప్పటిఎస్సై కొండయ్య వైకాపా రాష్ట్రజనరల్ సెక్రటరీ తిరుపతి మాజీఎమ్మెల్యే భూమనకరుణాకర్‌రెడ్డి, దొడ్డారెడ్డిసిద్ధారెడ్డి, శెట్టిపల్లి లక్ష్మయ్య, పాలగిరి ప్రతాప్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తిరుమలరెడ్డి, ఎస్కేబాబు, యండీషంషార్, బండ్లలక్ష్మీపతిలపై కేసునమోదుచేసి నెల్లూరు రైల్వేకోర్టులో చార్‌షీట్ దాఖలు చేశారన్నారు. విచారణ అనంతరం న్యాయమూర్తి పైనపేర్కొన్న 10మందికి ఒక్కొక్కరికి 4500రూపాయల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 45వేల జరిమానాను సదరు వ్యక్తులు 24-1-2019 వతేది కోర్టులో (ఎస్టీసీ నంబరు 2877/2018) చెల్లించినట్లు తెలిపారు. కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన అప్పటి ఎస్సై కొండయ్య, ప్రస్తుత ఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది ప్రభాకర్‌రెడ్డి, కొండయ్యలను అభినందించారు

భారతీయులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

❑ జనసేన చీఫ్ పవన్‌కల్యాణ్

హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు జనసేన పార్టీ చీఫ్ కొణిదల పవన్‌కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తన తరఫున, జనసైనికుల తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా విర్భవించి ఏడు దశాబ్దాలైన ఈ తరుణంలో రాజ్యాంగ రూపకర్తలు అందించిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలోని పోరాటయోధుల్ని అలంబనగా చేసుకుని భారతావనిని ప్రజాస్వామ్య దేశంగా నిలిపేందుకు మన రాజ్యాంగ రూపకర్తలు శ్రమించారని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులకు, మన గణతంత్ర రాజ్యాన్ని రక్షించేందుకు త్యాగాలు చేస్తున్న వీర సైనికులకు పవన్‌కళ్యాణ్ వందనాలు తెలియచేశారు.

రాష్ట్రంపై బ్యాంకర్లలో అత్యంత నమ్మకం ఉంది

ఎస్ఎల్‌బిసి సమావేశంలో ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావు

వెలగపూడి, సచివాలయం, జనవరి25 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ పై బ్యాంకులకు ఉన్న నమ్మకానికి క్రెడిట్ డిపాజిట్ రేషియో 116శాతం ఉంది.మన రాష్ట్రంలోని డిపాజిట్ల కంటే ఎక్కువగా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయి.ఇతర రాష్ట్రాల్లో ఉన్న డిపాజిట్లపై కూడా మనకు రుణాలు ఇస్తున్నాయి. దీన్నిబట్టి ఏపీలో అభివృద్ధి, వికాసం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. గత నాలుగున్నరేళ్ళలో అభివృద్ధి, సంక్షేమానికి ఇదే రుజువు. 20 రాష్ట్రాల్లో సిడి రేషియో 90 శాతం కంటే దిగువన ఉంది. అదే ఏపిలో సిడి రేషియో 116 శాతం ఉంది. సీఎం చంద్రబాబు ముందుచూపు విశ్వాసం అదే. సీఎం సమర్థతపై బ్యాంకులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనం వ్యవసాయ రంగంలో లక్ష్యాన్ని మించి అధికంగా 102 శాతం సాధించాం. ఎల్‌టి రుణాలు లక్ష్యాన్ని మించి రైతులకు ఇచ్చారు. ప్రభుత్వం రూపొందించిన రేపేమెంట్ ట్రాకర్‌తో అనుసంధానానికి అన్నిబ్యాంకులు అంగీకరించాయి. గృహ నిర్మాణానికి భారీగా రుణాల మంజూరుకు అంగీకరించాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదలఇళ్ళ నిర్మాణం మరింత ఊపందుకుంటుంది. రాష్ట్రంలో నగదు కొరత లేకుండా చూస్తామని ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ ప్రెసిడెంట్ ఆంధ్రా బ్యాంక్ చైర్మన్ ఫకీర్‌సామి, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్, శివవరప్రసాద్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ సుబ్రతోదాస్, నాబార్డ్ ప్రతినిధి సురేష్ కుమార్, సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఉదయలక్ష్మీ పాల్గొన్నారు.

ఓటర్ల ప్రతిజ్ఞ చేసిన సచివాలయ ఉద్యోగులు



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

వెలగపూడి, సచివాలయం, జనవరి 25,ప్రభాతవార్త : 9వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయం మొదటి బ్లాకులో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో న్యాయశాఖ కార్యదర్శి వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

టిటిడి మార్కెటింగ్, ఖర్చులపై పారదర్శకత కావాలి

తిరుపతి (ఎస్వీవర్సిటీ), జనవరి 25 ప్రభాతవార్త: టీటీడీ మార్కెటింగ్, ఖర్చులపై పారదర్శకత కావాలని రాష్ట్రమాజీ మంత్రి, ఎంపీ డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక టీటీడీ మార్కెటింగ్ యార్డ్‌వద్ద ఆయన కాంగ్రెస్ నేతలు, మహిళా నేతలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలో దేవుడు పేరు మీద దొంగలు దోచుకుంటున్నారన్నారు. జీడిపప్పు, నెయ్యి, చక్కెర, బియ్యం, యాలకుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కెంఎం సత్యనారాయణ, పూతలపట్టు ప్రభాకర్, వెంకటాద్రి, తాళ్ళపాక గోపాల్ యాదవ్, సిద్ధయ్య, శాంతి యాదవ్, సింధూజ, భారతి, మునిశోభ, సావిత్రి యాదవ్, తేజోవతి, ప్రమీలమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

టిడిపి అరాచకాలపై ఇసికి ఫిర్యాదు చేశాం

వెలగపూడి, సచివాలయం, జనవరి 25, ప్రభాతవార్త: వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేదిని కలిసిన వైఎస్సార్సీ నేతలు. ఓటర్ల జాబితాను ట్యాబుల్లో అప్లోడ్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది. సర్వేల పేరుతో వైఎస్సార్సీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారు. నెల్లిమర్లలో సర్వేల పేరుతో వచ్చినవాళ్ళు ప్రభుత్వం తరుపున వచ్చామని చెప్పుకున్నారు. మనుషులతోపాటు ట్యాబులను స్థానిక పోలీసులకు అప్పుజెప్పాం. మనుషులను వదిలేయండి ట్యాబులను తీసుకెళ్ళి ఫిర్యాదు చేసుకోండంటూ స్థానిక పోలీసులే మా వాళ్ళకు ఈ ట్యాబులు అప్పుజెప్పారు. నిర్భయంగా ఓటేసే పరిస్థితి ఉండాలి.రెండు ట్యాబులను ఎన్నికల సంఘానికి ఇచ్చాం. దీనికి తోడు అరెస్టులతో దౌర్జన్యం చేస్తున్నారు. సర్వేల పేరుతో వచ్చినవాళ్లు ఏ పార్టీయా అనే విషయాన్ని ఆరా తీయరు.ప్రభుత్వ అధికారులమని చెప్పుకుంటూ రావాల్సిన అవసరం ఏమొచ్చింది. ఓట్లు తొలగింపుపై పిర్యాదు చేసిన వైఎస్సార్సీ నేతలు బొత్స సత్యనారాయణ, మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, పార్టీనేతలు. విజయనగరంలో సర్వేలపేరుతో వైసీపీ ఓట్లు తొలగిస్తున్నారని, సర్వేలకు ఉపయోగించిన ట్యాబ్స్‌ను ఎన్నికల ప్రధాన అధికారి ద్వివేదికి చూపించిన వైఎస్సార్సీ నేతలు.

28న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ల సదస్సు

విజయవాడ సిటీ, జనవరి 25, ప్రభాతవార్త : ఈనెల 28న కలెక్టర్ల సదస్సును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా డి సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 28 సోమవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు సచివాలయంలోని ఒకటో బ్లాక్‌లోవున్న కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ల సదస్సును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహిస్తారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువుతోపాటు వ్యవసాయం, కనీస మద్దతు ధర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, రాష్ట్రంలో అమలవుతున్న ఎన్‌టిఆర్ వైద్య సేవ సహా ఇతర ఆరోగ్య పథకాలపై చర్చించనున్నారు. వాటితోపాటు జన్మభూమితోపాటు వివిధ గ్రీవెన్స్‌ల ద్వారా అందిన రేషన్ కార్డులు, ఫించన్లు, ఇళ్ళస్థలాలు, 22 ఏ చుక్కల భూ ములు, అన్నిరకాల భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్ళికానుక, ముఖ్యమంత్రి యువనేస్తం పథకాల ప్రగతి, ఇళ్ళ నిర్మాణాలపైనా, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నులపై ఈ కాన్ఫరెన్స్ ద్వారా చర్చించనున్నట్లు ఆ ప్రకటనలో డా డి.సాంబశివరావు తెలిపారు.

అంతరిక్షంలో అంతా ప్రయోగాలే

- చిన్న చిన్న రాకెట్లు...బుల్లిబుల్లి శాటిలైట్లు, ఇస్రో సరికొత్త ప్రణాళికలు

- పిఎస్ఎల్వి సి-44 విజయంతో హుషారుగా శాస్త్రవేత్తలు

శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అంతరిక్షంలో సరికొత్త ప్రయోగాలకు శ్రీకారంచుడుతోంది. పిఎస్ఎల్వి సి-44 రాకెట్ ప్రయోగ విజయంతో ఇస్రో ఇనుమడించిన ఉత్సాహంతో 2019 ప్రణాళి కలను సిద్ధం చేసుకుంది. ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్ ఒక సుదీర్ఘ పరిశోధకునిగా ఇప్పటికే పేరు తెచ్చుకున్నారు. విభిన్న ప్రయోగాలతో ఆయన విశ్వవ్యాప్తంగా గఘనయాత్ర చేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి పిఎస్ఎల్వి సి-44 రాకెట్ వినువీధిన విజయకేతనం ఎగురవేసిన తర్వాత ఇస్రో చైర్మన్ ఉత్సాహంతో మాట్లాడారు. తన సహచర శాస్త్రవేత్తల కు 2019 ప్రయోగాల గురించి కార్యోన్ముఖులను చేశారు. దేశ ప్రజలకు కూడా ఆయన విశ్వభారత్‌గా సాధించబోయే విజయాల గురించి స్పష్టంగా వివరించారు.

ఎస్ఎస్ఎల్విలపై భారత్ శాస్త్రవేత్తల దృష్టి: అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎస్ఎస్ఎల్వి ప్రయోగాలపై దృష్టి పెట్టారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్‌గా వీటికి పేరుపెట్టారు. తక్కువ దూరం ఎత్తులో ఉపగ్రహాలను చేర్చేందుకు తక్కువ బరువు ఉన్న రాకెట్ల తయారీ ఈ స్మాల్ శాటిలైట్ వెహికల్ ద్వారా సాధ్యమవుతుంది. ఇస్రో ప్రారంభపు దశలో ఎస్ఎల్వి, ఎఎస్ఎల్వి ప్రయోగాలు ఇటువంటివే. గురువారం అర్ధరాత్రి జరిగిన పిఎస్ఎల్వి సి-44 కూడా కేవలం రెండు స్ట్రాపాన్ల నిర్మాణంలోనే 740 కిలోల బరువు ఉన్న మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహాన్ని భూమికి 270కి పైగా కిలోమీటర్ల దూరంలో విడిచి పెట్టింది. అంతకన్నా కొంచెం తక్కువ దూరంలో ఉపగ్రహాలను విడిచిపెట్టేందుకు ఎస్ఎస్ ఎల్వి ప్రయోగాలను ఇస్రో రూపొందిం చనుంది. ఈ ఏడాది జూన్, జూలైలోనే ఈ తరహా రాకెట్ ప్రయోగించే అవకాశం ఉన్నట్లు చైర్మన్ గురువారం పేర్కొన్నారు. ఈ ఏడాది జరగనున్న 32 మిషన్ల ప్రయోగంలో ఎస్ఎస్ఎల్వి ఒక సరికొత్త ప్రయోగంగా భావిస్తున్నారు.

ఫిబ్రవరి 6న జిశాట్-31 ఉపగ్రహం: ఇస్రో రూపొందించిన అతిపెద్ద ఉపగ్రహాలలో ఒకటైన జిశాట్-31ని ఫ్రెంచిగయానా నుంచి ఫిబ్రవరి 6న ప్రయోగించడానికి ఇస్రో సిద్ధమవుతోంది. ఇన్‌శాట్-4సిఆర్‌కి బదులుగా ఈ జిశాట్-31 ఉప గ్రహాన్ని ప్రయోగిస్తున్నట్లు ఇస్రో చైర్మన్ ప్రకటిం చారు. దీనితోపాటు ఈ ఏడాది ప్రథమార్థంలోనే రెండు పిఎస్ఎల్విలు, మరో రెండు జిఎస్ఎల్విల ప్రయోగం షార్ నుంచి జరపనున్నారు.



ఇక గగన్‌యాన్‌పై వేగంతో పనులు: ఇస్రో శాస్త్రవేత్తల గగన్‌యాన్ కల త్వరలోనే నెరవేరబోతోంది. 2021 డిసెంబర్‌కల్లా గగన్‌యాన్ ద్వారా ముగ్గురు వ్యోమగాములతో షార్ నుంచి ప్రయోగం జరపనున్నట్లు ఇస్రో చైర్మన్ స్పష్టం చేశారు. ఈ గగన్‌యాన్‌కు ముందు చేపట్టాల్సిన ముందస్తు ప్రయోగాలలో ఒకటి 2019లోనే జరపనున్నామని శివన్ ప్రకటించారు. అది మే నెలలోనే ఉండవచ్చని ఆయన స్పష్టం చేశారు.

ఏప్రిల్‌లో చంద్రయాన్-2: ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో ఊరిస్తున్న చంద్రయాన్-2 ప్రయోగం ఏప్రిల్‌లో జరుపుతామని మరోసారి ఇస్రో చైర్మన్ ప్రకటించారు. వాస్తవానికి జనవరి 3న ఈ ప్రయోగం జరగాల్సి ఉంటే అది కాస్తా వాయిదాపడింది. పిఎస్ఎల్వి సి-44 ప్రయోగ విజయం తర్వాత మళ్లీ గగన్‌యాన్‌పై ఇస్రో చైర్మన్ గురువారం రాత్రి స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్‌లో చంద్రయాన్-2 జరుపుతామని ఆయన వెల్లడించారు.

విద్యార్థుల ఉపగ్రహాలకు ఇస్రో ఊతం: దేశంలోని ఏ ప్రాంతం నుంచి అయినా విద్యార్థులు ఉపగ్రహాలు తయారు చేసుకొని వస్తే వాటిని శ్రీహరికోట నుంచి మన రాకెట్ల ద్వారా అంతరిక్షంలోకి ప్రయోగిస్తామని ఇస్రో చైర్మన్ మరోసారి ప్రకటించారు. పిఎస్ఎల్వి సి-44 రాకెట్‌లో తమిళనాడు విద్యార్థులు స్పేస్‌కిడ్స్ ఇండియా సౌజన్యంతో రూపొందించిన కలాంశాట్ బుల్లి ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించినట్లు ఇస్రో చైర్మన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇటువంటి ఉపగ్రహాలు తయారు చేసి తీసుకొచ్చే విద్యార్థులను ఆయన ఉత్సాహపరుస్తూ ఎన్ని బుల్లి ఉపగ్రహాలనైనా తాము ప్రయోగించి పరిశోధనలు జరుపుతామని పేర్కొన్నారు.

విజయనగరంలో రాజకీయ హైడ్రామా...!

వైఎస్సార్సీ నాయకుడు చిన్న శ్రీను అరెస్టుతో ఉద్రిక్తత

దౌర్జన్యం చేస్తే చర్యలు తీసుకుంటామని డిఐజి స్పష్టీకరణ

ప్రభాతవార్త జిల్లా ప్రతినిధి-విజయనగరం: అధికార టిడిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాత్మకంగా, అత్యంత జాగ్రత్తగా అడుగులు ముందుకేస్తున్నది. మరోవైపు ఈ సారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ధ్యేయంతో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాస్త దూకుడుగా ముందుకెళుతోంది. తాజాగా పూసపాటిరేగ మండలం కుమిలిలో చోటుచే సుకున్న పరిణామమే ఇందుకు తార్కాణంగా నిలుస్తుంది. గురువారం కొంతమంది యువకులు ట్యాబ్‌లు,ల్యాప్‌టాప్‌లు పట్టుకుని ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.దీనిని గమనించిన స్థానిక వైకాపా నాయకులు టిడిపియే ఇదంతా చేస్తోందని, తమకు అనుకూలంగా లేని వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తోందని ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. సమాచార సేకరణ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో వైఎస్సార్ నాయకులు బొత్స సత్యనారాయణ ఈ విషయమై రాష్ట్ర,కంద్ర ఎన్నికల కమిషన్లకు పిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై స్పందించిన మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రావడమే పరమావధిగా వైకాపా దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. కాగా ఈ సంఘటనను కొత్తగా అధికారాన్ని చేపట్టిన డిఐజి జి.పాలరాజు దృష్టికి మీడియా తీసుకెళ్లగా సమాచార సేకరణ ఎవరైనా చేపట్టవచ్చుని,సమాచారం ఇవ్వడం ఇవ్వకపోవడం అనేది ప్రజల ఇష్టమన్నారు. అయితే సమాచార సేకరణ చేపట్టిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసామన్నారు.

'ఎయు విసి నాగేశ్వరరావుకు కల్నల్ హోదా ప్రదానం'

ప్రభాతవార్త, విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావుకు ఎన్‌సిసి హానరరీ కల్నల్ హోదా లభించింది. శుక్రవారం ఉదయం ఉయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సిసి డిడిజి ఎన్.ఎన్.రెడ్డి కల్నల్ హోదాను వీసీ నాగేశ్వరరావుకు ప్రదానం చేశారు. అనంతరం ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు తాను కల్నల్ హెదాను సాధించడం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి లభించిన గౌరవమన్నారు. రక్షణ రంగాలలో పనిచేయాలనే తన ఆకాంక్ష నేడు ఈవిధంగా నెరవేరిందన్నారు. 1975-78 సవంత్సరాలలో తాను ఎన్‌సిసి క్యాడెట్‌గా పనిచేసి సి.సర్టిఫికేట్‌పను సైతం సాధించడం జరిగిందన్నారు. ఎన్‌సిసి అధికారులు కాలర్ ర్యాంక్ బా ్యచ్, క్యాప్‌ను వీసీ నాగేశ్వరరావుకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్ వి.వి.ఎన్.రాజు. రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, వీసీ సతీమణి విజయకుమారి, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీగల వ్యాపారులకు జీఎస్టీ గొప్పవరం

జీఎస్టీ చీఫ్ కమిషనర్ బి.హారేరామ్




సమావేశంలో మాట్లాడుతున్న జీఎస్టీ చీఫ్ కమిషనర్ బి.హారేరామ్

ప్రభాతవార్త, విశాఖపట్నం: నిజాయతీ తత్వం ఉన్న వ్యాపారులకు జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసు టాక్స్) ఒక గొప్ప వరం అని సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసు టాక్స్ చీఫ్ కమిషనర్ బి.హారేరామ్ అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో శుక్రవారం జీఎస్టీపై అవగాహన కార్యక్రమం జరిగింది. వైజాగ్‌పటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన హారేరామ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని అమల్లోకి తెచ్చి దాదాపు 18 నెలలు గడిచిందన్నారు. ఈ 18 నెలల కాలంలో జీఎస్టీపై అవగాహన లేకపోవడంతో వ్యాపారులు, పరిశ్రమలవర్గాలు, సంబంధిత అధికారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వీరందరి అభ్యర్థన మేరకు నిర్వహించిన 32 సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, జీఎస్టీ చట్టం తీసుకున్న కొత్తకొత్త నిర్ణయాలపై చర్చించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తారీఖు నుంచి కాంపోజిషన్ స్కీమ్ విలువను పెంచుతున్నట్లు తెలిపారు. ఉత్పత్తిదారులు, వ్యాపారులు చెల్లించే 1శాతం కాంపోజిషన్ స్కీమ్‌ను రూ.కోటి నుంచి రూ.కోటిన్నరకు పెంచినట్లు చెప్పారు. ఈ స్కీమ్ సదుపాయం లేని సర్వీసు ప్రొవైడర్స్‌కీ కూడా ఇందులో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వారు రూ. 50 లక్షల రూపాయల పైబడిన టర్నోవరుకు 6 శాతం జీఎస్టీ చెల్లిస్తే సరిపోతుందన్నారు. కాంపోజిషన్ స్కీమ్‌లోని సరఫరాదారులు ఏ ప్రిల్ ఒకటి నుంచి ప్రతీ మూడు నెలలకు బదులు సంవత్సరానికి ఒకసారి రిటర్న్‌లను సమర్పిస్తే సరిపోతుందనీ, చెల్లింపులు మాత్రం ప్రతీ మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. సాధారణ పన్ను చెల్లింపుదారులు ఇన్‌వాయిస్ అప్‌లోడింగ్స్‌ని ఎప్పుడు వీలైతే అప్పుడు చేసుకునే సదుపాయాన్ని జూన్ ఒకటో తారీఖు నుంచి అమల్లోకి తీసుకు వస్తున్నట్లు చెప్పారు. 28 శాతం శ్లాబ్‌లో ఉన్న వస్తువుల్లో చాలామటుకు కుదించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులు, ఆటోమొబైల్స్, సిమెంట్ వంటి 30 రకాల వస్తువులను మాత్రమే ఈ శ్లాబ్‌లో ఉంచినట్లు చెప్పారు. ఆ సంఖ్యను కూడా తగ్గించడానికి ఒక స్టడీ జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి ఎక్కువ ప్రోత్సాహం అందించేందుకుగానూ జీఎస్టీని మరింత సరళంగా తీర్చిదిద్దేందుకు మంత్రులతో కూడిన ఒక కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో సదరు కమిటీ ఒక నిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉందన్నారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్ విషయానికి వస్తే అవి దాఖలు చేసే రిటర్న్స్ ఆధారంగా కేవలం 59 నిమిషాలలో బ్యాంకు రుణం అందేవిధంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. కాంపోజిషన్ స్కీమ్ ఎంఎస్ఎంఈ సెక్టార్‌కు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే రూ.50 లక్షల నుంచి ఈ స్కీమ్ అమలవుతుందన్నారు. చాలామంది బోగస్ ఇన్‌వాయిస్‌ల అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు చేసే అక్రమాలు వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టప్రకారం సరఫరాదారులు ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లిస్తేనే కొనుగోలుదారులకు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ లభిస్తుందన్నారు. బోగస్ ఇన్‌వాయిస్‌ల వలన ప్రభుత్వానికి ఆదాయం రాకపోవడంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వానికి సక్రమంగా పన్నులు చెల్లించే సరఫరాదారుల నుంచే సరుకును కొనుగోలుచేయాలని ట్రేడర్లకు విజ్ఞప్తి చేశారు. మా తనిఖీలలో అసలు విషయం తెలిస్తే సరఫరాదారుల నుంచే గాక కొనుగోలుదారుల నుంచి కూడా జరీమానాలతో కూడిన పన్నులను వసూలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తమిళనాడు, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, గుజరాత్, బరోడా, అహ్మదాబాద్, ఛండీగడ్, వెస్ట్‌బెంగాల్, ఒడిషా తదితర ప్రాంతాలలో బోగస్ ఇన్‌వాయిస్‌లతో వ్యాపారం నిర్వహించిన అనేకమందిని అరెస్టు చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోని ఒక స్టీల్‌ఫ్యాక్టరీ ఎండీని జీఎస్టీ చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడి లబ్ది పొందడం వలన అరెస్టు చేసినట్లు తెలిపారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాలైన మదనపల్లి, హిందూపూర్ ప్రాంతాల్లో కొంతమంది తప్పుడు చిరునామాలతో బోగస్ రిజిస్ట్రేషన్‌లు పొందినట్లు చెప్పారు. వాటిని గుర్తించి తద్వారా చెన్నై,హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కొంతమందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

మారికవలస చైతన్య క్యాంపస్‌లో

అనుమానాస్పదంగా విద్యార్థి మృతి..!

పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు



హేమంత్ (ఫైల్)

పిఎం పాలెం (విశాఖపట్నం), జనవరి 25 ప్రభాతవార్త: పిల్లల భవిష్యత్‌పై ఎన్నో కలలు కనే తల్లిదండ్రులకు కొందరు విద్యార్థులు గర్భశోకాన్ని మిగిలిస్తున్నారు. తమ వృద్ధాప్య సమయంలో చేదోడుగా వుంటూ తమల్ని ఆదుకుంటారని భావిస్తున్న తల్లిదండ్రులకు విద్యార్థులు శోకాన్ని మిగిలిస్తున్నారు. తాజాగా మారికవలస ప్రాంతంలోని చైతన్య విద్యాసంస్థలకు చెందిన హాస్టల్లో ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడా. లేదా మరేదైనా కారణాలు ఉన్నాయా అనే విషయం పోస్టుమార్టం నివేదికలో తేలాల్సి ఉంది. తన కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని ఎప్పుడూ తమ గురించే ఆలోచించే తన బిడ్డ అర్థాంతరంగా మృతి చెందడం వెనుక అనుమానాలు ఉన్నాయంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం మండలంలోని బైపురెడ్డిపాలెం గ్రామానికి చెందిన బైపురెడ్డి అయ్యప్ప హేమంత్ నాయుడు చైతన్య విద్యాసంస్థకు చెందిన జూనియర్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇతడు తన సహచర విద్యార్థులతో కలిసి మారికవలసలోని కళాశాల హాస్టల్లో ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం క్యాంపస్ వార్డెన్ విద్యార్థులను లేపేందుకు ప్రయత్నించగా హేమంత్‌నాయుడు అపస్మారకస్థితిలో ఉండడం గుర్తించారు. దీంతో హుటా హుటిన హేమంత్‌ను కేజీహెచ్ హాస్పటల్‌కు హాస్టల్ సిబ్బంది తరలించారు. స్నేహితులను కూడా వెంట తీసుకు వెళ్ళకుండా, విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రికి తరలించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హేమంత్ అప్పటికే మృతి చెందినట్టు కెజిహెచ్ వైద్యులు తెలిపారు. ఇదే విషయాన్ని క్యాంపస్ నిర్వహకులు పీఎంపాలెం పోలీసులకు, అటు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మరోవైపు కుమారుడు ఆకస్మిక మరణవార్త విని హేమంత్ తల్లితండ్రులు, సహచర విద్యార్థులు శోకసముద్రంలో మునిగిపోయారు. కుమారుడు మృతిపై తల్లితండ్రులు పీఎంపాలెం స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. స్టేషన్‌హౌస్ ఆఫీసర్ సూర్యనారయణ పర్యవేక్షణలో ఎస్ఐ హరికృష్ణ కేసు దర్యాప్తు చేపట్టారు.

క్షుద్ర పూజలతో వంచన!

కొడుకు బతుకుతాడని సమాధి వద్దే కాపలా కాసిన తల్లిదండ్రులు



వాసు (ఫైల్)

వెంకటగిరిరూరల్(నెల్లూరు) జనవరి 25(పల్లిపాటి జోసఫ్ వెంకటగిరి ఆర్‌సి ఇన్‌చార్జీ) ప్రభాతవార్త: నేడు యావత్ భారత దేశం అంతా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు పరుగులు తీస్తూ ఆకాశ వీధుల్లో తిరుగు లేని విజయ కేతనాలు ఎగురవేస్తూ ఉన్నప్పటికి మూఢనమ్మకాల మానసిక రోగాల నుంచి ఇప్పటికి మనిషి బయటపడటం లేదన్న దానికి నిదర్శనం శ్రీపోట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలంలోని పెట్లూరు హాజరినవాడ లోని స్మశానంలో జరిగిన సంఘటన ఇందుకు నిదర్శంగా చెప్పుకోవచ్చు.వెంకటగిరి మండలంలోని పెట్లూరు హారిజనవాడకు చెందిన తూపాకులు రంగయ్య నరసమ్మ కూమారు అయిన శ్రీనివాసులు అలియాస్ వాసు గత కోద్ది నెలలు క్రితం జీవనోపాది కోసం దుబాయ్ లో ఉద్యోగం సంపాదించాడు అక్కడ నుంచి కోద్ది రోజులు క్రితం ఇండియా లోని తన స్వగ్రామం తిరుగివచ్చిన తర్వత కడప జిల్లా లోని రైల్వే కోడూరులోని సోంతంగా కారు కోనుగోలు చేసి జీవనం సాగిస్తున్న తరుణంలో కోద్ది రోజులు క్రితం చలి జ్వరం రావడంతో తిరుపతి లోని స్వీమ్స్ ఆసుపత్రికి అతని కుటుంబ సభ్యులు చేర్పించారు.అయితే వారం రోజులు అయిన జ్వరం తగ్గక పోవడంతో వైద్య పరిక్షలు చేయించడంతో డెంగ్యీ జ్వరం కావడంతో మరనాడు ఉదయం శ్రీనివాసులు మృతి చెందినాడు. అక్కడ నుంచి వాసు మృత దేహం తీసుకోని తమ స్వగ్రామం అయిన పెట్లూరు గ్రామంలోని శ్మశాన వాటిక లో పూడ్చి వేశారు.అప్పటి నుంచి రేయింబవళ్ళు ప్రతి రోజు తన కూమారుడు సమాది వద్ద కూర్చోని అతని సమాది వద్ద కాపల కాస్తు ఉండేవారు.అయితే విషయం తెలుసుకోన్న గ్రామస్తులు మీరు శ్మశాసనంలో ఎందుకు కావల కాస్తున్నరని అడిగితే మా బిడ్డను భాణమతి చేసి చంపేశారు అయితే మా బీడ్డ 41 రోజులు తర్వత బ్రతుకుతాడని అందుకోసమే కాపల ఉన్నట్లు తెలిపారు.అయితే అనోట ఇనోట పడి విషయం పోలీసులకు సమాచారం అందడంతో అక్కడకు చేరుకోన్న పోలీసులు సమాది వద్ద ఉన్న వాసు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకోని వెంకటగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

వంగవీటి రాధా 29 సంవత్సరాల తర్వాత నిద్ర లేచినట్లుంది

చంద్రబాబులా జాతీయ స్థాయిలో

చక్రం తిప్పలేం, జిమ్మిక్కులు చేయలేం: పెద్దిరెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి (ఎస్వీవర్శిటీ), జనవరి 25 ప్రభాతవార్త: వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా 29 సంవత్సరాల తర్వాత నిద్ర లేచినట్లుందని ఏపీ రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. తిరుపతిలోని తన నివాసం వద్ద శుక్రవారం మంత్రి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా తనకు ఎంతో అప్తుడని, స్నేహానికి ఎంతో విలువ ఇచ్చేవాడన్నారు. అయితే వంగవీటి రంగాను చంపిన పార్టీ, వ్యక్తులు వంగవీటి రాధాకు తెలిసినా సీఎం చంద్రబాబుతో జతకట్టేందుకు వైఎస్సార్సీకి రాజీనామా చేయడం బాధాకరమన్నారు. సీఎం చంద్రబాబు జిమ్మి క్కులకు వసమయ్యారని, వంగవీటి రాధాకు వైఎస్సార్సీలో ఉన్న గౌరవం మరో పార్టీలో ఉండదన్నారు.

చంద్రబాబులా జాతీయ స్థాయిలో చక్రం తిప్పలేం...జిమ్మిక్కులు చేయలేం: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లాగా జాతీయ స్థాయిలో చక్రం తిప్పలేమని... ఆయన లాగా జిమ్మిక్కులు చేయలేమని పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

ఏపీ అభివృద్దే జగన్ ప్రధాన ధ్యేయం: ఏపీ అభివృద్దే జగన్ ప్రధాన ధ్యేయమని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. 14 నెలలు తన పాదయాత్ర ద్వారా ఎన్నో ధర్నా, నిరసనలు చేసిన వ్యక్తి జగన్ అన్నారు.

రోగులకు భోజనం పెట్టమన్నారు: కాసులు చెల్లించక వేధిస్తున్నారు

ఏరియా ఆసుపత్రి డైట్ కాంట్రాక్టర్ ఆవేదన, పేరుకు పోయిన బకాయిలు



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లాలోని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకుప్రభుత్వం సరఫరా చేస్తున్న భోజనం,అల్పాహారం నిలిచిపోయే ప్రమాదం చోటు చేసుకుంద్ఙి. వైద్యఆరోగ్యశాఖ జిల్లా అధికారులు నిర్లక్ష్యం రోగులకు ఆకలిపస్తులు కల్పించే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలల్ని కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని భావిస్తుండగా ఆచరణలో అంతా అగమ్యగోచరంగా మారింది. భోజనాలు సరపరా చేసిన వ్యక్తికి రూ.6లక్షలు బకాయిలు పేరుకుపోయినట్లు బాధితుడు పి.మునీంద్రబాబు శుక్రవారం తెలిపారు. ఎన్నో సార్లు జల్లా వైద్యశాఖాధికారికి విన్నవించామని అలాగే స్థానిక నిర్వాహకులు రాతమూలకంగా నివేదికలు పంపినా ప్రయోజనం లేదని వివరించారు. ఇక తమ వల్ల కాదని ఆసుపత్రి వర్గాలకు స్పష్టం చేసినట్లు సమాచారం.వివరాలు ఇలా ఉన్నాయి

పాతకంట్రాక్టర్ చేతులెత్తేస్తే : శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని 1999లో ప్రపంచ బ్యాంకు నిధులతో నిర్మించారు.ఈ ఆసుపత్రిని అప్పగి ముఖ్యమంత్రి హోదాలో ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు.ఆసుపత్రిలో రోజూ వందలాది మంది పేషెంట్లు వస్తుంటారు. ఇన్‌పేషెంట్లు వందకు పైగా ఉంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాలింతలకు న్యూట్రిషన్ ఫుడ్‌ను సరఫరా చేయాలి.అందుకు ప్రభుత్వం ఒక్కొక్క పేషెంట్‌కు రూ.100లు మంజూరు చేస్తుంది. అలాగే ఇన్‌పేషెంట్లకు రోజుకు రూ.40లు మంజూరు చేసు_ంది.ఈ కాంట్రాక్టును గతంలో పి.మునీంద్రబాబు నిర్వహించే వారు. ఆయన అనారోగ్య కారణంగా కె.రాజాజికి అప్పగించారు. ఆతను కూడా ఇక్కడ నిర్వహించలేక చేతులెత్తేశారు. సరఫరా చేసే రోజుల్లో భోజనం మధ్యాహ్నం 3గంటలకు ఒక్కొక్క రోజు అల్పాహారం ఇవ్వకపోవటం చేస్తుండగా ఆతనిపై స్థానిక సూపరింటెండెంట్ జిల్లా కో ఆర్డినేటర్‌కు ఫిర్యాదు చేశారు.ఇదేమి ప్రశ్నిస్తే తాను సరఫరా చేయలేమంటూ చేతులెత్తేశారు. గత ఏడాది జూలై 22 నుంచి ఆతను విరమించుకోవటంతో రోగుల్ని పస్తులు పెట్టలేక పూర్వపు కాంట్రాక్టర్ పిమునీంద్రబాబును అభ్యర్థించగా ఆయన సరఫరా చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి మెడికల్ సూపరింటెండెంట్ అభ్యర్థన ఆర్‌సి నెంబర్.డైట్/ఎహెచ్/2018 తేది06.08.2018న జిల్లా కోఆర్డినేటర్‌కు కూడా సమాచారం అందించారు.

చెల్లింపులు చేయకపోతే ఎలా?

పాత కాంట్రాక్టర్ చేతులెత్తేస్తే ఆసుపత్రి వర్గాల అభ్యర్థన మేరకు తాను అప్పులు చేసి భోజనాలు తయారు చేసి రోగుల ఆకలి తీర్చారు. తీరా సుమారు ఆర్నెల్ల నుంచి నెలకు రూ.లక్షలు చెల్లించక ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోతున్నారు.ఈ సమస్యకు సంబంధించి ఆసుపత్రిని పరిశీలిస్తున్న శాసనసభ్యుని సతీమణి బృందమ్మకు వివరించారు, సూపరింటెండెంట్‌ను అడిగితే నాదేముంది నేను జిల్లా అధికారులకు నివేదికలు పంపాను కదా అని చెబుతున్నారని వాపోతున్నారు. శాసనసభ్యునికి విన్నవించాను. జిల్లా వైద్యాధికారికి మొరబెట్టుకున్నాను. కానీ ఎవరూ పట్టించుకోవటం లేదని వివరించారు. ఇక తాను చేయగల్గింది ఏమి లేదు. చెల్లింపులు రాకుంటే ఎంత కాలం తాను అప్పులు తెచ్చి పెట్టాలని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి నిధులు విడుదల చేయకపోతే 'శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగుల ఆకలి దప్పులు' తప్పవు.

పారిశ్రామిక రంగంలో ఎపికి నూతన పోకడలు

సచివాలయం, జనవరి 25 ప్రభాతవార్త : ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు-2019 కార్యక్రమాలు దావోస్‌లో ఘనంగా జరిగాయని, ఎన్నో నూతన పోకడలకు ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ నేతృత్వంలో తామంతా పాల్గొని పారిశ్రామికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేయడానికి కృషి చేశామని ఎంపీ గల్లా జయదేవ్ తెలిపారు. ఈనెల 21 నుంచి 25 వరకు దావోస్‌లో జరిగిన సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందనీ, వివిధ దేశాలు అవలంబిస్తోన్న విధానాలపై జరిగిన పలు కీలక సమావేశాల్లో తాను పాల్గొన్నట్లు గల్లా చెప్పారు. సాంకేతికతను అప్‌గ్రేడ్ చేయడం, లేబర్ క్రైసిస్ వంటి కీలక అంశాలపై, బ్యాటరీ తయారీ రంగంలో నూతన విధానాలను అందించామని, అనేక కంపెనీల ముఖ్యఅధికారులతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలవల్ల కలిగే నష్టాల్లో ఎలా ఎదుర్కోవాలనే అనే అంశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని, దావోస్ పర్యటనలో భాగంగా సింగపూర్ మంత్రి ఈశ్వరన్ తదితరులతో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గీతాగోపీనాథ్, రఘురామ్‌రాజన్ వంటి దిగ్గజాలతో సమావేశాల్లో పాల్గొన్నామని వివరించారు.

ప.గో జిల్లాలో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు రాష్ట్ర కమీషన్ ఏర్పాటు

నాల్గవ ఆర్థిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాంచారయ్య

జంగారెడ్డిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘ సమస్యల పరిష్కారానికి, ఆదాయం పెరుగుదలకు సంబంధించిన వనరులపై దృష్టి పెట్టేందుకు కమీషన్ ఏర్పాటుచేసినట్లు నాల్గవ ఆర్థిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ జి.నాంచారయ్య అన్నారు. జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిలర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు నాంచారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు, నగరపంచాయతీల్లో ఉన్న ఆదాయ వివరాలను సేకరించి స్థానిక సంస్థల్లో ఏవిధంగా ఆదాయం పెంచాలనే విషయంపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ అధ్యయనం ఉపయోగ పడుతుందన్నారు. సమావేశంలో కమీషనర్ కె.జె.మాథ్యూస్, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ అట్లూరి రామ్మోహనరావు, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, తూటికుంట దుర్గారావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, ఏఈ సూర్యభాస్కరరావు, ఆర్ఐ సీహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటు ప్రాథమిక హక్కు.. వినియోగించుకోండి

గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న గవర్నర్ నరసింహన్

విజయవాడ సిటీ, జనవరి 25, ప్రభాతవార్త: ఓటు మన ప్రాథమిక హక్కు, ఓటుహక్కును తప్పక వినియోగించుకోవాలని ఇరు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ అన్నారు. శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాధారాజ తథాప్రజ అన్నట్లుగా నేటి ప్రజాస్వామ్యం వ్యవస్థ యధాప్రజ తథారాజును ప్రతిబింబిస్తుందనా న్నరు. నానాటికి వ్యవస్థపై నమ్మకం తగ్గుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోటానికి సెలవును ప్రకటిస్తే ఆరోజును ఆటవిడుపుగా భావించడం తగదని హితవు పలికారు. ఓటుహక్కు అనేది ప్రాథమిక హక్కని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని గవర్నర్‌పిలుపు నిచ్చారు. ఓటు హక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, దేశంకోసం ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకుని, ఓటుహక్కు బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. దేశ ప్రగతి యువతపై వుందని, భావిభారతదేశం మీ చేతులో వుందన్నారు. ఓటర్ యొక్క ఫిర్యాదులను పరిష్కరించేందుకకు ఫిర్యాదుల భాక్స్‌ను అందుబాటులో వుంచాలన్నారు. ఓటర్ చిరునామా మారినప్పుడు దానికి అనుసంధానంగానే కొత్త చిరునామమాలో ఓటర్ నమోదు చేయాల్సి వుందన్నారు. అందుకోసం ఆధార్ తరహాలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఎన్నికల సంఘానికి సూచించారు. దేశంలో ఎన్నికల సంఘం పనితీరు ప్రశంసనీయమన్నారు. ఎన్నికల కమీషన్ ప్రతి ఏడాది ఎన్నో వ్యయప్రయాసలకు లోబడి ఓటర్ల జాబితాను రూపొందిసస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన త్యాగధనుల త్యాగాలను సాకారం చేయాలి ్సన బాధ్య మీపై వుందన్నారు. కొత్తగా ఓటర్ల నమోదులో ప్రత్యేక చొరవ చూపి ముఖ్యంగా యువతను ఓటర్లుగా నమోదు చేయించడంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా కృష్ణాజిల్లా కలెక్టర్ బి లక్ష్మీకాంతం, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా, గుంటూరు జిల్లా కలెక్టర్ కోనశశిధర్, ఇతర అధికారులను గవర్నర్ అభినందించచారు. రైట్‌టు ఓట్ ప్రతి ఒక్కరు గౌరవించాలని, ఓటింగ్ సమయంలో ఓటర్ల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ అన్నారు. 1951లో దేశంలో 45% మంది ఓటు హక్కు వినియోగించచుకునేవారని, 2014లో 66శాతం మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. స్వీడన్, బెల్జియంలలో 85% ఓటుహక్కు వినియోగించుకుంటారని ఆ మాదిరి మన ఓటర్లు వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. యువత విజ్ఞతతో కూడి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ బూత్ వద్దకు వచ్చిన ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి గోపాల్‌కృష్ణ ద్వివేది పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ఏ ఒక్కరు ఓటు హక్కు లేకుండా వుండకూడదన్నదే తమ విధానమన్నారు. జనవరి 11న తుదిఓటర్ల జాబితా ప్రకటించే నాటికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3కోట్ల 64 లక్షల మంది ఓటర్లుగా నమోదై వున్నారని వారిలో 16లక్షల మంది తొలిసారిగా ఓటర్లుగా నమోదవ్వడం గమనార్హమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46వేల పోలింగ్‌స్టేషన్లను, 3 లక్షల మంది సిబ్బందిని ఎని ్నకల నిర్వహణకోసం సిద్ధంగా వుంచామనా న్నరు.

సీనియర్ ఓటర్‌కు సన్మానం: ఈ సందర్భంగా గవర్నర్ వేదిక దిగివచ్చి సభలో కూర్చున ్న సీనియర్ ఓటర్ వెంకట నరసమ్మను సన్మానించారు. 1952 నుండి నిర్వహించిన 11 ఎన్నికల్లో ఓటుహక్కును ఆమె వినియోగించచుకున్నారు. ఆమెను సత్కరించడం ద్వారా ఓటుహక్కు ప్రాధాన్యతను గవర ్నర్ నరసింహన్ చాటుకున్నారు.



శుక్రవారం నేలపాడు వద్ద మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ఆర్థికాభివృద్ధితోనే మహిళలకు గౌరవం

-పసుపు-కుంకుమ కింద రూ.9,400 కోట్లు

-93.8 లక్షల మంది మహిళలకు లబ్ధి: సిఎం చంద్రబాబు

తుళ్లూరు, జనవరి 25 ప్రభాతవార్త: సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే వారు గౌరవంగా జీవించగలుగుతారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాజదాని అమరావతి పరిధిలోని నేలపాడు వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన పసుపు-కుంకమ 2019 కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగిస్తూ అసాధాన్ని సుసాధ్యం చేసే శక్తి డ్వాక్రా సంఘాలకు ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 93.8 లక్షల మంది డ్వాక్రా సంఘాల సభ్యులను అంచెలంచెలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించడంతోపాటు తొలివిడత పసుపు-కుంకమ కింద రూ.8,604 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా 2,514 కోట్ల వడ్డీ మాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు ప్రకటించిన విధంగా రెండోవిడత పసుపు-కుంకమ కింద 94 లక్షల మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ.9,400 కోట్లు ఇస్తున్నట్లు సీఎం ప్రకటించారు. గత నాలుగేళ్లలో డ్వాక్రా సంఘాలకు మొత్తం 21,116 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. రెండో విడత పసుపు-కుంకమ కింద ప్రకటించిన రూ.10 వేలను మూడు విడతలుగా చెల్లించడం జరుగుతుందనీ, ఫిబ్రవరిలో రూ.2,500, మార్చిలో 3,500, ఏప్రిల్‌లో 4 వేలు చెల్లించడం జరుగుతుందని ముఖ్య మంత్రి వివరించారు. భారతదేవ విశిష్టత, గౌరవం కుటుంబ వ్యవస్థపై ఆధారపడి ఉందనీ, దాన్ని పెంపొందించాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలపై ఉందన్నారు. ప్రతి మహిళ వంట ఇంటికే పరిమితి కాకుండా తన స్వశక్తితో ఆర్థికాభివృద్ధి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించడం జరుగుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకుని మరింతగా ఆర్థికాభివృద్ధి సాధించి ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రకృతి సేద్యంలో ఇతర దేశాలు 0.3 శాతం, దేశంలో 0.6 ఉందనీ, అయితే మన రాష్ట్రంలో 8 శాతం మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇందులో డ్వాక్రా సంఘాల భాగస్వామ్య కూడా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 5.5 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యాన్ని చేస్తున్నారని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతిఒక్కరికీ చంద్రన్న పెళ్లికానుకకిందఆర్థిక సహాయాన్ని అందిం చడం జరుగుతుం దన్నారు. కుటుంబంలో మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పా రు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంకు అత్యంత ప్రాధా న్యత ఇస్తూ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్స్ నిర్మా ణం చేపట్టినట్లు తెలిపారు. మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, ప్రత్తి పాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ, జడ్పీ చైర్‌పర్స న్ జానీమూన్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్స న్ నన్నపనేని రాజ కుమారి, గుంటూరు, ప్రకాశం, కృష్ణా, ప.గో జిల్లాల జిల్లాసమాఖ్య ప్రెసిడెంట్స్ అనూరాధ, ఈశ్వరమ్మ, ప్రవీ ణమ్మ, పుష్పావతి తది తరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నక్కా ఆనందబాబు, కలెక్టర్ కోన శశిధర్, రాష్ట్ర ఆహార కమిషన్‌చైర్మన్ జేఆర్ పుష్పరాజ్, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంస్థ చైర్మన్ జి.కోటేశ్వరరావు, తాడికొండ, వినుకొండ ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, జీవీ ఆంజ నేయులు, వివిధ శాఖల అధి కారులు ఆయా గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాల డ్వాక్రాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్రం విఫలం

అమరావతి,జనవరి25,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: కొత్త రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్ర విఫలం చెందిందని విభజన హామీలను పట్టిం చుకోవడం లేదని అభివృద్ధిని అడ్డుకుంటు న్నారని ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రధానమంత్రి నరే ంద్రమోదీకి లేఖరాశారు. 2014ఎన్నికల్లో బిజెపితో మైత్రి కొనసాగించి రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తారని ఎన్నో ఆశలు పెట్టుకొని కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు జరిపినా రాజ్యాంగపరమైన హామీలను నెరవేర్చడంలో కొత్త రాష్ట్రానికి నరేంద్ర మోదీ తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. విభజన హామీలు, ప్రత్యేకహోదాపై ప్రశ్నిస్తే కేంద్రం సంస్థలను పురికొల్పి తమపై దాడులు చేయిస్తున్నారని కేవలం రా ష్ట్రాభివృద్ధినిచూసి ఓర్వలేక ఐదుకోట్ల తెలుగు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. విభజనచట్టంలో భాగంగా శాశ్వత రాజధాని నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండా కుంటిసాకులతో కొర్రీలు వేస్తూ నిధులు విడుదల చేయడంలేదని ఆయన గుర్తుచేశారు. రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం పూర్తి చేస్తే ఏపి ప్రభుత్వనికి మంచిపేరు వస్తుందని ప్రజలు కేంద్రాన్ని గుర్తించరని నిధులు విడుదల చేయకుండా నిర్మాణాలను అడ్డుకొని ఏపి ప్రభుత్వ ంపై బురద చల్లాలని కేంద్రం రాజకీయ కోణంలో యోచిసు ్తన్నట్లు బాబు ఆరోపించారు. అయితే

విభజన హామీలను మరచిన మోడీ, ప్రధానికి సిఎం బాబు లేఖ

రాష్ట్రప్రజల సంక్షేమంకోసం రాష్ట్రాభివృద్దే ద్యే యంగా పెట్టుకొని పోలవరం, రాజధాని నిర్మాణ పనులను కొనసాగిస్తున్నామని గడువులోపలే నిర్మాణాలు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని బాబు తెలిపారు. ఇక కేంద్ర సంస్థలను మంజూరు చేశారే కానీ వాటికి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయడం లేదని వాటికి రాష్ట్రప్రభుత్వం ఇవ్వాల్సి న అనుమతులన్నీ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన హామీలు,ప్ర పత్యేకహోదా చట్టం కోసం తాను 29పర్యాయాలు ఢిల్లీకి వెళ్ళానని అయినా కేంద్రంలో చలనం లేదని ఆయన ఆరోపించారు. కేవలం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండంతో తనపై బురద చల్లడానికి వారానికి ఒకమారు కేంద్రం మంత్రులు రాష్ట్రానికి వస్తారని నరేంద్రమోదీ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకోవడానికి రాష్ట్రానికి కేంద్ర మంత్రులు ఏమొఖం పెట్టుకొని వస్తున్నారని ఏమి అభివృద్ధి చేశారని ఏమాత్రం నిధులు ఇచ్చారని విభజన చట్టం హామీలు ఏమయ్యాయని ప్రత్యేకహోదా ఎందుకు ఇవ్వలేదని బాబు ప్రశ్నిస్తూ కేంద్రానికి ఘాటుగా లేఖరాశారు.

కోడి కత్తి కేసులో నిందితుడిని కోర్టుకు హాజరుపర్చిన సిఐఎ

వచ్చే నెల 8 వరకు రిమాండు

ఎన్ఐఎ అధికారులపై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

విజయవాడ క్రైం,జనవరి 25,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కల్గించిన జగన్‌పై హత్యాయత్నం కేసులో నిందితుడైన శ్రీనివాసరావును రాజమండ్రి జైలు నుండి ఎన్ఐఎ అధికారులు శుక్రవారం కోర్టుకు హాజరుపర్చారు. ఎన్ఐఎ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి, ఇన్‌ఛార్జి మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి శ్రీనివాసరావుకు వచ్చే నెల 8 వరకు రిమాండును విధించారు. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి కస్టడీలో తాము లేకుండా శ్రీనివాసరావును ఎన్ఐఎ అధికారులు విచారించారని, అది కోర్టు ధికా ్కరమవుతుందని కావున ఎన్ఐఎ అధికారులపై కోర్టు ధిక్కరణ నేరం క్రింద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ శ్రీనివాసరావు తరపు న్యాయవాదులు శుక్రవారం ఎన్ఐఎ ప్రత్యేక న్యాయస్థానంలో పిటీషన్‌ను దాఖలు చేశారు. దానిని విచారణ నిమిత్తం న్యాయమూర్తి వాయిదా వేశారు. అంతేకాక శ్రీనివాసరావుకు ప్రాణభయం ఉందని, కావున అతనికి ఎస్కార్ట్‌ను పెంచాల్సిందిగా అతని తరపు న్యాయవాదులు న్యాయమూర్తిని కోరారు. ఈ సందర్భంగా గతంలో తాము లేనప్పుడు ఎన్ఐఎ అధికారులు శ్రీనివాసరావును విచారించి నమోదు చేసిన సాక్ష్యాన్ని పరిగణలోకి తీసుకోరాదని, శ్రీనివాసరావు వ్రాసిన 22 పేజీల లెటరు తమకు అందచేయాలని కోరుతూ దాఖలు చేసిన మెమోలను న్యాయమూర్తి క్లోజ్ చేశారు. ఛార్జిషీటుకు ఇంకా నెంబరు ఇవ్వరాదని శ్రీనివాసరావు తరపు న్యాయవాదులు న్యాయమూర్తిని అభ్యర్థించారు. దానికి న్యాయమూర్తి సమ్మతించినట్లు సమాచారం.

ఎపి రాష్ట్ర హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌ను కలిసిన ఎన్ఐఎ అధికారులు

జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడైన శ్రీనివాసరావును గతంలో సిట్ ప్రత్యేక బృందం విచారించి, నమోదు చేసిన సాక్ష్యాలను, వాంగ్మూలాలను తమకు ఇవ్వడం లేదని, తమకు ఎయిర్ పోర్టు స్టేషన్, వైజాగ్ అధికారులు సహకరించడం లేదని పేర్కొంటూ ఎన్ఐఎకు చెందిన ఉన్నతాధికారి శుక్రవారం ఎపి రాష్ట్ర హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి విన్నవించినట్లు సమాచారం.

ఎసిబి డిఎస్పీ రామకృష్ణప్రసాద్‌కు రాష్ట్రపతి పోలీస్ మెడల్

ప్రభాతవార్త, విశాఖపట్నం: విశాఖ రేంజ్ అవినీతి నిరోధకశాఖ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కింజారపు వెంకటరామకృష్ణ ప్రసాద్‌కు 2019 రాష్ట్రపతి పోలీసు మెడల్ వరించింది. విధుల్లో ఆయన చూపిస్తున్న చొరవ, విధుల పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గురి ్తంచి ప్రభుత్వం ఆయనకు రాష్ట్రపతి పోలీస్ మెడల్‌కు ఎంపిక చేసింది. 2001లో ఏపీ సేవా పథకం, 2010లో ఇండియన్ పోలీస్ మెడల్ కూడా పొందారు. జనవరి 16, 1989లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరిన ఆయన కేడీపేట పోలీసు స్టేషన్ పరిధిలో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. 2009లో ఆయనకు సిఐగా పదోన్నతి కల్పించి విశాఖ రూరల్, సిటీ ఏసీపీ సిఐగా నియమితులయ్యారు. తిరిగి ఆయన 2015 నుంచి ఇప్పటి వరకూ విశాఖ రేంజ్ ఏసీపీ డియస్పీగా సేవలందిస్తున్నారు.



ఎసిబి డిఎస్పీ రామకృష్ణప్రసాద

ఎపిలో పది మంది డిఎస్పీలకు బదలీలు

ప్రభాతవార్త-విశాఖపట్నం: రాష్ట్రంలో పది మంది డిఎస్పీలకు బదిలీలు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మెరైన్‌లో పనిచేస్తున్న సిహెచ్ ఆదినారాయణను సిసిఎస్ విశాఖపట్నం, అక్కడ పనిచేస్తున్న ఎలియాసాగర్‌ను ఈస్ట్ గోదావరి ఎస్సీఎస్టీ సెల్ 2కు బదిలీ చేశారు. అలాగే వైటింగ్‌లోఉన్న కె.వి.రమణను జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు డిప్యూటేషన్‌పై పంపారు. విశాఖరూరల్ ఎస్సీఎస్టీ సెల్‌లో ఉన్న సిహెచ్. వివేకా నందను శ్రీకాకుళం ట్రాఫిక్ డిఎస్పీగా, అక్కడ పనిచేస్తున్న పెంటారావును విజయనగరానికి పంపారు. వెయింటింగ్‌లో ఉన్న కె.వేణుగోపాలనాయుడును ఈస్ట్ గోదావరికి, వెయింటింగ్‌లో ఉన్న వి.సుబ్రహ్మణ్యంను వెస్ట్‌గోదావరి సిసిఎస్‌కు, వెయింటింగ్‌లోఉన్న కె.రఘును కృష్ణాజిల్లా క్రైంకు, వెయిటింగ్‌లోఉన్న ఎన్.సుధాకర్‌ను కడప ఎస్సీ, ఎస్టీ సెల్‌కు అలాగే వెయిటింగ్‌లో ఉన్న చిట్టిబాబును సిఐడి డిఎస్పీగా బదిలీ చేశారు.

కేంద్ర మంత్రులు రాష్ట్రానికోస్తే చంద్రబాబుకు భయమేలా!

నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జాతీయధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి సూటి ప్రశ్న

ఎంవిపి కాలనీ (విశాఖపట్నం), జనవరి 25, ప్రభాతవార్తశ: ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ నాయకులు ఎ ప్రాంతనికైన వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకోవచ్చుని, దానికి అడ్డు చెప్పడం, ఎందుకు పదే పదే వస్తున్నరని సిఎం చంద్రబాబు అనడం హాస్యస్పదం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు, నెహ్రూ యువ కే ంద్ర సంఘటన్ జాతీయధ్యక్షులు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నగర బిజెపి ప్రధాన కార్యా లయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయనా మాట్లాడుతూ కే ంద్రమంత్రులు రాష్ట్రనికోస్తే సంతోషించాల్సి ది పోయి, సిగ్గు లేకుంగా ఎందుకు వస్తూన్నరని అనడం తన అవివేకం అని, కేంద్ర మంత్రులు వస్తే ఎందుకు వస్తున్నరని అడగడం, రాకపోతే రాష్ట్రన్ని పట్టించుకోవటం లేదని అనడం విచిత్రంగా ఉందని, ఈ రాష్ట్రమేమైన తన జాగీర అని ప్రశ్నించారు. గతంలో అదే కేంద్రమంత్రులు రాష్ట్రనికొచి ్చనప్పుడు వంగి వంగి సాలాం లు చేసిన వ్యక్తికి నేడు వారు రాష్ట్రంలో అగుడు పెడుతుంటే భయం పట్టుకుందని, తన అవినీతి చిట్టా ఎక్కడ విప్పెస్తారెమో అని భయందోళనలు చేంది పిచి ్చ పిచ్చి ప్రేలపణలు చేస్తున్నారని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు ప్రాధాన్యం

- డ్వాక్రా సంఘాలు నా మానసపుత్రిక

- అభివృద్ధిని అడ్డుకుంటున్న ముగ్గురు మోడీలు

- ఒక్క రిటర్న్ గిఫ్ట్ ఇస్తే.. ఐదు రిటర్న్ గిఫ్టిచ్చేందుకు సిద్ధం


విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త: అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా డ్వాక్రా సంఘాలకే వుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. సమాజంలో మహిళలకు గౌరవం పెరగాలనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశానని ఆయన వివరించారు. శనివారం సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగినే పసుపు-కుంకుమ' సభలో ఆయన ప్రసంగించారు. ప్రజాసేవ చేయాలనుకునే డ్వాక్రా మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని ప్రకటించారు. నాలుగున్నరేళ్లలో పసుపు-కుంకుమ కింద రూ.21,116 కోట్లు అందజేశామని చెప్పారు. రెండో విడతగా రానున్న రెండు నెలల్లో ఒక్కో డ్వాక్రా మహిళ బ్యాంకు ఖాతాలో రూ.10 వేలు చొప్పున జమ చేస్తామని పేర్కొన్నారు. మూడు విడతలుగా ఒక్కొక్కరికి ఫిబ్రవరి ఒకటవ తేదీన రూ.2,500లు, మార్చి 8వ తేదీన రూ.3,500లు, ఏప్రిల్ 5వ తేదీన రూ.4,000 చొప్పున మొత్తం పది వేల రూపాయలను అందజేయనున్నట్టు ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 94 లక్షల మందికి రూ.9,400 కోట్లు చెల్లిస్తున్నామని వివరించారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచేందుకే పసుప కుంకుమ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ఆడబిడ్డలకు గౌరవం రావాలంటే ఆర్థికంగా ఎదగాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

డ్వాక్రా సంఘాలు నా మానసపుత్రిక: డ్వాక్రా సంఘాలు తన మానసపుత్రిక అని ఆయన స్పష్టం చేశారు. 24 ఏళ్ళ క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా సంఘాలు ఇప్పుడు 94 లక్షల మందికి చేరుకుందన్నారు. డ్వాక్రా మహిళలకు స్మార్ట్‌ఫోన్ కూడా అందజేస్తామని ప్రకటించారు. కోటి 40 లక్షల మందికి అందిస్తామని ఆయన స్పష్టంచేశారు. సా ్మర్ట్‌ఫోన్‌తో అన్ని పనులను ఇంట్లో నుంచే చేసుకోవచ్చునని వివరించారు. డ్వాక్రా సంఘాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాలకు బీమా మిత్ర, కళ్యాణమిత్ర, డిజిటల్ మిత్ర, సాధికార మిత్ర, పశుమిత్ర తదితర బాధ్యతలను అప్పగించామన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఈ సంఘాలు అద్భుతంగా నిర్వహిస్తున్నాయని చంద్రబాబు కితాబిచ్చారు. డ్వాక్రా మహిళలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మరుగుదొడ్లు కట్టి మహిళల ఆత్మగౌరవం కాపాడమన్నారు. మహిళా సాధికారత దిశగా కృషిచేస్తున్నట్టు చంద్రబాబు వివరించారు. చెల్లుల్లుకు ఒప్పుడు ఒక అన్నగా పసుపు-కుంకుం కింద పదేసి వేలు చొప్పును అందజేయాలనుకుంటే.. పోస్ట్‌డేటెడ్ చెక్కులంటూ ప్రతిపక్షం చెడు ప్రచారం చేస్తోందన్నారు. ఆ విధంగా విమర్శించేవారిని చిత్తుచిత్తుగా ఓడించాలని సిఎం పిలుపునిచ్చారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న ముగ్గురు మోడీలు: ముగ్గురు మోడీలొచ్చినా.. అభివృద్ధిని అడ్డుకోలేరని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఢీల్లీ మోడీ సహకరించకపోయినా.. హైదరాబాదు మోడీ అడ్డుతగిలినా.. పులివెందుల మోడీ కుట్రలు.. కుతంత్రలు చేసినా.. రాష్ట్ర అభివృద్ధిని ఏ ఒక్కరూ అడ్డుకోలేరని ఆయన వివరించారు. కేంద్రంలోని మోడీ నమ్మించి మోసం చేశారన్నారు. ఈ సభలో మంత్రులు అయ్యన్నపాత్రుడు, అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావు, సుజయ్ కృష్ణరంగారావు, జడ్పీ చైర్మన్లు స్వాతి రాణి, భవాని, నాలుగు జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు



కారులోనే మృతి చెందిన డ్రైవర్



ప్రమాదం జరిగిన దృశ్యం

హనుమాన్‌జంక్షన్(కృష్ణా), జనవరి 25, ప్రభాతవార్త: వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి డివైడర్ పై నుండి దూసుకుపోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాలతో వైద్యశాలలో చేరారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరిజిల్లా రాయవరంకు చెందిన బద్ది వెంకటేశ్వరావు(25) రావులపాలెంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వెంకటేశ్వరావుకు తెలిసిన వ్యక్తి తన ఇన్నోవా కారును మరమత్తు నిమిత్తం గుంటూరులోని గ్యారేజిలో ఇచ్చి రావాలని కోరారు. దీంతో గుంటూరు వెళ్ళేందుకు సిద్దపడిన వెంకటేశ్వరావు తన స్నేహితుడు రాయవరం గ్రామానికి చెందిన బొడ్డు రాంబాబు(22)ను తోడు రావాలని కోరటంతో అతను అంగీకరించాడు. ఈమేరకు వీరిరువురు గురువారం రాత్రి ఇన్నోవాకారులో గుంటూరుకు పయనమ య్యారు. రావులపాలెం సెంటర్‌లోని ఆర్టీసిబస్టాండ్ ఎదుట విజయవాడ వెళ్ళే ప్రయాణికులను ముగ్గుర్ని కారులో ఎక్కించుకుని విజయవాడ బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు జాతీయరహదారిపై కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కోడూరుపాడు గ్రామం దాటిన తరువాత జ్యూట్‌మిల్లు సమీపంలో అదుపుతప్పి కుడివైపున డివైడర్‌ను ఢీకొట్టింది. వేగానికి డివైడర్ దాటి విజయవాడ నుండి ఏలూరు వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈప్రమాదంలో కారు నడుపుతున్న వెంకటేశ్వరావు, అతని స్నేహితుడు రాంబాబు, ప్రయాణికుడు నిజామాబాద్ జిల్లా బాన్నువాడకు చెందిన గుంతక్ సంఘమేశ్వర్(59)లు తీవ్రంగా గాయపడి ప్రమాదస్థలిలోనే దుర్మరణం చెందారు. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న విజయవాడ కోమలాసెంటర్‌కు చెందిన శ్రీనివాసరావు, రావులపాలెంకు చెందిన రమణరావు, గుంటూరు ఏటి అగ్రహారంకు చెందిన జాషువా ఐన్‌స్టీన్‌లకు గాయాలు కాగా వైద్యచికిత్స నిమిత్తం విజయవాడలోని ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న వీరవల్లి ఎస్ఐ చంటిబాబు, పోలీసులు హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకుని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి సహాయాకచర్యలు చేపట్టారు. ప్రమాదసమాచారం అందుకున్న హనుమాన్‌జంక్షన్ సిఐ రాజశేఖర్, ప్రమాదస్థలిని సందర్శించారు. వీరవల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వవైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం తెల్లవారుజామున జరగటంతో మంచులో అధిక వేగంతో వెళుతున్న కారు డ్రైవర్‌కు డివైడర్ కనపడకపోవటంతో ప్రమాదం చోటుచేసుకుందని భావిస్తున్నారు.

ప్రియాంకరాక ఆలస్యానికి కారణం ఇదే..!

వివరణ ఇచ్చిన ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్

భువనేశ్వర్, జనవరి 25: తనసోదరి ప్రియాంక గాంధీ రాజకీయాల్లోనికి ఆలశ్యంగానే వచ్చారని, పిల్లల కారణంగానే ఆమె ప్రజాజీవితంలోనికి రావడానికి కొంత వ్యవధి పట్టిందని రాహుల్ గాంధీపేర్కొన్నారు. ఆమెను పార్టీ రాజకీయాల్లోనికి వచ్చేవిధంగా చేసిన నిర్ణయం హడావుడిగా చేసింది కాదని, గడచిన పదిరోజుల్లోనే నిర్ణయం తీసుకుని హడావుడిగా యుపికాంగ్రెస్ బాధ్యతలు అప్పగించారన్న మీడియా వార్తలు నిరాధారమని పేర్కొన్నారు. కొన్నేళ్లక్రితమే తాను ప్రియాంకను రాజకీయాల్లోనికిరావాలని కోరానని, అయితే ఆనాడు తన పిల్లలు మరీ చిన్నవారని పెద్దయ్యాక ఆలోచించవచ్చుని సున్నితంగా తిరస్కరించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ మేధావులతో మాట్లాడుతూ ఆమె పిల్లలు ఇపుడు పెద్దవాళ్లయ్యారని, ఒకరు యూనివర్సిటీ చదువులకు వెళ్లారని, మరొకరు వర్సిటీ విద్యకు చేరరవవుతున్నారని అందువల్ల ఇపుడు అంతగా సమస్యలుండకపోవచ్చన్న భావనతోనే మళ్లీ ఆమెతో చర్చలు జరిపానన్నారు. సోదరితో తనకు ఎప్పుడూ అవినాభావ సంబంధాలున్నాయని, ప్రతి ఒక్కరూ తామంతా సుసంపన్న కుటుంబంనుంచే వచ్చామని చెపుతున్నారని, తాము తలుచుకున్నదంతా సులువేనని భావిస్తున్నారని అన్నారు. వాస్తవానికి తాము సులువుగా జీవించిన వాళ్లమేమీ కాదని, తన తండ్రి, తన నాయనమ్మను హత్యచేసినతర్వాత అనేక రాజకీయ పోరాటాలు జరిగాయని గాంధీ పేర్కొన్నారు. సంక్లిష్టపరిస్థితులను సైతం తట్టుకుని ముందుకు వెళ్లామని అందువల్లనే తామిద్దరం మరింతగా ప్రేమాభిమానాలతో ఉంటామని పేర్కొన్నారు. తనకు ఏది కావాలని కోరితే అది ఇవ్వడానికి తానెప్పుడూ సిద్ధమేనని, రాజకీయంగా ఇపుడు రావడం వల్ల పార్టీకేకాకుండా వ్యక్తిగతంగా తనకు సలహాలు సూచనలిచ్చేందుకుసైతం ఇద్దపెద్దలతోపాటు ప్రియాంక కూడా కీలకం అవుతారని ఆయన పేర్కొన్నారు. ఒడిశాలో ప్రియాంక ప్రచారం చేస్తారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ ఎక్కడినుంచి ప్రియాంక ప్రనారంభిస్తారన్నది నిర్ణయించాల్సి ఉందని, ఇప్పటివరకూ నిర్ణయం కాలేదన్నారు. బిజెపి, బిజెడి నమూనాలన్నీ ఒక్కటేనని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌లపై విమర్శలు దాడిచేసిన రాహుల్ ఈ రెండు ప్రభుత్వాలు ప్రజలను కలుసుకునేందుకే భయపడుతున్నాయని పేర్కొన్నారు. బిజెపి, బిజెడి నమూనాలు ఒక్కటేనని, అదే గుజరాత్ తరహా విధానాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పెద్ద పారిశ్రామికవేత్తలు ముఖ్యమంత్రి మార్కెటింగ్‌కు నిధులు సమకూరుస్తారని అన్నారు. ఇక ముఖ్యమంత్రి మొత్తం రాష్ట్రాన్ని ఒకరిద్దరు పెద్ద అధికారులు, పారిశ్రామికవేత్తలకే ఇచ్చేస్తారని అన్నారు. ఈ విధానంలోప్రజలవాణిని పట్టించుకోరని అన్నారు. రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలన ఇందుకు భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. మాపార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని, ప్రతి నాయకుణ్ణి అభిప్రాయాలు కోరతామని పేర్కొన్నారు. మోడీ మొత్తం కేబినెట్ ఇందుకు ఎంతమాత్రం ఒప్పుకోదని, వారిలో ఏ ఒక్కరికీ బాహాటంగా మాట్లాడే ధైర్యం లేదని అన్నారు. మనం ఇపుడు నియంతల ప్రభుత్వాన్ని కోరుకోవడంలేదని, ప్రజలతో కూడినప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలని రాహుల్‌పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, రైతులు, దళితులు ఎంతో కోరుకుంటున్నారని, పనితీరుమెరుగుదలకు వీరందరినీ ఒకేవేదికపైకి తెచ్చి చర్చిస్తే మంచి అభిప్రాయాలు వస్తాయన్నారు. ప్రధాని మోడీకానీ, అటు బిజుపట్నాయక్‌కానీ ఇలా ఎప్పుడూ చేసిన సందర్భాలు లేవని అన్నారు. మీ వాణి వినేందుకే నేనిక్కడికి వచ్చానని, ఇది ఎంతో క్లిష్టమైన బాధ్యత అయినా చర్చలద్వారానే ఎంతో తెలుసుకున్నానని అన్నారు. ఇపుడు ప్రధాని మోడీ, సీఎం పట్నాయక్‌లు అలాచేయడంలేదని అన్నారు. నవీన్‌పట్నాయక్‌కు పది పదిహేనేళ్లతర్వాత ఇపుడు రైతులు గుర్తుకు వచ్చారని, రైతులకు సాయం చేయాలన్న ఆలోచన వచ్చిందని, ఛత్తీస్‌ఘర్‌లో తాము చేపట్టినరైతురుణమాఫీ, కనీస మద్దతుధరలు వంటి వాటితో రైతులు మేల్కొని పార్టీకి మద్దతిచ్చారని అన్నారు. యుపిఎ ప్రతిష్టాత్మక ఎంఎన్‌రేగా పథకం ఇపుడు మోడీ హయాంలో నీరుగాచ్చేందుకు కుట్రలుచేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వ హయంలో అందరికీ కనీస వేతనం లభించేటట్లు చర్యలు చేపట్టామని, ఇప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని అన్నారు.

అరుదైన రికార్డులకు చేరువగా

నేడు ఇండియా-కివీస్ రెండో వన్డే...

మాంగనూయ్: ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం మౌంట్ మాంగనూయ్‌లోని బే ఓవల్ స్టేడియంలో రెండో వన్డే జరగనుంది. మొదటి వన్డే గెలుపు ఉత్సాహంతో కోహ్లిసేన... తొలివన్డే ఓటమికి ప్రతికారం తీర్చుకోవాలని కివీస్ జట్లు రెండో వన్డేకు సిద్ధమయ్యాయి. మొదటి వన్డేలో లోపాలను సరిదిద్దుకొని కివీస్‌కు బరిలోకి దిగుతుండగా...మొదటి వన్డే స్టేటజీనినే కొనసాగించాలని కోహ్లిసేన భావిస్తోంది.





కోహ్లీసేనకు అపూర్వ స్వాగతం....

కోహ్లిసేన మాంగనుయ్ చేరుకున్న సందర్భంగా భారత జట్టుకు అక్కడ ఘన స్వాగతం లభించింది. అక్కడి మావోరి తెగ కోహ్లిసేనకు వినూత్నంగా స్వాగతం పలికింది. వారి సంప్రదాయం ప్రకారం 'కాపా హాకా' నృత్యం చేసి భారత జట్టును ఆనంద పరిచారు. మావోరి తెగకు చెందిన వ్యక్తులు ఒక జట్టుగా చేరి పెద్దగా అరుస్తూ లయబద్ధంగా కాలుకదపడమే 'కాపా హాకా' నృత్యం ప్రత్యేకత. బే ఓవల్ పరిసర ప్రాంతాల్లో ఈ తెగ ప్రజలను నివసిస్తూ ఉంటారు. కోహ్లిసేన రెండో వన్డే సందర్భంగా అక్కడికి చేరుకోవడంతో వారిని సాదరంగా ఆహ్వానించారు. దీనికి సంబంధించిన ఫోటోలను, వీడియోలను బిసిసిఐ ట్విట్టర్ ద్వారా పంచుకుంది. మరోవైపు టీమిండియా కోచ్ రవిశాస్త్రి సైతం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఈ ఫోటోను షేర్ చేశాడు. దీంతో ఇవి వైరల్‌గా మారాయి.

ఈ వన్డేలో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి, వికెట్ కీపర్ ధోనిలు అరుదైన రికార్డులను అందుకోనున్నారు. న్యూజిలాండ్‌తో ఇప్పటివరకు జరిగిన వన్డేల్లో 31వికెట్లలో పాలుపంచుకున్న ధోని, ఈ సిరీస్‌లో మరో 6వికెట్లలో భాగస్వామ్యం అయితే నయాన్ మోంగియా 36 వికెట్ల రికార్డుని అధిగమిస్తాడు. న్యూజిలాండ్‌పై ఇప్పటికే 5సెంచరీలు సాధించిన విరాట్ కోహ్లి మరో సెంచరీ సాధిస్తే, మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆరు సెంచరీల రికార్డుని సమం చేస్తాడు. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా మరో 10పరుగులు చేస్తే వన్డేల్లో రెండువేల పరుగుల మైలురాయిని అందుకుంటాడు. భారత్‌తో జరిగిన వన్డేల్లో ఇప్పటికే నాలుగుసార్లు డకౌటైన ఓపెనర్ మార్టిన్ గప్తిల్ రెండో వన్డేలో డకౌటైతే అత్యధిక సార్లు డకౌటైన రెండో న్యూజిలాండ్ క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో బ్రెండన్ మెక్‌కలమ్ ఐదుసార్లు ఔటై అగ్రస్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీ మరో రెండు వికెట్లు పడగొడితే భారత్‌పై వన్డేల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. డేనియల్ వెటోరీ, హాడ్లీ 27వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. కాగా, ఈసిరీస్‌లో నేపియర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 8వికెట్ల తేడాతో గెలుపొందిన భారత్ జట్టు ఐదు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

రద్దుపై ఎందుకీ తొందర?

ముంబయి: సస్పెన్షన్ ఎత్తివేయడంతో టీమిండియా యువ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా న్యూజిలాండ్‌కు బయిల్దేరాడు. జట్టుతో కలవనున్నాడు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న కెఎల్ రాహుల్ భారత్-ఏ తరుపున ఆడనున్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో ఈ జట్టు ఐదు వన్డేలు ఆడనుంది. కాఫీ విత్ కరణ్ షోలో పాండ్యా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతడితో పాటు రాహుల్ సైతం షోకు హాజరవ్వడంతో ఇద్దరిపై వేటు వేశారు. కాగా వీరిపై ప్రస్తుతం సస్పెన్షన్ ఎత్తివేయడంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. ఇప్పటికే వారు తగిన శిక్ష అనుభవించారని కొందరు అంటున్నారు.

టైటిల్ పోరులో నువ్వా?నేనా?

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. పురుషుల సింగిల్స్ ఫైనల్లో దిగ్గజ టెన్నిస్ స్టార్లు రఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్ ఆదివారం తలపడనున్నారు. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో ఫ్రెంచ్ క్రీడాకారుడు లుకాస్ పౌలీని వరుస సెట్లలో మట్టికరిపించి టాప్ సీడ్ జకోవిచ్ (సెర్బియా) ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఏకపక్షంగా సాగిన పోరులో జకోవిచ్ ముందు 28వ సీడ్ సీడ్ పౌలే (ఫ్రెంచ్) పూర్తిగా తేలిపోయాడు. రికార్డు స్థాయిలో ఏడో టైటిల్ గెలవడమే లక్ష్యంగా తుదిపోరుకు అర్హత సాధించిన జకోవిచ్ 6-0, 6-2, 6-2తో ఫ్రాన్స్ సంచలనం లుకాస్ పౌలేను చిత్తుగా ఓడించాడు. మొత్తం 24 విన్నర్లు సంధించిన జకో...కేవలం 5 తప్పిదాలు మాత్రమే చేశాడు. మ్యాచ్ ఆద్యంతం జకో దూకుడు కొనసాగింది. 34వసారి గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్ ఆడిన జకో 83 నిమిషాల్లో తొలిసారి సెమీస్ ఆడిన పౌల్‌ను కంగుతినిపించాడు. పురుషుల తొలి సెమీస్‌లో రఫెల్ నాదల్ ఇప్పటికే ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే.



నెట్‌బాల్ పోటీలకు తెలంగాణ జట్లు

హైదరాబాద్: పంజాబ్ వేదికగా ఈనెల 27 నుంచి 30వరు జరగనున్న జాతీయ జూనియర్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలబాలికల జట్లను ప్రకటించారు. వరంగల్ జిల్లా నెల్లికుదురు గ్రామ తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో ఈనెల 18 నుంచి 23వరకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్లకు ఎంపిక చేశారు. ఈ జట్లలో తెలంగాణలోని 10 జిల్లాలకు చెందిన 24మంది బాలబాలికలు చోటు దక్కించుకున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.